# చరిత్ర మరియు రాజనీతి శాస్త్రం

## తొమ్మిదవ తరగతి



ప్రభుత్వ తీర్మానం క్రమ సంఖ్య : అభ్యాస్ - 2116/(ప్ర.క్ర. 43/16) ఎస్ డి-4 తేదీ 25.4.2016 అనుసారం స్థాపించబడిన సమన్వయ సమితి యొక్క తేదీ 3.3.2017 రోజున జరిగిన సభలో ఈ పాఠ్య పుస్తకమును నిర్దేశించుటకుగాను అనుమతి ఇవ్వబడినది.

# చరిత్ర మరియు రాజనీతి శాస్త్రం

## తొమ్మిదవ తరగతి

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె

పక్కనున్న 'క్యూ ఆర్ కోడ్' (క్విక్ రెస్పాన్స్ కోడ్) అలాగే ఈ పుస్తకంలో ఇతర చోట్ల ఇచ్చిన 'క్యూ ఆర్ కోడ్'లను స్మార్ట్ ఫోన్‌నుపయోగించి స్కాన్ చేయవచ్చు. స్కాన్ చేసాక, ఈ పాఠ్యపుస్తక అధ్యయన - అధ్యాపనకై అవసరమైన లింక్/లింక్స్ (URL) లభిస్తాయి.

ప్రథమ ప్రచురణ : 2017

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె - 411004.

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థవి. మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ సంచాలకుల లిఖితపూర్వక అనుమతి లేనిదే ఈ పుస్తకమునందలి ఏ భాగమును గాని ఉటంకించుట లేదా పునర్ముద్రించుట చేయరాదు.

**చరిత్ర విషయ సమితి**

డా. సదానంద మోరె, అధ్యక్షులు
శ్రీ. మోహన్ శెటె, సభ్యులు
శ్రీ. పాండురంగ బలక్‌వడె, సభ్యులు
డా. అభిరామ్ దీక్షిత్, సభ్యులు
శ్రీ. బాపూసాహెబ్ శిందే, సభ్యులు
శ్రీ. బాలకృష్ణ చోపడె, సభ్యులు
శ్రీ. ప్రశాంత్ సరుడ్‌కర్, సభ్యులు
శ్రీ. మొగల్ జాధవ్, సభ్యులు

**రాజనీతి శాస్త్రం విషయ సమితి**

డా. శ్రీకాంత్ పరాంజపే, అధ్యక్షులు
ప్రొ. సాధన కులకర్ణి, సభ్యులు
డా. మోహన్ కాశీకర్, సభ్యులు
శ్రీ. వేజనాథ్ కాళె, సభ్యులు
శ్రీ. మొగల్ జాధవ్, సభ్యులు సచివ్

**చరిత్ర మరియు రాజనీతి శాస్త్రం అధ్యయన మండలి**

| | |
|---|---|
| శ్రీ. రాహుల్ ప్రభు | డా. రావ్‌సాహెబ్ శెళ్కే |
| శ్రీ. సంజయ్ వజ్రేకర్ | శ్రీ. మరీబా చందన్‌శివె |
| శ్రీ. సుభాష్ రాఠోడ్ | శ్రీ. సంతోష్ శిందే |
| సౌ. సునితా దళవీ | డా. సతీష్ చాపలే |
| ప్రొ. శివానీ లిమయే | శ్రీ. విశాల్ కులకర్ణి |
| శ్రీ. భాహూసాహెబ్ ఉమాటె | శ్రీ. శేఖర్ పాటిల్ |
| డా. నాగనాథ్ యెవలే | శ్రీ. సంజయ్ మెహతా |
| శ్రీ. సదానంద్ డోంగరే | శ్రీ. రామ్‌దాస్ ఠాకర్ |
| శ్రీ. రవీంద్ర పాటిల్ | డా. అజీత్ ఆపటే |
| శ్రీ. విక్రమ్ అడసూల్ | డా. మోహన్ ఖడ్సే |
| సౌ. రూపాలీ గిర్‌కర్ | సౌ. శివకన్యా కాదేర్కర్ |
| డా. మీనాక్షీ ఉపాధ్యాయ్ | శ్రీ. గౌతమ్ డాంగే |
| సౌ. కాంచన్ కేతకర్ | డా. వెంకటేశ్ ఖరాత్ |
| సౌ. శివకన్యా పట్వే | శ్రీ. రవీంద్ర జిందే |
| డా. అనిల్ సింగారే | డా. ప్రభాకర్ లోండే |

**రచయిత**

డా. గణేశ్ రావుత్, డా. వైభవీ పళ్సులే

**ముఖచిత్రం మరియు అలంకరణ**

శ్రీ. ముకీమ్ శేఖ్

**మాన చిత్రాలు (మ్యాపులు)**

శ్రీ. రవి కిరణ్ జాధవ్

**అక్షర కూర్పు**

సృష్టి, ఖార్‌ఘర్, నవి ముంబయి

కాగితం : 70 జి.ఎస్.ఎమ్. క్రీమ్‌వోవ్

ముద్రణాదేశం :

ముద్రణ:

**సమన్వయకులు**

శ్రీ. మొగల్‌జాధవ్
విశేషాధికారి, చరిత్ర మరియు రాజనీతి శాస్త్రం
శ్రీమతి వర్షా సరోదే
విషయ సహాయకులు, చరిత్ర మరియు రాజనీతి శాస్త్రం
పాఠపుస్తక సంస్థ, పుణె.

**అనువాదం:**

శ్రీ దొంతుల లక్ష్మీనారాయణ, శ్రీమతి శోభారాణి పూరం

**సమీక్ష :**

శ్రీ దొంతుల లక్ష్మీనారాయణ, శ్రీ ఎమ్. డి. బషీర్

**పునస్సమీక్ష :**

శ్రీ శంకరయ్య బాలయ్య బొడ్డు

**అనువాద సమన్వయకులు :**

డా॥ శ్రీమతి తులసి భారత్ భూషణ్
విశేషాధికారిణి, తెలుగు, పాఠ్యపుస్తక సంస్థ

**నిర్మితి**

శ్రీ. సచ్చితానంద ఆఫళే, ముఖ్య నిర్మితి అధికారి
శ్రీ. ప్రభాకర్ పరబ్, నిర్మితి అధికారి
శ్రీ. శశాంక్ కణికదళె, సహాయక నిర్మితి అధికారి

**ప్రకాశకులు**

శ్రీ. వివేక్ ఉత్తమ్ గోసావీ, నియంత్రకులు
పాఠ్యపుస్తక సంస్థ,
ప్రభాదేవి, ముంబయి - 25.

# భారత సంవిధానము

## ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య**
**సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ**
నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,
అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,
పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,
ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ
దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,**
**ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి**
**మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# ప్రస్తావన

విద్యార్థి మిత్రులారా!

తొమ్మిదవ తరగతి చరిత్ర  పాఠ్యపుస్తకంలో క్రీ.శ. 1961 నుండి 2000 వరకు గల కాలావధితో కూడిన ఈ పుస్తకమును మీ కందించుచున్నందులకు మిక్కిలి ఆనందముగానున్నది. చరిత్ర విషయ పాఠ్య ప్రణాళికను అత్యంత అధునాతనంగా తయారుచేయు ప్రయత్నంలోని ఒక భాగమే ఈ పాఠ్య పుస్తకము.

ఈ పాఠ్యపుస్తకంలో క్రీ.శ. 1961 తర్వాత కాలంలో భారతదేశంలో సామాజిక, సాంస్కృతిక ఇతర రంగాలలో జరిగిన అభివృద్ధి యొక్క పునరావలోకనం చేయుట జరిగింది. అనగా ఈ పునరావలోకనం పరిపూర్ణంగా లేదనే అంశాలను గుర్తుంచుకొనుట చాలా అవసరం. పాఠ్యపుస్తకపు పుటల పరిమితిని దృష్టియందుంచుకొని, సాధారణంగా గతించిన నలభై సంవత్సరాల స్థూల చరిత్రను పునరావలోకనం చేయుట జరిగింది. పరిశ్రమలు, వ్యవసాయాలతో కూడిన భారతదేశ ఆర్థిక విధానాల విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానంలోని మార్పుల, స్త్రీ సాధికారతల మరియు సమాజంలోని అట్టడుగు వర్గాలకు సంబంధించిన అభివృద్ధి సంఘటనలు ఈ పుస్తకంలో పొందుపరచబడ్డాయి. విద్యారంగం యొక్క పురోగమనం, మారుతున్న భారతదేశం వీనిపై ఈ పుస్తకం దృష్టిని కేంద్రీకరించింది. ఈ విషయం స్పష్టంగా అర్థం కావాలనే దృష్టితో మానచిత్ర పటాలు, చిత్రాలు, సాంఖ్యక వివరాలు మరియు అనుబంధ చదరాలను ఇవ్వడం జరిగింది. ఇవే కాకుండా వివిధ ఉపక్రమాలను సూచించడం జరిగింది.

ఈ పాఠ్యపుస్తకం ద్వారా మీరు భవిష్యత్తులో పోటీ పరీక్షల అధ్యయనం మరియు చారిత్రక రంగంలోని ఉన్నత విద్యలకు పునాదివేయవచ్చు. మీ తల్లిదండ్రులు ఈ చరిత్రకు సాక్షులు. వారి ద్వారా మీరు పాఠ్యపుస్తకాన్ని ఎక్కువ విపులంగా అర్థం చేసుకోవచ్చు.

రాజనీతి శాస్త్ర విషయాంతర్గతంగా 1945 నుండి ప్రపంచంలోని ప్రముఖ ధోరణులు, భారతదేశ విదేశాంగ విధాన ప్రస్థానం, భారతదేశ రక్షణ వ్యవస్థ, భారతదేశ రక్షణ వ్యవస్థ ముందున్న సవాళ్ళు వీటిని అధ్యయనం చేయవలసి ఉంది. భారతదేశం మరియు ఇతర దేశాల రాజకీయ సంబంధాలు, ఐక్యరాజ్యసమితి, ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ కార్యంలో భారతదేశం యొక్క తోడ్పాటు మొదలగు విషయాల గురించి చర్చించడం జరిగింది.

అదేవిధంగా మానవ హక్కుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, ఉగ్రవాదం వంటి కొన్ని అంతర్జాతీయ సమస్యల పరిచయం ప్రస్తుత పాఠ్యపుస్తకంలో చేయడం జరిగింది. అంతర్జాతీయ స్థాయిలో అన్ని రకాల సంఘటనలను అవగాహన చేసుకొనుటకు ప్రస్తుత పాఠ్యపుస్తకంలోని అంశాలు ఉపయుక్తమైనవిగా ఉన్నాయి.

చరిత్ర అధ్యయనంతో భూతకాలం అవగతమవుతుంది, వర్తమాన లక్ష్యం ఏర్పడుతుంది. రాజనీతిశాస్త్ర అధ్యయనంతో భవిష్యత్తులో మనం ఏ దిశగా పయనించాలనేది అర్థమవుతుంది. దాని కోసం ఈ సంయుక్త పాఠ్యపుస్తకం ఆధారమవుతుంది.

(డా. సునిల్ మగర్)
సంచాలకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక
పరిశోధన సంస్థ, పుణె.

పుణె
తేది : 28 ఏప్రిల్ 2017
అక్షయ తృతీయ
భారతీయ సౌరదినం
8 వైశాఖం 1939

# ఉపాధ్యాయులకు...

ముందుగా నేను మిమ్ముల్ని అభినందిస్తున్నాను. ఎందుకనగా మీరు చరిత్రను అధ్యయన - అధ్యాపన చేయుచున్నారు. ఈ సంవత్సరం క్రీ.శ. 1961 నుండి 2000 వరకు గల కాలాన్ని మనం ఈ తొమ్మిదవ తరగతి పుస్తకం ద్వారా బోధించవలసి ఉంటుంది. ఈ పుస్తక అధ్యాపనము మీకు ఆనందదాయకంగా ఉండగలదు. కారణం ఈ పుస్తకంలోని కొన్ని సంఘటనలకు మీరే సాక్షులు. ఏ సంఘటనలైతే మీ పరిసరాలలో జరిగాయో అలాంటి సంఘటనలే ఈ పుస్తకంలో పొందుపరచడం జరిగింది. మళ్ళీ ఒకసారి ఆ కాలం మీ కోసం జీవం పోసుకోబోతోంది.

ఇందులో భారతదేశం యొక్క సమగ్ర చరిత్ర ఉంది. పాఠ్యపుస్తకంలోనున్న పుటల పరిమితిని దృష్టియందుంచుకొని నలభై సంవత్సరాల మొత్తం చరిత్రను పాఠ్యపుస్తకంలో అమర్చుట చాలా కఠినమైన పని. విద్యార్థుల వయోపరిమితిని దృష్టియందుంచుకొని వారిని ఆకట్టుకొనే సంఘటనలను ఈ పుస్తకంలో పొందుపరచే ప్రయత్నం చేయడమైంది. కొన్ని ముఖ్య సంఘటనలను ఆధారంగా చేసుకొని ఇతర సంఘటనల సమాచారం మనం విద్యార్థులు అంతర్జాలం సహాయంతో తెలుసుకొనుటకు ప్రవృత్తులను చేయవచ్చు.

ఈ పాఠ్యపుస్తకం ముఖ్య ఉద్దేశం-ఇటీవల స్వాతంత్ర్యం పొందిన దేశాలు అభివృద్ధి వైపు ఎలా పయనిస్తున్నాయో తెలపటం. ఇది ప్రపంచంలోనే అన్నింటికన్నా అతిపెద్ద ప్రజాస్వామ్య యంత్రాంగాన్ని అమలు చేస్తున్న దేశం. ఈ దేశ ప్రస్థానంలో రాజకీయ నాయకత్వం, పరిపాలనా నాయకత్వం, శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, కళాకారుల తోడ్పాటు ఎలాంటిదో తెలియపరచే ప్రయత్నం చేయడమైంది. దీనికితోబాటు భారతదేశ పౌరులకు ప్రజాస్వామ్యంపై గల విశ్వాసం, దీని రక్షణ కొరకు ఇక్కడి సర్వసామాన్య ప్రజలు చేసిన యుద్ధాలు ఈ పుస్తకంలోని ముఖ్య ఘట్టాలు. వ్యక్తికన్న సమాజం శ్రేష్ఠమైనది. రాజకీయ నాయకత్వం కన్న దేశం గొప్పది. అనే సందేశాన్ని స్వాతంత్ర్యానంతర భారతదేశ ప్రజలు ఇచ్చినారు. సంఘటనల వెనుకనున్న ఉద్దేశాలను విద్యార్థుల మనసుల్లో నెలకొల్పుట మన ముందున్న ఒక పెద్ద సవాలు. ప్రస్తుత కాలంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ఈ సవాలును ఉపాధ్యాయులు సులభంగానే ఎదుర్కోగలరనే నమ్మకం కలుగుతోంది.

మనం ఏ కాలాన్నైతే చూచి అనుభవించామో దానినే బోధించుట అనునది ప్రథమంగా జరగబోతోంది. ఇది ఒక చారిత్రాత్మకమైన పని. స్వాతంత్ర్యానంతర భారతదేశ నిర్మాణంలో మనం కూడ తోడ్పడవచ్చుననే ముఖ్య సిద్ధాంతాన్ని విద్యార్థుల మనస్సులలో నాటుటకు ఈ పాఠ్యపుస్తకం ఉపయోగకరంగా ఉంటుందని ఆశించడమైనది. అందుకోసం మానచిత్రపటాలు, చిత్రాలు, చదరాలు, ఉపక్రమాలు వంటి సాధనాలను ఉపయోగించాలి; కాని మనం సాధించాల్సింది మాత్రం 'సారే జహాసె అచ్ఛా హిందోస్తా హమారా' అనే ఉద్దేశాన్ని విద్యార్థులకు ప్రభావవంతంగా చెప్పగలగడం.

రాజనీతిశాస్త్ర విషయంలో మనం ఈ తరగతిలో 'భారతదేశం మరియు ప్రపంచం' వీటి మధ్య పరస్పర సంబంధాలను పునరావలోకనం చేసుకోబోతున్నాం. ఆధునిక కాలంలో ప్రపంచ మరియు అంతర్జాతీయ స్థాయి సంఘటనల నిర్మాణ పరిణామం అన్ని దేశాలపై పడుతుంది. సమాచార సాంకేతిక పరిజ్ఞాన రంగంలోని అభివృద్ధి వలన దేశాల మధ్య వ్యవహారాలు, ఇచ్చిపుచ్చుకోవడాలు పెరిగాయి. భారతదేశాన్ని కేంద్ర స్థానంగా చేసుకొని ఈ సంక్లిష్ట అంతర్జాతీయ సంబంధాల జాగృతిని మనం విద్యార్థులకు కలుగజేయవలసి ఉంటుంది. దాని ప్రారంభం అనగా సమీప చరిత్రలోని ముఖ్యమైన అంతర్జాతీయ సంఘటనల నిర్మాణం మరియు గమనాన్ని అవగతం చేసుకొనుట ద్వారా చేయవలసి ఉంటుంది. ప్రస్తుత పాఠ్యపుస్తకంలోని ఆశయాలు కొత్తవి. అవి సులభంగా అవగతంకావాలనే లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని జ్ఞాన నిర్మితివాదం అనుసారం రూపొందించడమైనది. విషయంలో రసవత్తరత కలుగచేయడం కోసం విషయాన్ని మరో పద్ధతిలో చెప్పడం జరిగింది. అంతర్జాతీయ సంబంధాలను అర్థం చేసుకొను ప్రయత్నం విద్యార్థులు మొదటి సారిగా చేస్తుండడంతో ఉపాధ్యాయులు బోధించుచున్నప్పుడు వైవిధ్యభరితమైన, సాంప్రదాయేతర వనరుల ఆధారాలను తీసుకోవలెను. ఇలాంటి పద్ధతుల యొక్క ప్రభావవంతమైన ఉపయోగానికి ప్రస్తుత పాఠ్యపుస్తకములో చాలా వరకు అవకాశమున్నది. ప్రపంచ శాంతి భద్రతలను కాపాడుట, మానవ హక్కుల పట్ల ఆదరణ, శాంతి మరియు పరస్పర నమ్మకం వంటి విలువలపై మరియు వాటి పరిణామంపై విశ్వాసం బలపడేట్లు ఉపాధ్యాయులు ప్రయత్నం చేస్తారని ఆశించనైనది.

# విషయ సూచిక

## స్వాతంత్ర్యానంతరం భారతదేశం
## (క్రీ.శ. 1961 నుండి క్రీ.శ. 2000)


| క్ర.సం. | పాఠము పేరు | పుట సం. |
|---|---|---|
| 1. | చారిత్రక ఆధారాలు | 1 |
| 2. | భారతదేశం : 1960 తర్వాతి సంఘటనలు | 5 |
| 3. | భారతదేశం ముందున్న అంతర్గత సవాళ్ళు | 10 |
| 4. | ఆర్థికాభివృద్ధి | 15 |
| 5. | విద్యా ప్రస్థానం | 23 |
| 6. | స్త్రీ-ఇతర బడుగువర్గాల సాధికారత | 31 |
| 7. | విజ్ఞానం - సాంకేతిక పరిజ్ఞానం | 37 |
| 8. | పరిశ్రమలు - వ్యాపారం | 43 |
| 9. | మారుతున్న జీవనం : 1వ భాగం | 47 |
| 10. | మారుతున్న జీవనం : 2వ భాగం | 52 |



**S.O.I. Note :** The following foot notes are applicable : (1) © Government of India, Copyright : 2017. (2) The responsibility for the correctness of internal details rests with the publisher. (3) The territorial waters of India extend into the sea to a distance of twelve nautical miles measured from the appropriate base line. (4) The administrative headquarters of Chandigarh, Haryana and Punjab are at Chandigarh. (5) The interstate boundaries amongst Arunachal Pradesh, Assam and Meghalaya shown on this map are as interpreted from the "North-Eastern Areas (Reorganisation) Act. 1971," but have yet to be verified. (6) The external boundaries and coastlines of India agree with the Record/Master Copy certified by Survey of India. (7) The state boundaries between Uttarakhand & Uttar Pradesh, Bihar & Jharkhand and Chattisgarh & Madhya Pradesh have not been verified by the Governments concerned. (8) The spellings of names in this map, have been taken from various sources.


# సామర్థ్య విధానాలు

| క్ర. | విభాగం | సామర్థ్యం |
|---|---|---|
| 1. | చారిత్రక ఆధారాలు | ☐ చారిత్రక ఆధారాల వర్గీకరణ చేయగలుగుట.<br>☐ చారిత్రక ఆధారాల యొక్క అధ్యయనంలో ఆనాటి సంఘటనలను ఊహించగలుగుట, రమారమిగా అంచనావేయగల్గుట.<br>☐ చారిత్రక సందర్భాలను తగు విధంగా చదివి వాటి అర్థాన్ని చెప్పగల్గుట.<br>☐ చారిత్రక వస్తువులు, దస్తావేజులు, పుస్తకాలు, నాణాలు, ఇతర ఎలక్ట్రానిక్ సమాచారం సేకరించి భద్రపరచగలుగుట. అదేవిధంగా వాటి వర్గీకరణ వివిధ పద్ధతులలో చేయగలుగుట.<br>☐ చారిత్రక సంఘటనల అర్థాన్ని యదార్థ క్రమంలో అమర్చగల్గుట. |
| 2. | జాతీయనిర్మాణ సవాళ్ళు : 1వ భాగం | ☐ భారతదేశ స్వాతంత్ర్యానంతర పురోగమనంలోని చారిత్రక సంఘటనల యొక్క క్రమాన్ని సరియైన పద్ధతిలో చెప్పగల్గుట.<br>☐ భారతదేశం ముందున్న అంతర్గత సవాళ్ళను పరిశీలనాత్మక అధ్యయనం చేయగలుగుట.<br>☐ భారతదేశంలోని ఆర్థిక విధానాలు కాలానుగుణంగా మారుతూపోయాయని స్పష్టం చేయగల్గుట.<br>☐ ప్రపంచీకరణ మూలంగా ఏర్పడిన ఆర్థిక సంస్కరణల పరిణామాల పునర్విమర్శన చేయగల్గుట.<br>☐ ప్రైవేటీకరణ (యాజమాన్యీకరణ), సరళీకరణ, ప్రపంచీకరణ వీటి మూలంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో జరిగిన మార్పుల కారణాలను విశ్లేషించగలుగుట. |
| 3. | జాతీయనిర్మాణ సవాళ్ళు : 2వ భాగం | ☐ భారతదేశ విద్యా ప్రణాళికాభివృద్ధి దశను చెప్పగల్గుట.<br>☐ వివిధ సామాజిక సమస్యలను పరిష్కరించుటకు విద్య ఒక ముఖ్యమైన మాధ్యమము అని చెప్పగల్గుట.<br>☐ సమాజంలోని బడుగు వర్గాల అభివృద్ధికోసం వివిధ ప్రయత్నాలు, వాటి ప్రాముఖ్యతను గుర్తించుట.<br>☐ స్వాతంత్ర్యానంతర భారతదేశంలో విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానంలో అభివృద్ధి యొక్క ఉదాహరణలు చెప్పగల్గుట.<br>☐ పరిశ్రమలు, వ్యాపార రంగాలకు సంబంధించిన సంస్థల సమాచారాన్ని సేకరించి భారతదేశ ఆర్థిక వ్యవస్థపై వాటి పరిణామమును చెప్పగల్గుట.<br>☐ విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానంలోని అభివృద్ధి విషయంలో అభిమానాన్ని పెంచుకొనుట.<br>☐ అంతర్జాలం (ఇంటర్‌నెట్) సహాయంతో క్రొత్త క్రొత్త పరిశోధనల సమాచారాన్ని పొందుట. |
| 4. | మారుతున్న జీవనం | ☐ ప్రజాభిప్రాయ సేకరణలో, క్రియాశీల పౌర సమాజాన్ని ఏర్పరచుటలో ప్రసారమాధ్యమాల పాత్ర, బాధ్యతను గుర్తించగల్గుట.<br>☐ పట్టణీకరణ, గ్రామీణ జీవనవిధానాన్ని పోల్చి చెప్పగల్గుట.<br>☐ సామాజిక సమానత్వాన్ని వృద్ధిచేయు విషయంలో జాగృతి తీసుకరావడం.<br>☐ వైజ్ఞానిక దృష్టికోణాన్ని స్వీకరించగల్గుట. |

# 1 చారిత్రక ఆధారాలు

ఇప్పటి వరకు మనం భారతదేశ చరిత్రలోని ప్రాచీన, మధ్య, ఆధునిక యుగాల గురించి నేర్చుకొన్నాం. ఈ సంవత్సరం మనం స్వాతంత్ర్యానంతర కాలంలోని భారతదేశ చరిత్ర గురించి నేర్చుకోబోతున్నాం. ఆధునిక కాలంలోని చారిత్రక ఆధారాలు ప్రాచీన, మధ్యయుగాల నాటి ఆధారాలకంటే భిన్నంగా ఉన్నాయి. లిఖిత ఆధారాలు, భౌతిక ఆధారాలు, మౌఖిక ఆధారాలు, దృశ్య-శ్రవణ మాధ్యమంలోని ఆధారాల ద్వారా చరిత్ర నేర్చుకోవచ్చు. ఆధునిక కాలంలో మనం ప్రాంతీయ, రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలోని ఆధారాలను గమనించవలసి వస్తుంది. ఈ ఆధారాల సహాయంతో మనం చరిత్ర రాయవచ్చు.

**లిఖిత ఆధారాలు :** కింది ఆధారాలు లిఖిత ఆధారాలలో చేర్చబడ్డాయి.




**మీకు తెలుసా ?**

చారిత్రక దస్తావేజులు ఏ స్థలంలో జాగ్రత్త పరుస్తారో ఆ స్థలాన్ని 'అభిలేఖాగారం' అని అంటారు. భారతదేశ జాతీయ అభిలేఖాగారం న్యూఢిల్లీలో కలదు. ఇది ఆసియా ఖండంలో అన్నిటికంటె పెద్ద అభిలేఖాగారం.

ఆధునిక కాలంలో వార్తాపత్రికలు ఏ విధంగా ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభం వంటివో, అదే విధంగా అవి సమాచారాన్ని అందించు ప్రముఖ సాధనాలు కూడా. 1961 నుండి 2000 కాలవ్యవధిని గమనించినట్లయితే ప్రారంభంలో ముద్రణా మాధ్యమానికి ప్రత్యేకించి వార్తాపత్రికలకు ప్రత్యమ్నాయం లేదు అని అనిపించేది. భారతదేశంలో సరళీకరణ ప్రారంభమై (అంతర్జాలం) ఇంటర్‌నెట్ ప్రపంచమంతట వ్యాప్తిచెందినందున ముద్రణా మాధ్యమాలకు ప్రత్యమ్నాయం లభించింది. అయినప్పటికి ముద్రణా ప్రసారమాధ్యమాల సామర్థ్యం ఇప్పటికీ నిలిచి ఉంది.

**వార్తాపత్రికలు :** వార్తాపత్రికల ద్వారా మనకు జాతీయ, అంతర్జాతీయ సంఘటనలు, రాజకీయాలు, కళలు, క్రీడలు, సాహిత్యం, సామాజిక, సాంస్కృతిక సంఘటనలు తెలుస్తాయి. మానవ జీవనంతో ముడిపడియున్న విషయాలు వార్తాపత్రికలలో వస్తుంటాయి. జాతీయ స్థాయిలో పనిచేయు వార్తాపత్రికలు మన ప్రాంతీయ పత్రికలను (సంచికలను) ప్రారంభించాయి. వాటిలో వారి వివిధ విషయాల సమాచారాన్ని ఇచ్చే పూరక సంచికలు ఉంటాయి. ముద్రణా మాధ్యమంలో ఉద్యమాల యొక్క ముఖపత్రికలు, రాజకీయ పక్షాల దినపత్రికలు, వారపత్రికలు, మాసపత్రికలు, వార్షికపత్రికలు ముఖ్యమైనవి.

కొన్ని వార్తాపత్రికలు సంవత్సరంలో జరిగిన అన్ని ముఖ్య సంఘటనలను పునరావలోక సంచికలను సంవత్సరాంతంలో ప్రచురిస్తారు. అవి మనకు సంవత్సరం మొత్తంలో జరిగిన ముఖ్య సంఘటనలు అర్థం కావడానికి దోహదపడతాయి.

**ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (PTI) :** 1953 తర్వాత భారతదేశంలో అధిక సంఖ్యలో గల వార్తాపత్రికల కోసం అన్ని ముఖ్య సంఘటనల యొక్క ప్రాథమిక వివరాలు, ముఖ్యమైన విషయాలపై రచనలు వీటికోసం ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా అను ముఖ్యమైన సంస్థ కలదు. ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా వార్తలు, ఛాయా చిత్రాలు, ఆర్థిక, వైజ్ఞానిక విషయాలపై సంగతులు (లేఖనములు) వార్తాపత్రికలకు అందజేసింది. ప్రస్తుతం PTI ఆన్‌లైన్ సేవ ప్రారంభించింది. 1990వ దశకంలో పిటిఐ టెలిప్రింటర్స్ కాకుండా 'ఉపగ్రహ ప్రసారం' అను సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దేశమంతట వార్తలను పంపించడం ప్రారంభించింది. ఆధునిక భారతదేశం యొక్క చరిత్ర రాయడానికి ఈ సమాచారం అతి ముఖ్యమైనది.

**మీకు తెలుసా?**

ముద్రణా మాధ్యమంలో భారత ప్రభుత్వ ముద్రణా విభాగం తరపున ముద్రించబడు వార్షిక పత్రికలోని సమాచారం నమ్మదగినదిగా ఉంటుంది. ఉదా: సమాచార ప్రసారాల శాఖ 'INDIA 2000' అను వార్షిక సంబంధ గ్రంథాన్ని ప్రచురించింది. ఆ గ్రంథము 'పరిశోధన, అనుసంధాన ప్రశిక్షణ' అను విభాగాంతర్గతంగా తయారుచేయబడింది.

ఈ గ్రంథంలో భూమి, ప్రజలు, జాతీయ చిహ్నాలు, రాజకీయ వ్యవస్థ, రక్షణ, విద్య, సాంస్కృతిక సంఘటనలు, విజ్ఞాన-సాంకేతిక పరిజ్ఞానం లోని సంఘటనలు, పర్యావరణం, ఆరోగ్యం-కుటుంబ సంక్షేమం, సమాజ సంక్షేమం, ప్రసార మాధ్యమాలు, ప్రాథమిక ఆర్థిక సమాచారం, ఆర్థిక సరఫరా, ప్రణాళిక, వ్యవసాయం, నీటి సరఫరా, గ్రామీణాభివృద్ధి, ఆహార-పౌర సరఫరాలు, విద్యుచ్ఛక్తి, పరిశ్రమలు వ్యాపారం, రవాణా, వార్తాప్రసారాలు, శ్రమ, గృహ పథకం, న్యాయం, చట్టం, యువకులు-క్రీడా విభాగం మొదలగు అంశాల స్వరూపాన్ని సర్వసాధారణ ఉపయుక్తమైన సమాచారం వంటివి చేర్చబడినవి. ఈ విధమైన సమాచారాల ఆధారంగా మనకు చరిత్ర రాయడం వీలవుతుంది. వెబ్‌సైట్ : www.publicationsdivision.nic.in

**తపాల బిళ్లలు :** తపాల బిళ్లలు తనకుతాను ఏమి మాట్లాడలేకపోయినప్పటికి చరిత్రకారులు దానిని మాట్లాడిస్తారు. భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందిన నాటి నుండి నేటి వరకు తపాల బిళ్లలలో వివిధ మార్పులు జరుగుతూ వచ్చాయి. బిళ్లల ఆకారాలలో వైవిధ్యత, విషయాలలోని క్రొత్తదనం, రంగుల కలయిక మూలంగా తపాల బిళ్లలు మనకు మారుతున్న కాలంలోని విషయాలను తెలియజేస్తుంటాయి.

తపాల విభాగము రాజకీయ నాయకులపై, పుష్పాలపై, ప్రాణులు-పక్షులపై, ఏదైనా ఒక ఘటనపై, ఏదైన ఒక ఘటన యొక్క రజతోత్సవముపై, స్వర్ణోత్సవముపై, అమృత మహోత్సవముపై, శతాబ్ద, ద్విశతాబ్ద, త్రిశతాబ్ద పూర్తి సందర్భంగా బిళ్లలను తయారుచేస్తారు. అది చరిత్ర దృష్ట్యా విలువైనదిగా ఉంచబడుతుంది.


**మీకు తెలుసా?**

1977లో భారత ప్రభుత్వము జాల్ కూపర్ అను ప్రఖ్యాతమైన తపాల బిళ్లను ముద్రించింది. జాల్ కూపర్ అను నతడు 'తపాల బిళ్ల'ల విషయంపై ప్రపంచ స్థాయిలో అధ్యయనకారుడు. ముంబయిలోని పార్శి కుటుంబంలో జన్మించిన కూపర్ 'ఇండియాస్ స్టాంప్ జర్నల్'కు సంపాదకీయం చేశాడు. ఇతడు భారతదేశం లోని మొదటి తపాల బిళ్ల సంగ్రహణ సంస్థ సంస్థాపకుడుగా (First Philatelic Bureau) ఉండెను. అతడు 'ఎంపైర్ ఆఫ్ ఇండియా ఫిలాటెలిక్ సోసైటి'ని స్థాపించాడు. తర్వాత ఈ విషయంపై అతడు పుస్తకాలు రాసాడు. ఈ అభిరుచికి అతడు శాస్త్రీయ స్వరూపాన్ని ఇచ్చాడు. భారతీయ తపాల బిళ్లల అధ్యయనాన్ని ప్రపంచ స్థాయికి తీసుకరావడంలో అతని పాత్ర చాలా ఉంది. తపాల బిళ్లల సంగ్రహకారునిగా పనిని ప్రారంభించి ప్రపంచ స్థాయికి చేరుకొన్న కూపర్ యొక్క తోడ్పాటు అర్థం చేసుకోవడానికి అతనిపై ముద్రించిన తపాల బిళ్ల ఒక ముఖ్యమైన ఆధారం.




జాల్ కూపర్ తపాల బిళ్ల

**భౌతిక ఆధారాలు :** కింద నివ్వబడిన ఆధారాలు భౌతిక ఆధారాలలో పొందుపరచడమైంది.



**నాణెములు :** నాణెముల ద్వారా, మారుతున్న నోట్ల ముద్రణ ద్వారా మనకు చరిత్ర అర్థమవుతుంది. నోట్లను ముద్రించు పని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేస్తుంది. దాని ముఖ్య కార్యాలయం ముంబయిలో కలదు.



నాణెములు

1950 నుండి నేటివరకు గల నాణెములు వాటికి ఉపయోగించిన లోహాలు, వాటి ఆకారాలు, వాటిపైన గల విషయ వైవిధ్యం, నోట్లపైగల మహాత్మాగాంధీ చిత్రం ద్వారా మనకు సమకాలీన భారతదేశంలోని ముఖ్యమైన సమస్యలు అర్థమవుతాయి. ఉదా: జనాభాను నియంత్రణలో పెట్టుటకు సందేశాన్నిచ్చు నాణాలు, వ్యవసాయం - వ్యవసాయదారుల ప్రాముఖ్యతను తెలిపే నాణాలు.

**వస్తుప్రదర్శనశాలలు :** భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో ఆయా రాష్ట్రాల వైశిష్టతను తెలిపే వస్తుప్రదర్శన శాలలు ఉన్నాయి. అవి మనకు సమకాలీన కాలంలోని విషయాలు అర్థం చేసుకొనుటకు దోహదపడతాయి. (ఉదా: ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజు వస్తుప్రదర్శనశాల, పుణె నగరంలోని రిజర్వ్ బ్యాంకు యొక్క వస్తుప్రదర్శన శాల) ప్రభుత్వ వస్తుప్రదర్శన శాలలలాగే కొంతమంది సంగ్రాహకులు స్వంత వస్తుప్రదర్శన శాలలను నెలకొల్పుతారు. అవి అత్యంత వైశిష్టమైనవిగా ఉంటాయి. ఉదా: నాణెములు, నోట్లు, వివిధ ఆకారాలలోని దివ్వెలు, అడకత్తెరలు, క్రికెట్ ఆటవస్తువులు.

**మౌఖిక ఆధారాలు :** ఈ ఆధారాలలో జానపద కథలు, జానపద గీతాలు, సామెతలు, పద్యాల వంటివి ఇందులో ఉంటాయి. ఉదా: ఉమ్మడి మహారాష్ట్ర ఉద్యమంలో ప్రజాకవి అణ్ణాబావూ సాఠె, అమరకవి శేఖ్‌ల జానపదగేయాల ద్వారా కార్యకర్తలకు ప్రేరణ లభిస్తుండేది.

**దృశ్య-శ్రవణ ఆధారాలు :** దూరదర్శని, చలనచిత్రాలు, అంతర్జాలం (ఇంటర్‌నెట్) మొదలగు ఆధారాలను 'దృశ్య-శ్రవణ ఆధారాలు' అని అంటారు. వివిధ దేశీయ, విదేశీయ చానల్స్ (ప్రసారాలు) ఉదా: హిస్టరీ చానల్, డిస్కవరీ చానల్.



**చేసి చూడండి.**


ఒకానొక సంఘటన సాహిత్యంలో ఎలా ప్రతిబింబిస్తుందో, కవి ఒక సంఘటనను ఎలా చూస్తాడో దానికి ఒక ఉదాహరణగా కవి వర్యులు కుసుమాగ్రజ్ గారు భారత్-చైనా యుద్ధ నేపథ్యంపై రచించి 'ఆవాహన్' కవితను పేర్కొనవచ్చును.

*बर्फाचे तट पेटुनि उठले सदन शिवाचे कोसळते*
*रक्त आपुल्या प्रिय आईचे शुभ्र हिमावर ओघळते !*
*असुरांचे पद भ्रष्ट लागुनी आज सतीचे पुण्य मळे*
*अशा घडीला कोण करंटा तटस्थेने दूर खळे*
*कृतांत ज्वाला त्वेषाची ना कोणाच्या हृदयात जळे*
*साममंत्र तो सरे, रणाची नौबत आता धडधडते*
*रक्त आपुल्या प्रिय आईचे शुभ्र हिमावर ओघळते !*

ఈ విధమైన అనేక సంఘటనల ఆధారంగా రాయబడిన సాహిత్యాన్ని వెదకండి.

**ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (FTII) :** భారత ప్రభుత్వము పుణెలో 1960 సంవత్సరంలో జానపదవిద్య అందించాలనే ఉద్దేశంతో ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా అను సంస్థను నెలకొల్పింది. రాజకీయ, సామాజిక, కళలు, ఆటలు, సంస్కృతి వంటి వివిధ రంగాలలోని ముఖ్యమైన ఘటనల ఆధారంగా వార్తా వాహిని (వార్తా చలన చిత్రం) ఇండియన్ న్యూజ్ రివ్యూ అను సంస్థను రూపొందించారు. సమాజానికి నేతృత్వం వహించు వ్యక్తులు, దేశం కొరకు పాటుపడు వ్యక్తులు, ముఖ్యమైన స్థలాల సమాచారాన్ని ఇచ్చు లఘుచిత్రాలను (డాక్యుమెంటరీజ్) ఈ విభాగమే రూపొందించింది. ఆధునిక భారతదేశ చరిత్ర అధ్యయనం చేయడానికి ఈ వార్తా చలనచిత్రాలు, లఘుచిత్రాలు చాలా ఉపయోగకరమైనవి.

ఎఫ్‌టీఐఐ చిహ్నము



**చేసి చూడండి.**

దేశభక్తికి సంబంధించిన ఏయే చలనచిత్రాలు మీకు తెలుసు? మీకు నచ్చిన ఏదేని ఒక చిత్రాన్ని మీ మాటల్లో రసవత్తరంగా రాయండి.

ఇప్పటివరకు మనం ఆధునిక భారతదేశ చరిత్ర రాయడానికి ఉపయుక్తమైన కొన్ని ఆధారాలను చూశాం. ఇరవై ఒకటవ శతాబ్దకాలం ఎంత వేగంగా మారుతుందంటే ఈ ఆధారాలు కూడా తక్కువ పడతాయి. అందువలన ఇప్పుడు సహజంగానే కొత్త ఆధారాలు ముందుకు వస్తున్నాయి. ఉదా: ల్యాండ్ లైన్ టెలిఫోన్ నుండి మొబైల్ వరకు. ఈ ప్రయాణంలో 'పేజర్' అనబడే ఒక పరికరం సంప్రదింపుల కోసం ఉపయోగపడేది. అది ఎంత వేగంగా వచ్చిందో అంతే వేగంతో కనుమరుగైంది. అంతర్జాలం (ఇంటర్‌నెట్)లో లభించు పుష్కలమైన సమాచారం చరిత్ర అధ్యయనానికి మిక్కిలి ఉపయోగపడుతుంది. అయినప్పటికి సమాచారం సత్యమైనదా, యదార్థమైనదా పరీక్షించి తీసుకోవలసి ఉంటుంది.

చరిత్ర యొక్క అన్ని ఆధారాల సహాయంతో అధ్యయనం చేయడం సహజ సాధ్యమైంది. అదేవిధంగా ఈ అన్ని ఆధారాలు ఆధునిక కాలంలోనివి కావడంవల్ల అవి లభించుటకు సాధ్యమవుతుంది. చరిత్ర జీవితంలోని ప్రతి కోణాన్ని స్పృశించేది కావడం వల్ల ఆధారాలను భద్రపరిచే ప్రయత్నం జరగడం అన్ని స్థాయిల్లో కనిపిస్తుంది. అది మనం కూడా చేద్దాం.



## అభ్యాసం

1\. (అ) ఇచ్చిన పర్యాయాల నుండి సరియైన పర్యాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.

(1) భారతదేశ జాతీయ అభిలేఖాగారం ....................లో కలదు.

(అ) పుణె (ఆ) న్యూఢిల్లీ

(ఇ) కోల్‌కత్తా (ఈ) హైదరాబాద్

(2) దృశ్య-శ్రవణ ఆధారాలలో .................. ఆధారాన్ని పొందుపరిచారు.

(అ) వార్తాపత్రిక (ఆ) దూరదర్శని

(ఇ) ఆకాశవాణి (ఈ) పక్షపత్రికలు

(3) భౌతిక ఆధారాలలో ...................... ఉండవు.

(అ) నాణేలు (ఆ) అలంకారాలు

(ఇ) భవనాలు (ఈ) సామెతలు

(ఆ) కింది వాటిలో తప్పు జతను గుర్తించి తిరిగి రాయుము.

| వ్యక్తి | | విశేషము |
|---|---|---|
| జాల్ కూపర్ | - | తపాలబిళ్ల అభ్యాసకుడు |
| కుసుమాగ్రజ్ | - | కవి |
| అణ్ణాభావూసాఠె | - | ప్రజాకవి |
| అమర్ శేఖ్ | - | చిత్ర సంగ్రహకుడు |

2\. లఘుటీకలు రాయండి.

(1) లిఖిత ఆధారాలు (2) ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

3\. కారణాలు రాయండి.

(1) తపాలశాఖ తపాలబిళ్లల మాధ్యమం ద్వారా భారతీయ సంస్కృతి యొక్క పరంపరను, ఐక్యతను కాపాడే ప్రయత్నం చేస్తుంది.

(2) ఆధునిక భారతదేశ చరిత్ర రాయడానికి దృశ్య-శ్రవణ మాధ్యమాలు ముఖ్యమైనవి.

### ఉపక్రమం

(1) పాఠశాల హస్తలిఖిత/వార్తా చలనచిత్రం తయారుచేయండి.

(2) Archaeologicl Survey of India అను భారత ప్రభుత్వ ఆధీనంలోని సంకేతస్థలంలో వివిధ సమాచార చిత్రాలను చూడండి.

(3) మీ గ్రామ చరిత్రను రాయడానికి ఏ ఆధారాన్ని వాడుతావు? అదే ఆధారం సహాయంతో మీ గ్రామ చరిత్రను రాయండి.

# 2 భారతదేశం : 1960 తర్వాతి సంఘటనలు

క్రీ.శ. 1947లో భారతదేశం స్వతంత్రమైంది. 1950లో సంవిధానాన్ని స్వీకరిస్తూ భారతదేశం సార్వభౌమ ప్రజాస్వామ్య దేశంగా రూపొందింది. భారతీయ సమాజం బహుజనమైన దైనందున ఈ సమాజంలో వివిధ భాషల, మతాల, వంశాల, జాతుల ప్రజలు ఒకేచోట నివసిస్తున్నారు.

స్వాతంత్ర్యం పొందిన తర్వాత ప్రారంభంలో భారతదేశానికి ఆర్థిక, రాజకీయ, సామాజికాభివృద్ధి సమస్యను పరిష్కరించవలసి ఉండెను. ప్రణాళికా సంఘ నిర్మాణం పారిశ్రామికీకరణకు ప్రాముఖ్యతనిచ్చి ఆర్థికాభివృద్ధి సాధించుటకు, దేశంలోని దారిద్ర్య సమస్యను నిర్మూలించుటకు ఒక మార్గంగా వీటిని స్వీకరించడమైంది. విజయవంతమైన ఎన్నికల నిర్వహణ, ప్రజాస్వామ్య సంప్రదాయాలపై విశ్వాసం మూలంగా మనం రాజకీయ స్థిరత్వం పొందుటకు వీలైంది. దీనితోపాటు బలహీన వర్గాల అభివృద్ధి కార్యక్రమాలు, విధానాలు పొందుపరచబడిన అనేక సామాజిక సంస్కరణలు ప్రత్యక్షంగా తీసుకువచ్చే ప్రయత్నం జరిగింది.

**1960వ దశాబ్దం :** భారతదేశ రాజకీయ పరిస్థితిపై పరిణామం చూపించు అనేక సంఘటనలు 1960వ దశాబ్దంలో జరిగాయి. పోర్చుగీసు వారి రాచరిక ఆధీనంలోగల గోవా, దమన్, డయ్యూ ప్రాంతాలు ముక్తినొంది అవి భారతీయ సమాఖ్య దేశంలోని భాగాలయ్యాయి. ఉత్తరదిశవైపు సరిహద్దు రేఖపై భారత-చైనా దేశాల మధ్య ఉద్రిక్తత 1950 నుండి పెరుగుతూ ఉంది. ఆ ఉద్రిక్తత పరిణామం చివరికి రెండు దేశాల మధ్య సరిహద్దు విషయమై యుద్ధం జరిగింది. ఈ యుద్ధం మాక్‌మోహన్ (1962) రేఖా ప్రాంతంలో జరిగింది.

భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిన తర్వాత కాలంలో ప్రధానమంత్రి పండిత జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశానికి నేతృత్వం వహించారు. అతడు భారతదేశ విదేశాంగ విధాన శిల్పకారుడు. సామాజిక - ఆర్థికాభివృద్ధికి ఆయన తీసుకున్న ప్రాధాన్యత అత్యంత అమూల్యమైనది.



పండిత జవహర్‌లాల్ నెహ్రూ

1964లో భారతదేశ ప్రధానమంత్రి పండిత నెహ్రూ పరమపదించాడు. ఆ తర్వాత లాల్‌బహదూర్ శాస్త్రి భారతదేశానికి ప్రధానమంత్రి అయ్యాడు. అతని పదవీ కాలంలో భారత-పాకిస్తాన్ దేశాల మధ్య కాశ్మీర్ సమస్యపై మళ్ళీ ఒక యుద్ధం జరిగింది. సోవియట్ యూనియన్ రెండు దేశాల మధ్య మధ్యవర్తిత్వం చేసే ప్రయత్నం చేసింది.



లాల్‌బహదూర్ శాస్త్రి

'జై జవాన్, జై కిసాన్' అను నినాదం లాల్ బహదూర్ శాస్త్రిగారే ఇచ్చారు. దాని ద్వారా అతడు భారతీయ రైతుల, భారతీయ జవానుల ఔన్నత్యాన్ని తెలియజెప్పారు. 1966లో తాష్కంద్‌లో లాల్‌బహదూర్ శాస్త్రిగారు పరమపదించాడు.

1966లో శ్రీమతి ఇందిరా గాంధీ భారతదేశ ప్రధానమంత్రి అయ్యింది. వారి పదవీకాలంలో పాకిస్తాన్ యొక్క తూర్పు పాకిస్తాన్ పట్ల దౌర్జన్యపూరితమైన ధోరణి తూర్పు పాకిస్తాన్‌లో పెద్ద ఆందోళన నిర్మాణమగుటకు కారణభూతమైంది.



ఇందిరా గాంధీ

ఈ ఆందోళనకు శేఖ్ ముజీబుర్ రహమాన్ నాయకత్వం వహించాడు. ఆయన నాయకత్వంలో తూర్పు పాకిస్తాన్ ముక్తినొందింది. తూర్పు పాకిస్తాన్ సమస్య యొక్క పరిణామం భారతదేశంపై కూడా పడింది, కారణం కోట్లాది శరణార్థులు అక్కడి నుండి భారతదేశానికి వచ్చారు.

**1970వ దశాబ్దం :** 1971లో భారత-పాకిస్తాన్ యుద్ధం జరిగింది. దాని పరిణామం స్వతంత్ర బంగ్లాదేశ్ నిర్మాణం జరిగింది. శాంతి స్థాపనకై అణు శక్తిని ఉపయోగించుకొనుట మన విధానంలోని ఒక భాగమని భారతదేశం 1974 రాజస్తాన్‌లోని పోఖ్రాన్ భూగర్భంలో అణు పరీక్షలు జరిపింది. 1975లో సిక్కింలోని ప్రజలు భారతీయ సమాఖ్యదేశంలో

విలీన పక్షాన ఓటు వేసారు. దాని అనుసారంగా సిక్కింకు భారతీయ సమాఖ్యదేశంలో రాష్ట్ర హోదా లభించింది.

ఈ దశాబ్దంలో భారతదేశ రాజకీయ పరిస్థితి అస్థిరమైంది. 1974లో శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నికల ప్రచారానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని దురుపయోగం చేశారని అలహాబాద్ హైకోర్టు తీర్పునిచ్చింది. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సమ్మెలు, నిషేధాలు జరిగాయి. వీటి మధ్య జయప్రకాశ్ నారాయణ నాయకత్వంలో జరిగిన ఆందోళన మూలంగా పరిస్థితి మరింత జటిలమైంది. దేశంలో చట్టాలు, సుపరిపాలనా వ్యవస్థ దెబ్బతింది. ప్రభుత్వం సంవిధానంలోని అత్యవసర పరిస్థితి ఏర్పాటు ఆధారంగా జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. అత్యవసర పరిస్థితి కాలంలో భారత పౌరుల ప్రాథమిక హక్కులు రద్దు చేయబడ్డాయి. అత్యవసర పరిస్థితి మూలంగా భారత పరిపాలనా వ్యవస్థలో క్రమశిక్షణ వచ్చింది, కాని దానితోపాటు మానవ హక్కులు కూడా కుదింపబడ్డాయి. జాతీయ అత్యవసర కాలం 1975 నుండి 1977 వరకు కొనసాగింది. తర్వాత సాధారణ ఎన్నికలు జరపబడ్డాయి.

అత్యవసర పరిస్థితి యొక్క నేపథ్యంలో అనేక ప్రతిపక్షాలు ఏకమై జనతా పార్టీని ఏర్పాటు చేశాయి. నూతనంగా స్థాపించబడిన జనతా పార్టీ చేతిలో శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఈ సాధారణ ఎన్నికల్లో దారుణంగా పరాజయం పాలయ్యింది. మురార్జీ దేశాయి ప్రధానమంత్రి అయ్యాడు. అతని నేతృత్వంలోని జనతా పార్టీ ప్రభుత్వంలోని పరస్పర భేదాభిప్రాయాల మూలంగా ప్రభుత్వం ఎక్కువ కాలం నిలువలేకపోయింది. తర్వాత చరణ్ సింగ్ ప్రధానమంత్రి అయ్యాడు. అతని ప్రభుత్వం స్వల్పకాలం నిలిచింది. 1980లో తిరిగి ఎన్నికలు జరిగాయి. శ్రీమతి ఇందిరా గాంధీగారి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చింది.

**1980వ దశాబ్దం :** ఈ దశాబ్దంలో భారత రాజకీయ వ్యవస్థకు అనేక క్రొత్త సవాళ్ళను ఎదుర్కోవలసి వచ్చింది. పంజాబ్‌లోని సిక్కులు ప్రత్యేక ఖలిస్తాన్ రాష్ట్రం కావాలని ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళన అత్యంత ఉగ్రరూపాన్ని దాల్చింది. ఈ ఆందోళనలో పాకిస్తాన్ మద్దతు ఉండెను. 1984లో అమృతసర్‌లోని స్వర్ణ దేవాలయంలో ఆశ్రయం పొందిన తీవ్రవాదులను బయటకు రప్పించడానికి భారతీయ సైన్యాన్ని పంపించవలసి వచ్చింది. శ్రీమతి ఇందిరా గాంధీ యొక్క రక్షక దళంలోని సిక్కు రక్షకులే ఆమెను హత్య చేశారు. అదే కాలంలో ఈశాన్య భారతదేశంలో ఉల్ఫాసంస్థ నాయకత్వంలో పెద్ద ఆందోళన జరిగింది.

1984లో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా దేశ పగ్గాలను చేబట్టారు. అతడు భారత ఆర్థికవ్యవస్థ, విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం వంటి రంగాలలో అనేక మార్పులను తీసుకవచ్చే ప్రయత్నం చేశాడు. శ్రీలంకలో అల్పసంఖ్యాకులైన తమిళుల సమస్యను పరిష్కరించడానికి రాజీవ్ గాంధీ ముందంజ వేశాడు. తమిళ సముదాయానికి దేశాంతర్గతంగా స్వయం ప్రతిపత్తిని కల్పించాలనే ఐక్య శ్రీలంక భావనకు అతడు మద్దతునిచ్చాడు. అయినప్పటికి అతని ఆ ప్రయత్నాలకు తగిన ఫలితం దక్కలేదు.


రాజీవ్ గాంధీ

రక్షణ సామగ్రి ప్రత్యేకించి బోఫోర్స్ కంపెనీ నుండి సుదూర లక్ష్యాలను ఛేదించే ఫిరంగుల కొనుగోలు సందర్భంలో జరిగిన అవినీతి ఆరోపణ కేసులో అతనిపై చాలా విమర్శలు వచ్చాయి. రాజకీయ అవినీతి ఆ కాలంలో ఎన్నికల్లో ఒక ముఖ్యమైన అంశంగా మారింది. ఈ సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పక్షం ఓడిపోయింది. తర్వాత వివిధ పక్షాలు ఒక్కటై జనతాదళ్‌గా ఏర్పడడం, విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ భారతదేశ ప్రధానమంత్రి కావడం జరిగింది. ఇతర వెనుకబడిన వర్గాల రిజర్వేషన్ విధానంలో అతని పాత్ర అత్యంత కీలకమైంది. పక్షంలోని అంతర్గత కలహాలమూలంగా అతడు ఎక్కువ కాలం ప్రధానమంత్రి పదవిలో కొనసాగలేకపోయాడు. 1990లో చంద్రశేఖర్ భారతదేశ ప్రధానమంత్రి అయ్యాడు. అతని ప్రభుత్వం కూడా స్వల్ప కాలమే నిలిచింది. 1991లో ఎన్నికల ప్రచార వ్యవధిలో శ్రీలంకలోని లిట్టే (LTTE) అను సంస్థ రాజీవ్ గాంధీని హత్య చేసింది.

1980వ దశాబ్దాంతంలో జమ్మూ-కాశ్మీర్‌లో అసంతోషం మొదలైనట్లు కనిపిస్తుంది. అక్కడి తీవ్రవాద కార్యకర్తలు కాశ్మీర్

పండితులను అక్కడి నుండి తరిమేసే ప్రయత్నం చేశారు. ఆ సమస్య మరింత ముదిరిపోయి అది ఇప్పుడు ఉగ్రవాద రూపాన్ని దాల్చించి.

**1991 తర్వాత మార్పు :** ప్రపంచ - భారతదేశ చరిత్రలో 1991వ సంవత్సరం ముఖ్యమైన మార్పులదిగా నిర్ణయించారు. సోవియట్ యూనియన్ ఈ కాలంలో విచ్ఛిన్నమైంది. ప్రపంచంలో ప్రచ్ఛన్నయుద్ధం ముగిసింది. భారతదేశంలో పి.వి. నరసింహారావు నేతృత్వంలోని ప్రభుత్వం భారత ఆర్థికవ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చింది. అదేకాలంలో అయోధ్యలో రామ జన్మభూమి మరియు బాబరీ మసీదు సమస్య తెరమీదికొచ్చింది.

1996 నుండి 1999 కాలంలో భారతదేశ లోకసభలో ఏ పక్షానికి స్పష్టమైన ఆధిక్యత లభించలేదు. అందువలన అనేక ప్రధానమంత్రులు ఈ కాలంలో అధికారంలోకి వచ్చినట్లు కనిపిస్తుంది. అందులో అటల్‌బిహారీ వాజ్‌పేయి, హెచ్.డి. దేవెగౌడ, ఇంద్రకుమార్ గుజరాల్ ఉండిరి. చివరగా 1999లో భారతీయ జనతా పార్టీ నాయకత్వంలో జాతీయ ప్రజాస్వామ్య కూటమి అధికారంలోకి వచ్చింది. అటల్‌బిహారీ వాజ్‌పేయి భారతదేశ ప్రధానమంత్రి అయ్యాడు.

అటల్‌బిహారీ వాజ్‌పేయి పాకిస్తాన్‌తో సంప్రదింపులు జరిపే ప్రయత్నం చేశారు కాని ఫలితం దక్కలేదు. 1998లో భారతదేశం మరికొన్ని అణుపరీక్షలు జరిపి తనకుతాను అణ్వస్త్రధారీ దేశంగా ప్రకటించుకుంది. 1999లో కార్గిల్ ప్రాంతంలో కాశ్మీర్ సమస్యపై భారత-పాకిస్తాన్‌ల మధ్య మళ్ళీ ఒక యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో కూడా భారతదేశం పాకిస్తాన్‌ను ఓడించింది.


అటల్ బిహారీ వాజ్‌పేయి

**భారతీయ ఆర్థికవ్యవస్థ :** ఆర్థికవ్యవస్థ యొక్క ఆధునీకీకరణ, ఆర్థిక స్వావలంబన, సామాజిక న్యాయంతోపాటు సామ్యవాద సమాజ నిర్మాణం ఇవి భారతదేశ స్వాతంత్ర్యం నుండే భారతదేశ ఆర్థికవ్యవస్థ యొక్క విశిష్టతలుగా ఉన్నాయి. భారతదేశంలో పరిశ్రమలు నెలకొల్పి ఆధునీకరణ, స్వావలంబనను పొందవలసి ఉండెను. ప్రణాళికల ద్వారా సామాజిక న్యాయంపై ఆధారపడిన ఆర్థికవ్యవస్థను అస్తిత్వంలోకి తీసుకరావల్సి ఉండెను. అందువలన ప్రణాళికా సంఘం రూపొందించబడింది. తద్వారా పంచవర్ష ప్రణాళికలను ప్రారంభించాల్సి వచ్చింది.

1991లో పి.వి. నరసింహారావు ప్రభుత్వం ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టడం ప్రారంభించింది. ఈ ఆర్థిక సంస్కరణలను ఆర్థిక సరళీకరణ అని అంటారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఈ విధానంవల్ల అభివృద్ధి చెందింది. భారతదేశంలో విదేశీ పెట్టుబడులు పెరిగాయి. పరిశ్రమలు, వైజ్ఞానిక రంగంలో ప్రసిద్ధ పారిశ్రామికవేత్తలైన భారతీయులు భారత ఆర్థికవ్యవస్థను సంస్కరించడంలో సహాయపడిరి. సమాచార సాంకేతిక రంగంలోని పరిశ్రమలు ఉపాధినిచ్చు నూతన అవకాశాన్ని కల్పించాయి. 1991 తర్వాత జరిగిన ఈ మార్పులను 'ప్రపంచీకరణ' అని కూడా వర్ణించడం జరుగుతుంది.

**విజ్ఞానం-సాంకేతిక పరిజ్ఞానం :** భారతదేశం స్వయం సమృద్ధికోసం ఏ ప్రయత్నాలు చేసిందో వాటిలో రెండు ముఖ్యమైన సంఘటనలను పేర్కొన వచ్చును. 1965లో ప్రారంభమైన హరితవిప్లవం యొక్క జనకుడు డా. ఎమ్.ఎస్. స్వామినాథన్. అతడు నూతన శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆహార పదార్థాల ఉత్పత్తిని పెంచాడు. డా. వర్గీస్ కురియన్ పాల ఉత్పత్తిలో సహకారోద్యమ ప్రయోగంతో భారతదేశంలో పాల ఉత్పత్తి అధిక ప్రమాణంలో పెరిగింది. దీనినే 'క్షీరవిప్లవం' అని అంటారు.

అణుశక్తి, అంతరిక్ష పరిశోధనా రంగాలలో భారతదేశం అధిక ప్రగతిని సాధించింది. డా. హోమిబాబా భారతదేశంలో అణుశక్తి కార్యక్రమానికి పునాది వేశాడు. అణుశక్తి యొక్క ఉపయోగం విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, ఔషధాలు, రక్షణ వంటి శాంతిని కలిగించే కార్యాలు చేయుటకు భారతదేశం యొక్క ప్రాధాన్యత ఉండెను. అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానంలో కూడా భారతదేశం గట్టి కృషి చేసింది. 1975లో 'ఆర్యభట్ట' అను మొదటి ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపింది. నేడు భారతదేశం వద్ద ఒక విజయవంతమైన అంతరిక్ష కార్యక్రమం ఉండటంతో దాని ద్వారా అనేక ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపింది. దూరసంచార రంగంలో కూడా అభివృద్ధి జరిగింది.

**సామాజిక రంగంలో మార్పు :** ఈ మధ్య కాలంలో భారతదేశ సామాజిక రంగంలో అనేక ముఖ్యమైన మార్పులు జరిగాయి.

వాటిలో కొన్ని మార్పులు స్త్రీల సాధికారతకు సంబంధించిన సమస్యలైతే, మరికొన్ని పీడిత వర్గాల అభ్యున్నతికోసం స్వీకరించబడిన విధానాలకు సంబంధించినవి. దేశంలో స్త్రీ-శిశు సర్వతోముఖాభివృద్ధి సాధించుటకొరకు 1985లో మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధీనంలో 'స్త్రీ-శిశు సంక్షేమ విభాగం' ఏర్పాటు చేయబడింది. స్త్రీలకు సామాజిక న్యాయం యొక్క హామీ లభించాలని, ప్రణాళికల అమలులో సహాయం పొందాలని ఏ చట్టాలనైతే రూపొందించారో వాటిలో వరకట్న నిషేధ చట్టం, సమాన వేతన చట్టాలు ఉన్నాయి. 73వ, 74వ సంవిధాన సవరణ ద్వారా స్థానిక స్వపరిపాలనా సంస్థలలో స్త్రీలకు కొన్ని స్థానాలు కేటాయించబడినవి.

జాతి వ్యవస్థ మూలంగా భారతీయ సమాజంలోని కొన్ని జాతుల వారు గౌరవం, సమాన అవకాశాల నుండి వంచితులవుతున్నారని సంవిధాన కర్తలకు అనిపించింది. ఈ సమస్యకు పరిష్కారం వెదకడానికి 1953లో 'కాకాసాహెబ్ కాలేల్కర్ కమిటీ' స్థాపించడం జరిగింది. 1978లో బి.పి. మండల్ అధ్యక్షతన వెనుబడిన వర్గాల వారి సమస్యలపై ఆలోచించడానికి మరొక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ సేవల, సంస్థలలో వెనుకబడిన జాతుల వారికి తగిన ప్రతినిధిత్వం లభింపజేయుట కొరకు రిజర్వేషన్ విధానాన్ని స్వీకరించడమైనది. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల జాతులకు అగ్రకులాల వారి వల్ల భయం, హింస, దౌర్జన్యం వంటి వాటి నుండి విముక్తిని కల్గిస్తూ ప్రతిష్టతో, ఆత్మగౌరవంతో జీవించాలని 1989లో ప్రభుత్వం 'అత్యాచార విరోధి' (అట్రాసిటీ) చట్టాన్ని సమ్మతించింది.

**ప్రపంచీకరణం :** ప్రపంచీకరణం ఆర్థిక, రాజకీయ, శాస్త్ర-సాంకేతిక పరిజ్ఞానం, సమాజం-సంస్కృతి వంటి అన్ని రంగాలలో మార్పును తీసుకొచ్చింది. వీటిలో కొన్ని మార్పుల గురించి పై పరిచ్ఛేదాలలో చర్చించాం. ప్రపంచ స్థాయిలోని అనేక రంగాలలో ఒక ముఖ్యమైన దేశంగా భారతదేశం ఆవిర్భవించింది. G–20, BRICS (Brazil, Russia, India, China, South Africa) వంటి అంతర్జాతీయ సంస్థలలో భారతదేశం ఒక ముఖ్యమైన సభ్యదేశం. దూరసంచార సాంకేతిక పరిజ్ఞాన రంగాలలో ఒక ముఖ్యమైన విప్లవాన్ని భారతదేశం అనుభవించింది.

చరవాణి (మొబైల్) - అంతర్జాలం సేవ (ఇంటర్నెట్), ఉపగ్రహాలపై ఆధారపడిన దూరసంచారసేవ భారతదేశమంతట వ్యాపించింది. రాజకీయ రంగంలో కూడా ఒక స్థిరమైన ప్రజాస్వామ్యం ఎలా విజయవంతంగా పనిచేస్తుందో దాన్ని భారతదేశం ప్రపంచానికి చూపించింది. దాని పరిణామం భారతీయ ప్రజల, ప్రత్యేకించి యువకుల జీవనశైలిలో చాలా మార్పు వచ్చింది. ఈ మార్పు వారి ఆహారపు అలవాట్లు, వస్త్రధారణ, భాష, అవగాహన వీటి ద్వారా గోచరిస్తుంది.

రాబోవు పాఠంలో మనం భారతదేశం ముందున్న కొన్ని అంతర్గత సవాళ్ళ గురించి అధ్యయనం చేయబోతున్నాం.



## అభ్యాసం

1\. (అ) ఇచ్చిన పర్యాయాల నుండి సరియైన పర్యాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.

(1) శ్రీలంకలోని అల్పసంఖ్యాక తమిళుల సమస్యను పరిష్కరించడానికి ముందంజ వేసిన ప్రధానమంత్రి .............

(అ) రాజీవ్ గాంధీ (ఆ) శ్రీమతి ఇందిరా గాంధీ

(ఇ) హెచ్.డీ. దేవెగౌడ (ఈ) పి.వి. నరసింహారావు

(2) భారతీయ హరిత విప్లవ జనకుడు ...............

(అ) డా. వర్గీస్ కురియన్ (ఆ) డా. హోమి బాబా

(ఇ) డా. ఎమ్.ఎస్ స్వామినాథన్ (ఈ) డా. నార్మేన్ బోర్లాగ్

(ఆ) కింది వాటిలో తప్పు జతను గుర్తించుము.

(1) ఇందిరా గాంధీ - అత్యవసర పరిస్థితి

(2) రాజీవ్ గాంధీ - విజ్ఞానం-సాంకేతిక పరిజ్ఞానంలో సంస్కరణలు

(3) పి.వి. నరసింహారావు - ఆర్థిక సంస్కరణలు

(4) చంద్రశేఖర్ - మండల కమీషన్

2. (అ) పాఠంలోని (ఆశయం) ఇతివృత్తం సహాయంతో ప్రధానమంత్రులు వారి కాలావధి యొక్క కాలానుక్రమ పట్టికను తయారుచేయండి.

(ఆ) కింది భావనలను స్పష్టం చేయండి.

(1) ప్రపంచీకరణ

(2) క్షీర విప్లవం

3. (అ) కింది వ్యాఖ్యలకు సరైన కారణాన్ని స్పష్టం చేయండి.

(1) మురార్జీ దేశాయ్ ప్రభుత్వం స్వల్పకాలం నిలిచింది.

(2) అమృత్‌సర్‌లోని స్వర్ణ మందిరంలోకి సైన్యాన్ని పంపవలసి వచ్చింది.

(3) భారతదేశంలో ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటు చేయవలసి వచ్చింది.

(ఆ) కింది ప్రశ్నలకు 25 నుండి 30 పదాలలో జవాబు రాయండి.

(1) ప్రపంచ - భారతదేశ చరిత్రలో 1991 ముఖ్యమైన సంస్కరణల సంవత్సరంగా ఎలా నిర్ణయించబడింది?

(2) భారతీయ ఆర్థికవ్యవస్థ యొక్క విశిష్టతలు ఏవి?

4. పాఠం సహాయంతో భారతదేశం ముందున్న అంతర్గత బాహ్య సవాళ్ళు, భారతదేశం యొక్క బలస్థానాల పట్టికను పూరించండి.

| భారతదేశం ముందున్న సవాళ్ళు | బల స్థానాలు |
|---|---|
| ఉదా., భారత పాకిస్తాన్ యుద్ధం | భిన్నత్వంలో ఏకత్వం |
| .................................. | ............................ |
| .................................... | అణ్వస్త్ర సంసిద్ధత |
| వేర్పాటువాదం | ............................ |

## ఉపక్రమం

(1) భారత - పాకిస్తాన్ యుద్ధంలో పరాక్రమాన్ని ప్రదర్శించిన భారతీయ సైనికుల సమాచారాన్ని సేకరించండి.

(2) కార్గిల్ యుద్ధంలోని పరాక్రమ వీరుల ఛాయాచిత్రాలను సేకరించండి.

(3) ఇప్పటివరకు భారతదేశ ప్రధానమంత్రులుగా పనిచేసిన వారి చిత్రాలను ప్రోగుచేయండి.

(4) డా. హోమిబాబా అణు పరిశోధన కేంద్రం యొక్క సమాచారాన్ని సంగ్రహించండి.

(5) పాల ఉత్పత్తుల నుండి ఏయే వృత్తులు నడుస్తాయి వాటి ఛాయాచిత్రాలతో సహా సమాచారాన్ని పొందండి.

# 3 భారతదేశం ముందున్న అంతర్గత సవాళ్ళు

ఈ పాఠంలో మనం భారతదేశం ముందున్న కొన్ని అంతర్గత సవాళ్ళ గురించి తెలుసుకోబోతున్నాం. వేర్పాటువాద ఉద్యమాలు, ఈశాన్య భారతదేశంలోని సమస్యలు, నక్సలిజం, కులతత్వం, ప్రాంతీయతత్వం, ఈ క్రమంలో భారతదేశం ముందున్న అంతర్గత సవాళ్ళను మనం అధ్యయనం చేయబోతున్నాం.

**పంజాబ్‌లో అసంతృప్తి :** పంజాబ్ రాష్ట్రంలో అకాలీదళ్ అనే ప్రముఖ రాజకీయ పక్షం (పార్టీ) ఉండేది. 1973లో అకాలీదళ్ 'ఆనందపూర్ సాహిబ్' తీర్మాణంను అనుమతించింది. దీనిననుసరించి చండీగఢ్‌ను పంజాబ్‌కు ఇవ్వాలని, ఇతర రాష్ట్రాలలో పంజాబీ భాష మాట్లాడే ప్రాంతాలను పంజాబ్‌లో కలపాలనీ, సైన్యంలో పంజాబీల సంఖ్యను పెంచాలనీ, పంజాబ్ రాష్ట్రానికి అధిక స్వయం ప్రతిపత్తిని ఇవ్వాలని ఇలాంటి అనేక అంశాలు ఆ తీర్మాణంలో కోరబడినవి. 1977లో అకాలీదళ్ పంజాబ్‌లో అధికారంలోకి వచ్చింది. వారు అధికారంలోకి రావడంతో క్రితం కోరిన కోర్కెలతో బాటు పంజాబ్‌కు నదీజలాల పంపిణీలో నీటి ప్రమాణం పెంచి ఇవ్వమని, అమృత్‌సర్ పట్టణానికి పవిత్ర పట్టణం అను బిరుదును ఇవ్వమని ఈ కోర్కెలను కోరడం జరిగింది.

1980లో పంజాబ్‌లో 'స్వతంత్ర ఖలిస్తాన్' అనే ఉద్యమాన్ని ప్రధానంగా తీసుకున్నారు. ఈ కాలంలో సంత్ హరిచరణ్‌సింగ్ లోంగోవాల్ అకాలీదళ్‌కు నేతృత్వం వహించుచుండెను. అతడు స్వర్ణమందిరంలో కూర్చొని తన కార్యకర్తలకు ప్రదర్శనలిమ్మని సూచనలిస్తుండేవాడు. స్వర్ణ మందిరం యొక్క రెండవవైపు విప్లవ కారుడైన ఖలిస్తాన్ వాది జర్నైల్ సింగ్ భింద్రన్‌వాలే చుట్టు సాయుధ సహచరులు చేరసాగారు. ఈ కాలంలో ఉగ్రవాదంతో తీవ్రమైన ఘాతుకాలకు పాల్పడుట ప్రారంభమైనది. 1981లో సంపాదకుడు లాలా జగత్‌నారాయణ్ యొక్క హత్యా సంఘటనలో బింద్రన్‌వాలేను అరెస్టు (నిర్భందించారు) చేశారు. ఆ తరువాత పరిస్థితి ఇంకా విషమించింది. దీనితో 1983లో పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన అమలులోకి వచ్చింది. భింద్రన్‌వాలే అకాల్ తఖ్త్ అనే ఆధ్యాత్మిక స్థలంలో తలదాచుకొనెను. భింద్రన్‌వాలే అనుచరులు స్వర్ణమందిరం పరిసరాలను తమ ఆధీనంలోకి తెచ్చుకొని అక్కడ ఇసుక సంచుల దొంతరను ఏర్పాటు చేసుకొనిరి. ఆ పరిసరాలకు కోట స్వరూపం వచ్చింది. దీనితో పంజాబ్‌లో శాంతికి ముప్పు వాటిల్లింది. ప్రజాస్వామ్యం ముందు ఇది ఒక పెద్ద సవాల్‌గా ఏర్పడింది.

**ఆపరేషన్ బ్లూ స్టార్ :** స్వర్ణమందిరం నుండి తీవ్రవాదులను బయటికి రప్పించే ముఖ్యమైన పనిని జనరల్ కుల్‌దీప్‌సింగ్ బ్రార్‌కు అప్పగించిరి. 3 జూన్ 1984 రోజు ఉదయం 'ఆపరేషన్ బ్లూ స్టార్' సైనిక చర్యను ప్రారంభించెను. జూన్ 6న ఈ సైనిక చర్య ముగిసింది. ఈ సైనిక చర్యలో భారతీయ సైన్యం విలక్షణమైన సంయమనాన్ని పాటించి పనిచేసింది. బింద్రన్‌వాలేతో బాటు ఇతర ఉగ్రవాదులు చంపబడ్డారు. ఇంతటితో ఈ చర్య ముగిసింది. దీని తర్వాత 1986లో స్వర్ణమందిరంలో తిరిగి ఒకసారి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడమైనది. దీనినే 'ఆపరేషన్ బ్లాక్ థండర్' అని అంటారు. దీని తర్వాత పంజాబ్‌లో శాంతి స్థాపన వేగవంతమైనది.



**మీకు తెలుసా?**

విశిష్టమైన ఉద్దేశంతో చేసిన సైనిక చర్యలను ఆపరేషన్ అని అంటారు. ఆపరేషన్ బ్లూ స్టార్ అనగా స్వర్ణమందిరంలో దాగి ఉన్న ఉగ్రవాదులను బయటకు రప్పించుటకు నిర్వహించిన సైనిక చర్య.

## ఈశాన్య భారత సమస్య

ఈశాన్య భారతదేశం అనగానే మన కళ్ళముందు ఎనిమిది రాష్ట్రాల సమూహం కనబడుతుంది. అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయా, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర అనే ఎనిమిది రాష్ట్రాలు ఉన్న ప్రాంతం అనగా ఈశాన్య భారతదేశం. ఈ ఎనిమిది రాష్ట్రాలను చిన్నా-పెద్ద ప్రమాణంలో అంతర్జాతీయ సరిహద్దులు స్పర్శిస్తాయి. జాతి, భాషా సాంస్కృతిక వైవిధ్యాలు లాంటి వివిధ స్థాయిలలో ఇక్కడ భిన్నత్వం కనిపిస్తుంది. ఈ ప్రాంతాలలోని గిరిజన సమూహాలను భారతదేశం యొక్క ముఖ్య జన జీవన స్రవంతిలో కలపడానికి స్వతంత్ర భారత తొలి ప్రధానమంత్రి పండిత్ నెహ్రూ చొరవతీసుకున్నాడు. 1954లో వీరు నెఫా (నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ ఏజన్సీ అనగా పూర్వాంచల్) అనే భాగాన్ని ఏర్పరచాడు. ఈ ప్రాంతం భారత్-చైనా సరిహద్దులలోను, అస్సాంకు ఉత్తరం వైపునున్న గిరిజన ప్రదేశం. నెహ్రూ ఈ ప్రాంతాలలోని వందలాది గిరిజన తెగల సంస్కృతిని కాపాడుతూనే వారి అభివృద్ధికి కృషిచేసెను.

సంవిధానంలోని ఆరవ ప్రకరణలో ఈ ప్రాంతం విషయమై ప్రత్యేకంగా ఏర్పాట్లు (చట్టాలు) చేయడం జరిగింది. 1965లో ఈ ప్రాంతం బాధ్యతను విదేశాంగ మంత్రిత్వశాఖకు అప్పగించడమైనది. ఈశాన్యం వైపు గల ప్రదేశాలను ముఖ్య ప్రవాహంలో చేర్చుకోవడానికి 1971లో 'ఈశాన్యీయ పరిషద్ చట్టం' చేయబడింది. ఈ చట్టం ప్రకారం ఈశాన్యీయ పరిషద్ పనులు స్పష్టం చేయబడినవి. ఆర్థిక మరియు సామాజిక రంగాలలో సమాన ప్రయోజన అంశాలు, అంతర రాష్ట్ర రవాణా, విద్యుత్తు మరియు వరదల నియంత్రణ మొదలగు వాటికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి సలహాలు ఇచ్చే పని ఈ పరిషద్ చేస్తుంది.

**మిజోరం :** ఈశాన్య భారతదేశంలోని గిరిజనులకు ప్రాచీన చరిత్ర ఉంది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వం మిజోబహుళ లుశాయీ కొండ ప్రాంతాలలోని జిల్లాలకు స్వయం పరిపాలనాధికారాన్ని ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం 1954లో భాషా ప్రయుక్త ప్రాంతాలను ఏర్పరచుటకు కమీషన్‌ను నియమించడం వలన అక్కడి ప్రజలలో ఆశలు పెరిగాయి. మిజో నాయకులు స్వయం ప్రతిపత్తి గల 'మిజో' ప్రాంతం కొరకు అభ్యర్థించడం ప్రారంభించిరి. 1959లో మిజోరం ప్రదేశంలో తీవ్రంగా కరువు సంభవించింది. ఈ కరువు కాలంలో లాల్‌డేంగా అనే వ్యక్తి సామాన్య ప్రజల కొరకు సహాయ కార్యక్రమాలు నిర్వహించెను.

1961లో లాల్‌డేంగా 'మిజో నేషనల్ ఫ్రంట్' (MNF) అనే సంస్థను స్థాపించెను. త్రిపుర, మణిపూర్, లుశాయీ కొండలలోని మిజోబహుళ ప్రాంతాల కొరకు 'గ్రేటర్ మిజోరాం' అనగా స్వతంత్ర దేశం కావాలని లాల్‌డేంగా కోరాడు. మార్చి 1966లో మిజో నేషనల్ ఫ్రంట్‌కు 'స్వతంత్ర మిజోరం' అను దేశం ఏర్పడినట్లు ప్రకటించెను. ప్రధానమంత్రి ఇందిరా గాంధీ పరిస్థితిని కఠినంగా చేపట్టి తిరుగుబాటును అణిచి వేసింది. 1972లో పరిస్థితి సర్దుకున్న తర్వాత మిజోబహుళ ప్రాంతానికి కేంద్రపాలిత ప్రాంతాల హోదా కల్పించబడింది. 1985లో ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ మరియు ఫ్రంట్ మధ్యలో రాజీ కుదిరి మిజోరాంకు స్వతంత్ర రాష్ట్ర హోదా ఇచ్చుట జరిగింది. లాల్‌డేంగా రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాడు.

**నాగాలాండ్ :** ఈశాన్య భారతదేశంలో నాగా తెగలు తిరుగుబాటు తెగలుగా గుర్తించబడతాయి. తూర్పు హిమాలయాలు, నాగా కొండలు, అస్సాం మరియు మాయన్మార్ యొక్క సరిహద్దు ప్రాంతం వంటి పరిసరాలలో నాగా అనే తెగ యొక్క జనావాసాలు ఉండెను. 1946లో కొందరు విద్యావంతులైన నాగా యువకులు 'నాగా నేషనల్ కౌన్సిల్' (NNC) అనే సంస్థ స్థాపన చేసిరి. తర్వాత దానిని 'నాగాలాండ్' అనే స్వతంత్ర దేశం కావాలని కోరారు. దానికి అంగామీ ఝాపూ ఫిజో నాయకత్వం వహించుచుండెను. 1954లో 'ఎన్ఎన్‌సి' నాగాలాండ్‌ను స్వతంత్ర రాష్ట్రంగా ప్రకటించింది. 1955లో అస్సాం రైఫల్స్ సైనికుల మరియు స్థానికుల మధ్య సంఘర్షణలు రేగాయి. సంఘర్షణలను అణచి వేయుటకు సైనిక చర్య తీసుకోవడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వం మరియు 'ఎన్ఎన్‌సి' వీరి మధ్య చర్చలు అనేక పర్యాయాలు జరిగాయి. కేంద్ర ప్రభుత్వం నాగాబహుళ ప్రాంతానికి కేంద్రపాలిత ప్రాంత హోదా ఇచ్చుటకు నిర్ణయించింది. నేఫాలో నాగాబహుళ ప్రాంతాన్ని మరియు త్సుఎన్‌సాంగ్ ప్రాంతాలను ఐక్యం చేయడంతో 1 డిసెంబర్ 1963 రోజు 'నాగాలాండ్' అనే రాష్ట్రం అవతరించింది.

**అస్సాం :** 1983 సంవత్సరంలో అస్సాం యందలి బెంగాలి భాష ప్రజల వలసల ఆధిపత్యంపై ఆల్ అస్సాం స్టూడెంట్స్ యూనియన్, అస్సాం గణసంగ్రామ్ పరిషత్ వారు తీవ్ర ఉద్యమం లేవనెత్తిరి. 1985లో ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ, కేంద్ర గృహమంత్రి శంకర్ రావ్ చవ్హాన్, అస్సాం నాయకుడు ప్రఫుల్ల కుమార్ మహంతో వీరి మధ్యలో ఒప్పందం జరిగింది. అస్సాంలో చొరబాటుదారులుగా ఉన్నటువంటి బంగ్లాదేశ పౌరులను తిరిగి వారి మాతృదేశానికి పంపించుటకు నిర్ణయించిరి. 1986లో అస్సాం విధాన సభకు ఎన్నికలు జరిగి అస్సాం గణపరిషత్‌కు చెందిన ప్రఫుల్ల కుమార్ మహంతో ముఖ్యమంత్రి అయ్యాడు. ఈ ప్రజాస్వామ్య ప్రక్రియ వలన అస్సాంలో శాంతి నెలకొల్పబడింది.

**అరుణాచల్ ప్రదేశ్ :** 1954లో నేఫా విభాగాన్ని ఏర్పాటు చేసి దాన్ని 1972లో అరుణాచల్ ప్రదేశ్ (ఉదయిస్తున్న సూర్యుని ప్రదేశం)గా సంబోధించుట మొదలైంది. 20 ఫిబ్రవరి 1987 రోజున ఈ ప్రాంతానికి స్వతంత్ర రాష్ట్రంగా హోదా ఇవ్వటమైంది.

1960 నుండి 2000 కాలంలో ఈశాన్య భారతదేశంలో స్థానిక ప్రజాస్వామ్యం ఎక్కువ ప్రాబల్యం పొందింది. కేంద్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ప్రణాళిక, పారిశ్రామికీకరణ, విద్యావ్యాప్తి వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో నడుస్తుంది.

## నక్సలిజం :

పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో నక్సల్‌బరి ప్రాంతంలో ఈ ఉద్యమం ప్రారంభమయ్యింది. అల్పభూమి గల రైతులు, రైతు కార్మికులను సంఘటితం చేసి 1967లో నక్సల్‌బరి ప్రాంతంలోని కొన్ని వ్యవసాయ సాగుభూముల చుట్టు ఎర్రజెండాలను పాతి పంటలను స్వాధీనం చేసుకొని వాటిని ముక్తి ప్రదేశం అని నక్సల్ వాదులు ప్రకటించిరి. దీనినుండి ప్రేరణ పొంది ఏ ఉద్యమాలు జరిగాయో వాటిని 'నక్సల్‌వాది' ఉద్యమాలు అంటారు.

భూస్వాముల ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పిలుపునిచ్చుటకు వ్యవసాయ సంస్థలను స్థాపించుట, పెద్ద భూస్వాముల భూములను ఆక్రమించుట వాటిని కూలీలకు పంచి ఇచ్చుట లాంటివి ఈ ఉద్యమ ప్రారంభపు ఉద్దేశాలుగా ఉండెను. తర్వాత ఈ ఉద్యమం తమ ఉద్దేశాల నుండి దూరమైంది. ప్రభుత్వం యొక్క ఏదైనా ఉపక్రమం లేదా సంక్షేమ పథకాలను ప్రజల వరకు చేరకుండా చేయుట దీని కొరకై నక్సల్‌వాద ఉద్యమం ఉగ్రవాదం యొక్క ఆశ్రయం పొందింది. ప్రజాస్వామ్య వ్యవస్థను అంగీకరించకుండా సమాంతర వ్యవస్థను ఏర్పరచుటకు నక్సల్‌వాదులు ప్రయత్నం చేయసాగారు. దీనితో నక్సల్‌వాదం ఈ దేశం యొక్క అంతర్గత రక్షణ ముందు సవాలుగా మారింది.

పశ్చిమ బెంగాల్ నక్సల్‌వాద ఉద్యమ ప్రారంభానికి ముఖ్య కేంద్రం. తర్వాత ఈ ఉద్యమం ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి, విశాఖపట్టణంలోని కొన్ని ప్రాంతాలు, తెలంగాణలోని కరీంనగర్, ఆదిలాబాద్, ఛత్తీస్‌గడ్‌లోని బస్తర్, రాజ్‌నంద్‌గావ్, సుకామా, మహారాష్ట్రలోని గడ్‌చిరోలి, బండారా, చంద్రపూర్‌లోని కొన్ని ప్రాంతాలు, మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్, మండలా, ఒడిస్సాలోని కోరాపుట్‌లలో వ్యాపించింది. తమ ప్రభావం పటిష్టంగా ఉండాలని ఆయుధాలతో కూడిన 'పీపుల్స్ లిబరేషన్ గురిలా ఆర్మీ' (PLGA) అనే సంస్థను స్థాపించిరి. ఈ ఉద్యమం ఇప్పటికీ కొనసాగుతోంది.

## కులతత్వం

కులతత్వమనేది మనదేశ ఐక్యతకు ఒక గంభీరమైన సమస్యగా ఉంది. సంకుచిత మతాభిమానం నుండి కులతత్వం ఏర్పడుతుంది. బ్రిటిషువారు మనదేశంలో కులతత్వం అనే బీజాన్ని నాటిరి. మనదేశంలో వివిధ మతాల ప్రజలు శతాబ్దాల తరబడి కలసిమెలసి నివసిస్తున్నారు. ఒక సమాజంలో విభిన్న మతాల ప్రజలు ఉంటారు. వారికి తమతమ మతాలపై అభిమానం ఉండడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ ఎప్పుడైతే ఈ మతాభిమానం తీవ్రమవుతుందో అప్పుడు అది దురభిమానంగా రూపాంతరం చెందక మానదు. ప్రతి ఒక్కరికి తమ మతం గొప్పదని ఇతర మతాలు గొప్పవి కావని అనిపించును. దీనిలో నుండే మతాంధత్వం ఏర్పడును.

మతాంధత్వం అనేది కులతత్వం యొక్క పునాది. మతాంధత్వం వలన విశాల జాతీయ క్షేమానికి గండిపడును. భిన్నమతాల వారిలో పరస్పర విశ్వాసం సన్నగిల్లుతుంది. ఒకరిపై ఒకరికి అనుమానాలు పెరుగుతాయి. ఇతర మతాల వారు శత్రువులుగా పరిగణింపబడుతారు. అందరు కలిసి మెలసి ఉండాల్సిన పండగపబ్బాల సందర్భంలో ఒక్క దగ్గరికి రావడం తగ్గిపోతుంది. పౌరులుగా అందరికి న్యాయం కోరుటకొరకు, హక్కుల కొరకు సంఘటితం కావడం అసాధ్యమయిపోతుంది. మతాంధత్వం వల్ల పరిసరాలలోని సంఘటనల వైపు, మనుషుల వైపు చూసే దృష్టికోణం కలుషితమైపోతోంది.

కొందరు ప్రజలు ఆర్థిక, సామాజిక సమస్యల గురించి తమతమ మతపరమైన పరిధిలో ఆలోచిస్తారు. మనం ఒక ప్రత్యేక మతానికి చెంది ఉండడం వలన రాజకీయంలో ప్రభావం శూన్యంగా ఉన్నామని అన్ని మతాలలోని కొందరు వ్యక్తులకు అనిపించును. తమపై ఎల్లప్పుడూ అన్యాయం జరుగుతోందని వారి అభిప్రాయం. తమ సమాజం విషయంలో ప్రభుత్వం పక్షపాత వైఖరిని అవలంబిస్తోందనే భావన పెంపొందును. అలాంటి అవస్థలో వారు తమ మత విషయంలో, మత బంధువుల విషయంలో సున్నితంగా మారతారు. తమ మత ప్రజలను ఎవరైనా ఏమైనా అంటే లేదా తమ మత ప్రతీకలను పొరపాటున ఎవరైనా అవమానపరిస్తే అప్పుడు వాటి కారణంగా అల్లర్లు జరుగుతాయి. వందల కొలది నిరపరాధులు తమ ప్రాణాలను కోల్పోతారు. కోట్లకొలది రూపాయల ప్రభుత్వ ఆస్తులు ధ్వంసమగును. సార్వజనిక శాంతికి భంగం వాటిల్లును. అల్లర్లలోని చేదు అనుభవాల ద్వారా ప్రజల మనస్సులు గాయపడును, పరస్పర విశ్వాసం సన్నగిల్లును.

మనుష్యుల మధ్య విశ్వాసమే సహజీవనానికి ఆధారంగా

ఉంటుంది. అది విరిగితే సామాజిక ఐక్యత నశించిపోతుంది. సామాజిక ఐక్యత లేకుండా జాతీయ ఐక్యత ఎలా సాధిస్తాం? అందువలన మనమందరం ఈ మతపరమైన కులతత్వాలను కలిసికట్టుగా ఎదుర్కొనవలసిన ఆవశ్యకత ఉంది. దీని కొరకు భిన్న మతాల ప్రజలతో మనం కలిసిపోవలెను. పరస్పర పండుగలు-ఉత్సవాలలో పాల్గొనాలి. ఒకరు ఇంకొకరిలో గల మంచి నడవడికను, మంచి ఆలోచనలను స్వీకరించాలి. మన సామాజిక, ఆర్థిక సమస్యలను మనమే తర్కించుకొని తార్కిక పద్ధతిలో చూడగలగాలి. ఈ సమస్యలను మతాలు తప్పు త్రోవ పట్టించకూడదు. మతపరమైన స్నేహ సంబంధాలు ఎందుకు చెడిపోతాయి? దానికి ఆర్థిక, రాజకీయ, చారిత్రక వంటి కారణాలు ఏమున్నాయో మనం శోధించాలి. కులతత్వంను రూపుమాపి జాతీయ ఐక్యతను బలోపేతం చేయుటకు ఇదొకటే మార్గం.

## ప్రాంతీయవాదం


'ప్రాంతీయ వాదం' అనగా తమ ప్రాంతం పట్ల అతి అభిమానాన్ని వ్యక్తం చేయుటనే ప్రాంతీయ వాదం అందురు. ఉదా: నేను బెంగాలీ, నేను మరాఠీ అని తమతమ గుర్తింపు చెప్పుట వేరు; కానీ నేను బెంగాలీ, నేను మరాఠీ అని ఇతర ప్రాంతాల కంటే శ్రేష్ఠం అనే భావన కలిగియుండుట అనుచిత ప్రాంతీయాభిమానం అవుతుంది. తమ ప్రదేశాల విషయంలో కురుపించే ఆత్మీయతకు ఇటువంటి అనుచిత ప్రాంతాభిమానం వలన వికృతరూపం దాల్చుతుంది. తమ ప్రాంతంపై తమ ప్రేమను పెంచుకొనుట స్వాభావికంగా ఉంటుంది. కానీ అది వికృతరూపం దాల్చకూడదు.

అభివృద్ధిలో అసమతౌల్యం ప్రాంతీయవాదాన్ని ఉత్తేజపరుస్తుంది. దేశ ఆర్థికాభివృద్ధిని సాధిస్తున్నప్పుడు ప్రారంభంలో కొన్ని రాష్ట్రాలు అధిక అభివృద్ధిని సాధిస్తే ఇతర రాష్ట్రాల ఆర్థిక దృష్ట్యా వెనుకబడే ఉన్నాయి. ఉదా: మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్, తమిళనాడు మొదలగు రాష్ట్రాలలో ఆర్థిక, పారిశ్రామిక దృష్ట్యా చాలా అభివృద్ధి జరిగింది. అయితే ఒడిస్సా, బిహార్, అస్సాం లాంటి రాష్ట్రాలు ఆర్థికంగా అలాగే పారిశ్రామికంగా అభివృద్ధిలో వెనుకబడి ఉన్నాయి. ఆర్థికాభివృద్ధి, సంస్కరణలు ప్రగతికి పునాది కావడం వల్ల ఏ రాష్ట్రాలలో ఆర్థికాభివృద్ధి జరుగునో ఆ రాష్ట్రాలలో విద్య, ఆరోగ్యం, సంస్కృతి ఇటువంటి ఇతర రంగాలలో ప్రగతి సాధించవచ్చు. ఏ రాష్ట్రంలో ఇలాంటి అభివృద్ధి జరగలేదో ఆ రాష్ట్రాలు మాత్రం విద్యాపరమైన అదేవిధంగా నగర సౌకర్యాల విషయాలలో చాలా వెనుకబడి ఉంటాయి. అభివృద్ధి చెందిన రాష్ట్రాలలోని ప్రజలకు లభించేటటువంటి అభివృద్ధి అవకాశాలు అభివృద్ధి చెందని రాష్ట్రాలకు లభించవు. విద్యాపరమైన వెనుకబాటుతనం, నిరుద్యోగం, దారిద్ర్యం లాంటి సమస్యలతో వారు ఇబ్బందిపడతారు. మనం మోసగించబడుతున్నామని, అభివృద్ధి ఫలాలకు దూరంగా ఉంచబడుతున్నామనే భావన వారి మనస్సులో పెరుగుతోంది. దాని నుండి రాష్ట్ర-రాష్ట్రాల మధ్య స్నేహభావం నశించిపోతుంది. ఈ స్నేహభావన నశిస్తే దాని ప్రతికూల పరిణామం జాతీయ ఐక్యతపై పడుతుంది. దాని కొరకు ఈ స్నేహ సంబంధాలు వేటి వల్ల నష్టమైనవో వాటి ఆర్థిక అసమతౌల్య సమస్యలను తొందరగా పరిష్కరించాలి. ఈ దృష్టితో మన ప్రభుత్వం ప్రయత్నాలు చేయుచున్నది.

ప్రగతి, అప్రగతి గల రెండు రకాల రాష్ట్రాలపై ఈ ప్రాంతీయవాదం దెబ్బతీయగలదు. మన ప్రదేశాల చరిత్ర, సంస్కృతి శ్రేష్ఠమైనవి కావున మనం ప్రగతిని సాధించాం. ఇలాంటి శ్రేష్ఠత్వ భావన ప్రగతి రాష్ట్రాల ప్రజలలో ఏర్పడుతుంది. వారు వెనుకబడిన రాష్ట్రాల ప్రజలను తక్కువగా పరిగణిస్తారు. తమ ప్రగతి యొక్క లాభంలో వెనుకబడిన వారిని వాటాదారులుగా చేసుకోవడానికి ఒప్పుకోరు. దీనికి విరుద్ధంగా వెనుకబడిన ప్రాంతాల ప్రజలలో సంఘటన శక్తిని పెంచడానికి వారిలో ప్రాంతీయ అభిమానాన్ని మేల్కొల్పాల్సి ఉంటుంది. దీని కొరకు స్థానిక సంప్రదాయాలు, సంస్కృతిని తప్పుగా గౌరవిస్తూ తమ ప్రత్యేకతను నిరూపించుకునే ప్రయత్నం చేస్తారు. దీనినుండే ప్రాంతీయవాదం బలోపేతమగును. ఈ కారణంగా జాతీయ ఐక్యతకు భంగం వాటిల్లును. అభివృద్ధిలోని అసమతౌల్యాన్ని తగ్గించి అనర్థదాయకమైన ప్రాంతీయ వాదాన్ని రూపుమాపవచ్చు.

భారతదేశం ముందున్న కొన్ని లెక్కించదగిన అంతర్గత సవాళ్ళను మనం అధ్యయనం చేసాం. దీనితో ముడిపడి ఉన్న జనసంఖ్య, స్వచ్ఛత, వ్యవసాయం, రైతుల సమస్య, పేదరికం, నివసించుటకు ఇల్లు, రెండు పూటలా భోజనం లాంటి ఎన్నో సమస్యలు ఇప్పుడు కూడా ఉన్నాయి. మనం

ఈ సవాళ్ళను ఎదుర్కొని ముందుకు వెళ్ళే ప్రయత్నం చేస్తూనే ఉన్నాం. ప్రగతిపథం వైపు పయనిస్తున్నాం. ముందు పాఠంలో ఆర్థిక రంగంలోని అభివృద్ధి విషయంపై అధ్యయనం చేయబోతున్నాం.






## అభ్యాసం

1. **క్లుప్తంగా జవాబులు రాయండి.**
   (1) 'ఆనందపూర్ సాహిబ్' తీర్మానంలో అకాలీదల్ ఏ కోర్కెలను కోరింది?
   (2) కులతత్వాలను నిర్మూలించుటకు ఏం చేయాల్సి ఉంటుంది?
   (3) ప్రాంతీయవాదం ఎప్పుడు బలోపేతమగును?

2. **కింది వానిని మీ సొంత పదాలతో స్పష్టంగా రాయండి.**
   (1) కులతత్వం (2) ప్రాంతీయవాదం

3. **ఎందుకో రాయండి.**
   (1) 'ఆపరేషన్ బ్లూ స్టార్' నిర్వహించబడింది.
   (2) కులతత్వంను శక్తివంతంగా ఎదుర్కోవలసిన అవసరం కలదు.

4. **కింది వాటికి సంక్షిప్తరూపం నుండి పూర్తి రూపంలో రాయండి.**
   (1) MNF (2) NNC (3) PLGA

### ఉపక్రమం

1. రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాల రాజధానుల పట్టికను తయారుచేసి పటంలో వాటిని పరిశీలించండి.
2. మణిపూర్, మేఘాలయ, త్రిపుర, సిక్కిం రాష్ట్రాల వివరాలు అంతర్జాలం సహాయంతో సేకరించండి.

# 4 ఆర్థికాభివృద్ధి

భారతదేశ ఆర్థిక విధానం గురించి ఈ పాఠంలో అధ్యయనం చేయబోతున్నాం. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ యొక్క స్వీకారం, పంచవర్ష ప్రణాళిక, దాని జయాపజయాలు, బ్యాంకుల జాతీయీకరణం, 20 సూత్రాల కార్యక్రమం, మిల్లు కార్మికుల సమ్మెలు, 1991 నూతన ఆర్థిక విధానం వీటిని ప్రత్యేకంగా అధ్యయనం చేయబోతున్నాం.

**మిశ్రమ ఆర్థిక వ్యవస్థ :** భారతదేశానికి స్వాతంత్ర్యం లభించుటకు పూర్వం మనం ఏ రకమైన ఆర్థిక వ్యవస్థను స్వీకరించాలి అనే విషయంపై సమాలోచనలు మొదలైనాయి. ప్రధానమంత్రి పండిత నెహ్రూ ఏదో ఒక ఆర్థిక మార్గాన్ని స్వీకరించకుండా మధ్యమ మార్గాన్ని అవలంబించాడు. కొన్ని దేశాలలో పెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థ ఉంటే, మరికొన్ని దేశాలలో సామ్యవాద ఆర్థిక వ్యవస్థ ఉండేది. ప్రత్యేక ఆర్థిక వ్యవస్థలో కొన్ని లాభాలు, కొన్ని నష్టాలు ఉంటాయి.

పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి సాధనాలు ప్రభుత్వేతర యజమానుల సొంతమై ఉంటాయి. సామ్యవాద ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి సాధనాలు సమాజ అనగా ప్రభుత్వ ఆధీనంలో ఉంటాయి. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ యాజమాన్య మరియు ప్రభుత్వ రంగాలలో పనిచేస్తుంది. ఆధునిక భారతదేశం ఆర్థికాభివృద్ధిని సాధించుటకోసం ఈ రెండు ఆర్థిక వ్యవస్థలకన్నా 'మిశ్రమ ఆర్థిక వ్యవస్థ'కు ప్రాధాన్యత ఇచ్చింది. ఈ ఆర్థిక వ్యవస్థలో మనకు మూడు భాగాలు కనిపిస్తాయి.

**1. ప్రభుత్వ రంగం :** ఈ రంగంలో ఆర్థిక కార్యకలాపాలు పూర్తిగా ప్రభుత్వ నియంత్రణ, నిర్వహణలో ఉంటాయి. ఉదా. రక్షణ సామగ్రి ఉత్పాదన.

**2. యాజమాన్య (ప్రైవేట్) రంగం :** ఈ రంగంలో ఆర్థిక కార్యకలాపాలు పూర్తిగా ప్రైవేట్ పారిశ్రామిక యజమానుల సొంతమై ఉంటాయి. వీరిపై ప్రభుత్వం దృష్టి పెట్టి, నియంత్రిస్తుంది. ఉదా. వినియోగ వస్తువులు.

**3. సంయుక్త రంగం :** ఈ రంగంలో కొన్ని పరిశ్రమలు ప్రైవేట్ పారిశ్రామిక యజమానుల, మరి కొన్ని ప్రభుత్వ నిర్వహణ కింద నడుస్తాయి.

మిశ్రమ ఆర్థిక వ్యవస్థను సులభంగా నడిపించుటకు ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగాలు మంచి సామరస్యంతో ఉండవలసిన ఆవశ్యకత గలదు. ఈ వ్యవస్థలో ఒకే లక్ష్యం ఉంటుంది అనగా అధికాధికంగా ఉత్పాదన మరియు ఎక్కువ ప్రమాణంలో ప్రజల భాగస్వామ్యం. ఈ వ్యవస్థలో పెట్టుబడిదారి మరియు సామ్యవాద ఆర్థిక వ్యవస్థలలోని మంచి గుణాలను ఒకచోటకు తెచ్చే ప్రయత్నం చేయబడింది. లాభాల ప్రేరణ, ఉపక్రమశీలత్వం, నియమపాలన, కాల పరిమితి గల ప్రణాళిక మొదలగు విషయాలను మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో దుర్లక్ష్యం చేయకూడదు.

ఈ వ్యవస్థలో దేశ సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే గుణం ఉంటుంది. దీర్ఘకాలిక అభివృద్ధిపై అధిక ప్రాముఖ్యత ఇవ్వబడును. రక్షణ, శాస్త్రీయ పరిశోధనలు, విద్యా, రవాణా మార్గాలు, రైలు మార్గాలు, కాల్వలు, ఓడరేవులు, విమానాశ్రయాలు ఏర్పరచు ఈ రంగాలు భారీ పెట్టుబడితో కూడుకొన్నవి ఐనప్పటికి ఫలితాలు మాత్రం ఆలస్యంగా ఇస్తాయి. ఈ రంగాలలో ప్రైవేట్ పారిశ్రామిక వేత్తలు ఎక్కువ ప్రమాణంలో ముందుకు రావడం లేదు. ఇలాంటి సమయంలో ప్రభుత్వమే వీటిలో ముందడుగు వేయ వలసి వస్తుంది.

పై పద్ధతిలో మిశ్రమ ఆర్థిక వ్యవస్థ వైఖరి నుపయోగించి పంచవర్ష ప్రణాళికలను స్వీకరించి భారతదేశం అభివృద్ధి పథంలో నడవడం ప్రారంభించింది. 1973 యొక్క పారిశ్రామిక విధానంతో అభివృద్ధి వేగవంతమైంది. ఈ ధోరణిననుసరించి భారీ పరిశ్రమలు, పారిశ్రామిక పరివారాలు, విదేశీ పరిశ్రమల ప్రభావాన్ని రూపుమాపుట, ప్రాంతీయ అభివృద్ధి యొక్క సమతౌల్యాన్ని సాధించుట లాంటి అంశాలకు ప్రాధాన్య మిచ్చెను. లఘు పరిశ్రమలు, గ్రామీణ పరిశ్రమలు, కుటీర పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి పెట్టబడెను. సహకార రంగం వైపు ప్రత్యేక దృష్టి పెట్టడం మొదలైంది.

## పంచవర్ష ప్రణాళిక

భారతదేశం స్వాతంత్ర్యం పొందేంతవరకు విదేశీ పరిపాలన భారతదేశంను పూర్తిగా ఆర్థిక దోపిడి చేసింది. పేదరికం, నిరుద్యోగం, జనాభా పెరుగుదల, దయనీయమైన

జీవన ప్రమాణం, వ్యవసాయం మరియు వ్యాపారం యొక్క అల్ప ఉత్పాదన సామర్థ్యం అలాగే జ్ఞానం, విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానంలకు సంబంధించిన వెనుకబాటు తనం మొదలైన జటిల సమస్యలు దేశం ముందు ఉండేవి. వీటిని పరిష్కరించుటకు ప్రణాళికల ఆవశ్యకత గలదు.

1950లో భారత ప్రభుత్వం ప్రణాళిక సంఘాన్ని స్థాపించింది. ప్రధానమంత్రి పండిత్ జవహార్‌లాల్ నెహ్రూ గారు ఈ సంఘం యొక్క అధ్యక్షులుగా ఉండిరి.

ఈ సంఘం వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధి, సంతులిత పారిశ్రామికీకరణ, కనీస జీవన ప్రమాణాల ఉపాయాలు, ప్రజాస్వామ్యానికి దోహదపడే ఆర్థికాభివృద్ధి, ప్రణాళకల తయారీ మరియు అమలు, వీటిలో ప్రజల భాగస్వామ్యం, ప్రజాభివృద్ధికి ఐదు సంవత్సరాల ప్రణాళికలను తయారుచేసెను. ఈ ప్రణాళికనే 'పంచవర్ష ప్రణాళిక' అంటారు.

**ప్రణాళిక ప్రాథమిక సిద్ధాంతం :** ఒక దేశంలోని వనరుల యొక్క ప్రామాణిక పంపిణీ, అక్కడి మానవ వనరుల ఉపయోగం ఆ దేశంలోని ప్రజల అవసరాలను తీర్చుటకు జరగాలి. ఇదే ఈ ప్రణాళిక యొక్క మూల సిద్ధాంతం.

### ప్రణాళికల ఉద్దేశాలు

భారతదేశం యొక్క ఆర్థిక ప్రణాళికల సర్వ సాధారణ ఉద్దేశాలు కింది విధంగా ఉన్నాయి.

1) జాతీయ ఉత్పాదనలో పెరుగుదల.
2) ప్రాథమిక వ్యాపార పరిశ్రమలకు ప్రాధాన్యతనిచ్చి త్వరితంగా పారిశ్రామికీకరణ చేయుట.
3) ఆహార ధాన్యాల విషయంలో దేశం స్వయం సమృద్ధి సాధించాలని వ్యవసాయోత్పాదనలో పెంపుదల తెచ్చుట.
4) పెరుగుతున్న ప్రమాణంపై ఉపాధికల్పన చేసి దేశంలో మానవశక్తిని పూర్తిగా ఉపయోగింపచేసుకొనుట.
5) ఆదాయం, సంపద వీటి మధ్య అసమానత్వంను తొలగించుట.
6) వస్తువుల ధరలు స్థిరంగా ఉంచుట.
7) కుటుంబ నియంత్రణ చేసి, పెరుగుతున్న జన సంఖ్యను నియంత్రించుట.
8) పేదరికాన్ని నివారించి జీవన ప్రమాణాన్ని పెంపొందించుట.
9) సామాజిక సేవలను అభివృద్ధి చేయుట.
10) ఆర్థిక రంగాన్ని స్వయంసమృద్ధి చేయుట.

**మొదటి పంచవర్ష ప్రణాళిక (1951-1956) :** ఈ ప్రణాళికలో వ్యవసాయం, సామాజికాభివృద్ధి, నీటిపారుదల, వరదల నియంత్రణ, శక్తి సాధనాలు, గ్రామీణ మరియు లఘు పరిశ్రమలు, భారీ పరిశ్రమలు మరియు ఖనిజాలు, రవాణా మార్గాలు, సమాచారసాధనాలు, విద్యా, ఆరోగ్యం లాంటి వాటిపై ఖర్చు చేయుటకు ప్రాధాన్యతనిచ్చారు. ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధికి పునాది వేసేదిగా ఈ ప్రణాళిక ఉండెను.

**రెండవ పంచవర్ష ప్రణాళిక (1956-1961) :** ఈ ప్రణాళికలో పారిశ్రామికీకరణం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని సాధించవలసి ఉండెను. దుర్గాపూర్, భిలాయి, రూర్కెలాలలో ఉక్కు కర్మాగారం, సింద్రీలో రసాయనిక ఎరువుల కర్మాగారం, చిత్తరంజన్‌లో రైల్వే ఇంజన్ యొక్క కర్మాగారం, పెరంబూర్‌లో రైలు భోగీల కర్మాగారం, విశాఖపట్నంలో నౌకా నిర్మాణ కర్మాగారం మొదలగు ప్రచండ, భారీ పరిశ్రమల కర్మాగారాలు ప్రభుత్వ రంగంలో నిర్మించబడినవి. వ్యవసాయనికి నీటి సౌకర్యం అందించుటకు భాక్రానంగల్, దామోదర్ లాంటి భారీ ఆనకట్టలను నిర్మించడమైంది. ఈ ప్రణాళిక వలన జాతీయోత్పత్తిలో పెరుగుదల జరిగింది.



భిలాయి ఉక్కు కర్మాగారం

**మూడవ పంచవర్ష ప్రణాళిక (1961-1966) :** ఈ ప్రణాళికలో పరిశ్రమలు మరియు వ్యవసాయాభివృద్ధి యొక్క సమతౌల్యం సాధించవలసి ఉండెను. ప్రతి సంవత్సరం జాతీయ ఉత్పాదనలో వృద్ధిని పెంపొందించుట,

భారీ పరిశ్రమలు, రవాణా సౌకర్యాలు, ఖనిజ పరిశ్రమాభివృద్ధి, అసమానత్వమును నిర్మూలించుట, ఉపాధి అవకాశాలు పెంపొందించుట దీని ముఖ్య లక్ష్యం.

మూడవ పంచవర్ష ప్రణాళిక తర్వాత మూడు వార్షిక ప్రణాళికలను (1966 నుండి 1969) చేపట్టుట జరిగింది. ఈ కాలంలో తీవ్రమైన కరువును ఎదుర్కోవల్సి వచ్చింది. చైనా ఆక్రమణ మరియు పాకిస్తాన్‌తో యుద్ధం వలన అభివృద్ధి కార్యక్రమాలకన్న భద్రత వైపు, కరువు నివారణ వైపు ప్రభుత్వానికి అధిక దృష్టి పెట్టవలసి వచ్చింది. ఈ అంశాల వలన భారతదేశ ఆర్థికవ్యవస్థపైన చాలా పెద్ద దెబ్బ పడ్డది.

**నాల్గవ పంచవర్ష ప్రణాళిక (1969-1974) :** ఈ ప్రణాళికలోని ఉద్దేశాలు నిర్ణయించునపుడు భారతదేశంను స్వావలంబదేశంగా తయారుచేయుట, మౌళిక పరిశ్రమలను ప్రభుత్వం అభివృద్ధి చేయాలని, ఆర్థికాభివృద్ధి వేగాన్ని పెంచాలని, సామ్యవాద సమాజ నిర్మాణం చేయుటకై దృష్టి సారించాలని నిర్ణయించడం జరిగింది. ఈ ప్రణాళిక కాలంలో దేశంలో 14 ప్రముఖ బ్యాంకులను జాతీయం చేయడం జరిగింది. ఈ ప్రణాళిక ఆశించినంతగా ఫలితాలను ఇవ్వలేకపోయింది. నాల్గవ ప్రణాళిక కాలంలో బంగ్లాదేశ్ యుద్ధం యొక్క పరిణామం భారతీయ ఆర్థిక వ్యవస్థకు భరించాల్సి వచ్చింది. శరణార్థుల ఖర్చు భరించవలసి వచ్చింది. ప్రభుత్వ ఉద్యోగస్థుల జీతాలు పెంచుట, రైల్వే కార్మికుల జీతాలు పెంచుట, అంతర్జాతీయ మార్కెట్లలో పెట్రోల్ యొక్క పెరుగుతున్న ధర వీటన్నింటి వలన భారతీయ ఆర్థిక వ్యవస్థకు ఎదురుదెబ్బలు భరించవలసి వచ్చింది.

**ఐదవ పంచవర్ష ప్రణాళిక (1974-1979) :** పేదరికాన్ని నిర్మూలించి ఆర్థిక దృష్ట్యా దేశాన్ని స్వావలంబ దేశంగా చేసే ప్రముఖ ఉద్దేశాన్ని కళ్ళ ముందు పెట్టుకొని ఈ ప్రణాళిక తయారుచేయవలసి వచ్చింది. ఈ ప్రణాళికలో జాతీయ ఆదాయాన్ని పెంచుట, పెద్ద సంఖ్యలో ఉపాధిని కల్పించుట, విద్య, పౌష్టికాహారం, త్రాగునీటి సౌకర్యాలను ఏర్పాటు చేయుట, గ్రామీణ ప్రాంతాలలో వైద్య, విద్యుత్ సౌకర్యాలు, ప్రజా రవాణా సౌకర్యాల కొరకు రోడ్లు నిర్మించుట, ప్రజా సంక్షేమ పథకాలు విస్తృత ప్రమాణంలో నిర్వహించుట, వ్యవసాయాభివృద్ధి సాధించుట, ప్రాథమిక (మౌళిక) పరిశ్రమల వ్యాపారాలు పెంపొందించుట, ఆహార ధాన్యాలు మరియు ఇతర నిత్యావసర వస్తువుల కొనుగోళ్ళు ఏకాధికార పద్ధతిలో ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సరియైన ధరకు పంపిణీజేయుట లాంటి ఉద్దేశాలు నమోదు చేయబడ్డాయి.

ఐదవ పంచవర్ష ప్రణాళిక కాలంలో పేదరిక నిర్మూలన మరియు ఉపాధి కల్పన పెంచుట సాధ్యం కాలేదు.

1977లో లోకసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. జనతా పార్టీ అధికారంలోకి వచ్చింది. నూతన ప్రభుత్వంకు ఐదవ పంచవర్ష ప్రణాళికను 1978 యొక్క మార్చి చివరలో ముగింపచేసి ఏప్రిల్ 1978 నుండి గొలుసుకట్టు ప్రణాళిక ప్రారంభించింది. కానీ ఇది కూడా విఫలం అయ్యింది. 1980లో లోకసభకు జరిగిన మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ ప్రభుత్వం గొలుసుకట్టు ప్రణాళికను రద్దు చేసి మళ్ళీ పాత పద్ధతిని ప్రారంభించెను.

**ఆరవ పంచవర్ష ప్రణాళిక (1980-1985) :** ఈ ప్రణాళికలో పూర్తి పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పనలకు ప్రాధాన్యతనివ్వబడెను. ఈ ప్రణాళిక యొక్క ఉద్దేశాలు కింది విధంగా ఉన్నాయి. ఆర్థిక వ్యవస్థ యొక్క అభివృద్ధి రేటులో లక్షిత వృద్ధి చేయుట, పేదరికాన్ని, నిరుద్యోగాన్ని తగ్గించుట, ప్రజలు చిన్న కుటుంబ పద్ధతిని స్వచ్ఛందంగా స్వీకరిస్తారనే విధానాలతో జనాభా పెరుగుదలను అరికట్టుట.

ఆరవ పంచవర్ష ప్రణాళికలో కింది కార్యక్రమాలు నిర్వహింపబడ్డాయి.

- సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం (IRDP)
- గ్రామీణ భూమిహీనుల అభివృద్ధి కార్యక్రమం (RLEGP)
- జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం (NREP)
- సాలెంలో ఉక్కు కర్మాగార స్థాపన

**ఏడవ పంచవర్ష ప్రణాళిక (1985-1990) :** ఈ ప్రణాళికను పూర్తిగా ఆహారం, ఉపాధి కల్పన, ఉత్పాదకత, అను వాటిని దృష్టిలో ఉంచుకొని తయారుచేశారు. అభివృద్ధి ఆధునికీకరణ, ఆత్మవిశ్వాసం, సామాజిక న్యాయాలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చుట, ఉత్పత్తి యొక్క సాంకేతిక పరిజ్ఞాన పద్ధతులలో సంస్కరణలు చేయుట, జాతీయాదాయాన్ని ప్రతి సంవత్సరం 5% వృద్ధి చేయుట, ఆహార ధాన్యాల

ఉత్పాదనలో వృద్ధి ఈ ప్రణాళిక యొక్క ఉద్దేశాలు.

ఈ ప్రణాళికలో కింది కార్యక్రమాలు ప్రారంభించబడినవి.

* జవహర్ ఉపాధి పథకం * ఇందిరా నివాస పథకం * పది లక్షల బావుల పథకం

ఏడవ పంచవర్ష ప్రణాళిక ఉపాధి కల్పన దృష్ట్యా చాలా ముఖ్యమైనది.

**ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక (1992-1997) :** ఈ ప్రణాళికలో ప్రైవేట్ రంగమునకు ప్రోద్బలం ఇచ్చుట జరిగింది.

ఈ ప్రణాళికలోని ప్రత్యేకతలు క్రింది విధంగా ఉండెను. జాతీయాదాయాన్ని 6.5% వరకు పెంచుట, జనాభా పెరుగుదలను అడ్డుకొనుట, కుటుంబ నియంత్రణ ప్రణాళిక కార్యక్రమాలకు ప్రోత్సాహం ఇచ్చుట, ప్రాథమిక విద్యను సార్వజనికంగా విస్తరింపచేసి నిరక్షరాస్యతను నిర్మూలించుట.

ఈ ప్రణాళికలో కింది కార్యక్రమాలు ప్రారంభింపబడ్డాయి.

* ప్రధానమంత్రి ఉపాధి పథకం * మహిళా సమృద్ధి పథకం * జాతీయ సామాజిక, ఆర్థిక సహాయ పథకం * మధ్యాహ్న భోజన పథకం * ఇందిరా మహిళా పథకం * గంగా సంక్షేమ పథకం

ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికలో ప్రైవేట్ రంగానికి ప్రాధాన్యత ఇవ్వడమైనది. 1991లో స్వీకరించిన స్వేచ్ఛాయుత, సరళీకృత ఆర్థిక విధానం యొక్క ప్రతిబింబం ఈ ప్రణాళికలో కనిపిస్తుంది.

**తొమ్మిదవ పంచవర్ష ప్రణాళిక (1997-2002) :** వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధికి ఈ ప్రణాళికలో ప్రాధాన్యత ఇవ్వబడింది. ఆర్థికాభివృద్ధి రేటు పెంచుట, ప్రాథమిక రంగాలలో ఆరోగ్యకర పోటీ ఏర్పాటు చేయుట, విదేశీ పెట్టుబడుల కొరకు పారిశ్రామిక విధానానికి నూతన దిశను ఇచ్చుట ఈ ప్రణాళిక ఉద్దేశాలు.

ఈ ప్రణాళికలో స్వర్ణ జయంతి పట్టణ ఉపాధి పథకం, భాగ్యశ్రీ బాల సంక్షేమ పథకం, రాజరాజేశ్వరీ మహిళా సంక్షేమ పథకం, స్వర్ణ జయంతి గ్రామస్వరోజ్‌గార్ పథకం, జవహర్ గ్రామ సమృద్ధి పథకం, అంత్యోదయ ఆహార పథకం, ప్రధానమంత్రి గ్రామ రోడ్ల పథకం మొదలగు కార్యక్రమాలు ప్రారంభించబడినవి.

ఈ ప్రణాళికలో సమాచార వ్యవస్థ మరియు సేవా రంగాలలో ప్రగతి అనుకున్నంత ప్రమాణంలో సాధించడం జరిగింది. కట్టడాలు, సమాచార రంగంలో వృద్ధి జరిగింది.

## బ్యాంకుల జాతీయీకరణం

పండిత నెహ్రూ, లాల్ బహుద్దూర్ శాస్త్రి గార్లు ప్రధాన మంత్రులుగా ఉన్న కాలంలో భారతదేశంలో బ్యాంకింగ్ వ్యవస్థ ప్రైవేట్ రంగాల గుత్తాధిపత్యంలో ఉండెను. ఈ బ్యాంక్‌లు పరిశ్రమల సమూహాలకు ప్రాతినిధ్యం వహిస్తుండెను. ఈ బ్యాంకుల సంచాలక మండలి పరిశ్రమల అభివృద్ధికి మరియు లాభం పెంచుటకు పనిచేస్తుండేది. వీటిని ఛేదించుటకు ప్రభుత్వం 1955లో 'ఇంపీరియల్ బ్యాంక్'ను జాతీయం చేసి, దీనిని 'భారతీయ స్టేట్ బ్యాంకు'గా మార్చింది. ఈ బ్యాంకు తక్కువ సమయంలో తమ శాఖలను దేశమంతట విస్తరింపచేసి పరిపాలనాభివృద్ధిలో ముఖ్య పాత్ర నిర్వహించడం మొదలు పెట్టింది.

**జాతీయీకరణ నేపథ్యం :** భారతదేశంలో స్వాతంత్ర్యం తర్వాత కాలంలో మిశ్రమ ఆర్థిక వ్యవస్థను స్వీకరించెను. ప్రణాళికలను అమలుచేయునప్పుడు ఏర్పడిన నష్టాన్ని పూరించుటకు బ్యాంకులను జాతీయీకరణ చేయవలసిన ఆవశ్యకత ఏర్పడింది. జాతీయీకరణ జరిగిన తర్వాత ఈ



**మీకు తెలుసా ?**

ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 19 జులై 1969 రోజున 14 బ్యాంకులను జాతీయీకరణం చేసినారు వీటిలో అలహాబాద్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దేనా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సిండికేట్ బ్యాంక్, యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ (యుకో బ్యాంక్), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మొదలగు 14 బ్యాంకులు కలవు. 1980లో ఇంకా ఆరు బ్యాంకులను జాతీయీకరణ చేయడమైనది.

బ్యాంకులకు లభించే లాభం ప్రభుత్వ ఖజానాలో జమ చేయబడును. దీనిలో లఘు మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి ధోరణులను చేపట్టవలసిన ఆవశ్యకత ఉండెను. లాల్ బహదూర్ శాస్త్రి ఆహార ధాన్యాల కొరత, కరువును ఎదుర్కోనుటకు హరిత విప్లవ ప్రయోగం చేపట్టెను. ప్రధానమంత్రి ఇంధిరా గాంధీ పదవీకాలంలో కాంగ్రెస్ పార్టీలో సామ్యవాద సిద్ధాంతాలతో ప్రేరణపొందిన 'కాంగ్రెస్ ఫోరమ్ ఫర్ సోషలిస్ట్ ఆక్షన్' అనే సంస్థ వాణిజ్య బ్యాంకులను జాతీయీకరణ చేయాలని కోరడం జరిగింది. కమ్యూనిస్ట్ పార్టీ కూడా ఈ నిర్ణయాన్ని బలపరచింది.

**20 సూత్రాల కార్యక్రమం :** 1 జులై 1975 రోజున ప్రధానమంత్రి ఇంధిరా గాంధీ 20 సూత్రాల కార్యక్రమం ప్రకటించి అభివృద్ధి చెందిన దేశం దిశగా వేగంగా సాగాలని సంకల్పించడం జరిగింది. దీనిలోని ముఖ్య సంస్కరణలు కింది విధంగా ఉన్నాయి.

1) వ్యవసాయ మరియు పట్టణ ప్రాంతాలలో భూగరిష్ఠ పద్ధతి, సంపద యొక్క సమాన పంపిణీ, వ్యవసాయ కూలీలకు కనీస వేతనం, నీటి సరఫరా పథకాలు పెంపొందించుట.

2) కార్మికులు పారిశ్రామిక రంగంలో భాగస్వాములగుట, జాతీయ విద్యా పథకం మరియు వెట్టిచాకిరిని నిర్మూలించుట.


3) పన్నులు ఎగవేయుట, ఆర్థిక నేరాలు, స్మగ్లింగ్‌లను నివారించుట.

4) నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ, రేషనింగ్ వ్యవస్థను సంస్కరించుట.

5) చేనేత రంగాన్ని అభివృద్ధి పరిచి ఉత్తమ వస్త్ర పరిశ్రమను ఏర్పరచుట, వెనుకబడిన వర్గాలకు ఋణ విముక్తి, ఇండ్ల నిర్మాణం, సమాచార సౌకర్యాలు, పాఠశాలలకు విద్యా బోధనోపకరణాలను ఏర్పాటుచేయుట.

**కార్మికుల సమస్యలు :** 11 జులై 1851 రోజున ముంబయిలో ప్రథమ వస్త్ర మిల్లు కావస్‌జీ దావర్ ప్రారంభించాడు. తర్వాత దాదర్, పరేల్, బైఖలా, శివ్‌డీ, ప్రభాదేవి, వర్లీలో వస్త్ర మిల్లులు ప్రారంభమైనవి. ఈ ప్రాంతాన్ని మిల్లుల గ్రామమని పిలుస్తారు.

80వ దశాబ్దంలో కార్మికులలో అసంతృప్తి ఏర్పడుటకు ఇతర రంగాలలోని ఆర్థిక పరిస్థితులు కారణభూతమైనవి.



బట్టల మిల్లు

కొన్ని పరిశ్రమలలో కార్మికుల వేతనాలు పెంచడమైనది. వారికి బోనస్ డబ్బులు ఎక్కువ దొరుకుతుండేవి. మిల్లు కార్మికులకన్న వారికి ఎక్కువ సౌకర్యాలు లభిస్తుండేవి.



**మీకు తెలుసా?**

మహాత్మా జ్యోతిరావు పులే సహచరుడు నారాయణ్ మేఘాజీ లోఖండే ప్రయత్నాల మూలంగా 1 జనవరి 1882 నుండి మిల్లు కార్మికులకు వారానికి ఒక రోజు 'ఆదివారం' సెలవు ఇవ్వాలనే నిర్ణయం జరిగింది.

1981 దీపావళికి కార్మికులు 20% బోనస్ ఆశించడం జరిగింది. కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న జాతీయ మిల్లు కార్మికుల సంఘం యజమానుల వర్గంతో చర్చలు జరిపి, కార్మిక వర్గాలను విశ్వాసంలోకి తీసుకోకుండా 8 నుండి 17% పైన మార్పులు చేసింది. బోనస్‌లో తగ్గిపు అసంతృప్తిని పెంపొందించింది. కొందరు కార్మికులు డా. దత్త సామంత్ వద్దకు వెళ్ళిరి. వారు డాక్టరు గారిని నాయకత్వం వహించమని కోరారు. 65 మిల్లులలోని కార్మికులు ఒక్కటయ్యారు, దత్తా సామంత్ సమ్మెకు నాయకత్వం వహించెను. 18 జనవరి 1982 రోజున ముంబయిలో రెండున్నర లక్షల మంది కార్మికులు సమ్మెలో పాల్గొనిరి. మిల్లుల గ్రామం యొక్క దడగడ ఆగిపోయింది. ఆవిధంగా ముంబయి గుండె ఆగిపోయింది.



**మీకు తెలుసా?**

సంస్కృతి దృష్ట్యా జానపద నాటకాలు, జానపద కళలు, సాహిత్య రంగాలలో కార్మిక వర్గాలు ముఖ్య భూమిక పోషించాయి. అన్నాభాహూ సాఠే, శాహీర్ అమర్ శేఖ్, శహీర్ సాబళే మొదలగు అనేక ప్రజా కవులు సందేశాపూర్వక కార్యక్రమాల వలన ప్రజాదరణ పొందిరి. నారాయణ సుర్వే, నామ్‌దేవ్ ఢసాళ్ మొదలగు కవులు శ్రామికుల వాస్తవిక జీవనాన్ని తమ కవితల ద్వారా వ్యక్తపరచిరి.

ముఖ్యమంత్రి బారిస్టర్ అబ్దుల్ రహెమాన్ అంతులే ఈ సమస్యను పరిష్కరించుటకు త్రిపక్ష సమితిని నియమించెను. తర్వాత బాబా సాహెబ్ భోంస్లే ముఖ్యమంత్రి అయ్యెను. చట్టం ప్రకారం ప్రభుత్వం జాతీయ మిల్లు కార్మిక సంఘాలతోనే మంతనాలు జరుపుతామనే నిర్ణయం తీసుకున్నాడు. డా. దత్తా సామంత్ ఈ చట్టాన్ని రద్దు చేయమని కోరాడు.

సమ్మె ప్రారంభ కాలంలో కార్మికులకు గ్రామాల నుండి మద్దతు లభించింది. ప్రారంభంలో ఒకరికొకరు సహకరించుకోవడం ఎక్కువ కష్టం కాలేదు. విభాగీయ సమితుల స్థాపన చేసుకొని వారు ఆహారధాన్యాలు, సహాయనిధిని పంపిణీ చేసిరి. వామపక్షాలు ఈ సమ్మెకు మద్దతునిచ్చాయి. సమ్మె ఊపునందుకున్న సమయంలో కార్మికులను విడగొట్టే ప్రయత్నాలు మొదలయ్యెను. సమ్మె జరుగుతు 6 నెలలు పూర్తయ్యెను. కేంద్ర ప్రభుత్వం సమ్మెపట్ల పూర్తిగా నిర్లక్షం చేసింది. కార్మికులు 'జేల్ భరో ఆందోళన్' ప్రారంభించిరి. సెప్టెంబర్ 1982లో మహారాష్ట్ర విధానసభకు లక్షన్నర కార్మికులు ర్యాలీగా వెళ్లిరి. ఇది కూడా విఫలమయ్యింది. సమ్మె కాలం ఒక సంవత్సరం పూర్తి అయ్యింది. ఒక సమ్మె ఇంత సుదీర్ఘకాలం కొనసాగడం ఇదే మొదటిది. ఈ కాలంలో సుమారు ఒకటిన్నర లక్షల మంది నిరుద్యోగులయ్యారు.

నూలు వస్త్రాలకన్నా పాలిస్టర్‌కు ప్రాధాన్యత ఏర్పడడం మూలంగా సహజంగానే మిల్లుల్లో నూలు వస్త్రాల తగ్గింపుపై దాని పరిణామం పడింది. ముంబయిలోని వస్త్ర మిల్లులు సూరత్, గుజరాత్‌లోకి వెళ్ళాయి. కేంద్ర ప్రభుత్వం 13 మిల్లులను జాతీయీకరణం చేసింది. సమస్యను పరిష్కరించుటకు మధ్యవర్తులను నియమించెను. కానీ ఇది కూడా సఫలం కాలేదు.

**నూతన ఆర్థిక విధానం :** ఆధునిక భారతదేశ చరిత్రలో 1991 సంవత్సరం చాలా ముఖ్యమైనది. పదవ లోకసభ ఎన్నికల తర్వాత కేంద్రంలో పి.వి. నరసింహారావు ప్రధానమంత్రి అయ్యారు. అతను ఆర్థిక మంత్రి డా. మన్‌మోహన్ సింగ్ సహకారంతో భారతదేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో జోడించుటకు నూతన ఆర్థిక విధానంను అవలంబించెను. దీని కోసం భారతీయ ఆర్థిక వ్యవస్థలో ప్రాథమిక స్వరూపమందు మార్పులు జరిగెను. భారతీయ ఆర్థిక వ్యవస్థను ప్రపంచ ప్రవాహంలోకి తెచ్చెను.



పి.వి. నరసింహారావు

ఈ కాలంలో భారతదేశ ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా మారెను. పి.వి. నరసింహారావు కంటె ముందు చంద్రశేఖర్ ప్రభుత్వం ఉండెను. ఈ ప్రభుత్వ కాలంలో ద్రవ్యోల్బణం పెరుగుదల రేటు 17 శాతం ఉండెను. ఆర్థికాభివృద్ధి రేటు 1.1 శాతంకు పడిపోయింది. దిగుమతుల కొరకు వారం రోజులకు సరిపోయేంత విదేశీద్రవ్యం మాత్రమే భారతదేశం వద్ద ఉండెను. విదేశ ఋణాలను తిరిగి చెల్లించుట మరియు దానిపై వడ్డీ ఇచ్చుట కఠినమైంది. మే 1991లో చంద్రశేఖర్ కాలంలో ప్రభుత్వం కొంత బంగారాన్ని అమ్మి, మరికొంత బంగారాన్ని తాకట్టు పెట్టే పరిస్థితిని అడ్డుకునే ప్రయత్నం జరిగింది. చంద్రశేఖర్ కంటే ముందు విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రభుత్వం రైతుల ఋణ మాఫీ చేసి 10 వేల కోట్ల రూపాయలకన్న ఎక్కువ భారాన్ని ఆర్థిక వ్యవస్థపై వేసెను. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఋణాల మొత్తం స్థూల జాతీయ ఉత్పత్తితో ఉన్న ప్రమాణం సుమారు 55 శాతం వరకు చేరింది. 1980-81లో విదేశీ ఋణం 2350 కోట్ల డాలర్లు ఉండెను. అది 1990-91లో 8380 కోట్ల డాలర్ల వరకు పెరిగింది. ఈ కాలంలో భారతదేశ విదేశీ

ద్రవ్యనిధి కేవలం 100 కోట్ల డాలర్లు ఉండెను. దీనికి ఇరాక్ కువైట్‌ను ఆక్రమించడం వలన చమురు ధరలు పెరిగిన నేపథ్యం ఉండెను. భారతదేశానికి విదేశీ ఋణాలను తెచ్చుట కఠినమైనది. ప్రవాస భారతీయులు తమ విదేశీ ద్రవ్యంలో పెట్టుబడులను వెనక్కితీసుకోవడం మొదలైంది.

**పరిష్కారాలు :** ఈ పరిస్థితి నుండి బయటపడేందుకు పి.వి. నరసింహారావు డా. మన్‌మోహన్ సింగ్‌ని ఆర్థిక మంత్రిగా నియమించెను. డా. మన్‌మోహన్ సింగ్ సరియైన దోషరహిత పరిష్కార మార్గాలను (కరెక్టివ్ మెజర్స్) ఏర్పరచెను. పరిస్థితి మారడం మొదలైంది.


డా. మన్‌మోహన్ సింగ్

ఆయన విదేశీ పెట్టుబడులపై గల నిర్బంధాన్ని తొలగించాడు. పరిశ్రమ రంగాలలో లైసెన్స్ విధానాన్ని 18 పరిశ్రమల వరకు పరిమితం చేసెను. ప్రభుత్వ పరిశ్రమలలో పెరుగుతున్న నష్టాలు మరియు పని సామర్థ్యాన్ని దృష్టిలోకి తీసుకొని ప్రభుత్వ రంగంలోనికి ప్రైవేట్ పరిశ్రమలకు స్వాగతం పలికెను. షేర్ మార్కెట్‌పై నియంత్రణ తెచ్చుటకు 1992లో సేబీ (సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా)ని స్థాపించెను. నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్‌ను కంప్యూటరైజ్ చేయడమైనది. ఆర్థిక మాంద్యం యొక్క ఛాయలను తొలగించుటకు ప్రాధాన్యతనిచ్చెను.

డా. మన్‌మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా మొదటిసారి తన పదవీకాలంలో భారతదేశమందు విదేశీ పెట్టుబడి పెరిగింది. భారతదేశం బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌లో తాకట్టు పెట్టిన బంగారం తిరిగి భారతదేశంకు తేవడమయ్యింది. ప్రభుత్వానికి దేశంలోని పెట్టుబడిదారి వర్గం మరియు మధ్య తరగతి వర్గాల సహకారం లభించెను. ప్రభుత్వం దూర సంచార రంగం ద్వారాలను తెరుచుటతో మొబైల్ ఫోను సేవ దేశమంతట ప్రారంభమైనది. డా. మన్‌మోహన్ సింగ్ ప్రపంచ వ్యాపార సంస్థ ఒప్పందంపై సంతకం చేసి ప్రైవేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణలను ప్రారంభించాడు.

**వర్ల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (ప్రపంచ వ్యాపార సంస్థ) :** భారతదేశం 1995లో 'వర్ల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్' యొక్క (WTO) సభ్యత్వం స్వీకరించింది. ఈ సంస్థ ఉద్దేశం కింది విధంగా ఉండెను.

దేశ-దేశాల మధ్య వ్యాపార ద్వారాలు తెరచుట, అంతర్జాతీయ స్వేచ్ఛా వ్యాపారంలో అడ్డంకులు తెచ్చునవి మరియు పక్షపాత పూరితమైన చట్టాలు, ఆంక్షలు, నియమాలు, విధానాలను రూపుమాపుట, ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారాన్ని పద్ధతి ప్రకారం బహుళపక్ష యంత్రాంగ మాధ్యమం ద్వారా నియంత్రించుట.

WTO అస్తిత్వంలోకి వచ్చే ముందు 'గ్యాట్' అస్తిత్వం లోకి వచ్చెను. 'జనరల్ అగ్రిమెంట్ ఆన్ టరిఫ్స్ అండ్ ట్రేడ్' అనే సంస్థ అంతర్జాతీయ ప్రాతిపదికన పనిచేస్తుంది. ఇది వ్యాపారాన్ని నియంత్రిస్తుంది. భారతదేశంలో WTO విషయమై పరస్పర విరోధమైన అభిప్రాయాలు కలవు. అయినప్పటికీ WTO లో సభ్యత్వం స్వీకరించాలనే నిర్ణయం తీసుకొనెను. 'ప్రపంచ వ్యాపార సంస్థ' యొక్క మార్పుచేర్పుల నిధులు, ఎగుమతి దిగుమతులు, విదేశీ పెట్టుబడి రక్షణ రంగాలు, వ్యవసాయం, సాంకేతిక పరిజ్ఞానం, సేవలు మొదలగు వాటికి సంబంధించినవి. భారతదేశం సభ్యత్వం పొందిన తర్వాత విద్యుత్తు, నీరు, వాహనాలు, విద్యా, ఆరోగ్యం అను రంగాలలో అత్యంత వేగంగా వ్యాపారీకరణం జరిగింది. 'ప్రపంచ వ్యాపార సంస్థ' వివిధ నివేదికల అనుసారంగా దారిద్ర్య రేఖకు కిందనున్న సంఖ్య తగ్గిపోవుట, శిశు మరణాలను తగ్గించుట, త్రాగునీరు, మురికి నీరు మొదలగు వాటికి సంబంధించిన సౌకర్యాలను కల్పించుటలో భారతదేశం సంస్కరణలు చేసింది.

'ప్రపంచ వ్యాపార సంస్థ' యొక్క మార్గంపై భారతదేశం తర్వాత 'దక్షిణ ఆసియా వ్యాపార ప్రాధాన్య ఒప్పందం' (సౌత్ ఆసియా ప్రిఫరెన్సియల్ ట్రేడింగ్ అగ్రిమెంట్ - SAPTA) చేసింది. భారతదేశం సార్క్ దేశాలకు వివిధ వస్తువుల దిగుమతులపై ఆంక్షలను తొలగించింది. దిగుమతి సుంకంలో మినహాయింపు ఇచ్చింది. భారతీయ బీమా రంగం ప్రైవేట్ మరియు విదేశీ పెట్టుబడులను స్వాగతించింది.

ఈ విధంగా మనం స్వాతంత్ర్యానంతర భారతీయ ఆర్థిక వ్యవస్థ గురించి అధ్యయనం చేశాం. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ నుండి ప్రపంచీకరణం వరకు మనం ప్రయాణించాం. తర్వాత పాఠంలో ఇతర రంగాలలో జరిగిన అభివృద్ధిని చూడబోతున్నాం.



## అభ్యాసం

1. (అ) ఇచ్చిన పర్యాయాల నుండి సరియైన పర్యాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.

(1) 19 జూలై 1969 సంవత్సరం దేశంలో ప్రముఖమైన .................. బ్యాంకులను జాతీయీకరణం చేయడం జరిగింది.

(అ) 12 (ఆ) 14 (ఇ) 16 (ఈ) 18

(2) 20 సూత్రాల కార్యక్రమాన్ని ...................... ప్రకటించింది.

(అ) పండిత నెహ్రూ (ఆ) లాల్‌బహుద్దూర్ శాస్త్రి

(ఇ) ఇందిరా గాంధీ (ఈ) పి.వి. నరసింహారావు

(ఆ) కింది వానిలో తప్పు జతను గుర్తించి రాయండి.

(1) కావాస్ జీ దావర్ - ఉక్కు కర్మాగారము

(2) డా. దత్తా సామంత్ - మిల్లు కార్మికులకు నాయకత్వం

(3) నా.మె. లోఖండె - మిల్లు కార్మికులకు సెలవులు

(4) నారాయణ సుర్వే - కవితల ద్వారా శ్రామికుల జీవన దర్శనం

2. (అ) పట్టికను పూరించండి.

| పంచవర్ష ప్రణాళిక | కాల వ్యవధి | ఉద్దేశాలు |
|---|---|---|
| ప్రథమ | ----- | వ్యవసాయం సామాజికాభివృద్ధి |
| ద్వితీయ | 1956-1961 | పారిశ్రామికీకరణ |
| తృతీయ | ----- | అసమానత్వ నిర్మూలన, ఉపాధి అవకాశాలు విస్తరింపజేయుట, జాతీయాదాయాన్ని పెంచుట |
| ......... | 1969-1974 | శాస్త్రీయ పరిశోధనలు, ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ ........... |
| పంచ | ----- | ......................... |

(ఆ) కింది భావనలను స్పష్టంగా రాయండి.

(1) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ (2) 20 సూత్రాల కార్యక్రమం

3. (అ) కింది వాక్యాలను సరియైన కారణాలతో స్పష్టంగా రాయండి.

(1) స్వాతంత్ర్య భారతదేశం మిశ్రమ ఆర్థిక వ్యవస్థను స్వీకరించింది.

(2) 1969లో బ్యాంకుల జాతీయీకరణ చేయడమైనది.

(3) మిల్లు కార్మికులు సమ్మె చేసిరి.

(ఆ) కింది ప్రశ్నలకు 25 నుండి 30 పదాలలో జవాబులు రాయండి.

(1) ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికలో ఏయే కార్యక్రమాలు ప్రారంభించబడినవి?

(2) రెండవ పంచవర్ష ప్రణాళికలో ఏయే పథకాలు ప్రారంభమయ్యెను?

### ఉపక్రమం

(1) WTO సంస్థ యొక్క వివరాలు ఇంటర్‌నెట్ ద్వారా సేకరించండి. గుర్తింపు చిహ్నాలు, సభ్యత్వ దేశాలు, ఉద్దేశాలు, కార్యక్రమాలు మొదలైనవి.

(2) జాతీయ బ్యాంకులు/శాఖలను సందర్శించి వాటి కార్యకలాపాలను సేకరించండి.

# 5 విద్యా ప్రస్థానం

భారతీయ విద్యా వ్యవస్థలో ముఖ్య దశలు మరియు ప్రణాళికలపై క్లుప్తంగా పునర్విమర్శను మనం ఈ పాఠంలో చేయబోతున్నాం. ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్య గురించిన ఆలోచన దీనిలో చేయుట జరిగింది. దీనితో బాటు భారతదేశంలో కొన్ని ప్రాతినిధ్య రంగాలలో పరిశోధన సంస్థల పునర్విమర్శ చేసుకోవాల్సి ఉంది. వీటి ద్వారా మనకు దేశంలోని అన్ని విద్యా వ్యవస్థల భావన తెలియును.

భారతదేశంలో విద్యా సమస్య ఎంత జటిలంగా ఉందో దీని అనుభవం మనకు స్వతంత్ర భారతదేశంలో క్రీ.శ. 1951లో జరిగిన మొదటి జనాభా లెక్కల్లో తెలిసింది. మొదటి జనాభా లెక్కలలో అక్షరాస్యత ప్రమాణం 17% ఉండెను. అది కింది విధముగా పెరుగుతూ పోయింది.

| జనాభా లెక్కల సంవత్సరం | అక్షరాస్యత |
|---|---|
| 1971 | 34% |
| 1981 | 43% |
| 1991 | 52% |
| 2001 | 64% |

ఈ ప్రమాణంలో పెరుగుదల భారత ప్రభుత్వం ముందున్న పెద్ద సవాల్. ఈ సవాలును ఎదుర్కొనుట కొరకు ప్రభుత్వం అనేక ప్రణాళికలు చేసింది.

**ప్రాథమిక విద్య :** 6 నుండి 14 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు అందించే విద్యను ప్రాథమిక విద్య అంటారు. 1988లో కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక విద్యా వ్యాప్తి, విద్యా స్థాయిని సంస్కరించుటకు 'పలకా-బలపం' ప్రణాళికను ప్రారభించింది. ఈ ప్రణాళిక 'ఆపరేషన్ బ్లాక్ బోర్డ్' (Operation Black Board) అనే పేరుతో గుర్తించబడుతుంది. పాఠశాలల స్థాయిని సంస్కరించుట, కనీస విద్యావసరాలను కల్పించుట, యోగ్యమైన కనీసం రెండు తరగతి గదులు, మరుగు దొడ్లు, ఇద్దరు ఉపాధ్యాయుల్లో ఒక మహిళా ఉపాధ్యాయురాలు, నల్లబల్ల, మానచిత్ర పటాలు, ప్రయోగశాల పరికరాలు, చిన్న గ్రంథాలయం, మైదానం, క్రీడా సామగ్రి వీటి కొరకు ప్రభుత్వం పాఠశాలలకు నిధిని అందజేసింది. ఈ ప్రణాళిక ప్రాథమిక విద్యా వ్యవస్థలు వేగవంతమగుటకు సహాయ పడింది.



**మీకు తెలుసా?**

మహారాష్ట్ర రాష్ట్రం (1960) ఏర్పడిన తర్వాత ప్రభుత్వం రాష్ట్రంలో 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు ఒకే రకమైన పాఠ్యప్రణాళికను ప్రారంభించుటకు నిర్ణయం తీసుకుంది. ముంబయిలోని ఎస్.టి. కాలేజ్ అధ్యాపకుడు సయ్యద్ రావూఫ్‌నకు పాఠ్యప్రణాళికల ముసాయిదాను తయారుచేయు పనిని అప్పగించిరి.

1994లో ప్రణాళికను విస్తరింపచేసి 100 కంటే ఎక్కువ విద్యార్థుల సంఖ్య ఉన్న పాఠశాలలో ఒక తరగతి గదిని పెంచుట, ఒక ఉపాధ్యాయున్ని అదనంగా నియమించే ఏర్పాటు చేయుట జరిగింది. బాలికల పాఠశాలలు, వెనుకబడిన తరగతులు, వెనుకబడిన తెగలు ఎక్కువగా గల పాఠశాలలు, గ్రామీణ ప్రాంతాలకు ప్రాధాన్యతనివ్వడం జరిగింది. ఉపాధ్యాయుల నియామకంలో 50% సీట్లు మహిళలకు కేటాయించే నిబంధన రాష్ట్ర ప్రభుత్వంపై మోపబడింది. 1994లో ప్రాథమిక విద్య సార్వత్రీకరణం కొరకు 'జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమం' (DPEP) ప్రారంభించబడింది. మహారాష్ట్రతో పాటు ఏడు రాష్ట్రాలలో ఈ ఉపక్రమం ప్రారంభమైనది. ప్రాథమిక విద్యలో 100% విద్యార్థులు హాజరగుట, విద్యార్థులు తగ్గిపోవుటను ఆపుట, బాలికల విద్య, దివ్యాంగుల కొరకు విద్య, ప్రాథమిక విద్యపై పరిశోధన-మూల్యమాపనం, ప్రత్యమ్నాయ విద్య, సమాజ జాగృతి మొదలైన ఉపక్రమాలు ఇందులో కలవు. విద్యార్థులకు సరైన పౌష్టికాహారం ఇవ్వాలని 1995లో 'మధ్యాహ్న భోజన పథకం'ను ప్రారంభించుట జరిగింది.

**ఇది కుదురుతుందా?**

1991లో కేరళ రాష్ట్రం పూర్తిగా అక్షరాస్యతను సాధించింది. మహారాష్ట్ర రాష్ట్రం పూర్తిగా అక్షరాస్యతను సాధించుటకు ఎలాంటి ప్రణాళికలు చేయాలి?

**మీకు తెలుసా?**

తారాబాయి మోడక్ బోర్డీ మరియు కోస్‌బాడ్‌లలో విద్యా కార్యక్రమాలు ప్రారంభించింది. ఆదివాసి విద్యార్థుల కోసం అంగన్ వాడీలను ప్రారంభించింది. ప్రత్యక్ష కృత్యం ద్వారా విద్య, మధర్‌సాలు, సాంకేతిక వృత్తివిద్యా వ్యాప్తి చేయుట కొరకు ఆమె చాలా శ్రమించింది.

అనుతాయి వాఘ్ ఠాణే జిల్లాలోని కోస్‌బాడ్‌లో ఆదివాసుల ప్రగతి కొరకు ఒక సంస్థను స్థాపించింది. ఈ సంస్థను 'కోస్‌బాడ్ ప్రకల్పం' అని పిలుస్తారు. ఆదివాసుల విద్య కొరకు అనుతాయి వాఘ్ శిశు సంరక్షణ గృహాలు, బాల్‌వాడీలు, ప్రాథమిక పాఠశాలలు, వయోజన విద్యా తరగతులు, బాలసేవిక శిక్షణ, డిగ్రీ కళాశాల మొదలగు విద్యా సంస్థలను ప్రారంభించింది.

**మాధ్యమిక విద్య :** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విద్యా మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ విద్యారంగంలో సంపూర్ణంగా మార్పులు చేయుటకు నిర్ణయించాడు. దీని కొరకు 'విశ్వవిద్యాలయ విద్యా కమీషన్'ను స్థాపించాడు. ఈ కమీషన్ మాధ్యమిక విద్యా విషయంలో ఒక స్వతంత్ర కమీషన్‌ను నియమించుటకు ప్రతిపాదన చేసింది. దీని ప్రకారం 1952-53లో 'ముదలియార్ కమీషన్'ను నియమించుట జరిగింది. ఈ సమయంలో భారతదేశంలో పదకొండవ + తర్వాత డిగ్రీ 4 సంవత్సరాలు లేదా 11+1+3 ఈ విధమైన విద్యా స్వరూపం ఏర్పడింది.



మౌలానా ఆజాద్

**కమీషన్ కార్యకలాపాలు :** ఈ కమీషన్ మాధ్యమిక విద్య, పాఠ్య ప్రణాళికల స్వరూపం, విద్యా మాధ్యమాలు, అధ్యయన పద్ధతి లాంటి వాటిపై అధ్యయనం చేసి ప్రతిపాదనలు చేసింది. ఈ కమీషన్ మాధ్యమికోన్నత తరగతుల గురించిన ఆలోచన ముందుంచింది. దేశ వ్యాప్తంగా ఈ వ్యవస్థను అమలు చేయుట కఠినమైనది.

**మీకు తెలుసా?**

**మహారాష్ట్ర రాష్ట్ర మాధ్యమిక, మాధ్యమికోన్నత విద్యా మండలి :** ఈ సంస్థను పుణెలో 1 జనవరి 1966 రోజున స్థాపించుట జరిగింది. 10వ తరగతి మరియు 12వ తరగతుల వార్షిక పరీక్షలు ఈ మండలి ద్వారా నిర్వహించడం జరుగుతుంది. 'శిక్షణ్ సంక్రమణ్' అనే మాస పత్రిక మండలి ద్వారా ప్రచురించబడుతుంది.

**కొఠారీ కమీషన్ :** 1964లో డా. డి.ఎస్. కొఠారీ అధ్యక్షతన ఒక కమీషన్‌ను నియమించుట జరిగింది. ఈ కమీషన్ కార్యక్రమాలలో జె.పీ. నాయక్ పాత్ర అమూల్యమైనది. ఈ కమీషన్ మాధ్యమిక, మాధ్యమికోన్నత, విశ్వవిద్యాలయ స్థాయిపై 10+2+3 విధానాన్ని ప్రవేశ పెట్టింది. 1972 నుండి ఈ వ్యవస్థ అమలులోకి వచ్చింది.



డా. డి.ఎస్.కొఠారీ

కొఠారీ కమీషన్ విద్యకు ఒకే జాతీయ పద్ధతి ఉండాలని, మాతృ భాష, హింది మరియు ఇంగ్లీషు భాషను విద్యలో ప్రవేశపెట్టుట, అట్టడుగు వర్గాల వరకు నిరంతర విద్య, వయోజన విద్య, తపాలా ద్వారా విద్య, సార్వత్రిక విశ్వవిద్యాలయం లాంటి ఉపక్రమాలను సూచించింది. వెనుకబడిన తరగతులు-తెగల వంటి ఉపేక్షిత వర్గాలకు ప్రాధాన్యత నిచ్చుట, ప్రభుత్వ




జె.పి.నాయక్

అంచనాలలో విద్యపై ఖర్చును పెంచే ఏర్పాట్లను చేయుట లాంటి ప్రతిపాదనలు చేసింది.

మహారాష్ట్రలో 10+2+3 విద్యాపరమైన నిర్మాణం 1972లో స్వీకరించి 1975లో 10వ తరగతికి మొదటి వార్షిక పరీక్ష తీసుకుంది.

**కొఠారీ కమీషన్ సూచించిన విద్యా ఉద్దేశాలు**




## ఉన్నత విద్య

**స్వాతంత్ర్యానంతర కాలంలో విద్య :** భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత 1948లో కేంద్ర ప్రభుత్వం డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి అధ్యక్షతన విశ్వవిద్యాలయ విద్యా కమీషన్ యొక్క నియామకం చేసింది. కమీషన్‌కు ఆర్థిక సహాయం, విశ్వవిద్యాలయాల యొక్క హోదా మరియు సమన్వయం లాంటి పనులు ఇవ్వడం జరిగింది.



డా. సర్వేపల్లి రాధాకృష్ణన్

**పనుల తీరు :** ఈ కమీషన్ పంచవర్ష ప్రణాళికలను స్వీకరించింది. విశ్వవిద్యాలయాలకు ఆర్థిక సహాయం మంజూరు చేసి పంపిణీచేయు పనులు ప్రభుత్వం తరపున చేయుటను ప్రారంభించింది. విశ్వవిద్యాలయ విద్యా ప్రణాళిక, పాఠ్య ప్రణాళికలో మంచి ధోరణి, విద్య ద్వారా జాతీయ అవసరాలకు ప్రాధాన్యత, ఉన్నత విద్య యొక్క వివిధ ప్రణాళికలను రూపొందించుట మరియు అమలుచేయుట మొదలగు అంశాలు కమీషన్ చేస్తుంది. కమీషన్ విశ్వవిద్యాలయ అభివృద్ధి పరిషత్‌ను స్థాపించుట, పి.జి విద్యా బోధన కొరకు ప్రగతి బోధనా కేంద్రాలు, నూతన విశ్వవిద్యాలయాలను స్థాపించుట లాంటి వాటిలో కీలకమైన పనులు నిర్వహించెను. భారతదేశంలో దూరదర్శని ఆగమనంతో 'కంట్రీవైడ్ క్లాస్ రూమ్' అనే కార్యక్రమాన్ని కమీషన్ ద్వారా దూరదర్శినిలో ప్రసారం చేయుట జరిగింది.

**మీకు తెలుసా ?**

1965లో మహారాష్ట్రలో కళా విద్యా విధానం ప్రవేశ పెట్టుటకు మరియు కళా సంస్థల ద్వారా అమలుపర్చుటకు కళా సంస్థల స్థాపన చేయుట జరిగింది. పాఠశాల స్థాయిలో జరుపబడుచున్న 'డ్రాయింగ్ గ్రేడ్' పరీక్షలను నిర్వహించే బాధ్యత ఈ విభాగం తీసుకొంది.

**నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రైనింగ్ (NCERT) :** 1 సెప్టెంబర్ 1961 రోజు ఢిల్లీలో ఈ సంస్థను స్థాపించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం పాఠశాల విద్య విషయంలో సమగ్ర విధాన పద్ధతి మరియు విద్యా ప్రణాళికలు అమలు పరుచుటలో సహాయం చేయుట ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం. విద్యా సంబంధ పరిశోధనలు, అభివృద్ధి, శిక్షణ, విస్తరణ, విద్యా కార్యక్రమాలు, పాఠశాల విద్యా ప్రణాళికలు, పాఠ్య పుస్తకాల యొక్క పునఃరచన వీటి బాధ్యత NCERT కి అప్పగించటమైంది. ఈ సంస్థ కేంద్ర మాధ్యమిక విద్యా మండలి యొక్క సహకారంతో పాఠశాల పాఠ్యప్రణాళిక మరియు పాఠ్య పుస్తకాల నిర్మితిని చేయుటకు ముఖ్య భూమికను నిర్వహిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాథమిక మరియు మాధ్యమిక విద్యా విషయంలో సహకారం, మార్గదర్శనం NCERT కల్పించింది. ఉపాధ్యాయులకు మార్గదర్శకాలు, వర్క్‌బుక్‌లు, బోధనా శిక్షణ, అధ్యయన-అధ్యాపనా నైపుణ్యాల వికాసం, జాతీయ స్థాయిలో ప్రజ్ఞా శోధన పరీక్ష లాంటి ఉపక్రమాలను ప్రవేశపెట్టింది.

NCERT ప్రాతిపదికగా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో SCERT అనే సంస్థలను స్థాపించింది.

మహారాష్ట్ర రాష్ట్రం కోసం మహారాష్ట్ర రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి (MSCERT) అనే సంస్థను 1964 సంవత్సరంలో పుణెలో స్థాపించుట జరిగింది. ప్రాథమిక విద్యా హోదాను పెంపొందించుట, ఉపాధ్యాయుల కొరకు సేవాంతర్గత శిక్షణ, పాఠ్య ప్రణాళిక మరియు మూల్యాంకనం విషయంలో శిక్షణ ఇచ్చుట, విద్యార్థులకు పదవ తరగతి, పన్నెండవ తరగతి పరీక్షల తర్వాత ఎలాంటి వృత్తి విద్యలను ఎన్నుకొనవలెనో దాని గురించి మార్గదర్శనం ఇచ్చుట మొదలగు విద్యాపరమైన పనులు ఈ సంస్థ చేస్తుంది. ఈ సంస్థ 'విద్యా ప్రాధికరణ్' అనే పేరుతో పిలువబడుతుంది. 'జీవన్ శిక్షణ్' అనే మాసపత్రిక ఈ సంస్థ ద్వారా ప్రచురింపబడుతుంది.

**మీకు తెలుసా?**

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థ (బాలభారతి) యొక్క స్థాపన 27 జనవరి 1967 రోజున పుణెలో జరిగింది. పాఠశాల విద్యార్థుల కోసం పాఠ్య పుస్తకాలను తయారుచేసే పని బాలభారతి చేస్తుంది. మరాఠీ, హిందీ, ఇంగ్లీషు, ఉర్దూ, కన్నడ, సింధీ, గుజరాతీ, తెలుగు. ఈ ఎనిమిది భాషల పాఠ్య పుస్తకాలను తయారుచేస్తుంది. 'కిశోర్' అనే మాస పత్రికను విద్యార్థుల కొరకు బాలభారతి ప్రచురిస్తుంది.


**జాతీయ విద్యా విధానం 1986 :** ఈ విధానాన్నుసరించి మారుతున్న సమాజం యొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రాథమిక, మాధ్యమిక, మాధ్యమికోన్నత విద్యలో ప్రాథమిక స్వరూపం మార్చడం జరిగింది. ఈ విధానంలో అన్ని రాష్ట్రాలకు ఒకే రకమైన జాతీయ పాఠ్య ప్రణాళికను సూచించుట జరిగింది. దానిలో భారతదేశంలోని మొత్తం విద్యార్థులు సమాన విద్యావకాశాలు పొందాలని ఆశించారు. ప్రతి రాష్ట్రంలో దాని సాంస్కృతిక, భౌగోళిక మరియు చారిత్రక అవసరాలనుబట్టి జాతీయ పాఠ్య ప్రణాళికల్లో మార్పులు చేర్పులకు అవకాశం ఇచ్చింది.

జాతీయ విద్యా విధానం 1986ను పరిణామాత్మకంగా అమలుచేయుటకు జాతీయ స్థాయిలో తయారు చేయబడిన కృతికార్యక్రమం ఆధారంగా 'ప్రాథమిక విద్యా ప్రణాళిక 1988' తయారు చేయబడింది.

**మీకు తెలుసా?**

**సామర్థ్య ఆధారిత ప్రాథమిక విద్యా పాఠ్య ప్రణాళిక 1995 :** ప్రాథమిక విద్యా పాఠ్య ప్రణాళిక 1988 అమలు చేయుటకు జాతీయ స్థాయిలో కనీస అధ్యయన సామర్థ్యాన్ని నిర్ణయించుట కొరకు డా. ఆర్.హెచ్. దవె అధ్యక్షతన సమితిని ఏర్పరచడం జరిగింది. దవె సమితి భాష, గణితం, పరిసరాల విజ్ఞానం మొదలగు విషయాలకు 5వ తరగతి వరకు కనీస అధ్యయన సామర్థ్యాల పట్టికను క్రమవృద్ధిపరిచింది. దీనిలో ఒక తరగతిలోని సామర్థ్యాలను ఏ క్రమంలో వృద్ధి పరచాలో చూపబడింది.

**ఉపగ్రహాల ఉపయోగం :** 1975లో విద్యా పరమైన కారణాల కొరకు ఉపగ్రహాల ఉపయోగాన్ని సాధ్యం



ఎడ్యుసాట్ ఉపగ్రహం

చేయుటలో భారతదేశం ఫలితాన్ని పొందింది. ఇస్రో శాస్త్రవేత్త ఏకనాథ్ చిట్‌నీస్ దీనిలో ముఖ్య పాత్రను పోషించాడు.

స్పేస్ అప్లికేషన్ సెంటర్ ఇది అహ్మదాబాద్‌లో అంతరిక్ష ఉపయోగ కేంద్రం యొక్క నేతృత్వంలో 'సైట్' (సాటిలైట్ ఇన్‌స్ట్రక్షనల్ టెలివిజన్ ఎక్స్‌పెరిమెంట్' అనేది విద్యాపరమైన కారణం కోసం ప్రయోగించబడింది. 'ఉపగ్రహాల ద్వారా విద్యా ప్రణాళిక' అనే భావన ఇక్కడి నుండి ముందుకు వచ్చింది. ఈ ఉపక్రమంలో అమెరికా భారతదేశంకు సహాయం చేసింది. దీనిలో నుండే గ్రామీణ ప్రాంతాలలో నాణ్యమైన విద్యా సౌకర్యం సాధ్యమయినది.

**ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం :** దేశంలోని సర్వసామాన్యుని ఇంటిలోకి జ్ఞానగంగను తీసుకువచ్చుటకు ఈ సార్వత్రిక విశ్వవిద్యాలయాన్ని స్థాపించుట జరిగింది. ఐక్యరాజ్య సమితి 1970 సంవత్సరాన్ని 'ప్రపంచ విద్యా సంవత్సరం'గా ప్రకటించింది. ఇదే సంవత్సరంలోనే భారత ప్రభుత్వం యొక్క విద్య మరియు సామాజిక సంక్షేమం శాఖ, సమాచార మరియు ప్రసారాల శాఖ, విశ్వవిద్యాలయ ధన సహాయ కమీషన్ మరియు యునెస్కో వీటి సంయుక్త ఆధ్వర్యంలో 'సార్వత్రిక విశ్వవిద్యాలయం' ఈ విషయంపై న్యూఢిల్లీలో చర్చలు జరుపుట జరిగింది. ఈ చర్చా సమావేశం నుండి సార్వత్రిక విశ్వవిద్యాలయం స్థాపించాలనే భావన ముందుకు వచ్చింది.

1974లో ప్రభుత్వం పి. పార్థసారథి అధ్యక్షతన ఒక సమితిని నియమించింది. దాని సూచనానుసారంగా, ప్రతిపాదనల ప్రకారం 20 సెప్టెంబర్ 1985 రోజున సార్వత్రిక విశ్వవిద్యాలయం రూపొందింది. ప్రధానమంత్రి ఇందిరా గాంధీ పేరుతో విశ్వవిద్యాలయాన్ని ఏర్పరచడం జరిగింది.

**తెల్సుకోండి**

మహారాష్ట్రలో యశ్వంతరావ్ చవ్హాన్ మహారాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం నాసిక్‌లో 1989 సంవత్సరంలో స్థాపించడం జరిగింది. ఈ సార్వత్రిక విశ్వవిద్యాలయం గురించి అంతర్జాలం (ఇంటర్‌నెట్) సహాయంతో వివరాలు సేకరించండి.

ఈ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఎవరైతే క్రమబద్ధ పద్ధతిలో కళాశాలలో విద్యార్జన చేయుట లేదో వారికి ప్రవేశం కోసం అర్హత, వయసు, ఇతర నిబంధనలలో మినహాయింపు ఇచ్చుట జరిగింది. విశ్వవిద్యాలయం 1990లో ఆకాశవాణి మరియు దూరదర్శిని మాధ్యమాల ద్వారా దృశ్య-శ్రావ్య పద్ధతిలో దూర విద్యా కార్యక్రమం ప్రారంభించెను. విశ్వవిద్యాలయంలోని వివిధ శాఖలలో ఒక వేయికి పైగా పాఠ్య ప్రణాళికలను అమలు చేసెను. దేశంలో 58 శిక్షణా కేంద్రాలు, విదేశాలలో 41 కేంద్రాలు స్థాపన చేసి విశ్వవిద్యాలయం విద్యా సౌకర్యాలు అందించింది.

## పరిశోధన సంస్థ - విజ్ఞానం

స్వాతంత్ర్యానంతరం దేశంలో వైజ్ఞానిక పరిశోధనలను ప్రోత్సహించుటకు, ఆ పరిశోధనల ఫలితాలను అందరికి చేరవేయాలని 1950లో 'కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్' సంస్థ స్థాపన జరిగింది. భౌతికశాస్త్రం, రసాయన, ఔషధాలు, ఆహార ప్రక్రియ, గనుల త్రవ్వకం వంటి రంగాలలో పరిశోధన ప్రారంభమైనది. ఈ సంస్థల్లోని పరిశోధనల ఫలితాలు భారతదేశంలోని పరిశ్రమలకు లభించాలని పారిశ్రామిక సంస్థలతో ఒప్పందాలు జరిగాయి. దీనివలన భారతదేశం యొక్క దిగుమతిలో తగ్గుదల వచ్చి విదేశీ ద్రవ్యం ఆదా అయ్యింది. ఈ సంస్థ మౌళిక పరిశోధనలకు ఊతమిచ్చింది. ఉన్నత విద్య కొరకు విదేశాలకు వెళ్ళిన విద్యార్థులు భారతదేశానికి తిరిగి వచ్చుటకు ఈ సంస్థ యొక్క ప్రయోగశాలలు చాలా ముఖ్యమైన పాత్రను పోషించాయి.

ఈ సంస్థ ఎన్నికలలో వ్రేలికి పెట్టే సిరా, చలిజ్వరం, బోదరోగం, క్షయవ్యాధి వంటి వాటికి ఔషధాలు, నీటి శుద్ధీకరణ సాంకేతిక పరిజ్ఞానం, వెదురు ఉత్పత్తి కాలాన్ని తగ్గించుట లాంటి వాటిని కనిపెట్టింది. డి.ఎన్.ఏ, ఫింగర్ ప్రింటింగ్ పరిజ్ఞానాన్ని భారతదేశంలో మొట్టమొదటి సారిగా ఉపయోగించుట, అండమాన్‌లోని ఆదివాసుల జన్యు అధ్యయనం చేసి ఆ జాతి అరవైవేల సంవత్సరాల పురాతనమైనదని నిరూపించుట, భూకంపం సంభవించే ముందుస్తు సూచనలు ఇచ్చుట మొదలగు విషయాలను గురించి ఈ సంస్థ శోధించింది.

వేప ఆకును కీటకనాశినిగా ఉపయోగించుట, గాయాలు మాన్పడం కోసం పసుపును ఉపయోగించుట, బియ్యం జాతుల విషయంలో యాజమాన్య (పేటెంట్) విషయంలో CSIR అనే సంస్థ ముఖ్యమైన పాత్రను నిర్వర్తించింది. CSIR భారతీయ సాంప్రదాయక జ్ఞానం డిజిటల్ కోడ్ తయారుచేసి దానిని ఎనిమిది అంతర్జాతీయ భాషలలో అందజేసింది.

**గణితం :** తమిళనాడులో 'నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ రిసెర్చ్ ఇన్ ద మ్యాతమెటికల్ అండ్ ఫిజికల్ సైన్స్' అనే సంస్థ 1962లో స్థాపించబడింది. గణిత విషయంలో అత్యున్నత పరిశోధనలను ఈ సంస్థ ప్రోత్సహించింది.

**కంప్యూటర్ :** 1969లో మనం స్వదేశీ పరిజ్ఞానంతో మొదటి కంప్యూటర్‌ను తయారుచేశాం. ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ మరియు జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా 'ఐ.ఎస్.ఐ.జె.యు' ఇది స్వదేశీ పరిజ్ఞానంతో మొదటి కంప్యూటర్‌ను తయారుచేసింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అనగా 'టిసిఎస్' అనే కంపెనీకి 1974లో అమెరికా నుండి సాఫ్ట్‌వేర్ నిర్మాణ రంగంలో కాంట్రాక్ట్ దొరికింది, భారతదేశంలో సాఫ్ట్‌వేర్ పరిశ్రమ ప్రారంభమైనది. కంప్యూటర్ల వలన శాస్త్రీయ పరిశోధనల వేగం పెరిగింది.

1987లో అమెరికా భారతదేశానికి సూపర్ కంప్యూటర్ ఇచ్చుటకు నిరాకరించింది. రాజీవ్ గాంధీ ప్రభుత్వం స్వయంగా సూపర్ కంప్యూటర్‌ను అభివృద్ధి చేయుటకు నిర్ణయం తీసుకుంది. 1988లో కేంద్ర ప్రభుత్వం పుణెలో 'సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్డ్ కంప్యూటింగ్' (సీడక్) అనే పరిశోధనా సంస్థను స్థాపించింది. 1991లో డా. విజయ్ భట్కర్ నేతృత్వంలో పరమ్-8000 అనే సూపర్ కంప్యూటర్‌ను తయారుచేసింది.

**బాబా ఆటోమిక్ రిసర్చ్ సెంటర్ (BARC) :** ఈ సంస్థ న్యూక్లియర్ ఫిజిక్స్, సాలిడ్ స్టేట్ ఫిజిక్స్, స్పెక్ట్రోస్కోపీ కెమికల్ అండ్ లైఫ్ సైన్సెస్ లాంటి వివిధ విషయాలలో కీలక పరిశోధనలు చేసింది. అణురియాక్టర్ నిర్మాణం కోసం శాస్త్రవేత్తలకు శిక్షణ ఇచ్చుట కొరకు ట్రైనింగ్ స్కూలు ఏర్పాటు చేసింది.

## ఇంజనీరింగ్

**ఐ.ఐ.టి :** 1951లో పశ్చిమ బెంగాల్‌లో ఖరగ్‌పూర్ వద్ద భారతదేశంలోనే మొట్టమొదటి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (IIT) అనే సంస్థ స్థాపించబడింది. భారతదేశంలో ఇంజనీరింగ్ యొక్క అన్ని శాఖలలో ఉన్నత మరియు పురోగామి విద్య అందించి దేశం యొక్క అవసరాలను తీర్చుట ఈ సంస్థ యొక్క ఉద్దేశం. పవయ్ (ముంబయి), చెన్నై, కాన్పూర్ తర్వాత కొత్త ఢిల్లీలో ఇంజనీరింగ్ విశ్వవిద్యాలయాలు ఐ.ఐ.టి లుగా రూపాంతరం చెందాయి. ఈ సంస్థను నెలకొల్పుటకు సోవియట్ యూనియన్, అమెరికా, జర్మనీ, యునెస్కోలు సహాయం చేశాయి.

భారతదేశంలో ఐ.ఐ.టీలకు స్వయం ప్రతిపత్తి విశ్వవిద్యాలయ హోదా ఇచ్చి బీ.టెక్, ఎమ్.టెక్ పాఠ్య ప్రణాళికను ప్రారంభించడం జరిగింది. ప్రవేశ పరీక్షల ద్వారా ప్రవేశం మరియు సహేతుకమైన ఫీజు, విద్యార్థుల కొరకు రిజర్వేషన్ అనేది ఐ.ఐ.టి సంస్థ యొక్క విశిష్టతలు. 1970-80 దశాబ్దంలో ఈ సంస్థలోని విద్యార్థులు పెద్ద సంఖ్యలో విదేశాలకు వెళ్ళుతుండేవారు. దీని వలన బ్రేన్ డ్రేన్ సమస్య (అనగా ఉన్నత విద్యను అభ్యసించిన విద్యార్థులు శాశ్వతంగా విదేశాలకు వెళ్ళుట) తయారయింది. 1990 తర్వాత మాత్రం ఈ పరిస్థితిలో మార్పు వచ్చింది. 1994లో గువాహతి (అస్సాం), 2001లో రూర్కిలో ఐ.ఐ.టి సంస్థలను స్థాపించడం జరిగింది.

**ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (IIM) :** ఐ.ఐ.టి నుండి ఉన్నత శ్రేణి ఇంజనీర్లు తయారవుతుండడంతో ఉన్నత స్థాయి నిర్వాహకులను తయారుచేయుటకు కేంద్ర మరియు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వాలు అహ్మదాబాద్‌లో ఈ సంస్థను స్థాపించాయి. అమెరికా హార్వర్డ్ బిజినెస్ స్కూలు అనే సంస్థ పై సంస్థను నెలకొల్పుటకు సహాయం చేసింది. కోల్‌కత్తా, బెంగళూరు, లక్నో, కోజికోడి, ఇందూర్, షిల్లాంగ్‌లో ఇండియయన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (IIM) అను సంస్థలను స్థాపించడం జరిగింది.



**మీకు తెలుసా ?**

'ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా' సంస్థలో చలనచిత్రాల నిర్మాణం సందర్భంలో ఎటువంటి అంశం అయినను దానిపై మంచి శిక్షణ లభించును. దర్శకత్వం, స్క్రీన్ ప్లే, అభినయం లాంటి చలన చిత్రాలతో ముడిపడి ఉన్న అన్ని విషయాలలో శాస్త్రయుక్తంగా శిక్షణ ఇచ్చే సౌకర్యం ఈ సంస్థలో జరిగింది. పుణెలో 'ప్రభాత్ ఫిల్మ్ కంపెనీ' వారసత్వం ఈ సంస్థకు లభించింది. ఇది ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది.

**నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (NID) :** 1961లో అహ్మదాబాద్‌లో పారిశ్రామిక రూపురేఖ (ఇండస్ట్రియల్ డిజైనింగ్) విషయ శిక్షణను అందించుటకు ఈ సంస్థ స్థాపన జరిగింది. ఈ సంస్థ 1963-64లో బేసిక్ డిజైన్, గ్రాఫిక్ డిజైన్, వస్తువుల డిజైన్, విజ్యువల్ కమ్యూనికేషన్‌ల పాఠ్యప్రణాళికను ప్రారంభించింది. ఈ సంస్థకు ఆకాశవాణి సాధనం (ట్రాంజిస్టర్), గణన యంత్రం (క్యాలిక్‌లేటర్) వస్తువుల రూపురేఖ (డిజైన్), ఇండియన్ ఎయిర్ లైన్స్, స్టేట్ బ్యాంక్ యొక్క గుర్తింపు చిహ్నాలను తయారుచేయుట వంటి పనులు చేసింది.

## పరిశోధన సంస్థ - వైద్య రంగం

స్వాతంత్ర్యానంతర కాలంలో వైద్య రంగంలో పరిశోధనల కొరకు 1949లో 'భారతీయ వైద్య అనుసంధాన మండలి' (ICMR) స్థాపన జరిగింది. ఈ సంస్థపై దేశంలోని విశ్వవిద్యాలయాలు, వైద్య కళాశాలలు, ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర పరిశోధన సంస్థలకు పరిశోధనల కోసం సహాయం, మార్గదర్శకత్వం, ఆర్థిక సహాయం అందించే బాధ్యలనిచ్చుట జరిగింది. వివిధ వ్యాధులపై పరిశోధనలు చేయుటకు 26 కేంద్రాలను దేశమంతట ప్రారంభించింది. ఈ సంస్థల పరిశోధనల వలన క్షయ వ్యాధి మరియు కుష్ఠు వ్యాధులను నియంత్రించుట సాధ్యమైంది.

ఈ రంగంలో పురోగామి వైద్య విద్య మరియు పరిశోధనలకు ప్రోత్సాహమిచ్చుటకు 'ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్' (AIIMS) సంస్థ యొక్క స్థాపన జరిగింది. ఈ సంస్థకు వైద్య శాస్త్రంలో డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ పాఠ్య ప్రణాళికల విద్యా బోధన బాధ్యతలు ఇవ్వడం జరిగింది. వైద్య శాస్త్రం యొక్క అధిక శాతం శాఖలలో డిగ్రీ మరియు పోస్టు గ్రాడ్యుయేషన్ విద్య యొక్క సౌకర్యాలుగల కళాశాలలు, పరిశోధనలకు మంచి సౌకర్యాలు, సౌకర్యవంతమైన ప్రభుత్వ ఆసుపత్రులు వంటివి ఈ సంస్థ ముఖ్య విశిష్టతలు. సామాన్యులకు సహేతుకమైన ధరలకు వైద్య చికిత్స అందించుట, నర్సుల శిక్షణ కొరకు స్వతంత్ర కళాశాలలు, హృదయ వ్యాధులు, మెదడు వ్యాధులు, నేత్ర వ్యాధులకు చికిత్స చేయుట కొరకు సూపర్ స్పెషాలిటీ కేంద్రాలను ఈ సంస్థే ఏర్పాటు చేసింది. ప్రభుత్వం వైద్య రంగంలో అధికంగా అభివృద్ధి సాధించుటకు 1958లో 'మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా' సంస్థను పునఃనిర్మాణం చేసింది. ఈ సంస్థపై వైద్యకీయ విద్యా బోధన యొక్క నాణ్యత లక్షణాలను నిర్ణయించుట మరియు పరిశీలన, పరీక్షించు బాధ్యత మోపబడింది.



### మీకు తెలుసా?

ఆయుర్వేదం, ప్రకృతి వైద్యం, యునానీ మరియు హోమియోపతి చికిత్సల పద్ధతిలో పరిశోధన లు, అభివృద్ధి సాధించుటకు 1969లో 'సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రిసెర్చ్ ఇన్ ఇండియన్ మెడిసన్ అండ్ హోమియోపతి' సంస్థను స్థాపించుట జరిగింది. 1979లో ఈ సంస్థను తొలగించి దాని స్థానంలో మూడు నూతన సంస్థలను స్థాపించుట జరిగింది. (1) సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రిసెర్చ్ ఇన్ యునాని మెడిసిన్ (2) సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రిసెర్చ్ ఇన్ హోమియోపతి (3) సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రిసెర్చ్ ఇన్ యోగ అండ్ నేచర్ క్యూర్.

ఈ సంస్థలకు వాటి వాటి చికిత్సల పద్ధతి అనుసారంగా వివిధ వ్యాధులపై పరిశోధన, పరీక్షలు, ఔషధాల ప్రమాణీకరణం యొక్క బాధ్యతలను అప్పగించడమైనది.

**క్యాన్సర్ వ్యాధి విద్య :** 'అడ్వాన్స్డ్ సెంటర్ ఫర్ ట్రీట్‌మెంట్, రిసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ ఇన్ క్యాన్సర్' అనే టాటా మెమోరియల్ సెంటర్ యొక్క శాఖలు ఉన్నాయి. క్యాన్సర్ వ్యాధి చికిత్సలు, పరిశోధనలు మరియు క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన విద్య కొరకు జాతీయ స్థాయిలో కేంద్రంగా ఈ సంస్థ పనిచేయుచున్నది.

## పరిశోధన సంస్థ - వ్యవసాయం

భారతదేశ వ్యవసాయ రంగంలో 1905లో పరిశోధనలు ప్రారంభమయ్యాయి. భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఇండియన్ అగ్రికల్చరల్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్)కు 1958లో విశ్వవిద్యాలయ హోదా కల్పించడమైనది. వ్యవసాయ

రంగంలో అభివృద్ధి, పరిశోధన, సౌకర్యవంతమైన ప్రయోగశాల, మృత్తికా శాస్త్రం, వ్యవసాయ శాస్త్రం, ఆర్థిక పరమైన మొక్కల శాస్త్రం మొదలగు విభాగాల ద్వారా విశ్వవిద్యాలయ కార్యక్రమాలు ప్రారంభమైనవి.

ఈ సంస్థ యొక్క గ్రంథాలయం కొత్త ఢిల్లీలోని దాని ముఖ్య కార్యాలయంలో కలదు. ఈ గ్రంథాలయం మొత్తం భారతదేశంలోనే అతిపెద్ద వ్యవసాయానికి సంబంధించిన గ్రంథాలయంగా ఉంది. గోధుమలు, పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయలు వంటి అనేక విషయాలపై పరిశోధనలు ప్రారంభమయ్యేను. ఒకే సంవత్సరంలో ఒక పంట కంటె అధిక పంటలు పండించే పద్ధతి విషయంలో ప్రాథమిక పరిశోధనలు చేయడం ఈ సంస్థ యొక్క అతి ముఖ్యమైన పని. దీని వల్ల రైతులకు లాభం జరిగింది.

రాబోవు పాఠంలో మనం మహిళల విషయంలో చట్టాలు, స్త్రీల పాత్ర, ఇతర వెనుకబడిన వర్గాల సందర్భంలో ప్రభుత్వం యొక్క భూమిక ఈ విషయంపై అధ్యయనం చేయబోతున్నాం.



## అభ్యాసం

1. ఇచ్చిన పర్యాయాల నుండి సరియైన పర్యాయాన్ని ఎన్నుకొని ఖాళీలను పూరించండి.

(1) పరమ్ - 8000 అనే సూపర్ కంప్యూటర్ తయారుచేయు శాస్త్రవేత్త ......................

(అ) డా. విజయ్ భట్కర్ (ఆ) డా. ఆర్.హెచ్. దవే

(ఇ) పి. పార్థసారథి (ఈ) పై వారెవ్వరూ కారు

(2) జీవన్ శిక్షణ్ అనే మాస పత్రిక .................... సంస్థ ద్వారా ప్రచురించబడుతుంది.

(అ) బాలభారతి (ఆ) విద్యా ప్రాధికరణ్

(ఇ) విశ్వవిద్యాలయ విద్యా కమీషన్

(ఈ) మహారాష్ట్ర రాష్ట్ర మాధ్యమిక మరియు మాధ్యమికోన్నత విద్యా సంస్థ

(3) ఐ.ఐ.టి విద్యా సంస్థ కింది రంగంలోని విద్య నందించుటలో ప్రసిద్ధమైంది.

(అ) వ్యవసాయ (ఆ) వైద్య

(ఇ) ఉన్నత స్థాయి నిర్వాహణ (ఈ) ఇంజనీరింగ్

2. ఇచ్చిన సూచనల ప్రకారం కృత్యమును చేయండి.

(1) భారతదేశ విద్యా రంగంలో కింది వ్యక్తులు, వారి కార్యాలకు సంబంధించిన పట్టికను పూరించుము.

| వ్యక్తి | పనులు |
|---|---|
| భారతదేశ మొదటి విద్యా మంత్రి | .......................... |
| .......................... | విశ్వవిద్యాలయం విద్యా కమీషన్ అధ్యక్షులు |
| ప్రొ. సయ్యద్ రావూఫ్ | .......................... |
| .......................... | కోస్‌బాడ్ ప్రకల్పం |

(2) 'నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రైనింగ్' అనే సంస్థ యొక్క సమాచారం అంతర్జాలం సహాయంతో సేకరించండి మరియు ఆ సమాచారంను స్పష్టమైన పట్టిక రూపంలో రాయండి.

3. కింది వాక్యాలను సరియైన కారణాలతో స్పష్టంగా రాయండి.

(1) జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమమును ప్రారంభించడమైనది.

(2) NCERT ని స్థాపించడం జరిగింది.

(3) భారతదేశ వ్యవసాయ పరిశోధన సంస్థ ద్వారా వ్యవసాయదారులకు లాభం జరిగింది.

4. టిప్పణులు రాయండి.

(1) ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం

(2) కొఠారీ కమీషన్

(3) బాబా ఆటోమిక్ రిసెర్చ్ సెంటర్

(4) బాలభారతి

5. కింది ప్రశ్నలకు సవిస్తరంగా జవాబులు రాయండి.

(1) 'పలకా-బలపం' (ఆపరేషన్ బ్లాక్ బోర్డ్) అనే ప్రణాళికలో ఏ ఉపక్రమాలు ఉన్నాయి?

(2) వ్యవసాయాభివృద్ధికి వ్యవసాయ కళాశాలలు ఎలాంటి పాత్రను పోషిస్తున్నాయి?

(3) భారతదేశ వైద్య రంగంలోని అభివృద్ధిని వివిధ ఉదాహరణల సహాయంతో స్పష్టంగా రాయండి.

(4) మీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పాఠశాల మరియు సహపాఠశాల ఉపక్రమాల విషయంపై సమాచారాన్ని రాయండి.

### ఉపక్రమం

మీ పాఠశాలలో విజ్ఞాన మేళాను (సమ్మేళనం) ఏర్పాటు చేయండి. దాని ద్వారా 'నీటి శుద్ధీకరణ' విషయం గురించి చైతన్యాన్ని పెంపొందించే ప్రయత్నం చేయండి.

# 6 స్త్రీ - ఇతర బడుగు వర్గాల సాధికారత

స్వాతంత్ర్య సంగ్రామంలో స్త్రీలు అధిక ప్రమాణంలో పాల్గొనిరి. స్వాతంత్ర్యానంతర కాలంలో స్త్రీల యొక్క తోడ్పాటు అన్ని రంగాలలో చాలా ముఖ్యమైంది. దాని గురించి మనం ఈ పాఠంలో అధ్యయనం చేయబోతున్నాం. అలాగే స్త్రీలకు సంబంధించిన కొన్ని చట్టాలు ఇతర బడుగు వర్గాలకు సంబంధించిన వాటి గురించి అధ్యయనం చేయబోతున్నాం.

**ఈ సమాచారాన్ని తెలుసుకోండి**

**ప్రతి వెయ్యిమంది పురుషులకుగాను స్త్రీల సంఖ్య**

| క్ర.సం. | జనాభా లెక్కల సంవత్సరం | స్త్రీల సంఖ్య |
|---|---|---|
| 1. | 1951 | 946 |
| 2. | 1961 | 941 |
| 3. | 1971 | 930 |
| 4. | 1981 | 934 |
| 5. | 1991 | 927 |
| 6. | 2001 | 933 |

ప్రతి వెయ్యిమంది పురుషులకుగాను స్త్రీల సంఖ్య ఎందుకు తగ్గుతూ ఉంది దీని కారణాన్ని శోధించండి.

అనేక సమస్యలకు మూలం పురుషుల మానసిక భావనలో దాగి ఉందని భారతదేశంలో స్త్రీల పరిస్థితిని గురించి అధ్యయనం చేస్తున్నప్పుడు దృష్టికి వచ్చింది. నేడు మనం ఇరవై ఒకటవ శతాబ్దంలోకి అడుగిడి కూడా పురుషుల మానసిక భావన నుండి ముక్తిపొందలేకపోయాం. మహాత్మాగాంధీ గారి సిద్ధాంతాలపై విశ్వాసముంచి ప్రారంభమైన 'భూదాన్ ఉద్యమం'లో వినోభాభావే స్త్రీ శక్తిని ఉపయోగించారు. స్త్రీ కార్యకర్తలు భారతదేశమంతట భూదాన ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళారు. నిజాం పరిపాలన - ఫ్యూడల్ వ్యవస్థకు సవాళ్ళు విసురు తెలంగాణలోని రైతుల విముక్తి పోరాటంలో స్త్రీల భాగస్వామ్యం గణనీయమైంది. ఈ ప్రాంతం వెట్టిచాకిరి నుండి ముక్తినొందటం వలన స్త్రీలు ఈ సమస్య నుండి ముక్తినొందిరి.

**స్త్రీ శక్తి ప్రకటీకరణ :** నిత్యావసర వస్తువుల కొరత, పెరుగుతున్న ధరల సమస్యలను ఎదుర్కొనుటకు స్త్రీలు 1972లో మహారాష్ట్రలో తమ ఐక్యతా బలాన్ని చూపినారు. సమాజవాది (సామ్యవాద) నాయకురాలు మృణాల్‌గోరె నాయకత్వంలో ముంబాయిలో మహిళలంతా రొట్టె కోలలతో ర్యాలీని తీశారు. దీపావళి సమయంలో నూనె, నెయ్యి, చక్కెర, రవ్వ, మైదాలాంటి వస్తువులు లభించకుండెను. కిరోసిన్ ధర పెరిగింది. అందువల్ల మహిళలంతా ఏకమై చేతిలో రొట్టెకోలలు పట్టుకొని ర్యాలీ తీశారు.



మృణాల్ గోరె

ఈ ఉద్యమానికి ఫలితం లభించింది. మహిళల సామూహిక శక్తి ప్రకటీకరణ ప్రజలకు అర్థమైంది.

**చిప్‌కో ఆందోళన :** స్త్రీ శక్తి యొక్క నిర్మాణాత్మకమైన ప్రకటీకరణ 1973 సంవత్సరం చిప్‌కో ఆందోళనలో కనిపించింది. హిమాలయ పర్వత పాదాల్లో ఉండే అడవుల్లోని చెట్లు వ్యాపారం కొరకు లాభాపేక్షతో అధిక ప్రమాణంలో నరక బడుచుండెను. దీనికి వ్యతిరేకంగా చండిప్రసాద్ భట్ట, సుందర్‌లాల్ బహుగుణ అనువారు ఆందోళన చేసిరి.



సుందర్‌లాల్ బహుగుణ

మహిళలంతా చేయిచేయి కలిపి వృక్షాల చుట్టు హారంగా ఉండే తంత్రాన్ని పన్నారు. వృక్షాలను నరికివేయకూడదని అడవుల్లోని చెట్లను ఆలింగనం చేసుకొని వాటిని రక్షించాలనేది ఈ ఆందోళన యొక్క స్వరూపమగుట వలన దీనిని 'చిప్‌కో ఆందోళన' అని అంటారు. ఈ ఆందోళనలో అనేక మంది స్త్రీలు పాల్గొన్నారు. ఈ పరిసరాలలోని వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనిరి. గౌరాదేవి అనే



గౌరాదేవి

కార్యకర్త స్త్రీలలో చైతన్యం కలిగించింది. ఈమెకు సుదేశాదేవి, బచనీదేవీల సహాయం లభించింది.

**మద్యపాన నిషేధ ఆందోళన :** 1992లో ఆంధ్రప్రదేశ్‌లో 'మద్యపాన నిషేధ ఉద్యమం' మొదలైంది. తర్వాత దానికి వివిధ రాష్ట్రాలలో మంచి ప్రతిస్పందన లభించింది. మద్యపాన వ్యసనం వలన కుటుంబ యజమాని అకాల మరణం పొందడంతో, కుటుంబంలోని ఇతర సభ్యులను సమస్యలు కృంగదీస్తాయి. దీని ప్రభావం అందరికన్న ఎక్కువ స్త్రీలపై పడుతుంది. మద్యపానం వలన దుఃఖం, దీనస్థితిని ఎదుర్కోవలసి వస్తుంది. ఈ ఆందోళనకు ఆంధ్రప్రదేశ్‌లోని 'అరక్' వ్యతిరేక ఆందోళన ఉపయోగపడింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ విధానాల వలన 'అరక్' (నాటు సారా) అమ్మకం దారులు గ్రామగ్రామాలలో దుకాణాలు తెరిచారు. ప్రతి గ్రామంలోని పేదవారు, శ్రామిక ప్రజానీకం మద్యపాన వ్యసనానికి బానిసలయ్యారు. ఈ పరిస్థితిలోనే రాష్ట్రంలో అక్షరాస్యత కార్యక్రమం పల్లెల్లో నిర్వహింపబడుచుండేది. ఈ కార్యక్రమాలలో 'సీతమ్మ కథ' చెప్పబడేది. సీత గ్రామస్థులలో జాగృతి కలిగించి మద్యపానాన్ని ఎలా ఎదుర్కొంటుందో ఈ కథలో చెప్పబడింది. 1992లో ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా దూబగుంట గ్రామంలో ముగ్గురు యువకులు సారా సేవించిన మత్తులో ఒక చెరువులో మునిగి మరణించిరి. ఈ సంఘటన కారణంగా గ్రామంలోని మహిళలు ఏకమయ్యారు. వీరు సారాయి దుకాణాలను మూసివేశారు. ఈ వార్త స్థానిక వార్తాపత్రికల్లో రావడంతో గ్రామగ్రామాలలో దీని ప్రభావం పడింది. రాష్ట్రమంతటా ఆందోళన వ్యాపించడంతో ప్రభుత్వం సారా అమ్మకాల నిషేధంపై కఠినమైన వైఖరిని అవలంబించింది.

**అంతర్జాతీయ మహిళా సంవత్సరం :** ఐక్యరాజ్య సమితి 1975ను 'అంతర్జాతీయ మహిళా సంవత్సరం'గా ప్రకటించింది. శాంతి, అభివృద్ధి, స్త్రీ-పురుష సమానత్వం అనునవి ఈ కార్యక్రమం యొక్క త్రిసూత్రాలుగా ఉండెను. భారత ప్రభుత్వం 1975లో డా. ఫుల్‌రేణు గుహ అధ్యక్షతన మహిళా కమీషన్‌ను స్థాపించింది. స్త్రీల సామాజిక స్థానం, వారి హోదా, స్త్రీల విషయంలో సంవిధానాత్మక చట్టాల పరిణామాలు అదేవిధంగా స్త్రీవిద్య-దాని శాతం, విద్య వల్ల వారిలో జరిగిన అభివృద్ధి, ఉద్యోగం చేసే స్త్రీల సమస్యలు, స్త్రీల ఉపాధి విషయంలో ప్రస్తుత పరిస్థితి, వారి వేతనాలు (పురుషులతో పోల్చడం) స్త్రీ-పురుష నిష్పత్తి, జనన-మరణాల రేటు, స్త్రీల పాత్ర లాంటి సమగ్రమైన అంశాల ఆధారంగా పరిశీలించడం జరిగింది.



డా. ఫుల్‌రేణు గుహ

వీటన్నింటి నేపథ్యాన్ని పరిశీలించి 1975 మహారాష్ట్రలో 'స్త్రీముక్తి సంఘర్షణ సమితి' ద్వారా స్త్రీల కొరకై రాష్ట్ర వ్యాప్త సమావేశం జరిగింది. అన్ని రంగాలలోని స్త్రీలు ఈ సమావేశంలో భాగస్వామ్యులైనారు. 1978లో సమితి యొక్క ప్రకటన పత్రం జారీచేయబడింది. లింగభేదం, జాతిభేదం, వర్ణభేదం వంటి అసమానత అంశాలకు వ్యతిరేకంగా సంఘర్షణ చెయ్యాలనే విధానాన్ని నిర్ణయించింది. దాని నుండి 'స్త్రీముక్తి గర్జన' అనే గీతసంగ్రహం, జ్యోతి మహాపసేకర్ 'బిడ్డ పుట్టింద హో' అనే నాటిక, 'ప్రేరణా గర్జన' అనే ముఖపత్రిక లాంటి ఉపక్రమాలు ప్రారంభమయ్యాయి. 1977లో సౌదామిని రావు పుణెలో స్థాపించిన 'స్త్రీముక్తి ఆందోళన సమితి', 'బాయ్‌జా' అనే ద్వైమాసిక, ఔరంగాబాద్‌లో 'స్త్రీ ఉవాచ', 'మైత్రిణి', 'స్త్రీ అన్యాయవిరోధి మంచ్', కొల్హాపూర్‌లో 'మహిళా దక్షతా సమితి', నాసిక్‌లో 'మహిళా హక్కు', లాతూర్‌లో 'నారీ ప్రబోధన్ మంచ్, లాంటి సముదాయాలు తయారయ్యాయి. మహారాష్ట్రమంతటా వరకట్న వ్యతిరేక సంరక్షణ సమితుల స్థాపన జరిగింది. ధుళే నగరంలో స్త్రీలపై జరిగే అత్యాచారాలకు వ్యతిరేకంగా సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది.

విద్యాబాల 'నారీ సమతా మంచ్', 'మిలూన్ సార్యాజనీ' అనే అనుకాలిక (నియతకాలిక), సమాజవాదీ మహిళా సభ, క్రాంతికారీ మహిళా సంఘాల యొక్క

కార్యక్రమాలు స్త్రీ సంబంధిత సమస్యలు ముఖ్యమైనవిగా నిర్ణయించిరి. మహారాష్ట్రలో ఉపాధి హామీ పథకం స్త్రీ సాధికారతకు దోహదపడింది.

ప్రమీలా దండవతే ఢిల్లీలో 1976లో 'మహిళా దక్షత సమితి'ని స్థాపించింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ,



ప్రమీలా దండవతే

ఒడిస్సా, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పంజాబు వంటి రాష్ట్రాలలో ఈ సమితి శాఖలు విస్తరించాయి. కమ్యూనిస్ట్ పార్టీ 'అఖిల భారతీయ జనవాది మహిళా సంఘటన'ను 1980లో స్థాపించింది. ఈ సంఘం యొక్క శాఖలు భారతదేశ మంతటా విస్తరించుటకు ప్రయత్నాలు చేయటం జరిగింది. వరకట్నం, స్త్రీ-భ్రూణహత్య, గృహ హింస లాంటి సమస్యలపై ఈ సంఘం పోరాటం మొదలు పెట్టింది. వివిధ స్థాయిలలో స్త్రీ సమస్యలపై పరిశోధనలు మొదలైనాయి. భారతదేశంలో మొదటి మహిళా విశ్వవిద్యాలయం శ్రీమతి నాథీబాయి దామోదర్ ఠాకరసీ మహిళా విశ్వవిద్యాలయం, ముంబయి, టాటా సమాజ్ విజ్ఞాన్ సంస్థ, ముంబయి, సావిత్రీబాయి పులే పుణె విశ్వవిద్యాలయం, శివాజీ విశ్వవిద్యాలయం, కొల్హాపూర్ వద్ద స్త్రీ అధ్యయన కేంద్రాలు స్థాపించుట జరిగింది. ఆలోచన మరియు దృష్టి అను కేంద్రాలు కూడా స్త్రీ సమస్యలపై ప్రధాన పాత్రను పోషించాయి.

**స్త్రీల విషయంలో చట్టాలు :** 1952వ చట్టానుసారంగా భారతదేశ ప్రభుత్వం హిందూ మహిళలకు మనోవృత్తి (భరణం) పొందే హక్కును కల్పించింది. తండ్రి సంపదలో (తండ్రి ఆస్తిలో) వాటా ఇవ్వడం జరిగింది. స్త్రీ ఆస్తిపై స్త్రీలకు అధికారం ఏర్పరచుట జరిగింది. బహు భార్యత్వం అంతమొంది పురుషుల మాదిరిగా స్త్రీలకు కూడా విడాకులు పొందే అధికారం ఇవ్వడం జరిగింది. తరువాతి దశాబ్దంలో స్త్రీల సందర్భంలో ఒక అడుగు ముందుకు వేసే చట్టాన్ని రూపొందించడం జరిగింది. 'వరకట్న నిషేధ చట్టం 1961' ప్రకారం వరకట్నం తీసుకొనుట లేదా అడుగుట వంటివి నేరపూరితమైన అపరాధాలుగా నిర్ణయించుట జరిగింది. వరకట్న దురాచారాన్ని నిర్మూలించి సామాజిక ఉద్యమాన్ని ప్రోత్సహించడం జరిగింది. ఈ చట్టాల వలన వరకట్నం లాంటి దురాచారాల వలన స్త్రీలకు జరిగే ఇబ్బందులు తగ్గిపోయాయి. ఆ తరువాత స్త్రీలకు మాతృత్వపు సెలవులనిచ్చు 'ప్రసూతి వసతి చట్టం' (మెటర్నిటీ బెనిఫిట్ ఆక్ట్ - 1961) అను చట్టం వెలుగులోకి వచ్చింది. ఈ చట్టం మూలంగా స్త్రీలు బాలింతలుగా ఉన్నప్పుడు సెలవులపై వెళ్ళు అధికారం లభించింది.

**వరకట్న సంప్రదాయానికి వ్యతిరేకంగా జాగృతి :** భారతదేశంలో వరకట్న నిషేధ చట్టం ఉన్నప్పటికి వార్తాపత్రికలలో 'వంట చేస్తున్నప్పుడు కొంగు అంటుకొని మృత్యువాత పడిన మహిళ', 'బట్టలు పిండుతూ కాళ్ళు జారి బావిలో పడి మరణించిన స్త్రీ' లాంటి వార్తలు వస్తుంటాయి. వీటన్నింటిని లోతుగా పరిశీలిస్తే వరకట్నమే కారణమని ఎన్నోసార్లు బయటపడింది. పోలీస్, ప్రభుత్వం, న్యాయవ్యవస్థ వీరి పాత్ర ముందుకు వచ్చింది. వీటి ద్వారా జాగృతి ఏర్పడింది. అందువలన 1984 లో 'వరకట్న నిషేధ సంస్కరణ చట్టం' రూపుదిద్దుకుంది. 1988 లో 2209 మంది స్త్రీలు, 1990 లో 4835 మంది, 1993 లో 5377 మంది స్త్రీలు వరకట్న పిశాచానికి బలయ్యారు. ఈ లెక్కల ప్రకారం మనకు ఈ సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుంది.

**కుటుంబ న్యాయాలయం (1984) :** వివాహ సందర్భంలో వివాదాలు, సంసారిక ఇబ్బందులు వాటి నుండి ఏర్పడే సమస్యలు, మనోవర్తి, ఒంటరి తల్లిదండ్రి, విడిపోయి ఉండుట, సంతానాన్ని పోషించుట, కుటుంబ పెద్ద వంటి కుటుంబ వ్యవస్థతో ముడిపడి ఉన్న వివాదాలు పరిష్కరించుటకు కుటుంబ న్యాయాలయాలు స్థాపించడం జరిగింది. ఈ న్యాయాలయాలలో సాక్ష్యాధారాలు పరిశీలించుటకు బదులుగా సమంజసంగా న్యాయవాదులకంటే సముపదేశకులకు (Consellor) ప్రాధాన్యత ఇచ్చుట జరిగింది. వాజ్యాలు వేగంగానేకాక న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.

**మనోవర్తి సంబంధ ఫిర్యాదులు (1985) :** ఎవరైనా ఒక వివాహిత మహిళకు ఆమె భర్త విడాకులిచ్చినప్పుడు, భర్త భార్యకు జీవనభృతిని నెలవారీగా చెల్లించేందుకు నిర్ధారించిన రొక్కంను 'మనోవర్తి' అని అంటారు. సుప్రీం కోర్టులో మొహ్మద్ అహ్మద్ ఖాన్‌కు విరుద్ధంగా

షహబానో బేగమ్ ఫిర్యాదులో షహబానోకు మనోవర్తి అడిగే అధికారం కలదని కోర్టు తీర్పునిచ్చింది. అయితే మత సంఘాలు మాత్రం దీనికి విరుద్ధంగా గగ్గోలు పెట్టాయి. పరిణామంగా పార్లమెంట్‌లో 'ముస్లిం ఉమెన్ ఆక్ట్' (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్ ఆన్ డైవర్స్) ఆమోదం పొందింది.

**సతీ సహగమన నిషేధ చట్టం :** 4 సెప్టెంబర్ 1987 రోజున రాజస్థాన్‌లోని దేవరా గ్రామంలో రూప్‌కువర్ పేరు గల వివాహిత సతీసహగమనం చేసింది. ఆమె స్వచ్ఛందగా సతీసహగమనం చేసుకోలేదు. ఆమెను బలవంతంగా సతీసహగమనానికై పురి కొల్పడం జరిగింది. సతీసహగమనం చేయడం, సతీసహగమన దురాచారాన్ని ప్రోత్సహించడం వంటివి చట్టవిరుద్ధమైనవి. మీనామేనన్, గీతా సేథూ, సుజాతా ఆనందన్, అనూ జోసెఫ్, కల్పనా శర్మ లాంటి స్త్రీ విముక్తివాద కార్యకర్తలు, పత్రికా విలేఖరులు ఈ సంఘటనపై సత్యపరిశోధన చేసిరి. దీనితో ప్రభుత్వం 1988లో కఠిన చట్టాలను చేసి 'సతీసహగమన నిషేధ చట్టం'ను ఆమోదించింది.

**మానవహక్కుల పరిరక్షణ చట్టం :** స్త్రీ-పురుషులపై జరుగుతున్న అన్యాయాన్ని తొలగించుటకు 1993లో ఈ చట్టం రూపొందించబడింది. దీనికోసం జాతీయ మానవ హక్కుల కమీషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. దాని ననుసరించి కొన్ని రాష్ట్రాలలో 'రాష్ట్ర మానవ హక్కుల కమీషన్'ను స్థాపించడం జరిగింది. ఈ చట్టానుసారంగా సామూహిక అత్యాచారం, విడాకులు పొందిన మహిళ యొక్క సామాజిక స్థితి, స్త్రీలు-సురక్షిత పనిచేయు స్థలాలు లాంటి వివిధ అంశాలపై చట్టం ప్రభావవంతమైన పాత్రను నిర్వహించి స్త్రీలపై జరుగుతున్న అన్యాయాలను చాలా వరకు తగ్గించడానికి దోహదపడింది.

**మహిళల కొరకు రిజర్వేషన్ :** 73, 74వ సంవిధాన సవరణలో గ్రామపంచాయితీ, పంచాయితీ సమితి, జిల్లా పరిషత్, నగరపాలిక, మహానగర పాలికలలో 1/3 వంతు ఖాళీలను స్త్రీల కోసమే కేటాయించారు. సర్పంచ్, అధ్యక్షుడు, నగరాధ్యక్షుడు, మేయర్ లాంటి పదవుల కొరకు కూడా 1/3 వంతు పదవులను స్త్రీలకు కేటాయించడం జరిగింది. దేశంలోని మహారాష్ట్రతో బాటు ఇతర 15 రాష్ట్రాలలో స్త్రీల కోసం 50% రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. ఈ ఏర్పాట్ల మూలంగా స్త్రీలకు పరిపాలనా వ్యవహారాల్లో పాల్గొనే అవకాశం లభిస్తుంది.

స్వాతంత్ర్యానంతర కాలంలో భారత సంవిధానం స్త్రీ-పురుష సమానత్వ సిద్ధాంతాలను స్వీకరించింది. దీని వలన ఎన్నికల లాంటి ముఖ్యమైన రాజకీయ హక్కులు స్త్రీలకు లభించాయి. పురుషులతో సమానంగా స్త్రీలకు విద్య, ఉపాధి వంటి సమాన అవకాశాలు కల్పించబడ్డాయి. సతీసహగమనం, వరకట్నం, బహుభార్యత్వం లాంటి దురాచారాలను చట్టబద్ధంగా నిషేధించింది. స్త్రీలకు విడాకులు తీసుకొనే హక్కు కల్పించబడింది. వారికి ఆస్తిలో చట్టబద్ధంగా వాటా ఇవ్వడం జరిగింది. రాజకీయ అధికారంలో స్త్రీలకు న్యాయమైన వాటా ఇచ్చు ఉద్దేశంతో స్థానిక స్వపరిపాలనా సంస్థల్లో కొన్ని సీట్లు కేటాయించడం జరిగింది. ఇలాంటి ఏర్పాట్ల మూలంగా నేడు మనకు స్త్రీలు విద్య నార్జించి డబ్బు సంపాదించుచున్నారని గోచరిస్తుంది. స్త్రీ-విముక్తి ఆలోచన స్త్రీలలో ఆత్మాభిమానాన్ని పెంచుతుంది. విద్య, సంపాదన, పరిపాలనా, రాజకీయం లాంటి అన్ని రంగాలలో స్త్రీలు ఎంతో పట్టుదలతో పాల్గొంటున్నారు.

**షెడ్యూల్డ్ తరగతులు :** స్వాతంత్ర్యానంతర కాలంలో



**మీకు తెలుసా?**

**భారతదేశంలో మహిళా ముఖ్యమంత్రులు**

సుచేతా కృపలానీ (ఉత్తరప్రదేశ్), నందినీ సత్పథి (ఒడిస్సా), జయలలిత (తమిళనాడు), మాయావతి (ఉత్తరప్రదేశ్), వసుంధరా రాజె (రాజస్థాన్), మమతా బెనర్జీ (ప. బెంగాల్), రబరీదేవి (బిహార్), ఆనందీబేన్ పటేల్ (గుజరాత్), శీలా దీక్షిత్ (ఢిల్లీ), మెహబూబా ముఫ్తీ సయీద్ (కాశ్మీర్), ఉమా భారతీ (మధ్యప్రదేశ్), రాజేంద్రకౌర్ భట్టల్ (పంజాబ్), సుష్మా స్వరాజ్ (ఢిల్లీ), శశికళ కాకోడ్‌కర్ (గోవా), సయిదా అన్వర్ తైమూర్ (అస్సాం), జానకీ రామచంద్రన్ (తమిళనాడు) వంటి మహిళలు ముఖ్యమంత్రులుగా తమతమ రాష్ట్రాలకు నాయకత్వం వహించిరి.



**మీకు తెలుసా?**

న్యూయార్క్ నగరంలో 8 మార్చి 1857 రోజున ఒక ర్యాలీ నిర్వహించారు. పని గంటలు తగ్గించుట, తగిన వేతనాలు ఇచ్చుట, బేబి సిట్టింగ్స్ (శిశుపాలనా కేంద్రం) పెట్టుట మొదలగు కోర్కెల (డిమాండ్ల)తో ముందుకు వచ్చిన ఉద్యోగం చేయు స్త్రీల మొదటి ర్యాలీ. ఈ డిమాండ్ల కోసం 8 మార్చి 1909 రోజున మహిళలు సమ్మె చేసిరి. పరిణామంగా డెన్మార్క్‌లో జరిగిన 'ఉమెన్స్ సోషలిస్టు ఇంటర్‌నేషనల్' సమావేశంలో దీనిని 'మహిళా ఉద్యమ దినం'గా ప్రకటించుట జరిగింది. 1975ను 'అంతర్జాతీయ మహిళా సంవత్సరం'గా జరుపుకుంటారు. అయితే 1977లో ఆనాటి ఐక్యరాజ్యసమితి సాధారణసభ 8 మార్చి దినాన్ని 'అంతర్జాతీయ మహిళా దినం'గా నిర్ణయించి ప్రకటించుట జరిగింది.

మన సంవిధానం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం సామాజిక న్యాయం లాంటి విలువలను గుర్తించుట జరిగింది. వీటి ననుసరించి అంటరానితనమనే దురాచారాన్ని చట్టబద్ధంగా నిషేధించింది. సంవిధానంలోని 17వ ప్రకరణానుసారంగా అంటరానితనం నిర్మూలించబడింది. అంటరానివారి వర్గాన్ని షెడ్యూల్డ్ తరగతులలో చేర్చడం జరిగింది. ఈ షెడ్యూల్డ్ తరగతుల సామాజికంగా, ఆర్థికం గా వెనుకబడినతనంను దృష్టిలోనుంచుకొని వారి అభివృద్ధిని సాధించుటకు వారికి విద్య, ఉద్యోగాలలో ప్రాతినిధ్యం కల్పించుట జరిగింది.

**షెడ్యూల్డ్ తెగలు :** షెడ్యూల్డ్ కులాల మాదిరిగానే దేశం లోని పర్వత ప్రాంతాలలో నివసించే గిరిజన సమాజంలో కొన్ని సమస్యలు ఉన్నాయి. ఆధునిక సంస్కరణల నుండి దూరంగా నివసించడం మూలంగా వీరి ఆర్థిక, సామాజిక పరిస్థితి వెనుకబడిపోయింది. ఈ మధ్య గిరిజన జాతుల పరిస్థితులు మెరుగుపడుతున్నప్పటికి అడవి ఉత్పాదనలు, వ్యవసాయం తప్ప వారికి జీవించడానికి ఏ ఇతర జీవనాధారాలు లేవు. వ్యవసాయం చేయడానికి కావలసిన ఆధునిక పనిముట్లు వారి వరకు చేరలేదు. అందువలన వ్యవసాయం నుండి వారికి లభించే ఉత్పత్తి అతి స్వల్పంగా ఉంటుంది. అంతేగాక వారి వ్యవసాయం కొండ శిఖరాల్లో ఉండటంతో అవి పంటలకు అనుకూలమైనవికావు. నాణ్యతలేని, సరిపోని ఆహారం వల్ల వారి పోషణ సరిగా జరగడం లేదు. కొండప్రాంతాలలో నివసించు గిరిజనులకు సమయానికి వైద్య సహాయం అందడం కష్టంగా ఉంటుంది. వీటి కొరకు గిరిజన జాతులకు విశేషమైన భద్రత కల్పించవలసిన అవసరముంది.

భారతీయ సంవిధానంలో గిరిజనులను 'షెడ్యూల్డ్ తెగలు' అని పరిగణించడం జరిగింది. వారికి శాసన సభ, విద్య, ప్రభుత్వ ఉద్యోగాలు మొదలగు రంగాలలో ప్రాతినిధ్యం ఇవ్వటం జరిగింది.

**సంచార-విముక్త జాతులు-తెగలు :** పొట్టకూటికోసం గ్రామగ్రామాలు తిరిగి జీవించే జాతులను, తెగలను 'సంచార తెగలు' అను సముదాయంలో చేర్చడమైనది. పశుపాలన, ఇతర రకాలైన వృత్తులను చేసుకుంటూ ఈ సముదాయం వారు తమ జీవనాన్ని కొనసాగిస్తుంటారు. బ్రిటిషు వారు వీటిలోని కొన్ని జాతులపై అపరాధ తెగలు అనే ముద్ర వేశారు. బ్రిటిషు వారు 1871 సంవత్సర అపరాధ నిరోధక చట్టంలో ఈ జాతులలోని ముఖ్య సముదాయాన్ని 'అపరాధ తెగలు' అని పేర్కొనడం జరిగింది. వారి వృత్తులు, కార్యకలాపాలపై నిషేధం విధించడం జరిగింది.

స్వాతంత్ర్యానంతర కాలంలో ఈ అన్యాయకరమైన చట్టం రద్దు చేయడం జరిగింది. ఆ జాతులపై విధించిన నిషేధాలను ఎత్తివేయడం జరిగింది. అలాంటి తెగలను 'విముక్త తెగలు' అను సముదాయంలో చేర్చడం జరిగింది. వారి సామాజిక, ఆర్థికాభివృద్ధి కొరకు ప్రభుత్వం తరఫున విశేష ప్రయత్నం చేయడం జరుగుచున్నది. విద్యా సంస్థలు, ప్రభుత్వ రంగాలలో ఈ జాతులకు ప్రాతినిధ్యం ఇవ్వడం జరిగింది.

**అల్పసంఖ్యాకులు :** ఏదైనా ఒక సమాజంలో మతపరమైన, భాషాపరమైన లేదా జాతిపరమైన దృష్ట్యా తక్కువ సంఖ్యలోనున్న వ్యక్తుల సముదాయం. మన దేశంలో వివిధ మతాలు, సంప్రదాయాలు, భాషలు ఉండుట వలన భారతదేశంలో సాంస్కృతిక భిన్నత్వం ఉంది.

సాంస్కృతిక సంప్రదాయాలు కూడా వేర్వేరుగా ఉన్నాయి. ఈ సాంస్కృతిక సాంప్రదాయాలను కాపాడుకోవాలని, మన వైశిష్ట్యమైన భాషలను అభివృద్ధి పరచుకోవాలని దీని కొరకు సంవిధానం పౌరులకు సాంస్కృతిక, విద్యాపరమైన హక్కులు కల్పించడం జరిగింది. అల్పసంఖ్యాకులైన సముదాయంవారు తమ భాషా, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకొని అభివృద్ధి చేసుకొనే హక్కు ఉంది. దీని కొరకు స్వతంత్ర విద్యా సంస్థలను స్థాపించుకొను హక్కు వారికి ఉంది. వారు అభివృద్ధిని సాధించుటకు ప్రభుత్వం తరపున వివిధ ప్రణాళికలను అమలు పరచడం జరుగుతుంది.

రాబోవు పాఠంలో మనం భారతదేశ స్వాతంత్ర్యానంతర కాలంలో విజ్ఞాన, సాంకేతిక పరిజ్ఞాన రంగాలలో సాధించిన అభివృద్ధికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోబోతున్నాం.



## అభ్యాసం

**1. ఇచ్చిన పర్యాయాల నుండి సరియైన పర్యాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.**

(1) క్రీ.శ. 1992లో .................. రాష్ట్రంలో మద్యపాన నిషేధ ఆందోళన మొదలైంది.

(అ) మహారాష్ట్ర (ఆ) గుజరాత్

(ఇ) ఆంధ్రప్రదేశ్ (ఈ) ఉత్తరాఖండ్

(2) భారత ప్రభుత్వం 1975లో ..................... అధ్యక్షతన మహిళా కమీషన్‌ను స్థాపించింది.

(అ) డా. ఫులరేణు గుహ (ఆ) ఉమా భారతి

(ఇ) వసుంధరా రాజే (ఈ) ప్రమీలా దండవతే

**2. కింది వాటిలో తప్పు జతను గుర్తించి రాయండి.**

(1) సౌదామినీ రావు - స్త్రీముక్తి ఆందోళన సమితి

(2) విద్యాబాల - నారీ సమతా మంచ్

(3) ప్రమీలా దండవతే - మహిళా దక్షతా సమితి

(4) జ్యోతి మహాపసేకర్ - మహిళా కమీషన్

**3. ఊహా చిత్రాలు తయారుచేయుము.**

స్త్రీలకు సంబంధించిన చట్టాలు.

**4. భావనలను స్పష్టం చేయండి.**

(1) మనోవర్తి (2) అల్పసంఖ్యాకులు

**5. కింది వాక్యాలను సరియైన కారణాలతో స్పష్టం చేయండి.**

(1) స్త్రీ-విముక్తి ఉద్యమం ప్రారంభమైనది.

(2) 1984లో వరకట్న నిషేధ సంస్కరణ చట్టం రూపుదిద్దుకుంది.

(3) అంటరానితనమనే దురాచారాన్ని చట్టబద్ధంగా నిషేధించింది.

(4) సంవిధానం అల్పసంఖ్యాకులకు సాంస్కృతిక, విద్యాపరమైన హక్కులు కల్పించటం జరిగింది.

**6. క్రింది ప్రశ్నలకు 25 నుండి 30 పదాలలో జవాబులు రాయండి.**

(1) చిప్‌కో ఆందోళన గురించి రాయండి.

(2) మానవ హక్కుల సంరక్షణ చట్టాలను గురించి రాయండి.

**7. కింది ప్రశ్నకు వివరంగా జవాబు రాయండి.**

స్త్రీల ఐక్యతాశక్తి వివిధ రంగాలలో సంస్కరణాత్మక మార్పులు తెచ్చుటకు దోహదపడవచ్చునని వివిధ ఉదాహరణలతో స్పష్టం చేయండి.

### ఉపక్రమం

(1) గ్రామీణ ప్రాంతాలలోని మహిళా సభల కార్యకలాపాల వివరాలు సేకరించండి.

(2) వివిధ రంగాలలో ప్రసిద్ధినొందిన ఉద్యోగం చేయు స్త్రీల సమాచారం గురించిన సంచిక/సంగ్రహణం (portfolio) తయారుచేయండి.

(3) మహిళా పొదుపు సంఘాల కార్యకలాపాల గురించిన సమాచారాన్ని సేకరించి రాయండి.

# 7 విజ్ఞానం - సాంకేతిక పరిజ్ఞానం

స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో విజ్ఞానం-సాంకేతిక పరిజ్ఞానం రంగాలలోని పనితీరును ఈ పాఠంలో మనం అధ్యయనం చేయబోతున్నాం. అలాగే విజ్ఞానం-సాంకేతిక పరిజ్ఞానం రంగాలలోని ముఖ్యమైన సంస్థలు వాటి తొడ్పాటు గురించి కూడా అధ్యయనం చేయబోతున్నాం.

**భారతదేశ అణుశక్తి కమీషన్ :** భారతదేశ ప్రధానమంత్రి పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ వైజ్ఞానిక దృష్టి కోణాన్ని అంకురింపజేసి దేశ ప్రగతిని సాధించవచ్చుననే ఆలోచనతో అతను 10 ఆగష్టు 1948 రోజున అణుశక్తి కమీషన్‌ను స్థాపించాడు. ఈ కమీషన్‌కు మొట్టమొదటి అధ్యక్షుడుగా డా. హోమీ బాబాను నియమించడం జరిగింది. అణుశక్తితో విద్యుచ్ఛక్తి, ఆహారధాన్యాల ఉత్పత్తిని పెంచుట - భద్రపరుచుట, దీని కొరకు అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుట, నానో టెక్నాలజీని అభివృద్ధి పరచుట లాంటి ఉద్దేశాలు ఉండేవి. 1956లో ఈ విభాగంకు చెందిన అణుశక్తితో నడిచే భారతీయ మొదటి అణురియాక్టర్ 'అప్సరా' పనిచేయడం ప్రారంభించింది.


డా. హోమీ బాబా

1969లో అణుశక్తి నుండి విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయుటకై ముంబయి దగ్గర తారాపూర్‌లో అణుశక్తి కేంద్రంను స్థాపించిరి. థోరియమ్‌ను విద్యుత్ ఉత్పత్తి కోసం ఉపయోగించుటకై తమిళనాడు రాష్ట్రంలో కల్పకం వద్ద 'రియాక్టర్ రిసెర్చ్ సెంటర్' ప్రారంభించబడింది. అణుశక్తి అభివృద్ధిలో రియాక్టర్ పాత్ర చాలా ముఖ్యమైనది.

అణుశక్తి నిర్మాణమునకై అవసరమైనటు వంటి 'కఠిన జల' పరిశ్రమలు వడోదరా, తాల్చేర్, తుతికోరిన్, కోట మొదలగు స్థల్లాల్లో ఏర్పాటు చేసిరి. అణు రియాక్టర్ల కొరకు కఠిన జలం (Heavy water) దేశాంతర్గతంగా పెద్ద ఎత్తున ఉత్పత్తి, పరిశోధనలు చేయుటకొరకు 'హెవీ వాటర్ ప్రాజెక్ట్స్' లాంటి సంస్థను ఏర్పాటు చేయుట జరిగింది. తర్వాత ఈ సంస్థకు 'హెవీ వాటర్ బోర్డు' అని పేరు పెట్టారు.

> **సమాచారాన్ని పొందండి.**
>
> 28 ఫిబ్రవరి రోజును దేశవ్యాప్తంగా 'సైన్సు దినం'గా జరుపుకుంటారు.
>
> ఈ దినం నాడు పాఠశాలలో మీరు ఎలాంటి ఉపక్రమాలు చేపడతారు?


**ధృవ అణు రియాక్టర్ :** ముంబయి దగ్గర 'తుర్భే' వద్ద 1985లో పూర్తిగా భారతీయులు తయారుచేసిన ధృవ అణు విద్యుత్ కేంద్రంను ప్రారంభించిరి. యురేనియంను ఇంధనంగా ఉపయోగించుటకు ధృవ అణు విద్యుత్ కేంద్రం పెద్ద ఎత్తున ఉపయోగపడుతోంది. తుర్భే వద్దగల కేంద్రం లో దాదాపు 350 కిరణోత్సార పదార్థాలను తయారుచేస్తారు. వీటిని పారిశ్రామిక, వ్యవసాయ, వైద్య రంగాలలో ఉపయోగిస్తారు.

**న్యూక్లియర్ పవర్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (NPCI) :** అణుశక్తి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయుట కొరకు 1987లో ఈ కంపెనీని స్థాపించడం జరిగింది. భద్రత, ఆరోగ్యం-పర్యావరణ దృష్ట్యా లాభదాయకమైన విద్యుత్ ఉత్పత్తి సాంకేతిక పరిజ్ఞానంను సాధించుట, దాన్ని అభివృద్ధి పరచి దేశాన్ని స్వయం సమృద్ధిగా చేయుట ఈ కంపెనీ యొక్క ఉద్దేశం.


డా. హోమీ సేతనా

**అణు పరీక్షలు**

**పోఖ్రాన్‌లో మొదటి అణు పరీక్ష :** శాంతి, స్వయం సమృద్ధి కొరకు అణుశక్తి ఉపయోగం ఈ విధానాన్ననుసరించి భారతదేశం 18 మే 1974 రోజున రాజస్థాన్‌లో 'పోఖ్రాన్' వద్ద మొదటి అణు



డా. రాజా రామన్న

పరీక్ష విజయవంతంగా నిర్వహించింది. భారతదేశం ఈ నిర్ణయం తీసుకొనుటకు చైనా అణ్వస్త్రాల సన్నద్ధత, పాకిస్తాన్ చైనా యొక్క సహాయంతో అణ్వస్త్రాలను ఏర్పర్చుకొనుటకు చేసిన తీవ్రమైన ప్రయత్నాలు ఈ పరీక్షకు కారణభూతమైనది. అణుశక్తి కమీషన్ అధ్యక్షుడు డా. హోమీ సేతనా, బాబా అణు పరిశోధన కేంద్ర సంచాలకులు డా. రాజా రామన్నగార్లు ఈ పరీక్షలలో ముఖ్య పాత్ర పోషించిరి. ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 'అణు విచ్ఛేదన' పరీక్షల నిర్ణయం తీసుకున్నారు. మానవుల నివాసాలకు దూరంగా భూగర్భ జల నిల్వలకు దూరంగా ఉండే ప్రదేశాలైన రాజస్థాన్‌లోని 'పోఖ్రాన్' ప్రాంతాన్ని ఎన్నుకొనుట జరిగింది.

**మీకు తెలుసా?**

1974లో భారతదేశం పోఖ్రాన్‌లో మొదటి అణు పరీక్ష జరుపుటతో అమెరికా అంతరిక్ష పరిశోధన సందేశ యంత్రాంగం క్షిపణాస్త్రాల అభివృద్ధి లాంటి భద్రత విషయాలకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని భారతదేశానికి అందించుటకు నిరాకరించింది. అందువల్ల అమెరికాపై ఆధారపడి ఉండకుండా స్వశక్తితో క్షిపణాస్త్రాల అభివృద్ధి కార్యక్రమ ప్రణాళికల విధానంను భారతదేశం స్వీకరించింది. దీనితో అమెరికా, సోవియట్ యూనియన్, ఫ్రాన్స్, చైనా, జర్మనీ వంటి క్షిపణాస్త్రాభివృద్ధి దేశాల వరుసలో భారతదేశం నిలిచింది.

**రెండవ అణు పరీక్ష :** 11 మే 1998 రోజున భారతదేశం అణ్వస్త్రాల సంసిద్ధతను నిరూపించడానికి పోఖ్రాన్ వద్ద రెండవసారి అణు పరీక్ష జరిపింది. అదే రోజు మూడు అణు పరీక్షలు జరుపడం జరిగింది. అందులో ఒకటి హైడ్రోజన్ బాంబు. ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయ్ 'భారతదేశం నుండి అణ్వస్త్రాలు ప్రథమంగా ప్రయోగించబడవు' అనే హామీనిచ్చెను. అయినప్పటికి వెంటనే అమెరికా భారతదేశంపై ఆర్థిక నిర్బంధం విధించింది.

## క్షిపణాస్త్రాల అభివృద్ధి

**పృథ్వీ :** 1988లో 'పృథ్వీ' క్షిపణాస్త్రాన్ని, 1989లో 'అగ్ని' క్షిపణాస్త్రాన్ని విజయవంతంగా పరీక్షించడం జరిగింది. ప్రపంచం భారతదేశం యొక్క అణు క్షిపణాస్త్రాల అభివృద్ధి కార్యకలాపాలను గుర్తించింది. ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (IGMDP) అంతర్గతంగా ఈ క్షిపణాస్త్రాల అభివృద్ధి కార్యక్రమం చేపట్టబడింది. దీనిననుసరించి 'భద్రతా పరిశోధనా అభివృద్ధి సంస్థ' (DRDO) ఈ సంస్థ క్షిపణుల నిర్మాణాన్ని ప్రారంభించింది. డా. ఎ.పి. జె. అబ్దుల్ కలాంగారి నేతృత్వంలో ఈ లక్ష్యం సాధ్యమైంది.



డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం

'పృథ్వీ-1' అనేది భూమిపై నుండి భూమిపైనే దాడిచేయు క్షిపణి పదాతిదళాలకు, 'పృథ్వీ-2' వాయుదళాలకు, 'పృథ్వీ-3' నౌకాదళాలకు అప్పగించుట జరిగింది. ప్రారంభంలో పృథ్వీ క్షిపణికి ఐదువందల నుండి వేయి కిలోల అణు విస్ఫోటకాలను (బాంబులను)

**మీకు తెలుసా?**

భారత ప్రభుత్వం భద్రతా విభాగాంతర్గతంగా 1958 సంవత్సరంలో 'భద్రతా పరిశోధనా అభివృద్ధి సంస్థ' (DRDO) స్థాపించుట జరిగింది. భద్రతా పరికరాలు, ఉపకరణాలు, ఆయుధాల విషయంలో దేశాన్ని స్వయం సమృద్ధిగా ఏర్పరచుట ఈ సంస్థ ముఖ్య ఉద్దేశం. 1983 తర్వాత డా. ఎ.పి.జె అబ్దుల్ కలామ్ నాయకత్వంలో ఈ సంస్థ అనేక క్షిపణులను అభివృద్ధి చేసింది. క్షిపణుల నిర్మాణంలో డా. కలామ్ గారు గొప్ప తోడ్పాటు నందించాడు. డా. కలామ్ గారిని క్షిపణి కార్యక్రమాల జనకునిగా 'మిస్సైల్స్ మేన్'గా పిలుస్తారు.

తీసుకువెళ్ళే సామర్థ్యం ఉంటుంది. న్యూక్లియర్ బాలిస్టిక్ మిస్సైల్స్ ద్వారా 150 నుండి 300 కిలోమీటర్ల దూరాన్ని ఛేదించుట పృథ్వీ క్షిపణాస్త్రానికి సాధ్యమైంది.

**అగ్ని :** చైనా, పాకిస్తాన్‌లకు భారతదేశ క్షిపణుల సామర్థ్యం తెలియాలి. భారతదేశ సరిహద్దును భద్రంగా ఉంచుటకు 'అగ్ని-1' పరీక్షించడం జరిగింది. ఈ యుద్ధ క్షిపణి ఛేదించు లక్ష్యం 700 కిలోమీటర్లు. తర్వాత 'అగ్ని-2', 'అగ్ని-3'ల నిర్మాణం కూడా జరిగింది.

**ఆకాశ్, నాగ్ క్షిపణులు :** భూమిపై నుండి ఆకాశంలో దాడి చేయుటకు 1990లో 'ఆకాశ్' అనే క్షిపణిని నిర్మించారు. 30 కిలోమీటర్ల ఛేదించు లక్ష్యం, 720 కిలోల పేలుడు పదార్థాలను (విస్ఫోటకాలను) (సూపర్ సానిక్) అతిధ్వానిక వేగంతో తీసుకువెళ్ళే సామర్థ్యం ఈ క్షిపణులకుంది. శత్రువుల ఫిరంగులను ధ్వంసం చేయుటకు ఫైర్ అండ్ ఫర్‌గేట్ స్వరూపంతో 'నాగ్' అనే క్షిపణి తయారుచేయబడింది. క్షిపణుల నిర్మాణం వలన భారతదేశం సైనిక దృష్ట్యా భద్రతను కలిగి ఉంది.

**ఆకాశ పరిశోధనలు :** కేరళ రాష్ట్రంలో థుంబా వద్ద గల 'థుంబా ఈక్వటోరియల్ లాంచ్ సెంటర్' నుండి ఇండియన్ నేషనల్ కమిటీ ఫార్ స్పేస్ రిసెర్చ్ అనే సంస్థ భారతదేశ మొదటి పరిశోధక రాకెట్‌ను 1961లో విజయవంతంగా ప్రయోగించింది.

1969లో థుంబా వద్ద స్వదేశీ తయారీతో 'రోహిణీ-75' రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించడం జరిగింది. దీని తర్వాత దశ అనగా 1975లో సోవియట్ యూనియన్ సహకారంతో మొదటి భారతీయ 'ఆర్యభట్ట' ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించారు.

ఈ విజయాల వలన అంతరిక్షంలో వదిలిపెట్టుటకు యోగ్యమైన ఉపగ్రహాల స్వరూపం-నిర్మాణం దేశంలో జరగవచ్చుననేది ఋజువైంది. భూకేంద్రం నుండి ఉపగ్రహాలకు సందేశాలను పంపుట, ఉపగ్రహాల నుండి వచ్చే సందేశాలను భూకేంద్రం నుండి గ్రహించుట లాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి, ఉపగ్రహాల పనితీరును పరిశీలించడానికి ఉత్తమ సాంకేతిక పరిజ్ఞానం అవగతమవడం సాధ్యపడుతుంది. ఈ విధమైన ఆత్మ విశ్వాసం భారతీయ శాస్త్రజ్ఞులకు కలిగింది.

**ఇస్రో (Indian Space Research Organisation) :** అంతరిక్ష పరిశోధనలో మూలభూత కార్యక్రమాలు, రాకెట్ సంబంధిత విజయవంత ఉపక్రమాలను సాధించిన తర్వాత అంతరిక్ష క్షేత్రంలో అధిక పరిశోధనలు చేయుటకై 15 ఆగస్టు 1969 రోజున 'ఇస్రో'ను స్థాపించడం జరిగింది. ఇస్రో ముఖ్య కార్యాలయం 'బెంగుళూరు' వద్ద కలదు. ఇస్రో ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీహరికోటలో అంతరిక్ష నౌకా కేంద్రాన్ని ప్రారంభించింది.

**భాస్కర్-1 :** 1979లో భూ ఉపరితలంపై వివిధ అంశాల పరిశీలనల్లో దూరసంవేదన సాంకేతికత సాధించుట, దీని కొరకు ఇస్రో తయారు చేసిన 'భాస్కర్-1' అనే దూర సంవేదక ప్రయోగాత్మక ఉపగ్రహాన్ని భారతదేశం రష్యా దేశం నుండి పంపించుట జరిగింది. దేశంలోని జలసంపద, ఖనిజ సంపద, వాతావరణాన్ని అంచనా వేసి దేశ ప్రగతి కోసం దూరసంవేదన సాంకేతికత ఉపయోగపడేదిగా ఉండెను. ఈ సాంకేతికత సహాయంతో భూగర్భ, పర్యావరణ, అడవులకు సంబంధించి తీసిన ఛాయా చిత్రాలు చాలా ముఖ్యమైనవి. ఈ ఉపగ్రహం ద్వారా లభించిన సమాచార ఉపయోగం సముద్ర విజ్ఞానం (ఓశనోగ్రఫీ)లో జరిగింది. 1981లో 'భాస్కర్-2' అనే ఉపగ్రహం రష్యా నుండి పంపించుట జరిగింది.

**ఆపిల్ :** ఇస్రో పూర్తిగా భారతదేశంలో తయారుచేసిన 'ఆపిల్' అనే భారతదేశ మొదటి దూరసంచార ఉపగ్రహం 19 జూన్ 1981 రోజున 'ఫ్రెంచ్ గియానా' నుండి పంపించింది. 'ఆపిల్' వలన విద్యా రంగానికి చాలా తోడ్పాటు లభించింది. ఆపత్కాలీన (అత్యవసర) దూరసంచార సేవను అందించే ఉద్దేశం సఫలీకృతమైనది.

**ఇన్సాట్ (Indian National Satellite) :** ఆగష్టు 1983లో 'ఇన్సాట్-1బి' అనే ఉపగ్రహంను ప్రయోగించుటలో విజయం సాధించడం జరిగింది. దీని వలన భారతదేశ దూరసంచారం, దూరదర్శని, ఆకాశవాణి, వాతావరణ హెచ్చరికలు, అంతరిక్ష విభాగం వంటి రంగాలలో విప్లవం వచ్చింది. ఇన్సాట్ వలన దేశమంతట 207 ఆకాశవాణి కేంద్రాలను ఒకదానికొకటి అనుసంధానం చేయడమైంది. ఈ యంత్రాంగం ప్రమాదంలో చిక్కుకున్న

వారిని వెతుకుటకు-రక్షించుటకు (నౌకలు లేదా విమానాల దుర్ఘటనలు), ముందస్తు వాతావరణ పరిస్థితులను అంచనావేయుట, తుఫాన్ రాకను కనిపెట్టుట, అన్వేశించుట, టెలీమెడిసిన్, విద్యా సంస్థలలో ఉపయోగపడుతుంటుంది. ఇన్సాట్ ప్రణాళికలో టెలీమెడిసిన్ అనే సేవల వలన గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాలలోని ప్రజలకు వైద్య నిపుణుల సలహాలు, ఔషదోపచారాలు సులభంగా లభిస్తాయి. గ్రామీణ, చిన్న పల్లెల్లో వైద్యకీయ సేవా కేంద్రాలను పెద్ద నగరాలలోని సూపర్ స్పెషాలిటీ సేవ గల ఆసుపత్రులతో 'ఇన్సాట్' ద్వారా అనుసంధానం చేయడం జరిగింది.

**సాంకేతిక పరిజ్ఞానంలో ప్రగతి :** రైల్వే ఇంజన్‌ను తయారుచేసే 'చిత్తరంజన్ లోకోమోటీవ్ వర్క్స్' అను కంపెనీ బెంగాల్‌లోని బరద్వాన్ జిల్లా చిత్తరంజన్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కంపనిలో ఆవిరి ఇంజన్‌లు, డిజల్, విద్యుత్ ఇంజనులు తయారుచేయడం జరిగింది. వారాణసి వద్ద డిజిల్ లోకోమోటివ్ వర్క్స్‌లో మొదటి డిజిల్ ఇంజన్ తయారు అయింది. ఇక్కడి నుండే శ్రీలంకా, బంగ్లాదేశ్, టాంజానియా, వియత్నాం దేశాలకు ఇంజన్ల ఎగుమతులు మొదలయ్యాయి.

**టెలెక్స్ సేవా :** దేశంలోని ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతానికి త్వరితంగా టైప్ చేసిన అక్షర రూపంలో సందేశాలను పంపే టెలెక్స్ సేవా 1963లో కేంద్రీయ సమాచార శాఖ ప్రారంభించింది. 1969లో దేవనగరి లిపి నుండి టెలెక్స్ సేవ మొట్టమొదట ఢిల్లీలో ప్రారంభమైంది. తర్వాత భారతదేశమంతటా ఇది విస్తరించింది. ఈ సేవ ఉపయోగం అన్ని రంగాలలో ప్రారంభమైంది. 1990 తరువాత అంతర్జాల ఆవిర్భావంతో ఈ సేవ ప్రాముఖ్యత అంతరించిపోయింది.

**ఉపగ్రహాల దూరసంచార కేంద్రం :** కృత్రిమ ఉపగ్రహాల సహాయంతో దేశాంతర్గత 'వార్తా సమాచారాలు' (సాటిలైట్ కమ్యూనికేషన్) సాధించగలగాలి, దీనికొరకు ఉపగ్రహాలకు సందేశాలను పంపుట, ఉపగ్రహాల నుండి సందేశాలు పొందడానికి అవసరమైన దేశాంతర్గత (డొమెస్టిక్) ఉపగ్రహాల దూరసంచార భూకేంద్రం 1967లో అహ్మదాబాద్ దగ్గరలో 'జోధ్‌పూర్ టెకరా' అనే ప్రాంతంలో దీనిని ఏర్పాటు చేయడం జరిగింది. దీనివల్ల భారతదేశ శాస్త్రజ్ఞులకు-సాంకేతిక నిపుణులకు భూకేంద్రంగా ఏర్పాటు చేయబడిన దాని కార్యప్రణాళికను గురించి దేశాంతర్గతంగా శిక్షణ ఇవ్వడానికి వీలయ్యింది. 1970లో పుణే దగ్గరలో ఆర్వీ వద్ద అంతర్దేశీయ దూరసంచార సేవ కొరకు సంసిద్ధతకలిగిన భూ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

**పిన్‌కోడ్ :** 15 ఆగష్టు 1972 నుండి భారతీయ తపాలా, టెలిగ్రాఫ్ శాఖ దేశంలో ఆరు అంకెల పోస్టల్ ఇండెక్స్ కోడ్ (పిన్‌కోడ్) పద్ధతిని ప్రారంభించింది. తపాలాను (ఉత్తరాలను) సమర్థవంతంగా బట్వాడా (పంపిణి) చేయడం దీని ముఖ్య ఉద్దేశం. ఈ పద్ధతిలో దేశాన్ని తొమ్మిది విభాగాలుగా విభజించడం జరిగింది. పిన్‌కోడ్‌లోని మొదటి అంకె ముఖ్య విభాగాన్ని సూచిస్తుంది. రెండవ అంకె ఉప విభాగాన్ని, మూడవ అంకె ఉప విభాగంలోని ముఖ్య బట్వాడా జిల్లాకాగా మిగిలిన మూడు అంకెల ద్వారా స్థానిక బట్వాడా తపాలా ఆఫీస్‌ల స్థానాన్ని నిర్ణయించడం జరిగింది. మహారాష్ట్ర కొరకు 40, 41, 42, 43, 44 ఇవి మొదటి రెండు క్రమ సంఖ్యలుగా ఉంటాయి. 1986లో తపాల అతివేగంతో సేవనందించుటకు 'స్పీడ్ పోస్టు' సేవను ప్రారంభించింది.

**ఐఎస్‌డి (ఇంటర్నేషనల్ సబ్‌స్క్రైబర్ డాయల్డ్ టెలిఫోన్ సర్వీస్) :** 1972 ముంబయిలో 'ఓవర్సీస్ కమ్యూనికేషన్స్ సర్వీస్' యొక్క స్థాపన జరిపి అంతర్జాతీయ దూరసంచార సేవా వ్యవస్థను ఏర్పాటు చేయుపని ప్రారంభమైనది. 1976లో ముంబయి, లండన్ రెండు నగరాలలో ప్రత్యక్ష దూరధ్వని సంపర్కం సాధించుటకు 'ఐఎస్‌డి' సేవ ప్రారంభమైంది. దూరధ్వని లాగే టెలెక్స్, టెలీప్రింటర్, రేడియో ఛాయా చిత్రాలు లాంటి సేవలు ప్రారంభమయినాయి. 1986లో 'విదేశ సంచార నిగమ్ లిమిటెడ్' (VSNL) ఈ క్షేత్రంలో ఇంకా పెద్ద ఎత్తున ఎదిగిపోయింది. దానికన్న ముందు మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్ అనేది పెద్ద నగరాలలో దూర సంచార సేవ కొరకు స్థాపించినటువంటి సార్వజనిక కంపెని. 1990 దశాబ్దంలో VSNL భారతదేశంలో ఇంటర్‌నెట్ సేవనందించు ముఖ్య కంపెనిగా స్థానాన్ని పొందింది. ఈ క్షేత్రంలో సామ్ పిత్రోదా యొక్క తోడ్పాటు చెప్పుకోదగినది.

**మొబైల్ (చరవాణి) :** 22 ఆగష్టు 1994 రోజు భారతదేశంలో మొబైల్ సేవ ప్రారంభమైనది. ఈ సమయంలో మొబైల్ హ్యాండ్‌సెట్ 45 వేల రూపాయలకు, కాల్ ప్రతి మినట్‌కు 17 రూపాయలుగా ఉండెను. 1999లో ఈ

రంగంలో అనేక ప్రైవేట్ (యాజమాన్య) కంపెనీలు ప్రవేశించాయి. దీనితో సేవ చౌకగా లభించసాగింది.

**చర్చించండి.**

చరవాణి (మొబైల్) సాంకేతిక పరిజ్ఞానంలో వచ్చిన వివిధ మార్పుల వివరాలను తెల్సుకొండి. దీని వలన లాభాలు-నష్టాల గురించి చర్చించండి.

**భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (BSNL) :** 2000 సం.లో దూర్ సంచార్ విభాగం యొక్క పునర్నిర్మాణం చేయడం జరిగింది. విధానాత్మకమైన నిర్ణయాల బాధ్యత దూర్ సంచార్ విభాగానికి శాశ్వతంగా అప్పగించి వినియోగదారులకు ప్రత్యక్ష సేవలందించుటకు 'భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్'ను స్థాపించడం జరిగింది. దూరధ్వని సేవతో పాటు సెల్యూలర్ ఫోన్, ఇంటర్‌నెట్, బ్రాడ్‌బ్యాండ్ సేవలు లభ్యమైనాయి.

**ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమీషన్ (ONGC) :** ఖనిజ నూనె (తైలం), సహజ వాయువు నిల్వలను కనిపెట్టుట వాటి ఉత్పత్తిని పెంచుటకై 1956లో ఖనిజ నూనె సహజ వాయువు కమీషన్ అనగా 'ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమీషన్' (ఓ.ఎన్.జీ.సి) యొక్క స్థాపన జరిగింది. అస్సాం రాష్ట్రంలో దిగ్బోయి తర్వాత గుజరాత్‌లో అంకలేశ్వర్ పరిసరాలలో ఖనిజ నూనె నిల్వలు లభించాయి. తర్వాత గుజరాత్‌లో ఖంబాయత్ అఖాతంలో ఖనిజ నూనె, సహజ వాయువుల నిల్వలు లభించాయి.

ఖనిజ నూనె, సహజ వాయువు (ఓఎన్‌జీసి) 1974లో 'సాగర్ సామ్రాట్' అనే డ్రిల్‌షిప్ ద్వారా (సముద్రాన్ని తొలుచు యంత్రం) 'బాంబే హై' పరిసరాలలో రష్యా పరిశోధకుల సహాయంతో నూనె బావులు త్రవ్వడం ప్రారంభమయింది. ఇక్కడ 1975 నుండి ఖనిజ నూనె, సహజ వాయువు లభ్యమగుట మొదలైంది. తర్వాత ఈ భాగాలలో 8500 కన్నా ఎక్కువ నూనె బావులు, 33 సహజ వాయువుల బావులను త్రవ్వటం జరిగింది. దీని వల్ల భారతదేశంలో మొత్తం ఖనిజ నూనె ఉత్పత్తిలో ఈ క్షేత్రం వాటా 38 శాతం వరకు చేరుకుంది. అయినప్పటికి దేశంలోని ఖనిజ నూనె మొత్తం అవసరంలో 14 శాతం అవసరం ఈ క్షేత్రం వలన పూర్తి అయ్యింది.



**మీకు తెలుసా?**

**కొంకణ్ రైల్వే :** 1998లో కొంకణ్ రైల్వే ప్రారంభమైంది. సుమారు 760 కిలోమీటర్ల పొడవుతో గోవా, కర్నాటక, కేరళ, మహారాష్ట్ర ఈ నాలుగు రాష్ట్రాలలో విస్తరించిన కొంకణ్ రైల్వే మార్గంలో సాంకేతిక పరిజ్ఞానం యొక్క అనేక విశేషాలున్నాయి. ఈ మార్గంలో మొత్తం 12 సొరంగ మార్గాలున్నాయి. ఈ మార్గంపై కార్‌బుడే వద్ద 6.5 కి.మీ. పొడవైన సొరంగం అన్నింటికన్న పెద్దది. 179 పెద్ద, 1819 చిన్న వంతెనలు ఈ మార్గంలో ఉన్నాయి. వీటిలో హోనావర్ దగ్గర శరావతీ నదిపై 2065.8 మీటర్ల పొడవు వంతెన అన్నింటికన్న పెద్దది. రత్నగిరి దగ్గర పన్‌వల్ నదిపై 64 మీటర్ల ఎత్తుగల వంతెన అన్నింటికన్న ఎత్తైన వంతెన. కొండ చరియలు విరిగిపడు మార్గంపై రైలు ఇంజన్‌లలో సెన్సర్స్ అమర్చటమైంది.

**రైల్వే - సాంకేతిక పరిజ్ఞానం :** ఆధునిక భారతదేశ చరిత్రలో సాంకేతిక పరిజ్ఞానంను వినియోగించుకొనుటలో రైల్వేది చాలా పెద్ద వాటా ఉంది.

రైల్వే ప్రయాణం రిజర్వేషన్ వ్యవస్థలో పని సామర్థ్యం, దోషరహితత, క్రమబద్ధత సాధించాలని 1984లో ఢిల్లీలో మొట్టమొదటి కంప్యూటరైజ్డ్ రిజర్వేషన్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది. ఇదే సంవత్సరంలో కోల్‌కత్తాలో మెట్రో రైలు ప్రారంభించబడింది.

ఈ విధంగా భారతదేశం విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం రంగాలలో నిరంతర ప్రగతిని సాధించింది. కొత్తకొత్త పరిశోధనలు చేసింది. 21వ శతాబ్దంలో భారతదేశం ఒక ముఖ్యమైన దేశంగా ఎదిగింది. భారతదేశం ప్రపంచంలో శాంతి స్థాపన చేయుట కొరకే సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించింది. భారతదేశం 21వ శతాబ్దంలో అగ్రశ్రేణిగా ఎదగాలనే ఉద్దేశంతో ఈ కార్యాన్ని చేపట్టింది.

రాబోవు పాఠంలో మనం భారతదేశం పరిశ్రమలు-వ్యాపార రంగాలలో సాధించిన ప్రగతిని గురించిన వివరాలను తెల్సుకోబోతున్నాం.



## అభ్యాసం

1. అ) ఇచ్చిన పర్యాయాల నుండి సరియైన పర్యాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.

1) అణుశక్తి కమీషన్ మొదటి అధ్యక్షుడిగా ............. ను ఎన్నుకొనుట జరిగింది.

అ) డా. హోమీ బాబా ఆ) డా. హోమీ సెథనా

ఇ) డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం ఈ) డా. రాజారామన్న

2) ఇస్రో పూర్తిగా భారతదేశంలో తయారు చేసిన ..................... అనునది మొదటి దూర సంచార ఉపగ్రహం.

అ) ఆర్యభట్ట ఆ) ఇన్సాట్ - 1 బి

ఇ) రోహిణి - 75 ఈ) ఆపిల్

ఆ) కింది వాటిలో తప్పు జతను గుర్తించుము.


1) పృథ్వీ - భూమిపై నుండి భూమిపైననే దాడి చేయు క్షిపణి

2) అగ్ని - భూమిపై నుండి నీటిలోపల దాడి చేయు క్షిపణి

3) ఆకాష్ - భూమిపై నుండి ఆకాశంలో దాడి చేయు క్షిపణి

4) నాగ్ - శత్రు ఫిరంగులను ధ్వంసం చేయు క్షిపణి

2. అ) భారతదేశ విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం రంగాలలోని అభివృద్ధి కాలాల రేఖను దశాబ్దాను సారంగా తయారు చేయుము.




ఆ) కింది భావనలను స్పష్టంగా రాయండి.

1) అంతరిక్ష పరిశోధనలు 2) టెలెక్స్ సేవ

3. కింది వాటిని సరైన కారణాలతో స్పష్టంగా రాయండి.

1) పండిత్ నెహ్రూ అణుశక్తి కమీషన్‌ను స్థాపించాడు.

2) భారతదేశం అణు పరీక్షలు జరిపే నిర్ణయం తీసుకుంది.

3) అమెరికా భారతదేశంపై ఆర్థిక నిర్బంధం విధించింది.

4. క్రింది ప్రశ్నలకు 25 నుండి 30 పదాలలో జవాబులు రాయండి.

1) పోఖ్రాన్ అణు పరీక్షల గురించి రాయండి.

2) భాస్కర్-1 ఉపగ్రహం ఏయే రంగాల కొరకు ఉపయోగ పడుతుంది?

5. కింది ప్రశ్నలకు క్లుప్తంగా జవాబులు రాయండి.

1) మీరు వాడుతున్న ఏయే సౌకర్యాలపై ఉపగ్రహ సాంకేతిక పరిజ్ఞానం ప్రభావం కనిపిస్తుంది?

2) డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం గారిని 'మిస్సైల్ మ్యాన్' అని ఎందుకు సంభోదిస్తారు?

3) కంప్యూటరైజ్డ్ రైల్వే రిజర్వేషన్ వ్యవస్థ ఎందుకు ఏర్పాటు చేయబడింది?

4) కొంకణ్ రైల్వే విశిష్టతలను రాయండి.

### ఉపక్రమం

1) అంతర్జాలం సహాయంతో 'థుంబా ఇక్వెటోరియల్ లాంచ్ సెంటర్' గురించిన సమాచారం సేకరించండి.

2) మీకు దగ్గరలో ఉన్న ఆకాశవాణి కేంద్రం/దూరదర్శిని కేంద్రాన్ని సందర్శించి సమాచారం సేకరించండి.

# 8 పరిశ్రమలు - వ్యాపారం

ఈ పాఠంలో మనం స్వాతంత్ర్యానంతర కాలంలో పరిశ్రమలు, వ్యాపారం అను విషయాలను గురించి నేర్చుకోబోతున్నాం.

భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేయుటకు 1948లో 'భారతీయ పారిశ్రామిక ఆర్థిక మహామండలి' యొక్క స్థాపన పారిశ్రామిక ప్రణాళికలకు దీర్ఘకాలిక ఋణాలను లభింపజేయు ఉద్దేశంతో ఏర్పడింది. అదేవిధంగా 1954లో పారిశ్రామిక రంగంలో అభివృద్ధిని పెంపొందించుట కొరకు భారతీయ 'పారిశ్రామికాభివృద్ధి మహామండలి'ని స్థాపించుట జరిగింది.

## భారతదేశంలోని కొన్ని పరిశ్రమలు

**వస్త్ర పరిశ్రమలు :** దేశంలోని మొత్తం పరిశ్రమల ఉత్పత్తులలో వస్త్ర పరిశ్రమల వాటా సుమారు 14% ఉంది.

వస్త్ర పరిశ్రమలో మరమగ్గాల పరిశ్రమ, చేనేత పరిశ్రమ అనేవి ఉన్నాయి. చేనేత పరిశ్రమ శ్రమతో కూడుకొన్నది. 'టెక్స్‌టాయిల్స్ కమిటీ ఆక్ట్ 1963' ననుసరించి వస్త్ర పరిశ్రమల సమితిని స్థాపించుట జరిగింది. స్వదేశీ మార్కెట్‌లు మరియు ఎగుమతుల కొరకు తయారుచేసే వస్త్రాల నాణ్యతను ఈ సమితి నిర్ణయిస్తుంది.

**పట్టు పరిశ్రమ :** వస్త్ర పరిశ్రమ మంత్రిత్వ శాఖ ఆధీనంలో ఈ పరిశ్రమ పనిచేస్తుంది. పట్టు పురుగుల యొక్క జాతులపై, మలబరీ చెట్లపై పరిశోధనలను బెంగుళూర్ వద్ద గల 'సెరిబయోటిక్ రిసెర్చ్ ల్యాబరెటరీ'లో చేయబడతాయి. ఈ పరిశ్రమలు ముఖ్యంగా కర్నాటక, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, జమ్మూ కాశ్మీర్ వంటి రాష్ట్రాలలో ఉన్నాయి. అదేవిధంగా పరిశ్రమ యొక్క విస్తరణ ఆదివాసీలు అధికంగా గల రాష్ట్రాలలో చేయబడుతున్నది.

**జనపనార పరిశ్రమ :** జనపనార ఉత్పత్తిలో భారతదేశం ముఖ్యమైనది. భారతదేశం నుండి ఎక్కువ ప్రమాణంలో జనపనార ఉత్పత్తులు ఎగుమతి అవుతాయి. జనుము నుండి వస్త్రాలు, గోనెసంచులు, త్రాళ్ళు మొదలగు వస్తువులు లభ్యమవుతాయి.



**మీకు తెలుసా ?**

స్వయం పొదుపు సంఘాలు, స్వయం సేవా సంస్థల, (ఎన్.జి.ఓ.) సహాయంతో నేతకారులకు సహాయం చేసే 'మేగా క్లస్టర్' అనే ప్రణాళిక ఉంది. దానిలో ముడి సరుకు, డిజైన్ సామగ్రి, సాంకేతిక పరిజ్ఞాన వికాసం, నేతకారుల సంక్షేమం కొరకు సహాయం చేయబడుతుంది.

**హస్తకళ :** ఇది శ్రమ ప్రధాన రంగం. ఎక్కువ ఉపాధి సామర్థ్యం, తక్కువ పెట్టుబడి, ఎక్కువ లాభం, ఎగుమతులకు ప్రాధాన్యం, ఎక్కువ విదేశీ మారక ద్రవ్యం వీటి వలన హస్తకళ రంగంలోని శిల్పకారులకు ఉపాధి లభించింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని కళాకారులకు మార్కెట్ అందుబాటులో నుంచుటకు 'ఢిల్లీ హాట్' లాంటి మార్కెట్ యంత్రాంగాన్ని అనేక పట్టణాలలో ప్రారంభించింది. వీటిలో ముంబయి నగరం ఒకటి.

**వాహన పరిశ్రమ :** వాహన ఉత్పత్తులలో భారతదేశం ముఖ్యమైనది. భారతదేశం నుండి నలభై దేశాలకు వాహనాలను ఎగుమతిచేయటం జరుగుతుంది. భారతదేశంలోని వాహన పరిశ్రమలను 'సన్‌రైజ్ క్షేత్రం' అని అంటారు. భారతదేశంలో ట్రాక్టర్ల పరిశ్రమ ప్రపంచంలోనే అతి పెద్దది. ప్రపంచంలో 1/3 వంతు ట్రాక్టర్ల ఉత్పత్తి భారతదేశంలోనే జరుగుతుంది. భారతదేశ ట్రాక్టర్లు తుర్కిస్తాన్, మలేషియా, ఆఫ్రికాఖండంలోని దేశాలకు ఎగుమతి చేయబడతాయి.

**సిమెంట్ పరిశ్రమ :** గృహనిర్మాణ, మౌళిక సదుపాయాల రూపకల్పనాభివృద్ధిలో సిమెంట్ పరిశ్రమల పాత్ర చాలా ముఖ్యమైనది. సాంకేతిక పరిజ్ఞానం విషయంలో అత్యధిక ప్రగతిని సాధించిన పరిశ్రమల్లో ఈ పరిశ్రమ ఒకటి. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే సిమెంట్ తయారీలో ముఖ్యమైన దేశం.

**తోళ్ళ పరిశ్రమ :** భారతదేశంలో ఒక పెద్ద పరిశ్రమగానేకాక ఇది ఎగుమతి ప్రధాన పరిశ్రమ.

**ఉప్పు పరిశ్రమ :** భారతదేశం ప్రస్తుతం ఉప్పు పరిశ్రమలో ప్రముఖ దేశంగా ఉంది. భారతదేశంలో ఉప్పు

యొక్క వార్షిక ఉత్పత్తి 200 లక్షల టన్నులు ఉంటుంది. అయోడిన్‌గల ఉప్పు ఉత్పత్తి 60 లక్షల టన్నులుగా ఉంది.

**సైకిలు పరిశ్రమ :** సైకిలు ఉత్పాదనలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉంది. పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలలో సైకిళ్ళ ఉత్పాదన జరుగును. లుధియానా నగరం దేశంలోనే ముఖ్య సైకిల్ ఉత్పాదన కేంద్రం. భారతదేశం, నైజీరియా, మెక్సికో, కెన్యా, యుగాండ, బ్రెజిల్ వంటి దేశాలకు సైకిళ్ళ ఎగుమతి చేయుచున్నది.

**ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమలు :** గ్రామీణ ప్రాంతాలలో పారిశ్రామికీకరణకు ఊతమిచ్చు నెపంతో ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమీషన్‌ను ఏర్పాటు చేయుట జరిగింది. గ్రామీణ క్షేత్రాలలో సాంప్రదాయ పరిశ్రమలు, చేతి వృత్తులు, కుటీర పరిశ్రమలు అదేవిధంగా స్థానికంగా లభించే వనరులు, మానవ శక్తి ఉపయోగించుకొనుటకు లఘు పరిశ్రమలను అభివృద్ధిపరచుట, ఉపాధి కల్పన మాధ్యమం ద్వారా గ్రామాలను స్వావలంబనం చేయుట ఈ కమీషన్ స్థాపన వెనుకనున్న ముఖ్యమైన ఉద్దేశాలు.

**వ్యవసాయ పరిశ్రమ :** భారతదేశంలో సాంప్రదాయిక పద్ధతిలో, ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేయబడును. వ్యవసాయపు అనేక పనులు ఎద్దుల సహాయంతో జరుపబడును. అదేవిధంగా యంత్రాల సహాయంతో దున్నుట, నాట్ల నుండి కోతలు కోయుట, ధాన్యాలను తూర్పార పట్టుట మొదలగు పనులు చేయబడును.

భారతదేశ గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యమైన వృత్తి వ్యవసాయం మరియు వ్యవసాయంపై ఆధారపడిన ఇతర పనులు. పల్లెల్లో వ్యవసాయం, పశుపాలనా వృత్తులు నడుస్తాయి. వ్యవసాయ పనులు, వ్యవసాయ ఉత్పాదనలపై 70% ప్రజలు ఆధారపడి ఉన్నారు. వ్యవసాయ పరిశ్రమల్లో పురుషులకు సమానంగా మహిళల వాటా కూడా గొప్పది.

భారతదేశంలో వ్యవసాయ వృత్తి వివిధ ఋతువులపై ఆధారపడి నడుస్తుంది. అనేక రకాల పంటలు వ్యవసాయం ద్వారా పండించబడతాయి. జొన్న, గోధుమ, వరి, పప్పులు, నూనెగింజలు వంటివి ముఖ్యంగా ఉత్పత్తి చేయబడతాయి. వీటితో పాటు ప్రత్తి, చెరుకు వీటిపై ప్రక్రియ జరిపి వస్త్రాలు, చక్కెర వంటి పరిశ్రమలు నడుస్తాయి.

పండ్లు, కూరగాయలు లాంటివి ఎక్కువ సంఖ్యలో వ్యవసాయం నుండే ఉత్పత్తి అవుతాయి. ఈ మధ్య వీటిపై ప్రక్రియలు జరుపు అనేక పరిశ్రమలు నడుస్తున్నాయి. వ్యవసాయం నుండి మానవుని ప్రాథమిక అవసరాలు తీర్చబడతాయి. వ్యవసాయ వృత్తికి ప్రోత్సాహం లభించుటకు గ్రామీణ క్షేత్రాలలో బ్యాంకులు, సహకార సంస్థల ద్వారా రైతులకు ఋణాలు ఇవ్వడం జరుగుతుంది. పంచాయతి సమితి ద్వారా వ్యవసాయం సంబంధిత సంస్కరణల కోసం శిక్షణ తరగతుల ప్రణాళిక, వ్యవసాయ పర్యటనలు, రైతుల సమ్మేళనాలను నిర్వహించుట జరుగుతుంది. వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు, ఎరువులు సరఫరా చేయడం జరుగుతుంది. వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సేవా విభాగం నుండి రైతులకు నేల పరీక్షలు, పండ్లతోటల నర్సరీ మొక్కల సంరక్షణ, మత్స్య వృత్తి, కోళ్ళ పెంపకం, గొర్రెల పెంపకం, ఆవు-గేదెల పాలన, పాడి పరిశ్రమలకు సంబంధించిన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. జిల్లా వ్యవసాయ మార్గదర్శక సంస్థ నుండి మార్గదర్శకత్వం లభిస్తుంది. ఉత్పత్తి చేసిన సరుకులు నిల్వ ఉంచుటకొరకు గిడ్డంగులు (వేయర్ హౌస్) నిర్మించుటకు ఆర్థిక సహాయం చేయబడుతుంది.

భారతదేశం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో మరియు పంటల పద్ధతిలో స్వయం సమృద్ధిని సాధిస్తూ ఉంది. బిందు సేద్యం, సేంద్రియ-వ్యవసాయం లాంటి ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేయటం జరుగుతుంది.

**భారత ప్రభుత్వ విధానం :** నాలుగవ పంచవర్ష ప్రణాళిక విధాన కాలంలో కాగితపు పరిశ్రమ, ఔషధ పరిశ్రమ, మోటార్-ట్రాక్టర్ పరిశ్రమ, తోళ్ళ వస్తువులు, వస్త్ర పరిశ్రమ, తినుబండారాల ప్రక్రియ పరిశ్రమ, నూనె, రంగులు, చక్కెర మొదలగు పరిశ్రమలపై దృష్టిని కేంద్రీకరించడమైనది.

1970 పారిశ్రామిక ఉత్తర్వుల విధానాలననుసరించి ఐదు కోట్ల రూపాయల కంటే ఎక్కువగా పెట్టుబడి పెట్టే అన్ని కర్మాగారాలు భారీ పరిశ్రమల క్షేత్రంలోకి తెచ్చుటకు నిర్ణయించింది. ప్రభుత్వ రంగానికి కేటాయించబడకుండా ఉన్న భారీ పరిశ్రమలలో పెట్టుబడులు పెట్టుటకు పెద్ద పరిశ్రమల సంస్థలకు, విదేశీ కంపెనీలకు స్వేచ్ఛ నిచ్చుటకు నిర్ణయించింది. ఈ విధానంననుసరించి 1972 చివర ప్రభుత్వ రిజిస్ట్రేషన్ (నమోదు) కార్యాలయంలో 3 లక్షల 18 వేల లఘు పరిశ్రమలు నమోదు చేయబడ్డాయి.

**ఖనిజ సంపద :** దేశం యొక్క పారిశ్రామికాభివృద్ధిలో ఇనుము, బొగ్గు అను రెండు ఖనిజాల లభ్యత వాటా చాలా పెద్దది. మన దేశంలో ఇనుము, మాంగనీసు, బొగ్గు, ఖనిజ నూనె అను ఖనిజ నిల్వలు చాలా కనుగొనబడినాయి.

**అటవీ సంపద :** అటవీ సంపదపై ఆధారపడిన పరిశ్రమల కొరకు ప్రభుత్వం కొన్ని అడవులను ప్రత్యేకించి కేటాయించింది. అడవులను సంరక్షించే పని స్థానిక ప్రజలు, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం చేస్తుంది. కట్టడాలు, కాగితం, వార్తా పత్రికల కాగితాలు, సిల్కు, అగ్గి పెట్టెలు, ఔషధ మూలికలు, తేనె, లక్క, రంగులకు అవసరమైన ముడి సరుకు వీటిపై ఆధారపడిన పరిశ్రమల కొరకు అడవుల ఆవశ్యకత ఎంతో ఉంది.

**చేపల పరిశ్రమ :** నదులు, కాల్వలు, చెరువులు, సరోవరాల మంచి నీటిలో దొరుకు చేపలు మరియు సముద్రపు నీటిలో దొరుకు చేపల నుండి చేపల ఉత్పాదన జరుగును. ఈ వృత్తిని పెంచుట కొరకు ఓడరేవులను ఏర్పాటు చేయుట, పాత ఓటరేవులను అభివృద్ధిపరుచుట, చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు, చేపల వృత్తి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.

**పర్యాటక పరిశ్రమ :** భారతదేశానికి సాంస్కృతిక పరంగా గొప్ప వారసత్వం లభించింది. మన దేశంలోని నలుమూలల వివిధ మతాల ప్రార్థనా స్థలాలు, తీర్థ క్షేత్రాలు, నదుల సంగమం, కోటలు, గుహలు మొదలగునవి ఉన్నాయి. వీటి వలన దేశ విదేశాల నుండి ప్రజలు భారతదేశానికి పర్యాటన కొరకై సంవత్సరం పొడవునా వస్తుంటారు. పర్యాటకాభివృద్ధి సంస్థ ద్వారా పర్యాటకులకు వసతి, ప్రయాణ సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ ప్రదేశాలలో వివిధ వస్తువుల అమ్మకాలు, హోటళ్ళ వ్యాపారం పెద్ద ఎత్తున జరుగుతుంది.

పర్యాటకులకు ఆయా పర్యాటక స్థలాల గురించిన సమాచారాన్ని వివరించుటకు కొన్ని ప్రదేశాలలో మార్గదర్శకులు ఉంటారు. కొన్ని మారుమూల ప్రాంతాలకు వాహనాలు చేరుకోలేవు, అలాంటి ప్రాంతాలలో అక్కడి స్థానిక ప్రజలు ప్రతిఫలం పొంది పర్యాటకులకు సహాయం చేస్తారు. దీని ద్వారా ప్రజలకు ఉపాధి లభిస్తుంది.

**వ్యాపారం ఎగుమతి-దిగుమతులు :** 1951లో ప్రణాళికలు ప్రారంభించిన తర్వాత పారిశ్రామిక వస్తువులు వాటి కొరకు అవసరమైన ముడి సరుకుల దిగుమతి అధిక ప్రమాణంలో పెరిగింది. భారతదేశ దిగుమతుల్లో యంత్ర సామగ్రి, ఇనుము, ఖనిజ నూనె, ఎరువులు, ఔషధాలు మొదలగు వస్తువులు వీటిలో ఉంటాయి.

భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించాలనే ఉద్దేశంతో ఎగుమతులను ప్రోత్సహిస్తూ వచ్చింది. భారతదేశ ఎగుమతులలో టీ, కాఫీ, సుగంధ ద్రవ్యాలు, నూలు వస్త్రాలు, తోళ్ళు, పాదరక్షలు, ముత్యాలు, విలువైన వజ్రాలు మొదలగు వస్తువులు ఉంటాయి.

**అంతర్గత వ్యాపారం :** భారతదేశ అంతర్గత వ్యాపారం రైలు మార్గాలు, జల మార్గాలు, రోడ్లు, విమాన రాకపోకలు మొదలగు మార్గాల ద్వారా జరుగుతుంది. ముంబయి, కోల్‌కత్తా, కొచ్చిన్, చెన్నై అను ఓడరేవులు ముఖ్యమైనవి. అంతర్గత వ్యాపారంలో బొగ్గు, ప్రత్తి, నూలు వస్త్రాలు, వరి, గోధుమ, జనపనార, ఇనుము, ఉక్కు, నూనె గింజలు, ఉప్పు, చక్కెర మొదలగు వస్తువులు ఉంటాయి.

దేశంలో పారిశ్రామికాభివృద్ధి మూలంగా జీవన ప్రమాణం, జీవనశైలి స్థాయి మెరుగుపడుతుంటుంది. అనేక ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఇవన్నీ కలిసి దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తాయి.

రాబోవు పాఠంలో మనం భారతదేశ ప్రజల మారుతున్న జీవనానికి సంబంధించిన వివరాలను తెల్సుకోబోతున్నాం.



## అభ్యాసం

1. **(అ) ఇచ్చిన పర్యాయాల నుండి సరియైన పర్యాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.**

(1) 1948లో ..................... అనే ఉద్దేశంతో భారతీయ పారిశ్రామిక ఆర్థిక మహామండలి స్థాపించుట జరిగింది.

(అ) పారిశ్రామిక రంగంలో అధిక అభివృద్ధిని సాధించుట

(ఆ) పారిశ్రామిక ప్రణాళికలకు దీర్ఘకాలిక ఋణాలు లభింపజేయుట

(ఇ) ఉపాధిని కల్పించుట

(ఈ) తయారైన సరుకుల నాణ్యతను నిర్ణయించుట

(2) భారతదేశంలో ................... పరిశ్రమను 'సన్‌రైజ్ క్షేత్రం' అని అంటారు.

(అ) జనుము (ఆ) వాహనాలు

(ఇ) సిమెంట్ (ఈ) ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమ

(3) వస్త్ర పరిశ్రమ సమితి యొక్క ముఖ్యమైన పని .....................

(అ) బట్టలను ఉత్పత్తి చేయుట

(ఆ) వస్త్రాల నాణ్యతను నిర్ణయించుట

(ఇ) వస్త్రాలను ఎగుమతి చేయుట

(ఈ) ప్రజలకు ఉపాధిని కల్పించుట

(4) సైకిళ్ళ ఉత్పాదనలో ................ భారతదేశంలోనే ముఖ్యమైన పట్టణం.

(అ) ముంబయి (ఆ) లుధియానా

(ఇ) కొచ్చిన్ (ఈ) కోల్‌కత్తా

**(ఆ) కింది వాటిలో తప్పు జతను గుర్తించి రాయండి.**

(1) భారతీయ పారిశ్రామిక ఆర్థిక మహామండలి - పారిశ్రామిక ప్రణాళికలకు దీర్ఘకాలిక ఋణాలు లభింపజేయుట.

(2) పారిశ్రామికాభివృద్ధి మహామండలి - పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధిచేయుట.

(3) వస్త్ర పరిశ్రమ సమితి - నేత పనివారి సంక్షేమం చూచుట.

(4) ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల ప్రణాళిక - గ్రామీణ ప్రాంతాలలో పారిశ్రామికీకరణకు ఊతమిచ్చుట.

**2. (అ) పాఠం యొక్క సహాయంతో ఊహా చిత్రాలను తయారుచేయుము.**

(1) భారతదేశంలో పరిశ్రమలు

(2) భారతదేశ ఎగుమతులు-దిగుమతులు

**(ఆ) కింది భావనను స్పష్టంగా రాయండి**

భారతదేశ అంతర్గత వ్యాపారం

**3. (అ) కింది వాక్యాలకు సరియైన కారణాలను స్పష్టంగా రాయండి.**

(1) భారతదేశంలో పర్యాటక పరిశ్రమ అభివృద్ధిచెందుతోంది.

(2) భారతదేశ ప్రజల జీవన ప్రమాణం మరియు జీవనశైలి స్థాయి మెరుగుపడుతుంది.

**(ఆ) కింది ప్రశ్నలకు 25 నుండి 30 పదాలలో జవాబులు రాయండి.**

(1) వ్యవసాయ వృత్తికి ప్రోత్సాహం లభించాలని ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేస్తుంది?

(2) పర్యాటక రంగంలో ప్రజలకు ఉపాధి ఎలా కల్పించబడుతుంది?

(3) భారతదేశంలో ఆటవిక సంపదపై ఆధారపడి ఏయే వృత్తులు కొనసాగును?

(4) భారతీయ తోలు పరిశ్రమల గురించి లఘుటీక రాయండి.

**4. పట్టికను పూరించండి.**

| | |
|---|---|
| భారతదేశం దిగుమతి చేసుకునే వస్తువులు | |
| భారతదేశం ఎగుమతి చేయు వస్తువులు | |

**ఉపక్రమం**

(1) పేరుపొందిన పారిశ్రామిక వేత్తల ఛాయా చిత్రాలను ప్రోగుచేయండి.

(2) మనం ఉపయోగిస్తున్న నిత్యావసర వస్తువులలో ఏ వస్తువులు పరిసరాలలో తయారగును, ఏ వస్తువులు బయట నుండి తెస్తారు వాటి పట్టికను తయారుచేయండి.

# మారుతున్న జీవనం : 1వ భాగం

ఇప్పటి వరకు మనం క్రీ.శ. 1961 నుండి క్రీ.శ. 2000 వరకు గల కాలాన్ని అభ్యసించాం. 20 మరియు 21వ శతాబ్దంలో ప్రచండమైన వేగంతో మార్పులు జరిగాయి. మానవుల జీవనం త్వరితంగా మార్పు చెందుతూ వచ్చింది. పూర్వం మనం దేనినైతే ఊహించలేకపోయామో ఆ విషయాలు వాస్తవంలోకి వచ్చాయి. ప్రాచీన, మధ్యయుగ కాలంలో మతమే మానవుల ఒక ముఖ్యమైన గుర్తింపుగా ఉండేది. హిందూ, ముస్లీం, క్రైస్తవ, సిక్కు, జైన, బౌద్ధ, పార్శీ, జ్యూ మొదలగు మతాల ముందు ఆధునీకరణం సవాళ్ళను నిలిపింది. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ మన సాంప్రదాయ ఆలోచనాసరళిలో చాలా పెద్ద మార్పు తెచ్చాడు. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ మార్పును భారతదేశ సంవిధాన మాధ్యమం ద్వారా చేశాడు.


డా. బాబాసాహెబ్ అంబేద్కర్

మన సంవిధానం ప్రకారం చట్టం ముందు భారతీయులందరు సమానం కావున మతం, కులం, జాతి, లింగ, జన్మస్థానం అనే కారణాలతో భేదభావం చూపరాదు. పౌరులందరికీ మాట్లాడు - భావ వ్యకీకరణ స్వాతంత్ర్యం, శాంతియుతంగా ఆయుధాలు లేకుండ ఒకచోట సమావవేశమగుటకు మరియు సంఘటితమగుటకు, భారతదేశ రాష్ట్రాలలో ఎక్కడైనా స్వేచ్ఛగా సంచరించుటకు, నివసించుటకు, స్థిరపడుటకు (జమ్మూ-కాశ్మీర్ విషయంలో మినహాయించి), ఏదైనా వృత్తి చేపట్టే హక్కు ఉంది. భారతదేశంలో ఏ ప్రాంతంలో నివసించే పౌరులకైన తమ సొంత భాషా, లిపి, సంస్కృతిని కాపాడుకునే హక్కు ఉంది.

సంవిధానంలోని ఈ ఏర్పాట్ల మూలంగా కుల వ్యవస్థ స్వరూపానికి ఎదురుదెబ్బ తగిలింది. వంశపారంపర్యమైన వృత్తుల అంకురోత్పత్తికి ఈ తలంపు సహాయపడింది. జీవితంలోని అన్ని రంగాలలో మార్పు జరుగుట ప్రారంభమైంది. ఈ ఏర్పాట్ల యొక్క పరిణామం యంత్రాలపై ఎలా పడిందో అది కింది చదరం నుండి అర్థమగును.



**మీకు తెలుసా ?**

బ్రిటిషు వారి కాలంలో రైల్వే భోగీలు నాలుగు రకాలుగా ఉండెను. ఫస్ట్, సెకండ్, ఇంటర్ మరియు థర్డ్ క్లాస్ అనే తరగతులు ఉండేవి. మూడవ తరగతి ప్రయాణీకులకు నామమాత్రపు సౌకర్యాలు, ప్రయాణీకుల పట్ల నిర్లక్ష్య దృష్టి వీటి వలన ఈ తరగతి భారతీయ సమాజ వ్యవస్థకు ప్రతీకగా ఏర్పడియుండెను. 1978 రైల్వే ఆర్థిక ప్రతిపాదనలో మధు దండవతే తృతీయ తరగతి వ్యవస్థను అంతమొందించాడు. తర్వాత పుణె-ముంబయి మధ్య 'సింహగడ్ ఎక్స్‌ప్రెస్', ముంబయి-కోల్‌కత్తా మధ్య 'గీతాంజలి ఎక్స్‌ప్రెస్'లను తరగతులు లేని రైలు బండ్లుగా ప్రారంభించాడు.

పై ఏర్పాట్ల మూలంగా సమాజంలో మెల్ల మెల్లగా చిన్న పెద్ద మార్పు సంభవించడం ప్రారంభమైంది. ప్రస్తుతం హోటల్‌లో అందరికి ఉచిత ప్రవేశం ఉంది. మత, జాతి, కుల, లింగ కారణాలు ప్రవేశానికి అడ్డుకారాదు అను బోర్డులను మనం చూస్తాం.

పూర్వం రాచరికాలకు విరుద్ధంగా అభిప్రాయ వ్యక్తీకరణకు పరిమితులు ఉండేవి. ఇప్పుడు భారతీయ పౌరులు వార్తా పత్రికలు లేదా ప్రసంగాలు ఇతర మాధ్యమాల ద్వారా ప్రభుత్వానికి వ్యతిరేకంగా అభిప్రాయ ప్రదర్శనలు చేయవచ్చును. మనకు నచ్చని విషయం మనం మాట్లాడి వినిపించవచ్చును. ఈ విధమైన పెద్ద మార్పు స్వాతంత్ర్యానంతర కాలంలో జరిగింది.

**కుటుంబ వ్యవస్థ :** స్వాతంత్ర్య పూర్వ కాలంలో కుటుంబ వ్యవస్థయే సమాజానికి ఒక ముఖ్య గుర్తింపుగా ఉండేది. భారతదేశం ఇది 'ఉమ్మడి కుటుంబ పద్ధతి దేశం'గా

ప్రపంచమంతా గుర్తించబడేది. ప్రపంచీకరణం యొక్క అలలవల్ల విభక్త కుటుంబ పద్ధతికి ప్రేరణ లభించింది.

**సామాజిక సంక్షేమం :** సంక్షేమరాజ్యాన్ని స్థాపించు ఉద్దేశాన్ని భారత సంవిధానంలో పొందుపరచడం జరిగింది. ఇలా పొందుపరచబడిన వాటిలో భారతదేశం ప్రపంచంలోనే మొదటిది. భారతీయ పౌరులకు పూర్తి ఉపాధి, ఆరోగ్య సౌకర్యం, విద్య, అభివృద్ధి అవకాశాలను కల్పించడం సామాజిక సంక్షేమ కార్యక్రమాల ఉద్దేశం. భారతీయ సమాజంలో ఆర్థిక, సామాజిక, విద్యా, సాంస్కృతిక తేడాలు అధిక ప్రమాణంలో ఉన్నాయి. స్త్రీల, బాలల, దివ్యాంగుల, షెడ్యూల్డ్ తరగతులు, షెడ్యూల్డ్ తెగలు, అల్పసంఖ్యాకుల వరకు అభివృద్ధి అవకాశాలు చేరవలసిన అవసరం ఉంది. స్వాతంత్ర్యానంతర కాలంలో ప్రభుత్వం ముందు ఈ సమస్యలన్ని పెద్ద సవాళ్ళుగా ఉన్నాయి. దీని కొరకు భారత ప్రభుత్వం సామాజిక సంక్షేమ శాఖను 14 జూన్ 1964 సంవత్సరంలో స్థాపించింది. ఈ మంత్రిత్వశాఖ అంతర్గతంగా పోషకాహారం మరియు శిశు సంక్షేమం, సామాజిక భద్రత మరియు సామాజిక సంరక్షణ, స్త్రీ సంక్షేమం మరియు అభివృద్ధి వంటి కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ విధమైన వ్యవస్థను రాష్ట్ర స్థాయిలో చేయుట జరిగింది.

**షెడ్యూల్డ్ తరగతులు - తెగలు :** 1971 జనాభా లెక్కల ననుసరించి దేశంలో 22% షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ప్రజలు ఉన్నారు. వీరి కొరకు చట్టాలు చేసి విద్యా ఉపకార వేతనాలను మరియు ప్రాతినిధ్యమును ఇచ్చి పార్లమెంటులో మరియు రాష్ట్ర శాసనసభలో మరియు ప్రభుత్వ ఉద్యోగాలలో కొన్ని (రిజర్వేషన్‌లను) కేటాయింపులను ఏర్పాటు చేయడం జరిగింది.

**సార్వజనిక ఆరోగ్యం :** భారతీయ సంవిధానంలో ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్యంగా భారతీయ ప్రజల జీవన ప్రమాణాన్ని పెంపొందించుట, వారికి పౌష్టికాహారం అందించుట, సార్వజనిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరచ వలెనని పొందుపరచబడెను. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య మరియు సామాజిక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి సహాయం చేస్తుంది. ఆరవ పంచవార్షిక ప్రణాళికలో ప్రాథమిక స్వరూపమైన ఆరోగ్య సేవ అలాగే వైద్య సేవ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు, ఆదివాసి మరియు పేద ప్రజలకు లభింపజేయు ఉద్దేశాలు ఉండెను. ఆరోగ్య విషయంలో భారతదేశంలో అలోపతీ, యునానీ, హోమియోపతీ, ఆయుర్వేదం, ప్రకృతి చికిత్స పద్ధతులకు అనుమతినిచ్చి ప్రజల ఆరోగ్యంను మెరుగుపరుచు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.

ఆరోగ్య రంగంలోని మార్పుల ద్వారా భారతీయుల జీవనం అధికాధిక బాధారహితమగుటకు దోహద పడింది. 1962లో తమిళనాడులోని వెల్లూరు వద్ద క్రిస్టియన్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో డా. ఎన్. గోపీనాథ్ నాయకత్వాన భారతదేశంలో 'ఓపన్ హార్ట్ సర్జరీ' జయప్రదంగా నిర్వహించబడెను. దీనితో ఇలాంటి వైద్యం కోసం విదేశాలకు వెళ్ళవలసిన అవసరంలేకపోయింది.

'జయపూర్ ఫుట్' పరిశోధనలు భారతదేశంలో దివ్యాంగుల జీవితాన్నే మార్చేసింది. 1968 పూర్వం ఎవరికైనా దుర్ఘటన జరిగితే దానిలో కాళ్ళు కోల్పోతే అప్పుడు మిగిలిన జీవితమంతా కష్టంగా గడపవలసి వచ్చేది. దీనికి పరిష్కారంగా డా. ప్రమోద్ సేఠీ నైపుణ్యతగల కళాకారుడు రామచంద్రశర్మ సహాయంతో కృత్రిమ చేయి, కాళ్ళు, ముక్కు చెవులను తయారుచేశారు.

జయపూర్ ఫుట్ సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించి తయారుచేసిన కృత్రిమ అవయవాల వలన దివ్యాంగులు మొండి కాళ్ళతో, మిట్టపల్లాల భూమిపై నడుచుట, పరిగెత్తుట, సైకిల్ నడుపుట, పొలంలో పనులు చేయుట, చెట్లపై ఎక్కుట, పర్వతారోహణ చేయుట వంటి పనులు సులభంగా చేయగలుగుతారు. ఈ కృత్రిమ కాళ్ళపై బూట్లు తొడుగు అవసరం లేకపోవడం వల్ల బూట్ల ఖర్చు మిగులును. కాళ్ళను మలచుట, చక్కిల బిలం వేయుట (మఠం వేసుకొనుట) లాంటివన్నీ కృత్రిమ కాళ్ళ వలన సాధ్యమయ్యింది. నీటిలో, తడిచిన స్థితిలో పనిచేయుటకు ఈ కాళ్ళు అనుకూలంగా ఉంటాయి.

**మూత్రపిండాల మార్పిడి (కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్స్) :** ఈ శస్త్రచికిత్సను భారతదేశంలో సాధించుటతో వ్యాధిగ్రస్తుల ప్రాణాలు కాపాడుటలో డాక్టర్లు సఫలీకృతులయ్యారు. 1971 పూర్వం ఇలాంటి శస్త్రచికిత్సలు భారతదేశంలో ఎక్కువ సాధ్యమయ్యేవి కావు. తమిళనాడులోని వెల్లూరు వద్ద క్రిస్టియన్ మెడికల్ కాలేజి వైద్యశాలలో ఈ శస్త్రచికిత్స 1971లో జయప్రదమైంది. డా. జానీ మరియు డా. మోహన్‌రావ్ వీరు ప్రాణంతో ఉన్న వ్యక్తి దానం చేసిన మూత్రపిండాలను వ్యాధిగ్రస్తుని శరీరంలో జయప్రదంగా అమర్చుట జరిగింది. ప్రస్తుతం అభివృద్ధిచెందని దేశాలలోని రోగులు భారతదేశంలో

ఈ శస్త్రచికిత్స చేసుకొనుటకు వస్తున్నారు.

**టెస్ట్‌ట్యూబ్ బేబి :** భారతదేశంలో పూర్వం నుండి కుటుంబ వ్యవస్థలో పిల్లలు పుట్టడమనేది ముఖ్య విషయంగా పరిగణించబడుతుండేది. పిల్లలు కావాలని కోరుకునే భార్యాభర్తలు ఈ సమస్యను అధిగమించుటకు 'టెస్ట్‌ట్యూబ్ బేబి' అను సాంకేతిక పరిజ్ఞాన ఆధారం 1978 నుండి లభ్యమగుచున్నది. కోల్‌కత్తా వద్ద డా. సుభాష్ ముఖోపాధ్యాయ్ ఆధ్వర్యంలో టెస్ట్‌ట్యూబ్ బేబి ప్రయోగం జయప్రదమైంది. ఈ ప్రథమ కృత్రిమ గర్భధారణ పరిజ్ఞానం ద్వారా 'దుర్గ' అనే బాలిక జన్మించింది. ఇది పిల్లలు కావాలనుకునే తల్లిదండ్రుల సమస్య దూరమగుటకు సహాయపడింది.

**టీకాలు :** 1978కి పూర్వం భారతదేశంలో ప్రతి సంవత్సరం జన్మించిన పది మంది పిల్లలలో ఆరుగురు పిల్లలు జన్మించిన మొదటి సంవత్సరంలోనే ప్రాణాంతకమైన సంకటాలను ఎదుర్కోవలసి వచ్చేది. పోలియో, మశూచి, ధనుర్వాతం, క్షయ, గోరింతదగ్గు, పొడిదగ్గు వీటిని అరికట్టుటకు టీకాలు వేయు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. 1995లో 'పల్స్ పోలియో' టీకాల ఉద్యమం చేపట్టడం జరిగింది. దీని వలన పోలియో తగ్గుముఖ పట్టింది.

## పట్టణీకరణం

పట్టణాలలో లేదా నగరాలలో ప్రజానివాసాలు కేంద్రీ కృతమగు ప్రక్రియనే పట్టణీకరణం అంటారు. పట్టణీకరణం ఏర్పడడానికి పెరుగుతున్న జన సంఖ్యయే ఒక ముఖ్యకారణం. గాలి, నీరు, సామూహిక జీవనం కోసం అవసరమైన ఆర్థిక, సామాజిక సంస్థలు వంటి అంశీభూతాలు పట్టణీకరణపై ప్రభావం చూపిస్తుంటాయి.

స్వాతంత్ర్యానంతర భారతదేశ విషయంలో నగరాల జనసంఖ్య పెరుగుటకు కొన్ని ముఖ్యకారణాలు అనగా మరణాలరేటు తగ్గడం, పారిశ్రామికీకరణం, గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి లభించకపోవడం, పట్టణాలలో ఉపాధి అవకాశాలు, వ్యాపారం, స్థలాంతరం మొదలగునవి.

పట్టణాలపై ఏర్పడే ఈ ఒత్తిడి తగ్గించాలంటే చిన్న చిన్న గ్రామాలలో ఉపాధి కల్పించుట, ఆర్థికాభివృద్ధి సమతౌల్యాన్ని సాధించుట, ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించుట, మహానగరాల పెరుగుదలను నియంత్రించుట, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో అవసరమైన సేవలు మరియు సౌకర్యాలను కల్పించుట అనునవి నివారణోపాయాలు.

## గ్రామీణ ప్రాంతాలు

స్వాతంత్ర్య రీత్యా లేదా సామూహిక రీత్యా స్వయంగా వ్యవసాయం చేస్తున్న భూముల దగ్గర జీవించే రైతుల యొక్క స్థిర నివాసాలను గ్రామం అని అంటారు. వ్యవసాయాన్ని కనిపెట్టినప్పటి నుండి గ్రామాలు అస్తిత్వంలోనికి వచ్చాయి. భారతదేశంలో దూర దూరంగా ఉన్న ప్రజానివాసాల పద్ధతి పల్లెటూరి పద్ధతి. చుట్టుప్రక్క పరిసరాలలో వ్యవసాయ భూములు విస్తరించియున్న వాటి మధ్యలో ఇరుకు ఇరుకుగా కట్టిన ఇండ్లు, ఇవి భారతీయ పల్లెటూర్లలోని ముఖ్యమైన విశిష్టతలు. గ్రామీణ సముదాయం అనేది పెద్దదిగా ఉన్నప్పటికి అది నగర సముదాయంతో పోలిస్తే ఎంతో చిన్న సమూహంగా ఉంటుంది. గ్రామం కన్నా చిన్న సమూహాన్ని కుగ్రామం (పల్లె) అంటారు.

భారతదేశం మొత్తంలో గ్రామాల నిర్మాణాలు ఒకే విధంగా లేవు. ప్రాంతీయ స్వరూపం ప్రమాణంగా స్థల విశిష్టతానుసారంగా వీటిలో తేడాలుంటాయి.

**స్వాతంత్ర్యానంతర కాలం :** గ్రామీణాభివృద్ధి దృష్ట్యా సామూహికాభివృద్ధి ప్రణాళిక ప్రారంభించబడింది. దీని ద్వారా వ్యవసాయ పరిజ్ఞానంలో మార్పుతెచ్చుట, నీటిపారుదల పెంచుట, విద్యావ్యాప్తిని చేయుట, భూసంస్కరణల చట్టాలను అనుమతించుట వంటి ప్రణాళికలు రూపొందించబడ్డాయి. ఈ ప్రణాళికలానుసారంగా వ్యవసాయోత్పత్తిని పెంచుట, సమాచారాలు, ఆరోగ్యం, గ్రామీణ ప్రాంతాలలో విద్యావ్యాప్తి చేయుట లాంటి ఉద్దేశాలు ఉన్నాయి. గ్రామాలలో ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చుటకు నిర్ణయం తీసుకోబడింది. దీని కొరకు ప్రభుత్వం గ్రామపంచాయతీల ద్వారా ఈ పనులు ప్రారంభించింది. గ్రామపంచాయతీ నిర్మాణంలో అన్ని తరగతులు-తెగలలోని ప్రజలందరిని కలుపుకొని వెళ్ళుట మొదలయింది. దీని కోసం గ్రామపంచాయితీ, పంచాయితీ సమితి, జిల్లా పరిషత్‌ల అధికారాలను పెంచడం జరిగింది.

**మారుతున్న ఆర్థిక జీవనం :** పూర్వం గ్రామాల జీవనం ఆర్థిక దృష్ట్యా స్వయం సమృద్ధిగా ఉండేది. గ్రామాలలో అధిక సంఖ్యలో ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉండిరి. వ్యవసాయ కూలీలకు వారి పనికి ప్రతిఫలంగా పంటను పంచేవారు. ప్రస్తుతం ఈ పరిస్థితి మారింది. గ్రామీణ భాగాలలో

వ్యవసాయం, వ్యవసాయానుబంధ పనులతో ముడిపడి ఉంటే నగర సమాజం వ్యవసాయేతర ఉత్పత్తులు, సేవా వృత్తులతో ముడిపడి ఉంది.

**గ్రామీణాభివృద్ధి :** భారతదేశంలో 1961లో 82% ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో నివసించేవారు అయితే 1971లో ఈ సంఖ్య 80.1% ఉంది. ఆహార ధాన్యాలు, ఇతర ముడి సరుకులను ఉత్పత్తి చేసి పట్టణ అవసరాలను తీర్చుట, పట్టణాలలోని పరిశ్రమలకు శ్రామికులను సరఫరాచేయుట, ప్రకృతి వనరులను కాపాడుట లాంటి పనులను గ్రామీణ ప్రాంతాల వారు ఇప్పటి వరకు చేస్తూవస్తున్నారు. దీని వల్ల ఆర్థిక వృత్తులను అభివృద్ధిచేయుట, సామాజిక అవసరాలను-సౌకర్యాలను వృద్ధిచేయుట, సాంస్కృతిక, సామాజిక-ఆలోచనా దృష్టి కోణంలో మార్పును తీసుకురావడం లాంటి మూడు ముఖ్యమైన సవాళ్ళు గ్రామీణాభివృద్ధి విషయంలో ఉన్నాయి. భూసంస్కరణలు, నీటి పారుదల ప్రణాళికలను వేగవంతం చేయాల్సిన ఆవశ్యకత ఉంది.

**సామాజిక అవసరాలు - సౌకర్యాలు :** సార్వజనిక పారిశుద్ధ్యం, ఆరోగ్య సౌకర్యాలకు ప్రాధాన్యతా క్రమంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. 12 నెలలు త్రాగునీటి లభ్యత, మరుగుదొడ్లు, మూసిన మురుగు కాలువలు, ఇరుకు రోడ్లు, గ్రామీణ ప్రాంతాలలో విద్యుదీకరణం, వైద్య చికిత్స లాంటి సమస్యలు గ్రామీణ ప్రాంతాలను ఇప్పటికి చుట్టుకొని ఉన్నాయి. ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు నాణ్యమైన సౌకర్యాలు లభించకపోవుట, వినోద కేంద్రాలు, గ్రంథాలయాలు తక్కువ ఉండడం వల్ల గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరముంది.

భారత ప్రభుత్వం మొదటి నాలుగు పంచవర్ష ప్రణాళికల్లో సమూహాభివృద్ధి ప్రణాళికకు ముఖ్యమైన స్థానం ఉండేది. మహారాష్ట్ర ఈ ప్రణాళికాంతర్గతంగా ప్రభావవంతమైన పనులు నిర్వహించింది. మహారాష్ట్రలో 1962లో జిల్లాపరిషత్తులను స్థాపించడం జరిగింది. 1970-71లో మహారాష్ట్రలో పౌష్టికాహార ప్రణాళిక ప్రారంభించబడింది. బావుల త్రవ్వకం, నీటి పైపుల (గొట్టాల)తో నీటిని సరఫరాచేయుటకు 'గ్రామీణ నీటిపారుదల ప్రణాళిక' ప్రారంభించబడింది. 1971 చివరి నాటికి 1677 చిన్న చిన్న ఆనకట్టలు నిర్మించు పనులు పూర్తిచేయబడ్డాయి.

**గ్రామీణ విద్యుదీకరణ :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి విద్యుత్తు అత్యంత అవసరం ఉంటుంది. వ్యవసాయానికి నీటిపారుదల సౌకర్యం కల్పించుటకు స్వయంగా నడిచే పంపులు అవసరమగును. పాలు, గ్రుడ్లు లాంటి త్వరగా చెడిపోవు పదార్థాలను నిల్వ ఉంచుట, పండ్లు, కూరగాయలను నిల్వ ఉంచుట. ఎరువుల ప్రాజెక్టులను నడుపుట, విద్యార్థులకు చదువుకొనుటకు రాత్రి వెలుతురు ఉండుట, ఫ్యాన్‌లు, టీవీల లాంటి యంత్రాలకు విద్యుత్తు అవసరం ఉంటుంది. భారతదేశంలో మొదటి పంచవర్ష ప్రణాళికల కాలంలో మూడువేల పల్లెల్లో విద్యుదీకరణం జరిగింది. 1973లో ఈ సంఖ్య 1,38,646 పల్లెలకు చేరింది. 1966 నుండి పంపులు, గొట్టపు బావులకు అధిక విద్యుత్తు ఇచ్చుటకు ప్రణాళికను రూపొందించడం జరిగింది.

**ప్రపంచీకరణకు పూర్వ కాలములో గ్రామీణ మరియు పట్టణ సమాజం**

| గ్రామీణ సముదాయం | పట్టణ సముదాయం |
|---|---|
| వ్యవసాయం-అనుబంధ పనులకు ప్రాధాన్యం. | వ్యవసాయేతర ఉత్పత్తులు, సేవా వృత్తులకు ప్రాధాన్యం. |
| ఆకారంలో చిన్నవి, భాషా-సంస్కృతి, సంప్రదాయాలు ఒకే విధం. | ఆకారంలో పెద్దవి, భాషా-సంస్కృతి, సంప్రదాయాలు బహు విధం. |
| ప్రాథమిక స్వరూప వృత్తులు, బయటి ప్రజలను గ్రామీణ వృత్తులలో సర్దుబాటు చేసుకొనుటకన్న గ్రామాల నుండే వారిని పట్టణాలకు పంపుట. | పెద్ద పెద్ద ఉద్యోగాలు, ప్రపంచ స్థాయి కొరకు ఉత్పత్తులు. ఇతర ప్రాంతాల నుండి వచ్చే వారిని సర్దుబాటు చేసుకొనుట. |
| వంశపారంపర్య వృత్తుల ప్రమాణం ఎక్కువ. | వంశపారంపర్య వృత్తుల ప్రమాణం తక్కువ. |
| కుటుంబ పెద్ద, కుటుంబ వ్యవస్థకు ప్రాధాన్యత ఉమ్మడి కుటుంబ పద్ధతి. | కుటుంబాలకు తక్కువ ప్రాధాన్యత. వ్యక్తికి ప్రాధాన్యత. ఉమ్మడి కుటుంబ పద్ధతి విచ్ఛిన్నం. |

1969లో 'గ్రామీణ విద్యుద్ధీకరణ నిగమ్' స్థాపించుట జరిగింది. దీనితో ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో గ్రామీణ విద్యుదీకరణ సహకార సంస్థలు ఆవిర్భవించాయి.

**పారిశ్రామికాభివృద్ధి :** గ్రామీణ పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించడానికి 'గ్రామోద్యోగ నియోజన్ సమితి'ని స్థాపించుట జరిగింది. 1972 చివరి వరకు ఈ పథకంలో ఒక లక్ష ఆరువేల మంది ప్రజలకు ఉపాధి లభించింది.

గ్రామీణ ప్రాంతాలలో ప్రతికూల పరిస్థితుల్లో నివసిస్తున్న విశేష ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఉత్కృష్టమైన విద్య నందించుటకు మహారాష్ట్ర ప్రభుత్వం సతారా, ఔరంగాబాద్, నాసిక్, చిఖల్‌దరాలలో విద్యానికేతన్‌లు అను వసతి గృహాలతో కూడిన మాధ్యమిక పాఠశాలలు ఏర్పాటుచేసింది. కొఠారీ కమీషన్ ప్రతిపాదనల మేరకు మహారాష్ట్రలో రాహురీ, అకోలా, పర్భణీ, దాపోలీలలో వ్యవసాయ విశ్వవిద్యాలయాలు ప్రారంభించబడినవి. మహారాష్ట్ర విద్యా రంగంలో చేసిన కార్యక్రమాలను గుర్తించి యునెస్కో 1972లో అక్షరాస్యత వ్యాప్తికి గౌరవపూర్వకమైన అంతర్జాతీయ పారితోషికమును మహారాష్ట్రకు ఇచ్చింది.

ఈ రీతిలో స్వాతంత్ర్యానంతర కాల ప్రారంభంలో ఎదురైన ఆటంకాలను అధిగమించి భారతదేశం అభివృద్ధిని సాధించుటకు పూనుకున్నది. రాబోవు పాఠంలో మనం ఇతర రంగాలలోని ప్రగతిని అధ్యయనం చేయబోతున్నాం.



## అభ్యాసం

1. **ఇచ్చిన పర్యాయాల నుండి సరియైన పర్యాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.**
   (1) డా.ఎన్.గోపీనాథ్ నాయకత్వాన భారతదేశంలో .................. పట్టణంలో మొదటి ఓపెన్ హార్ట్ శస్త్రచికిత్స జయప్రదమైంది.
   (అ) చెన్నై (ఆ) వెల్లూర్
   (ఇ) హైదరాబాద్ (ఈ) ముంబయి
   (2) 'జయపూర్ ఫుట్' జనకుడని ...................... ని పరిగణిస్తారు.
   (అ) డా. ఎన్. గోపీనాథ్ (ఆ) డా. ప్రమోద్ సేఠీ
   (ఇ) డా. మోహన్ రావ్ (ఈ) వీరిలో ఎవరూ కాదు

2. **కింది వాక్యాలలో తప్పు జతను గుర్తించి రాయండి.**
   (1) డా. ఎన్. గోపీనాథ్ - ఓపన్ హార్ట్ శస్త్రక్రియ
   (2) రామ్‌చంద్ర శర్మ - ఉత్తమ శిల్పకారుడు
   (3) డా. సుభాష్ ముఖోపాధ్యాయ్ - టెస్ట్‌ట్యూబ్ బేబి
   (4) డా. మోహన్ రావ్ - పోలియో

3. **కింది భావనలను స్పష్టంగా రాయండి.**
   (1) కుటుంబ వ్యవస్థ (2) జయపూర్ ఫుట్ సాంకేతిక పరిజ్ఞానం
   (3) పట్టణీకరణం (4) మారుతున్న ఆర్థిక జీవనం

4. **కింది వాటిని సరియైన కారణాలతో స్పష్టంగా రాయండి.**
   (1) పల్స్ పోలియో టీకాల ఉద్యమం చేపట్టడం జరిగింది.
   (2) గ్రామీణ నీటి పారుదల ప్రణాళిక ప్రారంభించడమైనది.

5. **కింది ప్రశ్నలకు 25 నుండి 30 పదాలలో జవాబులు రాయండి.**
   (1) సంవిధానం ప్రకారం ఏ కారణాలపై భేదభావం చూపడానికి వీలు లేదు?
   (2) సామాజిక సంక్షేమ కార్యక్రమాల విశిష్టతలు ఏవి?
   (3) గ్రామీణాభివృద్ధి సందర్భంలో ఎలాంటి సవాళ్ళు ఉన్నవి?

6. **సార్వజనిక ఆరోగ్య రంగంలో భారతదేశంలో జరిగిన ప్రసిద్ధ సంఘటనల వివరాలను క్లుప్తంగా సమీక్షించుము.**

**ఉపక్రమం**

మీ పరిసరాలలోని ఒక ప్రసిద్ధ వ్యక్తి గురించి కింది అంశాల ఆధారంగా ముఖాముఖి తీసుకొండి.
- ఇంటి నిర్మాణంలో జరిగిన మార్పులు
- వ్యవసాయానికి సంబంధించిన మార్పులు
- వాహనాల లభ్యత

# 10 మారుతున్న జీవనం : 2వ భాగం

ఈ పాఠంలో మనం భాష, క్రీడలు, నాటకాలు, చలన చిత్రాలు, వార్తా పత్రికలు, దూరదర్శని వంటి రంగాలలో జరిగిన మార్పుల విషయం గురించి నేర్చుకోబోతున్నాం.

**భాష :** భారతదేశంలో హిందీ, అస్సామీ, బెంగాలి, గుజరాతీ, కన్నడ, కాశ్మీరీ, మళయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, సంస్కృతం, తమిళం, తెలుగు, ఉర్దూ, కొంకణీ, మణిపూరీ, నేపాల్, సింధీ లాంటి భాషలు ముఖ్యమైనవి. అవి భారతీయ భాషల యొక్క వ్యావహారిక భాషలు కూడా. వాటి సంఖ్య ప్రస్తుతం తగ్గిపోతున్నది. వెంటనే వాటిని కాపాడాలి. లేకపోయినట్లయితే ఒక మంచి సంపదను కోల్పోవాల్సి వస్తుంది. ఇలా ఉన్నప్పటికి హింది చలన చిత్రాల ద్వారా అంతటా వ్యాపిస్తున్న హిందీ భాష, భాష దృష్ట్యా దేశాన్ని కలిపే పని చేసింది.



**మీకు తెలుసా?**

1961లో నాగాలాండ్ భాషా సంపద వివరణ కింది విధంగా కలదు.

భాషా మరియు జనసంఖ్య వాటి ప్రమాణం

| | |
|---|---|
| అంగామీ - 33766 | సెమా - 47439 |
| లోథా - 26565 | ఒఓ - 55904 |
| రెంగమా - 5786 | చారవేసంగ్ - 339 |
| ఖేజా - 7295 | సంగతమ్ పోచురీ - 2736 |
| సంగతం - 15508 | కొనియాక్ - 46653 |
| చాంగ్ - 11329 | ఫోమ్ - 13385 |
| యూమచుంగ్రే - 10187 | ఖీమనుంగమ్ - 12434 |
| ఝెలియాంగ్ సెమీ - 6472 | లియాంగ్మీ - 2969 |
| కుకీ-చీరు - 1175 | మకవరే - 769 |
| తిఖిర్ - 2468 | |

ఈ వైవిధ్యం పరిణామం కోహిమా ఆకాశవాణి కేంద్రంపై పడింది. ఈ కేంద్రంలో 25 భాషలతో ప్రసారం చేయవలసి వచ్చేది. దీనిలో ఇంగ్లీషు, హిందీ, నాగా వ్యవహారిక భాష మరియు ఇతర 16 నాగా భాషలు ఉన్నాయి.

1990 తర్వాత ప్రారంభమైన ప్రపంచీకరణం ప్రక్రియ వలన భారతదేశంలో 'ఆంగ్ల' భాష యొక్క ప్రాబల్యం పెరుగుతూ పోతోంది. ఆంగ్ల భాష బ్రతుకుదెరువు భాషగా తయారైంది. ఉద్యోగాలకు అనేక అవకాశాలు ఆంగ్ల భాష వలన లభించసాగాయి. ఇంగ్లీషు నేర్చుకొనుటలో భారతీయులు ముందున్నారు. అయినప్పటికి ఈ ప్రక్రియతో ప్రాంతీయ భాషల ఉనికి ప్రమాదంలో పడకూడదనే జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది.

**కనుక్కొందామా.**

మహారాష్ట్రలో వ్యావహారిక భాషల వివరాలు వివిధ సాధనాల ఆధారంతో (కోశ్, గుగుల్, వికీపీడియా, పరిశోధకుల రచనలు) కనుక్కొండి.

**క్రీడలు :** స్వాతంత్ర్యానికి ముందు కాలంలో క్రీడల రంగంలో ముఖ్యమైన ఆటల పేర్లే తీసుకోబడేవి. వీటిలో మార్పును తీసుకొచ్చే పని కొందరు క్రీడాకారులు చేశారు. అందువలన క్రీడలు మరియు క్రీడాకారులు కూడా ప్రసిద్ధిచెందడం జరిగింది. వీటిలో ఒక ఉదాహరణ అనగా గీత్‌సేఠీ. బిలియర్డ్స్ అనే ఆటలోని స్నూకర్ అనేదానిలో సేఠీ ప్రపంచ ఖ్యాతిని పొందాడు. 15 సంవత్సరాల వయస్సులో బిలియర్డ్స్‌లో బాలుర జాతీయ పోటీలలో అతడు గెలుపొందెను. తర్వాత జాతీయ మరియు అంతర్జాతీయ పోటీలలో అతడు అజేయుడుగా నిలిచెను. ప్రపంచ వృత్తి క్రీడల పోటీలలో ఐదుసార్లు, ప్రపంచ ఔత్సాహిక బిలియర్డ్స్ పోటీల్లో మూడుసార్లు అతడు విజేతగా నిలిచాడు. ఈ ఆటలో అతనికి ప్రజాదరణ లభించింది. వార్తా పత్రికల్లో ఈ క్రీడ వార్తలు ముద్రించబడుటకు సేఠీ క్రీడా నైపుణ్యం కారణభూతమైంది. భారతదేశంలో ఉదయిస్తున్న క్రీడాకారులకు అతడు కొత్త రంగాన్ని అందించాడు.

1983లో కపిల్‌దేవ్ నాయకత్వంలో భారతదేశం క్రికెట్ ప్రపంచ కప్ పోటీలో చారిత్రాత్మక విజయం సాధించింది. ఈ ఆటకు దేశమంతా గొప్ప ప్రజాదరణ లభించింది.

ఈ సంవత్సరంలోనే సునీల్ గావస్కర్ వరుస సీరిస్‌లో అత్యధిక సెంచరీల రికార్డ్ సృష్టించాడు. 1985లో భారతదేశం 'బెన్సన్ అండ్ హెజెస్' క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచింది. దీని పరిణామంగా భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో అల్ప-అధిక ప్రమాణంలో క్రికెట్ ఆట ఆడబడుతుంది. దేశీయ క్రీడలు వెనుకబడిపోయి క్రికెట్ ఆట ముందుకు వచ్చింది. క్రికెట్ ఆటను కేంద్రంగా చేసుకొని కొన్ని చలన చిత్రాలు నిర్మించడం జరిగింది. దూరదర్శినిలో పూర్తిగా ఐదు రోజుల ఆటలు, ఒక రోజు ఆటల ప్రసారం ప్రారంభమైంది.


సునీల్ గావస్కర్

ఆసియాడ్ మరియు ఒలింపిక్ పోటీలలో భారతదేశం పాల్గొన్నది. క్రీ.శ. 2000లో ఒలంపిక్‌లో కరణం మల్లేశ్వరి బరువులెత్తడం (వేయిట్ లిఫ్టింగ్)లో పతకం సాధించింది. ఒలింపిక్‌లో పతకం సాధించిన మొదటి భారతీయ మహిళగా ఈమె నిలిచింది. హాకీ, ఈత, విలువిద్య, బరువులు ఎత్తుట, టెన్నిస్, బ్యాట్ మింటన్ అను పోటీలలో భారతదేశ ప్రాతినిధ్యం పెరగసాగింది.


కరణం మల్లేశ్వరి

**నాటకాలు - చలనచిత్రాలు :** నాటకాలు-చలనచిత్రాలు ఇది భారతీయుల జీవనంలో చాలా ముఖ్యమైన భాగాలు. పూర్వం నాటకాలు చాలా సమయం, అప్పుడప్పుడు రాత్రంతా నడిచేవి. నేటి కాలంలో నాటకాల స్వరూపం, సాంకేతికత, సమయం మారిపోయింది. వేర్వేరు రంగాలలోని ప్రజలు నాటకాలలో పాల్గొంటూ వచ్చారు. సంగీత కచేరీల యొక్క ప్రాధాన్యత పూర్వం కంటే తగ్గిపోసాగింది. పౌరాణిక, చారిత్రాత్మక విషయాలకు బదులుగా రాజకీయం, సామాజీకరణం లాంటి విషయాలకు ప్రాధాన్యత లభించుట మొదలైంది.

చలనచిత్ర రంగంలో నలుపు తెలుపు చలనచిత్రాల తర్వాత రంగుల చలనచిత్రాల యుగం వచ్చింది. మనోరంజక రంగంలో హిందీ చలనచిత్రాల స్థానం అద్వితీయమైంది. సమకాలీన పరిస్థితుల యొక్క చిత్రీకరణ చలనచిత్రాలలో స్పష్టమగుట మొదలైంది. చిత్రీకరణ ప్రదేశాల కోసం విదేశాలకు వెళ్ళుట మొదలైంది. దేశ-విదేశాలలో వైవిధ్యభరితమైన ప్రదేశాలు ప్రజలకు కనబడసాగాయి. విదేశీ భాషలలో సినిమాలను అనువదించుట మొదలైంది. ఇంగ్లీషు సినిమాల ప్రదర్శన సమయంలో హింది అనువాదం తెరపై కనబడుట మొదలైంది. హింది చలనచిత్రాలు ప్రపంచ చలనచిత్రాలతో పోటీపడుట మొదలైంది. హింది చలనచిత్రాలు ప్రపంచమంతట వ్యాపించాయి. రాజకీయం, సామాజికం, ఉద్యోగం, సాంకేతిక పరిజ్ఞానం యొక్క ప్రతిబింబాలు సినిమాలలో స్పష్టమగుట మొదలైంది. పూర్వం 3-4 గంటలు నడిచే సినిమాలు ఒకటిన్నర గంటలలో చూపబడుట మొదలైంది. ఒక వెండి తెర, ఒక సినిమాహాల్ ఈ ఆలోచన మారింది. అందువలన ఒక సినిమా 100 వారాలు నడిచే పరిస్థితి అంతమై ఒక సనిమా ఒకే సమయంలో దేశ-విదేశాలలో వేల సినిమా హాళ్ళలో చూపించడం మొదలైంది. దీని వలన సినిమాల ఆర్థిక దృష్టికోణం మారుతూపోయింది. చలనచిత్ర నిర్మాణానికి పరిశ్రమ హోదా లభించింది. ఈ పరిశ్రమ కోట్లాది ప్రజలను కలుపుకొనుట మొదలు పెట్టింది. ప్రాంతీయ భాషలలో చలనచిత్ర పరిశ్రమ వికసించింది.

**వార్తా పత్రికలు :** మారుతున్న జీవనశైలి ప్రభావం వార్తాపత్రికలపై ప్రసారమాధ్యమాలపై పడింది. ఈ మాధ్యమాల ప్రభావం వ్యక్తిగత, సామూహిక జీవనంపై కూడా పడింది. స్వాతంత్ర్యానంతర కాలంలో దైనందిన సంఘటనల తాజా వార్తలు ఇచ్చుట, ప్రకటనలు ఇచ్చి పరిశ్రమలను-వృత్తులను ప్రోత్సహించుట, ప్రజాభిప్రాయను పొందుట, ప్రజాభిప్రాయాన్ని నిర్మాణాత్మక పనుల కొరకు ప్రభావితం చేసి అవసరమైన సమయానికి నాయకత్వం చేయుట, జాగృతి చేయుట, ప్రభుత్వ వ్యవస్థలపై అంకుశం పెట్టుట లాంటి వివిధ ఉద్దేశాలతో పత్రికలు పనిచేస్తుండేవి. ఆ కాలంలో వార్తా పత్రికలు నలుపు-తెలుపు రంగులలో ముద్రించబడుతుండేవి.

తర్వాత కాలం మారింది. వార్తా పత్రికలు రంగుల్లో వచ్చాయి. పూర్వం తాలూకా లేదా జిల్లాల ముఖవాణి అని గుర్తించబడే వార్తాపత్రికలకు చాలా పెద్ద ప్రమాణంలో రాష్ట్ర స్థాయి చైన్ స్వరూపంలో పత్రికలకు పోటీ పడవలసి వస్తుంది. వార్తా పత్రికలు ఇప్పుడు ఎక్కువ క్రియాశీలంగా పనిచేయసాగాయి. కరువు బాధితుల కోసం నిధులను ప్రోగుచేయుట, వరద బాధితులకు నిధులు ప్రోగుచేయుట,

ప్రతిభ ఉండి కూడా ఆర్థిక దృష్ట్యా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్య కొరకు సహాయం చేయుట, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుట, బహుమానాలు ఇప్పించుట లాంటి వివిధ మార్గాలతో వార్తా పత్రికలు మన జీవనంలో విడదీయలేని భాగంగా ఉన్నాయి.

**దూరదర్శిని :** భారతదేశంలో స్వాతంత్ర్యానంతర కాలంలో దూరదర్శిని ప్రవేశించింది. ప్రారంభంలో నలుపు-తెలుపు ఉండే దూరదర్శిని తర్వాత రంగులలో అయ్యింది. ప్రారంభంలో పరిమితంగా కార్యక్రమాలు మరియు నిర్ణయించిన వేళల్లో వినోదం ఇలా దూరదర్శిని యొక్క స్వరూపం ఉండేది. తర్వాత విద్యాపరమైన ఉపక్రమాలు, వర్తమాన పత్రికలు, రాష్ట్రపతి-ప్రధానమంత్రుల యొక్క పర్యటనల విస్తారమైన వివరాలు, వార్తలు ఇలా ఒక్కొక్క ఉపక్రమం పెరుగుతూ పోయింది. రామాయణం మరియు మహాభారతం ధారావాహికల కాలంలో అధిక సంఖ్యలో ప్రజలు దూరదర్శిని ముందు కూర్చుని ఉండేవారు. ఈ మాధ్యమం యొక్క ప్రజాదరణ ఛాయలను ఈ ధారావాహికలు చూపెట్టినాయి. 1991 ఇరాక్ యుద్ధం యొక్క సజీవ దృశ్యాల వార్తలు సి.ఎన్.ఎన్. (చానెల్) వాహిని ప్రపంచమంతా చూపించింది. ఈ దశలో భారతదేశంలోని వార్తా వాహినిల ప్రపంచమే మారిపోయింది. 1998లో స్టార్ (సటెలైట్ టెలివిజన్ ఏషియా రీజన్) అనే ప్రైవేట్ పరిశ్రమల సమూహం భారతదేశానికి వచ్చింది. దానితో భారతదేశంలో ప్రారంభకాలంలో నీరసంగా, ఒకే స్వరంగా, ప్రచార స్వరూపంగా ఉండే వార్తల ప్రపంచమే మారిపోయింది.

భాషా, సమర్పణ యొక్క సాంకేతికత, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్టూడియోలు మరియు ఓబి (అవుట్‌డోర్ బ్రాడ్‌కాస్టింగ్) వ్యానులను ఉపయోగించుట వలన ఈ వాహినిలు వ్యాప్తి నొందడం జరిగింది. అందువల్ల వార్తాప్రసారాలకు స్వేచ్ఛ, వైవిధ్యం వచ్చింది. దేశంలోని నలుమూలలు కలుపబడినవి. దీని ప్రభావం రాజకీయాలపై కూడా పడింది. మొత్తం దేశం మారుతూ వచ్చింది.

ఇప్పటి వరకు మనం ఆధునిక భారతదేశం యొక్క చరిత్రను అధ్యయనం చేసినాం. తర్వాత సంవత్సరంలో 'చరిత్ర' విషయాన్ని వ్యవహారిక ప్రపంచంలో ఎలా ఉపయోగించుకోవాలో మనం నేర్చుకోబోతున్నాం. చరిత్ర అనేది దైనందిన జీవనం యొక్క భాగం ఎలా అవుతుందో మనం చూడబోతున్నాం.



## అభ్యాసం

1. **ఇచ్చిన పర్యాయాల నుండి సరియైన పర్యాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.**

(1) భారతదేశం .................... యొక్క నాయకత్వంలో ప్రపంచ కప్‌ను క్రికెట్ పోటీలో గెలిచింది.
(అ) సునీల్ గావస్కర్ (ఆ) కపిల్‌దేవ్
(ఇ) సయ్యద్ కిర్‌మాణి (ఈ) సందీప్ పాటిల్

(2) ప్రపంచీకరణ ప్రక్రియవల్ల భారతదేశంలో ................ భాష యొక్క ప్రాబల్యం పెరుగుతూ పోయింది.
(అ) పంజాబీ (ఆ) ఫ్రెంచి (ఇ) ఇంగ్లీషు (ఈ) హిందీ

2. **కింది పట్టికలోని వివరాలను పూరించుము.**

| | | |
|---|---|---|
| 1. | భారతదేశంలోని ముఖ్యమైన భాషలు | ........................ ........................ |
| 2. | ఒలింపిక్ పోటీల్లో పతకాలు పొందిన క్రీడాకారులు | ........................ ........................ |
| 3. | మీరు చూసిన బాలల చలనచిత్రాలు | ........................ ........................ |
| ౪. | వివిధ వార్తలను ప్రసారం చేసే వార్తా వాహినిల పేర్లు | ........................ ........................ |

3. **కింది వాక్యాలను సరియైన కారణాలతో స్పష్టంగా రాయండి.**

(1) భారతదేశమంతటా అల్ప-అధిక ప్రమాణంలో క్రికెట్ ఆట ఆడబడుతుంది.

(2) సినిమాల ఆర్థిక దృష్టికోణం మారుతూపోయింది.

4. **కింది ప్రశ్నలకు 25 నుండి 30 పదాలలో జవాబులు రాయండి.**

(1) భారతీయ భాషలలోని వ్యవహారిక భాషలను కాపాడవలసిన ఆవశ్యకత ఏమిటి?

(2) మారుతున్న వార్తాపత్రికల స్వరూపాన్ని స్పష్టంగా రాయండి.

(3) దూరదర్శిని మాధ్యమంలో ఎలాంటి మార్పులు వచ్చాయి?

### ఉపక్రమం

(1) దాదాసాహెబ్ ఫాల్కే గురించిన వివరాలను అంతర్జాల సహాయంతో సేకరించండి. దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారంతో సన్మానించబడిన వ్యక్తుల పట్టికను తయారుచేయండి.

(2) ప్రజాస్వామ్య నాలుగవ స్తంభం 'వార్తా పత్రిక' అనే విషయంపై పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించండి.

# రాజనీతి శాస్త్రం

## భారతదేశం - ప్రపంచం

### విషయ సూచిక


| క్ర. | పాఠముపేరు | పుట సంఖ్య |
|---|---|---|
| 1. | ప్రపంచయుద్ధాల తర్వాత రాజకీయ సంఘటనలు | 57 |
| 2. | భారతదేశ విదేశాంగ విధానం | 65 |
| 3. | భారతదేశ రక్షణ వ్యవస్థ | 72 |
| 4. | ఐక్యరాజ్యసమితి | 77 |
| 5. | భారతదేశం - ఇతరదేశాలు | 84 |
| 6. | అంతర్జాతీయ సమస్యలు | 91 |


8వ తరగతి వరకు పౌరశాస్త్రం అని నేర్చుకొను విషయం తొమ్మిదవ తరగతి నుండి రాజనీతి శాస్త్రం అనే పేరుతో మనం నేర్చుకోబోతున్నాం. పౌరశాస్త్రంలాగానే రాజనీతిశాస్త్రంలో కూడా మనం మన రాజకీయ జీవనాన్ని అధ్యయనం చేయబోతున్నాం. ఈ అధ్యయనం ఇప్పుడు మరింత సవిస్తరంగా, విపులంగా చేయబోతున్నాం. రాజకీయ జీవనంలో ఏ విధంగా స్థానిక పరిపాలన, సంవిధానం, సంవిధానంలోని ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు మొదలగునవి పొందుపరచడమైనదో, అదేవిధంగా దేశ పరిపాలనా వ్యవస్థ, దేశ కార్యకలాపాలు, విధి విధానాలు, ప్రజాస్వామ్యం వివిధ ఉద్యమాలు మొదలగునవి పొందుపరచబడతాయి. ప్రభుత్వ నిర్ణయాలు, ప్రభుత్వ విధానాలు, ప్రభుత్వం నిర్వర్తించు అధికారాలు సామాన్య మానవుల జీవితంపై ప్రభావం చూపుతాయి. రాజనీతిశాస్త్రం ఈ అంశాలన్నింటిని శాస్త్రీయంగా, పరిశీలనాత్మకంగా అధ్యయనం చేస్తుంది. రాజనీతిశాస్త్రం అధ్యయనం నుండి మీకు రాజకీయ సంఘటనలు, రాజకీయ గమనము, ప్రక్రియల గురించి చాలా చక్కగా అవగతమవుతుంది. ఏ రంగాల్లోనైనా పనిచేయుటకు, ప్రావీణ్యం పొందుటకు ఈ అవగాహన లాభదాయకమగును.

# సామర్థ్య విధానాలు

| క్ర.సం. | విభాగం | సామర్థ్యాలు |
|---|---|---|
| 1. | 1945 నుండి ప్రపంచం - ముఖ్య గమనం | ☐ ఆయుధాల పోటీ వలన అంతర్జాతీయ శాంతికి ముప్పు ఏర్పడుననే విషయం తెల్సుకొనుట.<br>☐ ప్రచ్ఛన్న యుద్ధం తర్వాత కాలంలో ప్రపంచ సంఘటనలను విశ్లేషించగలుగుట.<br>☐ ప్రపంచీకరణంకు భారతదేశం ఇచ్చిన ప్రతిక్రియ వివరాలు పొందుట.<br>☐ ప్రపంచీకరణ సందర్భంలో వివిధ దేశాల పరస్పరావలంబనం తెల్సుకొని దానిపై చర్చించుట. |
| 2. | భారతదేశ విదేశాంగ విధానం | ☐ విదేశాంగ విధానం యొక్క అర్థాన్ని చెప్ప గల్గుట.<br>☐ విదేశాంగ విధాన ఉద్దేశాల పట్ల గౌరవాన్ని కల్గియుండుట.<br>☐ స్వతంత్ర భారతదేశ విదేశాంగ విధానాలను వివిధ సంఘటనల సహాయంతో స్పష్టం చేయగలుగుట.<br>☐ భారతదేశం అంతర్జాతీయ శాంతి భద్రతలకు సదా ప్రాధాన్యత నిచ్చుననే అవగాహనను వృద్ధి నొందించుట. |
| 3. | భారత రక్షణ వ్యవస్థ | ☐ భారతదేశంలోని రక్షణ యంత్రాంగ స్వరూపాన్ని అర్థం చేసుకొనుట.<br>☐ సైనిక, ఉపసైనిక దళ కార్యక్రమాల వర్గీకరణ చేయగలుగుట.<br>☐ మానవ రక్షణ అనే భావనను స్పష్టం చేయగలుగుట.<br>☐ అంతర్గత రక్షణ విషయంలో ఉన్నటువంటి సవాళ్ళు తెల్సుకొనుట.<br>☐ ఏదైనా ఒక సవాల్‌ను అధ్యయనం చేసి దాని పరిశోధనా పత్రికను తయారు చేయగలుగుట. |
| 4. | ఐక్యరాజ్యసమితి | ☐ ఐక్యరాజ్యసమితి ఇది ఒక గొప్పనైన అంతర్జాతీయ సంస్థ అని చెప్పగలుగుట.<br>☐ ఐక్యరాజ్యసమితి శాంతిభద్రతలు కాపాడునని విశదపరచుట.<br>☐ అన్ని దేశాలు అభివృద్ధి చెందాలంటే శాంతి అవసరం అనే అవగాహన పెంపొందించుట.<br>☐ ఐక్యరాజ్యసమితి యొక్క భద్రతామండలిలో మార్పు కావాలనే విషయం గురించిన ఆవశ్యకతను స్పష్టం చేయగలుగుట. |
| 5. | భారతదేశం - ఇతర దేశాలు | ☐ భారతదేశ భౌగోళిక స్థానం, దాని భారత అంతర్గత విదేశాంగ విధానంపై జరుగుతున్న పరిణామంను స్పష్టం చేయుట.<br>☐ పొరుగుదేశాలతో స్నేహపూర్వక సంబంధాలు కలిగి ఉండాలి. ఈ భావనను పటిష్టం చేయుట.<br>☐ ప్రాంతీయ సహకారం కోసం ఉన్న సంస్థల విషయంలో ఆసక్తిని కలిగించుట.<br>☐ భారతదేశం - ఇతర దేశాల మధ్య జరుగుతున్న ఆర్థిక, వ్యాపార సంబంధాల మార్పుల గురించి పునరావలోకనం చేయుట. |
| 6. | అంతర్జాతీయ సమస్యలు | ☐ మానవహక్కులు ప్రపంచంలోని ప్రతి మానవునికి లభించుననే భావనను పెంపొందించుట.<br>☐ భారతదేశ సంవిధానం-చట్టాల ద్వారా మానవహక్కుల పరిరక్షణ ఎలా జరుగుతుందో తెల్సుకొనుట.<br>☐ పర్యావరణ కాలుష్యం ఒక ప్రపంచ సమస్య అనే అవగాహన పెంపొందించుట.<br>☐ శరణార్థులు అనగా ఎవరు అనేది స్పష్టపరచుట. |

# 1 ప్రపంచయుద్ధాల తర్వాత రాజకీయ సంఘటనలు

**పదండి కొంచెం పునఃపఠనం చేద్దాం!**

గత తరగతులలో మనం పౌరశాస్త్రంలోని పాఠాలలో స్థానిక స్వపరిపాలన సంస్థలు, భారతదేశ సంవిధానం, మన దేశంలోని పరిపాలనా పద్ధతి లేదా ప్రభుత్వ స్థాపన గురించి అధ్యయనం చేసాం. ఈ తరగతిలో మనం ప్రస్తుతం భారతదేశానికి ప్రపంచంతో ఉన్న సంబంధాన్ని తెల్సుకోబోతున్నాం. భూగోళం యొక్క అధ్యయనం ద్వారా మీకు ప్రపంచ భౌగోళిక నిర్మాణం గురించి అర్థమైయుండవచ్చు. చరిత్ర అధ్యయనం వలన చారిత్రిక కాలంలోని ప్రపంచ సంఘటనలు అర్థమై ఉంటాయి. రాజ నీతిశాస్త్రం అధ్యయనం వలన మనం ఇప్పుడు భారతదేశానికి ప్రపంచంతో ఉన్నటువంటి సంబంధాలను, అతిముఖ్యమైన ప్రాపంచిక సమస్యలను అర్థం చేసుకోబోతున్నాం.

మనమందరం వివిధ కారణాల కొరకు, సౌకర్యాలకొరకు జీవితమును కొనసాగించుటకు సమాజంలోని వ్యక్తులు, సంస్థలు, సంఘాలపై ఆధారపడి ఉంటాం. మన సామాజిక జీవనం పరస్పరావలంబనగా ఉంటుంది. అందులో పరస్పర సహకారం అతిముఖ్యమైనదనునది మనకు తెలిసినదే. ఇది వ్యక్తి మరియు సమాజం కోసం ఎంతో, వివిధ రాష్ట్రాలకు కూడా అంతే. భారతదేశంలాగే ప్రపంచంలో అనేక స్వతంత్ర దేశాలు ఉన్నాయి. అవి నిరంతరంగా కొన్ని ఇచ్చిపుచ్చుకోవడాలు జరుపుతుంటాయి. వ్యవహారాలు చేస్తుంటాయి. ఈ స్వతంత్రదేశాలు పరస్పరం ఒప్పందాలు కూడా చేసుకుంటాయి. ఈ స్వతంత్ర సార్వభౌమదేశాలన్నీ కలిసి ఒక వ్యవస్థగా ఏర్పడతాయి. దీనినే మనం అంతర్జాతీయ వ్యవస్థ అని అంటాం. ఈ అంతర్జాతీయ వ్యవస్థ విశిష్టతలు కొన్ని మనం తెల్సుకుందాం.

**పరస్పరావలంబనం :** ప్రపంచంలోని దేశాలన్నీ ఏదో ఒక కారణంతో పరస్పరం ఆధారపడి ఉంటాయి. దేశం ఎంత పెద్దదైనా, సమృద్ధి కలిగియున్నా, అభివృద్ధి చెందినదైనా కావచ్చు. అది ఎప్పటికీ అన్ని విషయాలలో స్వయం సమృద్ధిని కలిగియుండదు. పెద్దదేశాలు కూడా తమలాంటి ఇతర పెద్ద చిన్న దేశాలపై ఆధారపడవలసి వస్తుంది. అందుకని పరస్పరావలంబనం అనేది అంతర్జాతీయ వ్యవస్థ యొక్క అనగా నేటి ప్రపంచ వ్యవస్థ యొక్క ఒక గొప్పనైన విశిష్టతగా పరిగణించబడుతుంది.

**నాలో తలెత్తిన ప్రశ్నలు...**

* వ్యక్తుల, దేశాల పరస్పరావలంబనంలో ఏయే భేదాలు ఉంటాయి?
* ధనికదేశం, పేదదేశం అని విభజింపబడి ఉంటాయా?
* దేశాలలోని పరిపాలన ఎలా సంవిధానం ఆధారంతో నడుస్తుందో అలాగే ప్రపంచస్థాయిలో ఏదైనా ఒక సంవిధానం ఉంటుందా?
* అంతర్జాతీయ వ్యవస్థలో సర్వోన్నతమైన స్థానం ఎవరికి ఉంటుంది?

**విదేశాంగ విధానం ద్వారా అంతర్జాతీయ సంబంధాలు :** ప్రతి దేశం తమదేశంలోని అంతర్గత వ్యవహారాల కొరకు అదే విధంగా ఇతరదేశాలతో ఎలా వ్యవహరించాలనే విషయంపై నిర్దిష్టమైన విధానాన్ని నిర్ణయించుకుంటుంది. ఇటువంటి విధానంనే 'విదేశాంగ విధానం' అని అంటారు. భారతదేశ విదేశాంగ విధానంను క్షుణ్ణంగా ముందు పాఠములలో అధ్యయనం చేయబోతున్నాం.



**చేసి చూడండి.**

ఒక నెలరోజుల వార్తా పత్రికలు సేకరించి వాటిలోని విదేశ సంబంధిత వార్తలను సేకరించుము. అలాగే కింది అంశాల ఆధారంగా ఆ వార్తలను వర్గీకరించి వాటిని ప్రదర్శించండి.

(అ) విదేశాలలో గొప్ప పదవుల్లో ఉన్న ప్రముఖ వ్యక్తులు మన దేశంను సందర్శించినవారు.

(ఆ) మనదేశం ఇతరదేశాల మధ్య జరిగిన ఒప్పందాలు.

(ఇ) మనదేశంలో ఏర్పాటు చేసిన ఏదేని ఒక అంతర్జాతీయ సమావేశం.

(ఈ) పొరుగుదేశాలకు సంబంధించిన సంఘటనలు.

**నేపథ్యం :** మనం ప్రస్తుతం ఏ ప్రపంచంలోనైతే జీవిస్తున్నామో అవి అనేక సంఘటనలు, పరిణామాల నుండే రూపుదిద్దుకున్నది. అందువలన నేటి మన ప్రపంచం గురించి తెల్సుకొనుటకు మనం కొంచెం చరిత్రలోకి వెళ్ళాల్సి ఉంటుంది. గత శతాబ్దంలో రెండు ప్రపంచయుద్ధాలు జరిగిన విషయం మనకు తెలిసిందే. ఈ రెండు ప్రపంచయుద్ధాలు గత శతాబ్దంలో జరిగిన అతి ముఖ్య సంఘటనలు. వీటివలన ప్రపంచమే మారిపోయింది. ప్రపంచంలో నూతన గమనం, ఆలోచన వచ్చింది. ఈ ప్రపంచయుద్ధాల వలన ఇంకా ఏమేమి జరిగాయో తెలుసుకుందాం.

**మొదటి ప్రపంచయుద్ధం :** 1914 నుండి 1918 ఈ మధ్య కాలంలో మొదటి ప్రపంచయుద్ధం జరిగింది. యూరఫ్ ఖండంలోని ప్రముఖ దేశాలన్ని ఇందులో పాల్గొన్నాయి. మొత్తం ప్రపంచ వ్యవస్థలో లేదా అంతర్జాతీయంగా యూరప్‌కు ఈ కాలంలో చాలా ప్రాముఖ్యత ఉండేది. మొదటి ప్రపంచయుద్ధం వలన అధిక ప్రమాణంలో ప్రాణనష్టం, ఆర్థిక నష్టం జరిగింది. యుద్ధంలో పాల్గొన్న దేశాలు ఆర్థికంగా చాలా దెబ్బతిన్నాయి. యుద్ధంలో పాల్గొనని దేశాలకు కూడా దీని జ్వాలలు తగిలాయి. గెలిచిన, ఓడిపోయిన దేశాల ఆర్థిక వ్యవస్థ చాలా దెబ్బతిన్నది.

**మొదటి ప్రపంచయుద్ధంలో పాల్గొన్న దేశాలు**

| మిత్ర దేశాలు | త్రైపాక్షిక దేశాలు |
|---|---|
| బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, ఇటలీ, అమెరికా | జర్మనీ, ఆస్ట్రియా-హంగరీ, ఆటోమన్ సామ్రాజ్యం, బల్గేరియా |

ఇటువంటి యుద్ధం తిరిగి జరుగకూడదని, దీని కొరకు ఏదైనా నివారణోపాయం చేయాల్సి ఉందని అన్ని దేశాలు ఎదురు చూస్తుండగా దీనిలో నుండి 'నానాజాతిసమితి' అనే అంతర్జాతీయ సంస్థ యొక్క స్థాపన జరిగింది. అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించుటకు చర్చలు, మంతనాలు జరపడానికి ఒక ముఖ్య వేదికగా రూపొందింది. యుద్ధాన్ని ఆపుట అనేది నానాజాతిసమితి యొక్క ముఖ్యబాధ్యతగా భావింపబడినది.

మొదటి ప్రపంచయుద్ధం ముగిసిన తర్వాత యూరఫ్‌లో, యూరఫ్‌కు బయట అనేక ముఖ్యమైన మార్పులు జరిగినవి. ఉదా: యూరప్‌లో పూర్వపు సామ్రాజ్యాలు నశించినవి. వాటి నుండి కొన్ని నూతన దేశాలు ఆవిర్భవించాయి.

యూరప్‌లోని అనేక దేశాలు ఆఫ్రికా, ఆసియా ఖండాలలో వలసలను ఏర్పరచుకున్నాయి. ఈ వలసలలో స్వాతంత్ర్యాల కోసం ఉద్యమాలు మొదలయ్యాయి. యూరప్ దేశాల యొక్క ఆధిపత్యమునకు ఈ ఉద్యమాలు అధిక ప్రమాణములో సవాళ్ళు విసిరాయి.

మొదటి ప్రపంచయుద్ధం తర్వాత శాంతిని స్థాపించుటకు నానాజాతిసమితి ఏర్పాటు జరిగింది. కాని నానాజాతిసమితి యుద్ధమును నివారించుటలో విజయాన్ని పొందలేకపోయింది. జర్మనీ, ఇటలీ, స్పెయిన్ మొదలగు దేశాలలో నియంతృత్వ పాలనలు ఆవిర్భవించాయి. ఈ విధంగా అన్ని పరిణామాల ప్రభావంతో రెండవ ప్రపంచయుద్ధం జరిగింది.



మొదటి ప్రపంచయుద్ధంలో పాల్గొన్న భారతీయ సైనికులు

**ఆలోచించండి మరియు రాయండి.**


జర్మనీలో హిట్లర్ యొక్క నియంతృత్వ పరిపాలన ఉదయించింది. జర్మనీలో ప్రజాస్వామ్య పరంపర బలీయంగా ఉంటే మరి ఏమి జరిగేది? నియంతృత్వ పరిపాలన ఆవిర్భవించకుండా ఉండుటకు మనం ఎలాంటి జాగ్రత్తలను తీసుకోవలెను?

**మీకు ఏమి అనిపిస్తున్నది?**

యుద్ధాన్ని నిరోధించుటకు నానాజాతిసమితి స్థాపన జరిగింది. కాని యుద్ధాన్ని నిరోధించుటలో నానాజాతిసమితి విఫలమయింది. నానాజాతిసమితి యుద్ధాన్ని తప్పించుటకు ఎలాంటి నివారణోపాయాలు చేయవలసి ఉండేది?

**రెండవ ప్రపంచయుద్ధం :** 1939 నుండి 1945 వరకు రెండవ ప్రపంచయుద్ధం జరిగింది. మొదటి ప్రపంచ యుద్ధంకన్నా రెండవ ప్రపంచయుద్ధం ఎక్కువ వినాశకారిగా ఉంది. మొదటి ప్రపంచయుద్ధంతో పోలిస్తే ఇది ఎక్కువ విస్తృతమైనది. అయినప్పటికి ఈ యుద్ధంలో ఎక్కువ వైజ్ఞానిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుట జరిగింది. యుద్ధంలో పాల్గొన్న

# ప్రపంచం - రాజకీయ (ప్రముఖదేశాలు)



దేశాలకు మరొక్కసారి భారీగా ఆర్థిక నష్టం వాటిల్లినది.

> **రాస్తూ ఉండండి...**
>
> 1939 నుండి 1945 మధ్యకాలంలో రెండవ ప్రపంచయుద్ధం జరుగుచుండెను. ఆ సమయంలో భారతదేశంలో ఎలాంటి సంఘటనలు జరిగాయి?
>
> ప్రపంచ యుద్ధం వలన భారతదేశంలో ఎలాంటి పరిణామాలు జరిగాయి?

### రెండవ ప్రపంచయుద్ధంలో పాల్గొనిన దేశాలు

| | |
|---|---|
| మిత్రదేశాలు | బిటన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, భారతదేశం, సోవియట్ యూనియన్, చైనా, అమెరికా |
| అక్షదేశాలు | జర్మనీ, జపాన్, ఇటలీ |

రెండవ ప్రపంచయుద్ధంలో అమెరికా భాగస్వామ్యం ముఖ్యమైనది. అమెరికా అణుబాంబును తయారుచేసింది. యుద్ధం ముగించుట కొరకు జపాన్‌లో హిరోషిమా, నాగాసాకి అను రెండు నగరాలపై వరుసగా 6 ఆగష్టు, 9 ఆగష్టు 1945 రోజున అమెరికా అణుబాంబులు వేసింది. యూరప్‌లో జర్మనీ యొక్క అపజయం, ఆసియాలో జపాన్ యొక్క అపజయం తర్వాత రెండవ ప్రపంచయుద్ధం ముగిసింది. రెండవ ప్రపంచయుద్ధం తర్వాత కాలంలో ప్రపంచస్థాయిలో జరిగిన అనేక సంఘటనలలో ఒక ముఖ్యమైన సంఘటన ప్రచ్ఛన్నయుద్ధ (కోల్డ్‌వార్) ప్రారంభమే. 1945 నుండి 1991 వరకు గల సుదీర్ఘకాలం ప్రచ్ఛన్నయుద్ధంతో వ్యాప్తి చెందింది. ఈ కాలంలో కొన్ని మార్పులను ఇప్పుడు మనం తెల్సుకుందాం.

**ప్రచ్ఛన్నయుద్ధం :** రెండవ ప్రపంచయుద్ధంలో మిత్రులుగా ఉన్న అమెరికా, సోవియట్ యూనియన్ యుద్ధం ముగియగానే పరస్పరం పోటీదారులుగా తయారైనవి. వాటిలో సహకారం అనే స్థానాన్ని పోటీగా తీసుకున్నాయి. ఈ పోటీతో ప్రపంచ రాజకీయాలు 40-45 సంవత్సరాల వరకు కొనసాగినవి. ఈ రెండు దేశాల మధ్య ప్రత్యక్షంగా యుద్ధం జరుగలేదు; కానీ యుద్ధ జ్వాలలు ఎప్పుడు రగులుతాయో అన్నంత తీవ్రత వాటి సంబంధాలలో ఉండేది. ప్రత్యక్ష యుద్ధం జరుగలేదు కానీ యుద్ధంలాగా అతి తీవ్రమైన పరిస్థితులు ఉన్నాయని ప్రచ్ఛన్న (శీతల) యుద్ధం అనే సంకేతం ద్వారా వర్ణించడం జరిగింది.

ఈ కాలంలో అమెరికా మాత్రం అగ్రదేశంగా అప్పటికే ఉంది కానీ సోవియట్ యూనియన్ మాత్రం అణ్వస్త్రాలు తయారుచేసి, సైనికశక్తిని పెంచుతూ అగ్రదేశంగా ఉండాలనే ప్రయత్నాలు చేసింది. అమెరికా, సోవియట్ యూనియన్ ఈ రెండు అగ్రదేశాల మధ్య వివాదాలు, ఆధిపత్యపోటీలు, ఆయుధపోటీ, ఆలోచనా ధోరణిలో భేదాభిప్రాయాలు, పరస్పరం ఎత్తుకు పై ఎత్తులు వేయుట వంటి ప్రవృత్తి ఇలాంటి అంశాల మూలంగా ప్రచ్ఛన్నయుద్ధం ప్రారంభమైంది.

### ప్రచ్ఛన్నయుద్ధ పరిణామాలు

- **సైనిక సంస్థల ఏర్పాటు :** ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో రెండు అగ్రరాజ్యాలు సైనిక సంస్థలను ఏర్పాటు చేశాయి. అందులో కలిసిపోయిన దేశాల రక్షణ బాధ్యతలను ఆయా అగ్రదేశాలు తీసుకున్నాయి. నాటో (NATO : North Atlantic Treaty Organization) అనేది అమెరికా ఆధీనంలో గల ఒక సైనిక సంస్థ కాగా 'వార్సా ఒప్పందం' అనేది సోవియట్ యూనియన్ ఆధీనంలో గల వేరొక సైనిక సంస్థ.

> **మీకు ఏమనిపిస్తుంది?**
>
> * సాంకేతిక పరిజ్ఞానంలోని ప్రగతి, అంతర్జాతీయ శాంతికి మధ్య ఏదైనా సంబంధం ఉందా?
> * మానవుల సంక్షేమం కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు?

- **ప్రపంచంలో ద్విపాక్షికీకరణ :** ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో అనేక దేశాలు రెండు అగ్రరాజ్యాల కూటములలో చేరుట జరిగింది. ఈ విధంగా దేశాలు రెండు కూటములుగా విభజించబడడాన్ని 'ద్విపాక్షికీకరణ' అని అంటారు. దీనితో ప్రచ్ఛన్నయుద్ధం జోరు పెరిగింది. ఉద్రిక్తత వ్యాప్తిచెందింది.

> **ఇది చేసి చూడండి.**
>
> క్యూబా సంఘర్షణ (1962) ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో జరిగిన అత్యంత ముఖ్యమైన సంఘటన. ఈ సంఘటనకు సంబంధించిన అధిక వివరాలను సేకరించండి.



**మీకు తెలుసా?**

1917లో రష్యాలో సామ్యవాద విప్లవం జరిగింది. దీని నుండి సోవియట్ యూనియన్ ఆవిర్భవించింది. అతి తక్కువ కాలంలో సోవియట్ యూనియన్ అంతర్జాతీయ రాజకీయాలలో అగ్రదేశంగా రూపొందింది. అయితే అమెరికా, సోవియట్ యూనియన్‌ల మధ్య ఆధిపత్య విభేదాలు వచ్చాయి. ఉదా:

- అమెరికా పెట్టుబడిదారి విధానాన్ని అనుసరించే ప్రజాస్వామ్య దేశంగా ఉండెను. అయితే సోవియట్ యూనియన్ సామ్యవాద విధానాన్ని అనుసరించే నియంతృత్వ దేశంగా ఉండెను. ఈ రెండు అగ్రదేశాలు ప్రపంచంలో తమ ఆధిపత్యాలను పెంపొందించుకొనుటకు ప్రయత్నించాయి. అమెరికా పెట్టుబడిదారి విధానాన్ని వ్యాప్తి చేయాలనుకుంది. అలాగే సోవియట్ యూనియన్ సామ్యవాదాన్ని వ్యాప్తి చేయాలనుకుంది.
- తమ ఆధిక్యతను పెంచుకొనుటకు రెండు అగ్రదేశాలు చిన్నదేశాలను తమతమ కూటములలో చేర్చుకొనుటకు ప్రయత్నాలు మొదలు పెట్టాయి. ఫలితంగా యూరప్ యొక్క ఆలోచనా ప్రాతిపదికన విభజన జరిగింది. పశ్చిమ యూరప్‌తోపాటు అక్కడి దేశాలు అమెరికా కూటమిలో చేరాయి. అయితే తూర్పు యూరప్ దేశాలు సోవియట్ యూనియన్ కూటమిలో చేరాయి. తమతమ కూటములలో చేరిన ఆయా దేశాలకు సైనిక, ఆర్థిక సహాయంచేసే విధానమును ఈ అగ్రదేశాలు పాటించాయి.

- **ఆయుధాల పోటీ :** అగ్రదేశాలు ఒకరిపై ఒకరు ఎత్తుకు పైఎత్తు వేస్తూ అధిక ప్రమాణంలో ఆయుధాలను తయారుచేయుట మొదలుపెట్టాయి. అత్యధిక వినాశకర ఆయుధాలను తయారుచేయు సందర్భంలో మరియు అందుకు వాడే సాంకేతిక పరిజ్ఞానం అవగతం చేసికొనుటకు పోటీ మొదలైనది. అయితే ఆయుధాల పోటీ వలన ప్రపంచశాంతికి ముప్పు వాటిల్లునని తెల్సుకొని రెండు అగ్రదేశాలు ఆయుధాలపై నియంత్రణ, నిరాయుధీకరణకు ప్రయత్నాలు కూడా ఈ కాలంలోనే చేయడమైనది.
- **ప్రాంతీయ సంస్థల నిర్మాణము :** అగ్రరాజ్యాల పోటీలలో అభివృద్ధి చెందుతున్న దేశాలు పరస్పరం సహకారం చేసికొనుటకు తమతమ ప్రాంతీయ స్థాయిల్లో సంస్థలను ఏర్పాటు చేసుకొన్నాయి. అవి ఆర్థికాభివృద్ధికే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చాయి. యూరప్‌లోని దేశాలు యూరప్ ఆర్థిక సంఘంను ఏర్పాటు చేస్తే, ఆగ్నేయ ఆసియాదేశాలు (సింగపూర్, థాయిలాండ్, మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పిన్స్ మొదలైనవి) ఆసియన్ (ASEAN) సంస్థను ఏర్పాటు చేశాయి.
- **అలీన విధానము :** ప్రచ్ఛన్నయుద్ధం మొదలైన తర్వాత కాలంలో ఒక్కటిగా ఉన్న ప్రపంచం రెండు అగ్రరాజ్య కూటములుగా విడిపోయింది. కొన్ని దేశాలు ఈ అగ్రదేశాల కూటములలో చేరకుండా ఉండినవి. ఇలా అగ్రదేశాల కూటముల పోటీ నుండి తటస్థంగా ఉండుటకు ఏ విధానాన్నైతే అనుసరించాయో ఆ విధానాన్ని 'అలీన విధానం' అని అంటారు. అలీన విధానమే ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో ఒక ముఖ్యమైన ఉద్యమంగా ఉండెను.

**అలీన విధానోద్యమము :** రెండవ ప్రపంచయుద్ధం తరువాత ఆసియా, ఆఫ్రికా ఖండాలలో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు అలీన విధానం యొక్క భావనకు మద్దతునిచ్చాయి. ఇలా ఇది ఒక ముఖ్యమైన ఉద్యమంగా తయారైంది. భారతదేశ ప్రధానమంత్రి పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ, యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో, ఈజిప్టు అధ్యక్షుడు గమాల్ అబ్దుల్ నాజర్, ఇండోనేషియా అధ్యక్షుడు డా॥ అహ్మద్ సుకార్నో, ఘానా దేశం ప్రధానమంత్రి క్వామే నక్రుమా వీరి నాయకత్వంలో ఈ ఉద్యమం 1961 నుండి ప్రారంభించబడింది.

**అలీన విధానోద్యమ ఫలితాలు :** అలీన విధానోద్యమం వలసవాదం, సామ్రాజ్యవాదం, జాతివాదాలను వ్యతిరేకించింది. అంతర్జాతీయ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుటను ఈ ఉద్యమమే ప్రోత్సహించింది. పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ యొక్క మార్గదర్శకత్వంలో భారతదేశం ఈ ఉద్యమానికి నాయకత్వం వహించింది. తర్వాత కాలంలో ఈ ఉద్యమమానికి భారతదేశం

క్రియాశీల మద్దతును ఇచ్చింది. ప్రచ్ఛన్నయుద్ధం సమాప్తం అయినప్పటికి ఈ ఉద్యమం యొక్క ప్రాముఖ్యత తగ్గలేదు.

మానవతావాదం, ప్రపంచశాంతి, సమానత్వం అనే శాశ్వత విలువలపై అలీన విధానోద్యమం ఆధారపడి ఉన్నది. ఈ ఉద్యమం అభివృద్ధి చెందని దేశాలను ఐక్యం చేయుటకు ప్రేరేపించింది.

అంతర్జాతీయ సమస్యలను శాంతియుత మార్గంలో పరిష్కరించుటకు ఈ ఉద్యమం ప్రోత్సహించింది. నిరాయుధీకరణ, మానవ హక్కుల పరిరక్షణ విషయాలలో ఖచ్చితమైన పాత్ర పోషించిన అలీన విధానోద్యమం పేద, అభివృద్ధి చెందని దేశాల సమస్యలను నొక్కి వక్కాణించింది. ఒక నూతన అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థను (NIEO) ఈ ఉద్యమమే ఆశించింది.

సంక్షిప్తంగా చెప్పాలంటే ప్రచ్ఛన్నయుద్ధం ముగిసినప్పటికి అలీన విధానోద్యమ ప్రాముఖ్యత తగ్గిపోలేదు. ఈ ఉద్యమం అభివృద్ధి చెందని దేశాలను ఐక్యపరచుటకు ప్రేరేపించింది. ఈ ఉద్యమం ఆర్థిక, సామాజిక మార్పులను అంతర్జాతీయ రాజకీయాలలో అనేకంగా తీసుకొచ్చింది. ఈ దేశాలు అంతర్జాతీయ రాజకీయాలలో సగౌరవంగా నిలబడుటకు ఒక కొత్త విశ్వాసాన్ని కల్పించింది.

**ప్రచ్ఛన్నయుద్ధం అంతం :** 1945 నుండి ప్రపంచ రాజకీయాలలో ప్రభావవంతంగా ఉన్న ప్రచ్ఛన్నయుద్ధం ఆ తర్వాత అంతరించింది. ప్రచ్ఛన్నయుద్ధ సమాప్తి అనేది గత శతాబ్దంలో జరిగిన అతి ముఖ్యమైన చివరి సంఘటన. ప్రచ్ఛన్నయుద్ధం అంతరించడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఉదా :

(1) సోవియట్ యూనియన్ ఆంక్షలు లేని స్వేచ్ఛాయుత ఆర్థిక విధానాలను స్వీకరించింది. దేశ ఆర్థిక వ్యవస్థపై నియంత్రణను సడలించింది.

(2) సోవియట్ యూనియన్ అప్పటి అధ్యక్షుడు మిఖైల్ గోర్బచేవ్ 'పెరిస్త్రోఈకా' (పునఃరచన) 'గ్లాసునోస్తు' (స్వేచ్ఛాయుత) ఈ విధానాలను అమలులోకి తెచ్చిరి. ఈవిధానాల వలన మాధ్యమాలపై నియంత్రణ తగ్గిపోయింది. రాజకీయ, ఆర్థిక రంగాలలో ముఖ్యమైన మార్పులు జరిగాయి. అనగా ఈ రంగాలలో పునఃనిర్మాణం చేయుట జరిగింది. దీనితో ప్రజాస్వామ్యం కొనసాగుటకు ప్రోత్సాహం లభించింది.

(3) తూర్పు యూరప్‌లోని సోవియట్ యూనియన్ ఆధీనంకింద ఉన్న దేశాలు పెట్టుబడిదారి, ప్రజాస్వామ్య మార్గాలను స్వీకరించుట వలన అక్కడి పరిపాలనలు మారాయి.

(4) సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైంది. దాని నుండి అనేక కొత్త స్వతంత్ర దేశాలు ఏర్పడ్డాయి. రష్యా సోవియట్ యూనియన్‌లో అన్నిటికంటే పెద్దదేశం.



**అలా ఎందుకు?**

- నాటో అనే సంస్థ ఈనాటికి అస్తిత్వంలో ఉంది. కానీ ఇప్పుడు దీని స్వరూపం సైన్యం కాదు. ఈ సంస్థలో ఎన్ని దేశాలున్నాయో కనుక్కోండి.

**పదాలు సూచించండి.**

ఒకే అగ్రరాజ్యం ఉండి దానిపై ఎప్పుడైతే అనేక దేశాలు ఆధారపడి ఉంటాయో అప్పుడు అంతర్జాతీయ వ్యవస్థను మనం 'ఏకపక్షీయ వ్యవస్థ' అంటాం. రెండు అగ్రరాజ్యాల మధ్య జరిగిన దేశాల విభజనను 'ద్వైపాక్షికీకరణ' అంటారు.

ఎప్పుడైతే అనేక దేశాలు అగ్రదేశాలుగా అంతర్జాతీయ వ్యవస్థలో రూపొందుతాయో అప్పుడు ఆ వ్యవస్థను ఏమని అంటారు?

'యుద్ధం నిష్ప్రయోజనం' ఈ విషయంపై వ్యాసం రాయండి. దీనికోసం కొన్ని అంశాలు ఈ కింది విధంగా ఉన్నాయి. వీటిపై చర్చలు జరుపుము.

* ఏదైనా సమస్యను చర్చలు మరియు మంతనాలతో పరిష్కరించవచ్చు.
* యుద్ధం వలన సమస్యలు తొలగిపోవు.
* యుద్ధం వలన అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడతాయి.

## ప్రచ్ఛన్నయుద్ధం తర్వాత ప్రపంచం

సోవియట్ యూనియన్ విభజన తర్వాత ప్రచ్ఛన్నయుద్ధం ముగిసింది. ఒకే కాలంలో ఈ అగ్రదేశం యొక్క విభజన జరిగడంతో ప్రపంచ రాజకీయాలలో ముఖ్యమైన మార్పులు వచ్చాయి. ఉదా :

- ప్రపంచ రాజకీయాలలో అమెరికాయే అగ్రదేశంగా మిగిలిపోయింది.
- దేశాల మధ్య వ్యాపార, ఆర్థిక సంబంధాలు మెరుగుపడుటకు అనుకూల వాతావరణం నెలకొంది. పెట్టుబడి, శ్రమ, మార్కెట్లు, సమాచారాలు లాంటివి ప్రపంచమంతా వ్యాపించాయి. ప్రజలలోని ఆలోచనా-భావనలలో కూడా స్వేచ్ఛా ధోరణి మొదలైంది.
- అన్ని దేశాలు వ్యాపార సంబంధాలకు ప్రాధాన్యం ఇచ్చుట మొదలుపెట్టుట వలన ఇతర దేశాలకు 'సహాయం' చేసే భావన వెనుకబడిపోయింది. దానికి బదులు ఆర్థిక సంబంధాలను ఏర్పాటు చేసుకునే ప్రయత్నాలు మొదలయ్యాయి. అనగా గతంలో ఏదేని తమ వ్యతిరేక దేశాన్ని 'శత్రుదేశం' అని సంబోధించుటకు బదులుగా 'పోటీదేశం' అను భావన ముందుకు వచ్చింది.
- ఐక్యరాజ్యసమితి యొక్క బాధ్యతలు పెరిగాయి. ప్రపంచ శాంతి భద్రతలు నెలకొల్పుటకు ఐక్యరాజ్యసమితికి అత్యధిక ప్రయత్నం చేయవలసి వస్తున్నది.
- పర్యావరణ పరిరక్షణ, మానవ హక్కుల పరిరక్షణ, స్త్రీ-పురుష సమానత్వం, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనుట వంటి అంశాలకు ప్రపంచ స్వరూపం లభించింది.

**ప్రపంచీకరణం అనగానేమి? :** ప్రచ్ఛన్నయుద్ధం తర్వాత వ్యాపార-ఆర్థిక సంబంధాల మధ్య స్వేచ్ఛ లభించింది. ఇంతకు ముందు చెప్పిన విధంగా పెట్టుబడి, శ్రమ, మార్కెట్లు, సమాచారాలు ప్రపంచమంతా వ్యాప్తి చెందుతున్నాయి. మొత్తం ప్రపంచ ప్రజల ఆలోచనలు, భావనలు, ఇచ్చిపుచ్చుకోవటాలు పెరిగాయి. సమాచార, సాంకేతిక పరిజ్ఞానంలోని విప్లవంతో ప్రపంచంలోని సంఘటనలు, పరిణామాలు అందరికి తెలుస్తూవచ్చాయి. దేశాల సరిహద్దురేఖలకు పూర్వం లాగా ప్రాముఖ్యత ఉండటం లేదు. ఇలాంటి అన్ని ప్రక్రియలను 'ప్రపంచీకరణం' అని అంటారు. ప్రపంచీకరణ మూలంగా ఎలాంటి లాభాలు కలిగాయో అలాగే నష్టాలు కూడా కలిగాయి. ఉదా: వివిధ దేశాల ఆర్థిక వ్యవస్థలు పరస్పరం సమన్వయ పరచటంతో వ్యాపారం పెరిగింది, ఆర్థిక సంయోగం పెరిగింది, మార్కెట్లు విస్తరించినవి. కాని దీనితో పాటు పేద, ధనిక దేశాల మధ్య అంతరం తగ్గలేదు.

ఈ పాఠంలో మనం 1945 నుండి ప్రాపంచిక సంఘటనలు అధ్యయనం చేశాం. ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో ప్రపంచం, దానిలోని ఆయుధాల పోటీ, నిరాయుధీకరణ ప్రయత్నాన్ని అర్థం చేసుకున్నాం. ప్రపంచీకరణ అర్థాన్ని కూడా అధ్యయనం చేశాం. రాబోవు పాఠంలో మనం భారతదేశ విదేశాంగ విధానం గురించి అధ్యయనం చేయబోతున్నాం.

> **కనుగొనండి, పాల్గొనండి!**
>
> పర్యావరణ పరిరక్షణకు ఏవేని రెండు ప్రపంచ సంస్థలకు సంబంధించిన వివరాలు సేకరించండి. వాటి యొక్క ఉద్దేశాలు మీకు ఆమోదయోగ్యమైనట్లైతే వాటిలో పాల్గొనే అవకాశాలు ఏమి ఉన్నాయో కనుక్కోండి.



## అభ్యాసం

**1. ఇచ్చిన పర్యాయాల నుండి సరియైన పర్యాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.**

(1) స్వతంత్ర, సార్వభౌమత్వదేశాలు కలిస్తే ఏర్పడు వ్యవస్థ ..........................

(అ) రాజకీయ వ్యవస్థ

(ఆ) అంతర్జాతీయ వ్యవస్థ

(ఇ) సామాజిక వ్యవస్థ

(ఈ) వీటిలో ఏదీకాదు

(2) నానాజాతిసమితి యొక్క ముఖ్య బాధ్యత ...............

(అ) యుద్ధమును నివారించుట

(ఆ) వలసలకు స్వాతంత్ర్యం

(ఇ) దేశాల ఆర్థిక వ్యవస్థను సంస్కరించుట

(ఈ) నిరాయుధీకరణ చేయుట

(3) ప్రచ్ఛన్నయుద్ధం .................. సంఘటనతో ముగిసింది.

(అ) ఐక్యరాజ్యసమితి స్థాపన

(ఆ) సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం

(ఇ) సైనిక సంస్థల స్థాపన

(ఈ) క్యూబా సంఘర్షణ

**2. కింది ఉల్లేఖనాల తప్పొప్పులను గుర్తించి సరియైన కారణాలను స్పష్టంగా రాయండి.**

(1) మొదటి ప్రపంచయుద్ధం తర్వాత నానాజాతిసమితి స్థాపన జరిగింది.

(2) ప్రచ్ఛన్నయుద్ధం వలన ప్రపంచ ఏకపక్షీకరణ జరిగింది.

(3) మిఖైల్ గోర్బచేవ్ విధానం వల్ల ప్రజాస్వామ్యంను కొనసాగించుటకు ప్రోత్సాహం లభించింది.

**3. కింది భావనలను స్పష్టంగా రాయండి.**

(1) ప్రచ్ఛన్నయుద్ధం (2) అలీన విధానం

(3) పరస్పరావలంబనం (4) ద్వైపాక్షికీకరణ

(5) ప్రపంచీకరణం

**4. కింది అంశాలపై మీ అభిప్రాయాలను వ్యక్తపరచుము.**

(1) నానాజాతిసమితి రెండవ ప్రపంచయుద్ధాన్ని ఆపుటకు ఏయే నివారణోపాయాలను అవలంబించ వలసి ఉండెను?

(2) ప్రచ్ఛన్నయుద్ధకాలంలో అలీన విధానం యొక్క ఆవశ్యకత ఉండెను.

(3) ప్రచ్ఛన్నయుద్ధం వలన మానవ సంక్షేమంపట్ల నిర్లక్ష్యం జరిగింది.

(4) నేటి కాలంలో అమెరికాకు పోటీగా ఏయే దేశాలు అగ్రదేశాలుగా రూపొందగల్గుతాయి?

**5. కింది ప్రశ్నలకు క్లుప్తంగా జవాబులు రాయండి.**

(1) మొదటి ప్రపంచయుద్ధం, రెండవ ప్రపంచయుద్ధం వీటిపై కింది అంశాల ఆధారంగా పోల్చి రాయండి.

| అంశాలు | మొదటి ప్రపంచ యుద్ధం | రెండవ ప్రపంచ యుద్ధం |
|---|---|---|
| 1. కాలవ్యవధి | | |
| 2. పాల్గొన్న దేశాలు | | |
| 3. పరిణామాలు (రాజకీయ, ఆర్థిక) | | |
| 4. యుద్ధం తర్వాత స్థాపించిన అంతర్జాతీయ సంస్థలు | | |

(2) ప్రచ్ఛన్నయుద్ధం అంతరించడానికి ఏయే విషయాలు కారణభూతమైనవి?

(3) ప్రచ్ఛన్నయుద్ధం ముగిసిన తర్వాత ప్రపంచ రాజకీయాలలో ఏయే ముఖ్యమైన మార్పులు జరిగినవి?

**ఉపక్రమం**

1. ప్రపంచంలో వివిధ దేశాలు పరస్పరావలంబన కలిగి ఉంటాయి. దీనిని ఉదాహరణలతో స్పష్టం చేయండి.

2. ''వసుదైవ కుటుంబం'' ఈ విలువ యొక్క బీజాలు సమాజంలో నాటుటకు మీరు ఏమి చేయగలరు? దీనిపై తరగతిలో చర్చించుము.

# 2 భారతదేశ విదేశాంగ విధానం

ఈ పాఠంలో మనం కొత్తగా ఏం నేర్చుకోబోతున్నాం?

అంతర్జాతీయ వ్యవస్థ, దాని స్వరూపం గత శతాబ్దంలోని ప్రచ్ఛన్న యుద్ధం, దాని పరిణామం మొదలగునవి తెల్సుకున్న తర్వాత ఇప్పుడు మనం వాటికి సంబంధించిన ఇతర విషయాల గురించి పరిచయం చేసుకోబోతున్నాం. దీని అనుసారంగా విదేశీ విధానం యొక్క అర్థం, దానిపై పరిణామం చూపే అంశాలు అలాగే భారతదేశ విదేశాంగ విధానం యొక్క స్వరూపం మనం తెల్సుకోబోతున్నాం.

## విదేశాంగ విధానం

**అర్థం - ప్రాముఖ్యత :** అన్ని దేశాలు అంతర్జాతీయ వ్యవస్థలోని భాగాలుగా ఉంటాయి. వాటిలో ఏ ఒక్క దేశం అన్ని విషయాలలో స్వయం సమృద్ధిగా ఉండదు. అందువల్లనే అంతర్జాతీయ వ్యవస్థలో పరస్పరం ఆధారపడి ఉంటాయనేది మనకు అర్థమయింది. ఈ పరస్పరావలంబనం మాత్రం కొన్ని ముఖ్యమైన దేశాల లాభాల కోసమో లేదా సంక్షేమం కోసమో కాదు. అవి ప్రతీ దేశం సంక్షేమంగా ఉండాలనే ప్రయత్నం చేయవలసి ఉంటుంది. ఏ దేశంతో స్నేహం చేయాలి, ఏ కూటమిలో చేరాలి అనేది లేదా అంతర్జాతీయ రాజకీయాలలో ఎలాంటి పాత్ర పోషించాలి మొదలగు అంశాలపై ప్రతి దేశం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అలాంటి నిర్ణయాలు తీసుకొనేటప్పుడు అవి ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ ఆలోచనా రూపమునే విదేశాంగ విధానము అని అంటారు. ప్రతి స్వతంత్ర, సార్వభౌమ దేశం తమ విదేశాంగ విధానాన్ని నిర్ణయించుకుంటుంది. అందుకని దేశాల మధ్య పరస్పర సంబంధాలను అధ్యయనం చేసే అంతర్జాతీయ రాజకీయాలలో విదేశాంగ విధానానికి చాలా ప్రాముఖ్యత ఉంటుంది.



**మీకు తెలుసా?**

మనకు ఎప్పుడైనా ఏదేని దేశం గురించి అధ్యయనం చేయాల్సి ఉంటే ఆ దేశం యొక్క సంవిధానం (రాజ్యాంగం), విదేశాంగ విధానాన్ని అర్థం చేసికొనుట అవసరం.

**జాతీయ సంక్షేమం :** విదేశాంగ విధానం అనగానేమి అనేది మనం కొద్దిగా అర్థం చేసుకున్నాం. జాతీయసంక్షేమం, విదేశాంగ విధానం ఇవి చాలా దగ్గర సంబంధం కలిగినవి. జాతీయ సంక్షేమం యొక్క సంరక్షణ విదేశాంగ విధానం ద్వారా చేయబడుతుంది. అందుకని విదేశాంగ విధానం యొక్క విస్తృత అధ్యయనం చేసే ముందు మనకు జాతీయ సంక్షేమం యొక్క అర్థాన్ని దాని ప్రాముఖ్యతను తెల్సుకోవాల్సి ఉంది.

జాతీయ సంక్షేమం అనగా మన దేశ స్వాతంత్ర్యం, సార్వభౌమత్వాలను సురక్షితంగా ఉంచుటకు చేయవలసిన నివారణోపాయాలు. తమ ఆర్థికాభివృద్ధిని సాధించుటకు, తమ సామర్థ్యాన్ని పెంచుకొనుటకు చేయు ప్రయత్నం కూడా జాతీయ సంక్షేమంలోనిదే. తమ దేశ ప్రయోజనాలకు, ఏవి ఉచితమైనవి అనే ఆలోచన చేసి ఎప్పుడైతే నిర్ణయం తీసుకొంటామో అప్పుడు దానిని మనం జాతీయ సంక్షేమ సంరక్షణ అని అంటాం. ఈ భావనతో ఏదేని దేశం యొక్క జాతీయ సంక్షేమంలో కింది అంశాలు ఉంటాయి.

- తమ దేశ స్వాతంత్ర్యం, సార్వభౌమత్వం, ఐక్యతకు రక్షణ కల్పించుట అనగా సంరక్షణ. ఇది అత్యున్నత జాతీయ సంక్షేమంగా ఉండును.
- ఆర్థికాభివృద్ధి ఒక ముఖ్య జాతీయ సంక్షేమం. ఆర్థికపరంగా వెనుకబడి ఉన్న దేశాలకు తమ స్వాతంత్ర్యాన్ని కాపాడుకొనుట కఠినమవుతుంది. అందుకని రక్షణతో పాటు ఆర్థికాభివృద్ధి అనే జాతీయ సంక్షేమాన్ని ముఖ్యమైనదిగా గుర్తించడమైంది.

**జాతీయ సంక్షేమం - విదేశాంగ విధానం:** రక్షణ, ఆర్థికాభివృద్ధి అను జాతీయ సంక్షేమాల వృద్ధి జరుగుననే దృష్టితో విదేశాంగ విధానాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. అందువలననే జాతీయ సంక్షేమాలను ఉద్దేశ్యాలుగా భావింపబడితే విదేశాంగ విధానం వీటిని సాధించుటకు సాధనం అవుతుంది. పరిస్థితులు మరియు కాలానుగుణంగా దేశాల ఉద్దేశాలలో మార్పులు జరుగుతుంటాయి. దానికనుగుణంగా జాతీయ సంక్షేమాల మధ్య మార్పులు జరుగుతాయి. ఈ మార్పులు

విదేశాంగ విధానంలో ప్రతిబింబిస్తాయి. అందుకని విదేశాంగ విధానం ధారగా సాగుతుంది.

**చర్చించుదాం పద**

పరిస్థితులు మరియు కాలానుసారంగా విదేశాంగ విధానంలో మార్పు జరుగుతున్నప్పటికి కొన్ని దేశాల విదేశాంగ విధానం కొన్ని శాశ్వత విలువలపై ఆధారపడి ఉంటుంది. ఉదా: భారతదేశ విదేశాంగ విధానం అంతర్జాతీయ శాంతి, మానవ హక్కులు, భద్రత లాంటి విలువలపై ఆధారపడి ఉంది. వీటిని సాధించుట కొరకు విదేశాంగ విధానంలో ఎలాంటి చట్టాలు చేయాల్సి ఉంటుందని మీకనిపిస్తుంది?

**విదేశాంగ విధానాన్ని నిర్ణయించే అంశాలు :** అంతర్జాతీయ వ్యవస్థలో ఏయే దేశాలు ఏరకమైన సంబంధాలు పెట్టుకోవాలి అనేది విదేశాంగ విధానంపై ఆధారపడి నిర్ణయింపబడుతుంది. అయినా విదేశాంగ విధానాన్ని నిర్ణయించేటప్పుడు దానిపై అనేక అంశాల ప్రభావం పడుతుంది.

**1. దేశ భౌగోళికస్థానం :** మీరు భూగోళం (గ్లోబు) చూసి ఉండొచ్చు లేదా ప్రపంచ రాజకీయ పటాన్ని చూసి ఉండొచ్చు. దానిలో ఏదైనా దేశం యొక్క భౌగోళికస్థానం మీకు కనిపిస్తుంది. కొన్ని దేశాలు ఇతర దేశాల నుండి చాలా దూరంలో ఉంటే, మరి కొన్ని దేశాలకు ఇరువైపులా అనేక పొరుగు దేశాలు ఉంటాయి. కొన్ని దేశాలకు గొప్ప సముద్ర తీరం లభ్యమైతే, కొన్ని దేశాలలో సమృద్ధిగా ఖనిజసంపద ఉంది. క్లుప్తంగా దేశాల ఆకారం, జనాభా, నేల నిర్మాణం, దేశానికి లభించిన సముద్ర తీరాలు, సహజవనరులు లభించుట లాంటి అన్ని అంశాలు విదేశాంగ విధానంను నిర్ణయించేటప్పుడు పరిగణనలోకి తీసుకోబడతాయి.

**2. రాజకీయ వ్యవస్థ :** ప్రజాస్వామ్య స్వరూప రాజకీయ వ్యవస్థలోని పార్లమెంట్‌లో విదేశాంగ విధానం యొక్క నిర్మాణానికి ముఖ్యమైన స్థానం ఉంటుంది. కారణం విదేశాంగ విధాన సంబంధిత విషయాలపై పార్లమెంట్‌లో చర్చలు జరుగును, ప్రతిపక్షాలు ప్రశ్నలు అడిగి విదేశాంగ విధానంపై నియంత్రణ చేయుటకు చూస్తాయి.

సమాఖ్య వ్యవస్థ ఉన్నటువంటి దేశాలు విదేశాంగ విధానంను తయారుచేస్తున్నప్పుడు రాష్ట్రాల గురించి కూడా ఆలోచించవలసి వస్తుంది. ఎందుకనగా పొరుగు దేశాల సంఘటనల ప్రభావం మన రాష్ట్రాలపై పడుతుంది. ఉదా: శ్రీలంకలోని సంఘటనల ప్రభావం తమిళనాడుపై, బంగ్లాదేశ్‌లోని సంఘటనల ప్రభావం పశ్చిమ బెంగాల్‌పై, ఈశాన్య రాష్ట్రాలపై పడుతుంది.



**అలా ఎందుకు చేయాల్సి ఉంటుంది?**

మనదేశంలో శాంతి స్థిరత్వాలకు ఎంత ప్రాముఖ్యత ఉండునో, పొరుగు దేశాలలో కూడా అంతే ప్రాముఖ్యత ఉంటుంది. అందుకని పొరుగు దేశాలలో ప్రజాస్వామ్యం ఏర్పాటు కావాలని భారతదేశం ప్రయత్నం చేయుట జరుగుతుంది.

**3. ఆర్థిక వ్యవస్థ :** ఆధునిక కాలంలో ఏదేని ఒక దేశ ఆర్థిక పరిస్థితే ఆ దేశ విదేశాంగ విధానాన్ని నిర్ణయించుటలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. ఆర్థికాభివృద్ధియే అన్ని దేశాల యొక్క ముఖ్య ఉద్దేశముగా తయారైనది. అందువలన ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రభావం విదేశాంగ విధానంపై రెండు విధాలుగా పడుతుంది.

(1) దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరచుకొనుటకు, ఇతర దేశాలతో ఏర్పరచుకొనిన ఆర్థిక సంబంధాలు, ఎగుమతి-దిగుమతులు, ప్రపంచ వ్యాపారాలలో భాగస్వామ్యం మొదలగు విషయాలు విదేశాంగ విధానానికి రూపమిస్తాయి.

(2) నేటి ప్రాపంచిక వ్యవస్థలో ఆర్థిక భద్రత అంశాలకు జాతీయ భద్రతంత ప్రాధాన్యత ఇవ్వటం జరిగింది. ఆర్థిక భద్రత ఎంత పటిష్టంగా ఉంటే అంత సామర్థ్యంగల దేశం అని గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉన్న దేశం ఇతర దేశాలపై తక్కువగా ఆధారపడి ఉంటుంది, అది స్వతంత్రంగా విదేశాంగ విధానాన్ని యోచించగల్గుతుంది.

**4. రాజకీయ నాయకత్వం :** విదేశాంగ విధానాన్ని నిర్ణయించుటలో రాష్ట్రపతి, ప్రధానమంత్రి, విదేశాంగమంత్రి,

**మీకు నచ్చుతుందా? నచ్చితే ఎందుకు మరియు నచ్చకుంటే ఎందుకు నచ్చలేదో విస్తారంగా రాయండి.**

దేశం యొక్క ఆర్థిక సామర్థ్యం పెంచుకోవడానికి కేవలం పేదరికం నిర్మూలనకే ప్రాధాన్యత ఇవ్వక సంపద, కొనుగోలు శక్తిని పెంచే ప్రయత్నం చేయాలి.

రక్షణ మంత్రి, ఆర్థిక మంత్రి, హోం మంత్రి వీరి భాగస్వామ్యం ఉంటుంది. విదేశాంగ విధానంను శాశ్వతంగా నిలిపియుంచుతూ దాన్ని సంస్కరించే ప్రయత్నం ఈ పదవుల్లో ఉన్న వ్యక్తులు చేస్తారు. ఉదా; పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశ విదేశాంగ విధానంలో అలీన విధానమునకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చాడు. అటల్ బిహారి వాజ్‌పాయ్ కూడ భారత-చైనా సంబంధాలను మెరుగుపరచడంలో చాలా కృషి చేశాడు.

**జాబితను పూర్తి చేయుము.**

కింది పట్టికలో కొందరు నాయకుల పేర్లు, వారు చేసిన కృషికి సంబంధించిన సమాచారం ఇవ్వబడింది. ఉదా: లాల్ బహదూర్ శాస్త్రి : తాష్కండ్ ఒప్పందం. ఈ విధంగా ఈ క్రింది జాబితను పూర్తి చేయుము.

(అ) ఇందిరా గాంధీ : ......................

(ఆ) రాజీవ్ గాంధీ : ......................

(ఇ) అటల్ బిహారి వాజ్‌పాయి : ......................

ఈ కింది విధానాలకు సహకరించిన ప్రధానమంత్రి ఎవరు?

(అ) .................... : తూర్పు వైపు చూడుము.

(ఆ) .................... : అంతర్జాతీయ స్థాయిలో భారతదేశంలో పెట్టుబడిని పెంచే ప్రయత్నం.

**5. పరిపాలనా విభాగం :** విదేశాంగ విధానంను రూపొందించుటలో విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి, విదేశాంగ కార్యదర్శి, విదేశీ రాయబార కార్యాలయం, రాజకీయ అధికారి మొదలగువారు పరిపాలనా విభాగంలోని వారు ఉంటారు. విదేశాంగ విధానానికి సంబంధించిన అంతిమ నిర్ణయం ప్రధానమంత్రి మరియు అతని మంత్రి మండలి తీసుకున్నప్పటికి ఆ నిర్ణయానికి చేరుకొనేంత వరకు పరిపాలనా యంత్రాంగం సహాయపడుతుంది. విదేశాంగ విధానానికి అవసరమైన వివరాలు ప్రోగుచేయుట, దానిని విశ్లేషించుట, దానికి సంబంధించి సరియైన సలహాలిచ్చుట మొదలగు పనులు పరిపాలన అధికారులు చేపడతారు. ఇదేవిధంగా జాతీయ భద్రత సలహాదారులు ముఖ్య పాత్రను నిర్వహిస్తారు.

**మీరు ఏమి చేయగలరు?**

విదేశాంగ కార్యదర్శిగా మీరు పనిచేస్తున్నారు. ప్రధానమంత్రి చైనాను సందర్శించనున్నారు. విదేశాంగ కార్యదర్శిగా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తరపున మీరు ప్రధానమంత్రికి చర్చల కొరకు ఎలాంటి విషయాలను సూచిస్తారు?

## భారతదేశ విదేశాంగ విధానం

విదేశాంగ విధానానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం తెల్సుకున్న తర్వాత ఇప్పుడు మనం భారతదేశ విదేశాంగ విధానానికి సంబంధించిన విషయం గురించి తెల్సుకోబోతున్నాం.

1947 సంవత్సరములో భారతదేశానికి స్వాతంత్ర్యం లభించింది. అప్పటి నుండి భారతదేశం తన విదేశాంగ విధానాన్ని స్వేచ్ఛగా యోచించుట మొదలుపెట్టింది. భారతదేశ సంవిధానంలోని మార్గదర్శక సూత్రాలలో దేశం విదేశీ విధానంను ఏ విధంగా అవలంబించాలి అను విషయంపై తగిన ఏర్పాట్లు చేసి ఉండెను. మార్గదర్శక సూత్రాలలో సెక్షన్ 51 ప్రకారం విదేశాంగ విధానంను ఒక విస్తారమైన అంశంగా పొందుపర్చుట జరిగింది. దాని ప్రకారం భారతదేశం అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడుటకు ప్రాధాన్యమిచ్చుట మన అంతర్జాతీయ సమస్యలను లేదా వివాదాలను శాంతియుత మార్గంలో పరిష్కరించుకోవాలని స్పష్టం చేయబడింది. ఇతర దేశాలతో స్నేహపూర్వక సంబంధాలు పెట్టుకొనుట, అంతర్జాతీయ చట్టాలను గౌరవించుట లాంటివి మన విదేశాంగ విధానం యొక్క ఉద్దేశాలుగా అంగీకరించబడినవి. భారతదేశం ఇప్పటి వరకు విదేశాంగ విధానంలో అభివృద్ధిని సాధించింది.

భారతదేశ సంవిధానం సెక్షన్ 51

- అంతర్జాతీయ శాంతి భద్రతలను నెలకొల్పుట.
- దేశ దేశాలతో న్యాయమైన, గౌరవనీయమైన సంబంధాలు నెలకొల్పుట.
- అంతర్జాతీయ వ్యవహారాలలో అంతర్జాతీయ చట్టాల, ఒప్పందాల విషయంలో ఆదరభావం పెంపొందుట.
- మధ్యవర్తుల సహాయంతో అంతర్జాతీయ వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుట.

**భారతదేశ విదేశాంగ విధానం యొక్క మరికొన్ని ఉద్దేశాలు ఈ కింది విధంగా ఉన్నాయి :**

* పొరుగు దేశాలు, ఇతర దేశాలతో స్నేహపూరిత సంబంధాలు వృద్ధి చేసుకొంటున్నప్పుడు తమ దేశాల భద్రతకు ముప్పు వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకొనుట. దేశాల భౌగోళిక సరిహద్దులను సురక్షితంగా ఉండునట్లు ఒప్పందాలు చేసుకొనకుండుట.
* భారతదేశ సంఘీభావానికి, సమైక్యతకు భద్రత కల్పించుట.
* ఇతర దేశాలలో నివసించే మనదేశ పౌరులకు సంక్షేమ భద్రత కల్పించుటలాంటి బాధ్యత ఆయా దేశాల విదేశాంగ రాయబార కార్యాలయాలపై ఉంటుంది.
* భారతదేశ ఆర్థికాభివృద్ధి కొరకు విదేశాలతో ఆర్థిక, వ్యాపార సంబంధాలు ఏర్పరచుకొనుట.

**భారతదేశ విదేశాంగ విధానం యొక్క పునర్విమర్శ :** భారతదేశ విదేశాంగ విధానం యొక్క పునర్విమర్శను మనం రెండు దశలుగా తీసుకుందాం. మొదటి దశ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి 1990 వరకు తీసుకుంటే రెండవ దశ 1990 సం॥ తర్వాత నుండి ఈ రోజు వరకు తీసుకోవచ్చు.

## భారతదేశ విదేశాంగ విధానం : ప్రారంభ దశ

పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశ విదేశాంగ విధాన నిర్మాణమును ప్రారంభ కాలంలో మొదలు పెట్టెను. భారతదేశ విదేశాంగ విధానం ద్వారా అతను వలసవాదాన్ని వ్యతిరేకించెను. అంతర్జాతీయత్వ భూమిక గైకొని ప్రపంచ శాంతి భద్రతలకు ప్రాధాన్యతనిచ్చెను. ఈ కాలంలో భారతదేశ విదేశాంగ విధానంపై మూడు అంశాల ప్రభావం ఉండింది. (1) అంతర్జాతీయ సంఘటనల అవగాహనను ఏ అధికారానికి లొంగకుండా, స్వేచ్ఛగా చేసుకొనుటకు ప్రయత్నించెను. శాంతి అనేది సదా భారతదేశ విదేశాంగ విధానంలోని విశిష్టతగా ఉంది. (2) పాకిస్తాన్ - చైనా దేశాల నుండి ముప్పు ఉందనే ఆలోచనచేయాల్సి వచ్చింది. (3) స్వావలంబనవాదం, దానిపై విదేశాంగ విధానం యొక్క ప్రాధాన్యత ఇవి ఆ కాలంలోని విశిష్టతలుగా ఉండెను.

మిక్కిలి ప్రారంభకాలంలో భారతదేశం తన విదేశాంగ విధానం ద్వారా ఆసియా ఖండంలోని వివిధ దేశాలతో సంబంధాలను మెరుగుపరచుకొనే ప్రయత్నాలు చేసింది. ఆసియా దేశాలకు సహకరించి అభివృద్ధిని సాధించుటకు, మన స్వాతంత్ర్యానికి హాని జరుగకుండా ఉండే ప్రయత్నాలు ఈ కాలంలో జరిగాయి. ఈ ప్రాంతీయ లేదా క్షేత్రీయ అభివృద్ధి యొక్క ఆలోచన తర్వాత ఆఫ్రికా వరకు విస్తరించింది. అయితే కొన్ని ఆఫ్రో-ఆసియా దేశాలు అమెరికా, సోవియట్ యూనియన్‌ల ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో సైనిక సంస్థల్లో సభ్యులైనాయి. అందువల్ల ప్రాంతీయాభివృద్ధి ప్రక్రియ స్తంభించింది. దాని తర్వాత విజయావకాశానికై ఏ దేశమైతే ప్రచ్ఛన్న యుద్ధంలో సైనిక సంస్థల్లో చేరలేదో ఆ దేశాలు అలీన విధానాన్ని ప్రోత్సహించాయి. శాంతి, స్వాతంత్ర్యాలే అలీన విధానంలోని ప్రాథమిక సిద్ధాంతాలయినవి.

ఈ కాలంలో భారతదేశానికి పొరుగు దేశాలతో జరిగిన సంఘర్షణలను ఎదుర్కొన వలసి వచ్చింది. భారతదేశం పాకిస్తాన్‌ల మధ్య 1947-48 మరియు 1965లో కాశ్మీర్ సమస్యపై యుద్ధం జరిగింది. 1971లో జరిగిన మూడవ యుద్ధంలో పాకిస్తాన్ నుండి వేరుగా విడిపోయి స్వతంత్ర బంగ్లాదేశ్ ఏర్పడింది.

1970వ దశాబ్దంలో భారతదేశ విదేశాంగ విధానంలో ఒక విధమైన స్థిరత్వం ఉంది. దక్షిణ ఆసియాలో ఒక పటిష్టమైన ప్రాంతీయ రాజ్యంగా భారతదేశం అవతరించింది. 1974లో భారతదేశం అణు పరీక్షలు జరిపి అణుపరిశోధనల రంగంలో తన సామర్థ్యాన్ని నిరూపించింది.

1980 నుండి మాత్రం కొన్ని మార్పులు మొదలైనాయి. దక్షిణ ఆసియా దేశాలలో సహకారాన్ని పెంపొందించుకోవాలని 'సార్క్' అనే సంస్థను స్థాపించుట జరిగింది. చైనాతో ఉన్న సంబంధాలను మెరుగుపరుచుటకు చర్చలు మొదలు పెట్టింది. భద్రతారంగంలో సహకారం కొరకు అమెరికాతో భారతదేశం ఇచ్చిపుచ్చుకొనుటను ప్రారంభించెను.

### మొదటి దశ : 1947 నుండి 1990

* ప్రచ్ఛన్నయుద్ధం నేపథ్యంలో భారతదేశం అలీన విధానంను స్వీకరించింది. అందువల్ల అన్ని దేశాలతో స్నేహపూరిత సంబంధాలు పెట్టుకొనుట, అభివృద్ధి కొరకు సరియైన సహాయం వివిధ దేశాల నుండి పొందుట అను వాటికి ఈ కాలంలో ప్రాధాన్యత నివ్వడమైంది. అలీన విధానం వలన భారతదేశ అభివృద్ధి కొరకు రెండు అగ్ర దేశాల నుండి సహాయం లభించుట సాధ్యమైంది.
* రక్షణ వ్యవస్థను పటిష్టం చేయుటకై ఈ కాలంలో ప్రాధాన్యత పెరిగింది. అందుకోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవలసి వచ్చింది. సోవియట్ యూనియన్, ఫ్రాన్స్, జర్మనీ మొదలైన దేశాలు దీనికై భారతదేశానికి సహాయాన్ని అందించాయి.

ఈ కాలవ్యవధిలో భారతదేశానికి కొన్ని సవాళ్ళు ఎదుర్కొనవలసి వచ్చింది. అందులో పాకిస్తాన్‌తో యుద్ధం, బంగ్లాదేశ్ యొక్క ఏర్పాటు అంతేకాక చైనాతో యుద్ధం ఉన్నాయి.

1974లో భారతదేశం అణు పరీక్షలు జరిపి అణు పరిశోధనల రంగంలో తన సామర్థ్యాన్ని నిరూపించుకొన్నది.

**భారతదేశ విదేశాంగ విధానంలో పండిత్ నెహ్రూ పాత్ర :**

- ప్రపంచ లేదా అంతర్జాతీయ సంఘటనలను మనం స్వేచ్ఛగా అవగాహన చేసుకొనుట అనునది అతని అభిప్రాయంగా ఉండెను.
- అతడు శాంతి విధానమును అనుసరించెను.

### రెండవ దశ : 1991 నుండి నేటి వరకు

* రెండవ దశలో భారతదేశ విదేశాంగ విధానం అధికంగా వ్యాప్తిచెంది వేగవంతమైంది. ప్రచ్ఛన్న యుద్ధానంతర కాలంలో రాజకీయ మరియు సైనిక సంబంధాలకు ప్రాధాన్యం లేక పోయింది. విదేశాంగ విధానంలో ఆర్థిక, వ్యాపార, విద్య, సాంకేతిక పరిజ్ఞానం లాంటి అనేక అంశాలు చేరాయి. 1991 తర్వాత భారతదేశం ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వ నియంత్రణ తగ్గించి స్వేచ్ఛాయుత ఆర్థిక విధానాన్ని స్వీకరించింది. దీనితో సహజంగానే పొరుగు దేశాలతో వ్యాపారాలు పెంపొందాయి. ప్రపంచ వ్యాపారంలో మన భాగస్వామ్యం పెరిగింది. ఆర్థికాభివృద్ధి రేటు పెంచుటకు ప్రయత్నం మొదలైంది.

**మీరు కనుక్కోగలరా?**

* ఆర్థికాభివృద్ధి రేటు అనగా నేమి?
* భారతదేశం, నేపాల్, భూటాన్ వీటి ఆర్థికాభివృద్ధి రేట్ల పట్టికను తయారు చేయుము.

* 1990 తర్వాత దశాబ్దంలో ఆగ్నేయ ఆసియా దేశాలు అనగా సింగపూర్, థాయిలాండ్, వియత్నాం మొదలగు దేశాలతో ఉన్న మన ఆర్థిక సంబంధాలు అధికంగా పటిష్టమైనవి. ఇజ్రాయిల్, జపాన్, చైనా యూరోపీయా దేశాల సమూహాలతో ఉన్న మన ఇచ్చిపుచ్చుకునే సంబంధాలు అధికంగా పెరిగాయి.
* అంతర్జాతీయ, ప్రాంతీయ స్థాయిలో అనేక ఆర్థిక సంస్థలలో భారతదేశం యొక్క భాగస్వామ్యం పెరిగింది. ఉదా: జీ-20 మరియు BRICS (Brazil, Russia, India, China, South Africa)



బ్రిక్స్ - గుర్తింపు చిహ్నం



**చేసి చూడండి.**

భారతదేశం అమెరికా ఈ రెండు దేశాల అనేక అంశాలలో పోలికలు ఉంటాయి. ఉదా: రెండు దేశాలలో ప్రజాస్వామ్యం ఉంది. ఇలా ఒకేమాదిరిగా కనిపించే ఇంకా కొన్ని విషయాలు కనుక్కొని వాటిపై ఒక ప్రాజెక్ట్ తయారు చేయండి.

* అమెరికాతో మన సంబంధాలు అధికంగా పటిష్టమైనాయి. ఒకరిపై ఒకరికి విశ్వాసం పెరిగింది. అంతర్జాతీయ సమూహాలలో భారతదేశ స్థానం పెరిగిపోయింది.
* భారతదేశ అణు విధానం భారతదేశ విదేశాంగ విధానంలో ఒక ముఖ్య భాగంగా ఉంది. అణుశక్తి యొక్క అర్థాన్ని దాని ఉపయోగాన్ని మీరు చరిత్ర, భూగోళం లేదా రసాయనశాస్త్ర విషయాలలో అధ్యయనం చేసి ఉండొచ్చు. అణుశక్తి యొక్క ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని భారతదేశం స్వాతంత్ర్యానంతరం పెద్ద ఎత్తున అణుశక్తి కార్యక్రమానికి పునాది వేసింది. దీని కొరకు అణుశక్తి విభాగం మరియు అణుశక్తి కమీషన్‌ను స్థాపించింది. అణుశక్తి కమీషన్ యొక్క మొదటి అధ్యక్షుడు డా. హోమిబాబా. అణుశక్తి నిర్మాణం అనేది దాని వెనుక ఉన్న ఉద్దేశం అయినప్పటికి సైనిక సామర్థ్యాన్ని రూపొందించుట అనేది దాని ఒక ఉద్దేశంగా ఉండెను. దీని ప్రకారం 1974 సం.లో భారతదేశం పోఖ్రాన్‌లో మొదటి అణు పరీక్షను జరిపింది. 1998 సం. రెండవ అణుపరీక్ష జరిపి భారతదేశం అణ్వస్త్రాలను తయారుచేసింది. అణ్వస్త్రాలను తీసుకొనిపోయే క్షిపణాస్త్రాలను కూడా మనదేశం తయారు చేయడమే కాకుండా వాటికోసం వాయుదళ, నౌకాదళ సామర్థ్యాలను పటిష్టంచేయడమైంది.



**మీకు తెలుసా?**

అణ్వస్త్రాలు అత్యంత వినాశకారిగా ఉంటాయి. అందుకని వాటిని ఎప్పుడూ ఉపయోగించకూడదు. దీనికై నిరంతరం ప్రయత్నం చేయవలసిన ఆవశ్యకత ఉంది. అణ్వస్త్రాల వ్యాప్తిని ఆపుటకై రెండు ముఖ్యమైన ఒప్పందాలను చేసుకొనుట జరిగింది. (1) అణ్వస్త్ర వ్యాప్తి నిషేధ ఒప్పందం (NPT) (2) సమగ్ర అణు పరీక్షల నిషేధ ఒప్పందం (CTBT) ఈ రెండు ఒప్పందాలు కేవలం పెద్ద దేశాలకు లాభదాయకంగా ఉండెను. అభివృద్ధి చెందుతున్న దేశాలను ఇబ్బంది పెట్టే విధంగా నిర్బంధాలు ఉండుట వలన ఈ ఒప్పందాలపై భారతదేశం సంతకం చేయలేదు.



**చేసి చూడండి.**

అణ్వస్త్రాలు తయారుచేయు దేశాల సంఖ్య అత్యధికంగా పెరుగుచున్నది. అణ్వస్త్రాల వ్యాప్తిని ఆపుటకు మీ తరగతి తరపున ఒక నివేదిక తయారు చేయండి. వార్తా పత్రికల్లో అది ప్రచురించబడునట్లు ప్రయత్నించుము.

భారతదేశం ఇపుడు ఒక అణ్వాస్త్రధారి దేశంగా ఉంది. అయినప్పటికి ఒక బాధ్యతాయుత అణ్వస్త్రధారి దేశం వంటి పాత్రను మనం పోషిస్తున్నాం. నిరాయుధీకరణానికి భారతదేశం నిరంతరంగా ప్రోత్సాహం ఇస్తున్నది. కారణం ప్రపంచం శాంతి భద్రతలతో ఉండాలని భారతదేశం తనవంతు పాత్ర పోషిస్తుంది.

విదేశాంగ విధానం గురించి ఈ రకంగా పునర్విమర్శ చేసుకున్న తర్వాత రాబోవు పాఠంలో మనం భారతదేశ రక్షణ వ్యవస్థ గురించి అధ్యయనం చేయబోతున్నాం.



## అభ్యాసం

1. ఇచ్చిన పర్యాయాల నుండి సరియైన పర్యాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.

(1) అణుశక్తి కమీషన్ స్థాపించడానికి ముఖ్య ఉద్దేశం ............................

(అ) సైనిక సామర్థ్యాన్ని రూపొందించుట.

(ఆ) అణు పరీక్షలు జరుపుట.

(ఇ) అణ్వస్త్రాల వ్యాప్తి ఆపుట.

(ఈ) విద్యుత్తు తయారుచేయుట.

(2) ప్రపంచంలోని అన్ని దేశాల అతి ముఖ్యమైన ఉద్దేశం ........................గా ఉండెను.

(అ) అణు అభివృద్ధి (ఆ) ఆర్థికాభివృద్ధి

(ఇ) అణుపరీక్షలు (ఈ) రక్షణ వ్యవస్థ

(3) భారతదేశ విదేశాంగ విధానంలో ముఖ్యంగా కింది విషయాలు మహత్వపూర్వకమైనవి.

(అ) స్వేచ్ఛాయుత ఆర్థిక విధానం (ఆ) పరస్పరావలంబనం

(ఇ) అలీన విధానం (ఈ) అణు అభివృద్ధి

(4) క్రీ.శ. 1974లో భారతదేశం .............................. ప్రాంతంలో అణుపరీక్షలు జరిపింది.

(అ) శ్రీహరికోట (ఆ) థుంబా

(ఇ) పోఖ్రాన్ (ఈ) జైతాపూర్

**2. కింది ఉల్లేఖనాల తప్పొప్పులను గుర్తించి సరియైన కారణాలను స్పష్టంగా రాయండి.**

(1) పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశం - చైనా సంబంధాలు మెరుగుపరుచుటకు ఎంతో కృషి చేసాడు.

(2) అటల్ బిహారీ వాజ్‌పాయి పాకిస్తాన్‌తో సంబంధాలను మెరుగుపరుచుటకు నాయకత్వం వహించెను.

**3. కింది భావనలను స్పష్టంగా రాయండి.**

(1) భారతదేశ విదేశాంగ విధానం

(2) జాతీయ సంక్షేమ సంబంధం

(3) ప్రపంచ శాంతి

**4. అణ్వస్త్రాల సంసిద్ధత వలన ప్రపంచ శాంతికి ముప్పు వాటిల్లింది. ఈ విషయంపై మీకేమనిపిస్తుంది?**


**5. కింది ప్రశ్నలకు క్లుప్తంగా జవాబులు రాయండి.**

(1) భారతదేశ విదేశాంగ విధానం ఏ విలువలపై ఆధారపడి ఉంది?

(2) భారతదేశం - చైనా సంబంధాలను మెరుగుపర్చుటకు ఎవరెవరు తోడ్పడ్డారు?

(3) భారతదేశ విదేశాంగ విధానం యొక్క ఉద్దేశాలు రాయండి.

**6. కింది పట్టికను పూరించండి.**




**ఉపక్రమం**

ప్రాచీన కాలంలో భారతదేశానికి ఏయే దేశాలతో వ్యాపార సంబంధాలు ఉండెనో ఆ వివరాలు సంపాదించుము.

# 3 భారతదేశ రక్షణ వ్యవస్థ

**పదండి, కొంచెం పునఃపఠనం చేద్దాం!**

గత పాఠంలో భారతదేశ విదేశాంగ విధానానికి సంబంధించి నేర్చుకున్నాం. విదేశీ ఆక్రమణలు, అంతర్గత అస్తవ్యస్థత నుండి భద్రత కల్పించుట, సరిహద్దు రేఖకు భద్రతను కల్పించుట లాంటివి దేశం యొక్క ప్రాథమిక సంక్షేమ అంశాలుగా ఉంటాయని మనకు అర్థమయింది. దీని కోసం ప్రతిదేశం జాతీయ స్థాయిలో ఒక పటిష్టమైన రక్షణ వ్యవస్థను ఏర్పరచుకుంటుంది. భారతదేశం కూడా ఇలాంటి ఒక జాతీయ రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసుకుంది. ఈ పాఠంలో మనం దీని స్వరూపం, రక్షణ వ్యవస్థ ముందున్న సవాళ్ళను తెలుసుకోబోతున్నాం.

**జాతీయ రక్షణ వ్యవస్థ అనగా నేమి?**

అంతర్జాతీయ వ్యవస్థను సార్వభౌమ దేశాలు ఏర్పాటు చేసుకున్నాయి. ఈ సార్వభౌమ దేశాలు ఒకవేళ ఒకరికొకరు సహకారం చేసుకొన్నా కూడా వారిలో కొన్ని సమయాలలో ఘర్షణలు జరుగుతాయి. వివిధ దేశాల మధ్య సరిహద్దుకు సంబంధించిన వివాదాలు ఉంటే, మరి కొన్ని సమయాలలో నీటి పంపిణీల విషయంలో వాటి మధ్య వివాదాలేర్పడతాయి. అంతర్జాతీయ ఒప్పందాలను పాటించక పోవటం, పరస్పరం పోటీ పడటం, పొరుగు దేశాల నుండి శరణార్థుల సమూహాలు వచ్చుట వంటి వివాదాలు కొన్ని కారణాలుగా చెప్పబడతాయి. దేశాల మధ్య ఈ విధమైన పరస్పర వ్యతిరేక సంక్షేమ సంబంధాలు ఏర్పడినచో వాటిని ఒడంబడికలు, చర్చల వంటి వాటి ఆధారంగా నివారించవచ్చు. అయితే అలాంటి ప్రయత్నాలు ఎప్పుడైతే విఫలమవుతాయో అప్పుడు ఏదేని ఒక దేశం యుద్ధ పూరిత ఆలోచనలు చేస్తుంది. ఒక దేశం ఇంకొక దేశంపై ఆక్రమణ చేయుట, దేశాల సార్వభౌమత్వాన్ని సవాలు చేయడం వల్ల దేశాల భద్రతకు భంగం వాటిల్లుతుంది. ఆక్రమణ దేశాల సైనిక సామర్థ్యాల వలన ఈ విధమైన సవాళ్ళు ఏర్పడుతుంటాయి. ఎలాంటి పరిస్థితిలో కూడా దేశాల సార్వభౌమత్వానికి, ఉనికికి భద్రత కల్పించుటయే ఈ దేశాల మొదటి కర్తవ్యం, బాధ్యత అయినందు వల్ల దేశాలు తమ రక్షణ వ్యవస్థను సంసిద్ధంగా ఉంచుకొనుట, ఆధునీకరించ వలసి వస్తుంది. దీనినే జాతీయ రక్షణ వ్యవస్థ అంటారు.



**చెప్పుకోండి చూద్దాం?**

పరస్పర సత్‌సంబంధాలు, పరస్పర వ్యతిరేక క్షేమ సంబంధితమైన కొన్ని ఉదాహరణలు భారతదేశం, పొరుగు దేశాల విషయంలో మీరు చెప్పగలరా?

**జాతీయ రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

- దేశ రక్షణకు సంబంధించిన విషయం భౌగోళిక పరిస్థితులతో జత చేర్చడమైనది. ఎందుకనగా భౌగోళిక దృష్ట్యా చాలా దగ్గరలో ఉన్న దేశాల నుండి జాతీయ భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉంటుంది. మన భౌగోళిక సరిహద్దు రేఖల్లో ఉన్న ముప్పు ఎలాంటిది అది ఎవరి నుండి ఉందో గుర్తించుట చాలా ముఖ్యమైనదిగా ఉంటుంది.
- ఈ ముప్పును దూరంగా ఉంచాలంటే దీని కొరకు దేశానికి తన సైనిక సామర్థ్యాన్ని పెంచుకోవాల్సి ఉంటుంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంను ఆధారం చేసుకుని ప్రమాదంపై దృష్టిపెట్టుట, ఆయుధాల నిర్మాణం, రక్షణ దళాల ఆధునికీకరణయే కాక వాటిని ఎప్పటికప్పుడు పటిష్టపర్చడం మొదలగు మార్గాలు అవలంబించుట జరుగుతుంది.
- యుద్ధాల ద్వారా వివాదాలను తొలగించుట మరియు జాతీయ భద్రతను పటిష్ట పరుచుట అధిక ఉద్రిక్తత అంతర్జాతీయ శాంతికి ప్రమాదం తెచ్చునని కొన్ని దేశాలు ఇతర దేశాల సహాయం పొంది జాతీయ రక్షణకు ఉన్న ప్రమాదాన్ని తగ్గించుటకు ప్రయత్నం చేస్తాయి.

**ఆలోచించండి, సూచించండి**

ఆయుధ సామర్థ్యం విషయంలో అన్ని దేశాలు సమానస్థాయిలో ఉండవు. ఇలాంటి పరిస్థితుల్లో ఒకవేళ మనకు ఆయుధాలను తగ్గించుకునే విధానం ప్రపంచస్థాయిలో అమల్లోకి వస్తే అప్పుడు ఏమి చేయాల్సి ఉంటుంది?

**ఇది మీకు నచ్చుతుందా?**

సైనిక బలాన్ని పెంచుకునే ప్రయత్నంలో దేశాలు పరస్పరం ఆయుధ పోటీ మొదలు పెడతాయి. ఆయుధ పోటీలో అభద్రతాభావన అధికమగును. భద్రత లేకపోవుట అనే భావన జాతీయ రక్షణకు ప్రమాదాన్ని పెంచుతుంది. ఈ ప్రమాదాన్ని దూరం చేయుటకు ఆయుధ పోటీలు లేకుండా ఆయుధాలను తగ్గించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**పరిచ్ఛేదమును చదివి దాని కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

అంతర్జాతీయ వివాదాలు శాంతియుతంగా, మంతనాల మాధ్యమం ద్వారా పరిష్కరించుకొను ప్రయత్నాలు ప్రతీ దేశం చేయాలి. దీనికొరకు దేశాల మధ్య వార్తాలాపాలు, ఇచ్చిపుచ్చుకోవడాలు పెంచాల్సి ఉంటుంది. దేశాల మధ్య ఎంత ఎక్కువ పరస్పరావలంబనం ఉంటే, అంత ఎక్కువ శాంతి భద్రతలు పెరుగును. దీనితో అంతర్జాతీయ సహాయం పెంచుటకు చర్చలు, మంతనాల కొరకు రకరకాల మాధ్యమాలు, వేదికలు లభిస్తాయి. ఆర్థిక నష్టం యొక్క భయం వలన దేశాలు యుద్ధం ఆపుటకు ప్రయత్నం చేయును.

1. పై పరిచ్ఛేదం నుండి ఏ సందేశం లభించును?
2. దేశాల మధ్య వార్తాలాపాలు ఎలా పెరుగును?
3. ఆర్థిక నష్టం మరియు యుద్ధం వీటి మధ్య ఏయే సంబంధాలు ఉన్నాయి?

**భారతదేశ రక్షణ యంత్రాంగం :** పదాతిదళం, నౌకాదళం, వాయుదళం అను మూడు ముఖ్యమైన దళాలు భారత రక్షణ యంత్రాంగంలో ఉన్నాయి. భారతదేశ భౌగోళిక సరిహద్దుల రక్షణ బాధ్యత పదాతిదళంపై ఉంటే, నౌకాదళం భారత సముద్రాల సరిహద్దుల రక్షణ చేస్తుంది. భారతదేశ వాయు సరిహద్దులను, అంతరిక్షం యొక్క రక్షణ చేయు బాధ్యత వాయు దళానిది. ఈ మూడు దళాలపై రక్షణ మంత్రిత్వశాఖ నియంత్రణ ఉంటుంది. భారతదేశంలో పదాతిదళం చాలా పెద్దదిగా ఉండడంతో దీన్ని ప్రపంచ క్రమంలో ఏడవదిగా గుర్తించారు. పదాతిదళం యొక్క ముఖ్యాధికారిని 'సేనాధిపతి' లేదా 'జనరల్' అని అంటారు. నౌకాదళం ముఖ్యాధికారిని 'అడ్మిరల్' అంటారు. అలాగే వాయుదళ ముఖ్యాధికారిని 'ఎయిర్ చీఫ్ మార్షల్' అంటారు. ఈ ముగ్గురు అధికారులను భారత రాష్ట్రపతి నియమిస్తాడు.



పదాతిదళం



నౌకాదళం



వాయుదళం

**కనుక్కోండి ఇంకా అర్థమగును...**

సైనిక పాలన అనగానేమి?

అలాంటి పాలనలో ప్రజాస్వామ్యం ఉంటుందా?

భారత రాష్ట్రపతి రక్షణ దళాలకు సర్వ సైన్యాధిపతి. ఇతనికి రక్షణ వ్యవస్థపై పూర్తి నియంత్రణాధికారం ఉంటుంది. (Supreme Commander of the Defence Forces) రాష్ట్రపతి ఆమోదం లేకుండా రక్షణ దళాలు యుద్ధం, శాంతి సంబంధిత నిర్ణయాలు తీసుకోవు. ఎందుకనగా రాష్ట్రపతి ప్రజాధికారానికి ప్రాతినిధ్యం వహిస్తాడు. ప్రజాస్వామ్యంలో ప్రజల నాయకత్వం సైనిక నాయకత్వం కన్నా శ్రేష్ఠమైనదిగా గుర్తించబడుతుంది.

భారత రక్షణ యంత్రాంగంలో మూడు రక్షణ దళాలను అన్ని విధాల పటిష్టపరచుట కొరకు అనేక ప్రణాళికలు

చేయబడుతాయి. దీని కొరకు కొన్ని పరిశోధనా సంస్థలను స్థాపించారు. రక్షణ దళాలలోని అన్ని శ్రేణుల వ్యక్తులు తమ పనులను ఉత్తమంగా నిర్వర్తించగలుగునట్లు చేయుటకు మన దేశంలో అనేక శిక్షణ సంస్థలు ఉన్నాయి. ఉదా: పుణెలోని నేషనల్ డిఫెన్స్ అకాడమి, ఢిల్లీలోని నేషనల్ డిఫెన్స్ కాలేజ్ మొదలైనవి.

**ఉప-సైనిక దళాలు :** భారతదేశంలోని రక్షణ దళాలకు సహాయమందించుటకు ఉప సైనిక దళాలు ఉంటాయి. వీరు పూర్తిగా సైనికులు కాదు, పౌరులు కాదు. అందువలన వీరిని 'ఉప-సైనిక దళం' అని అంటారు. రక్షణ దళాలకు సహాయం చేయుట వీరి ముఖ్య పని. సరిహద్దు రక్షక దళం (Border Security Force), తీర రక్షక దళం (Coast Guard), కేంద్ర రిజర్వ్ పోలీస్ దళం (Central Reserve Police Force), సత్వర సమర దళం (Rapid Action Force) ఇవన్నీ ఉప-సైనిక దళంలో ఉంటాయి.

రైలు స్థావరాలు, చమురు నిలువ కేంద్రాలు, జలాశయాలు మున్నగు ముఖ్యమైన స్థలాలను సంరక్షించు బాధ్యత ఉప-సైనిక దళాలపై ఉంటుంది. అదే విధంగా ప్రకృతి వైపరీత్యాలు లేదా మానవ నిర్మితమైన విపత్తులను ఎదుర్కొనుటలో వారి సహకారం ఉంటుంది. శాంతియుత కాలంలో దేశ అంతర్జాతీయ సరిహద్దులను సంరక్షించు బాధ్యత ఉప-సైనిక దళాలపై ఉంటుంది.

సరిహద్దు సమీప ప్రాంతాలలో నివసించే పౌరుల మనస్సుల్లో భద్రత భావనను పెంపొందించుట, దొంగతనాలను ఆపుట, సరిహద్దుపై గస్తీ తిరుగుట ఇవి సరిహద్దు రక్షక దళాలు చేస్తాయి.

భారతదేశ సముద్ర తీరాల భద్రతకొరకు తీర రక్షక దళాలను ఏర్పరచుట జరిగింది. భారతదేశ సముద్ర హద్దులలో గల చేపలు పట్టు వృత్తి వారిని సంరక్షించుట, సముద్ర మార్గాన జరుగు దొంగ వ్యాపారమును ఆపుట మున్నగు పనులు తీర రక్షక దళాలు చేస్తాయి.

చట్టం మరియు సువ్యవస్థను సంరక్షించుటలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు సహాయం చేయు పనులను కేంద్ర రిజర్వ్ పోలీస్ దళం (CRPF) చేస్తుంది.

బాంబు ప్రేలుళ్ళు, అల్లర్ల వలన దేశ రక్షణకు ముప్పు ఏర్పడినపుడు అతి వేగంగా స్పందించి సామాన్య జనజీవనాన్ని పునరుద్ధరింప చేయు పనిని సత్వర సమర దళం చేస్తుంది.

విద్యార్థులలో క్రమశిక్షణ మరియు సైనిక విద్యపై అభిరుచి ఏర్పడాలి అనే ఉద్దేశంతోనే జాతీయ విద్యార్థిసేన ఎన్.సి.సి (NCC) స్థాపన చేయబడింది. ఇందులో పాఠశాల, కళాశాలలలోని విద్యార్థిని విద్యార్థులు పాల్గొన వచ్చును.

**గృహరక్షక దళం :** స్వాతంత్ర్య పూర్వ కాలంలోనే గృహరక్షక దళం (హోమ్ గార్డు) అను ఈ సంస్థ స్థాపించబడింది. గృహరక్షక దళంలో పాల్గొని పౌరులు దేశ సంరక్షణకై సహాయకులుగా తోడ్పడవచ్చును. ఇరవై నుంచి ముప్పైఐదు సంవత్సరాల వయోపరిమితి గల స్త్రీ-పురుషులు ఈ దళంలో చేరవచ్చును.

పోలీసులతో సహకరిస్తూ సార్వజనిక భద్రతను స్థిరపరచుట, అల్లర్లు మరియు బంద్ సమయాలలో పాలు, నీరు మున్నగు జీవనావశ్యక వస్తువులను పంపిణీ చేయుట, వాహనాలను వ్యవస్థీకరించుట, భూకంపములు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల కాలంలో ప్రజలకు సహాయము చేయుట మొదలగు పనులు ఈ దళం చేస్తుంది.

## భారతదేశ రక్షణకు ముందున్న సవాళ్ళు

- స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు భారతదేశ రక్షణలో పాకిస్తాన్ - చైనా దేశాలు ప్రమాదాన్ని ఏర్పరచే ప్రయత్నాలు చేశాయి. భారత-పాకిస్తాన్‌ల మధ్య అనేక వివాదాస్పద సమస్యలు ఉన్నాయి. ఉదా: కాశ్మీర్ సమస్య, నీటి పంపిణీ విషయాల సమస్య, చొరబాటు దారుల సమస్య, సరిహద్దువాదం మొదలగునవి. ఈ సమస్యలను చర్చల, ఒప్పందాల ద్వారా పరిష్కరించు ప్రయత్నం భారతదేశం నిరంతరంగా చేస్తున్నది. భారత-పాకిస్తాన్ సంబంధ విషయం మీరు 6వ పాఠంలో ఎక్కువగా తెలుసుకోగలరు.
- ఆసియా ఖండంలో భారతదేశం, చైనా ముఖ్యమైన దేశాలు. 1962లో చైనాతో మనకు యుద్ధం జరిగింది. భారతదేశానికి పొరుగు దేశంగా ఉన్న దేశాలపై తన

ఆధిపత్యాన్ని స్థాపించుటకు చైనా ప్రయత్నించి నందున భారత-చైనా సంబంధాలలో ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. సరిహద్దురేఖ విషయమై భారత-చైనాల మధ్య వివాదాలు ఉన్నాయి.

- భారతదేశ రక్షణకు కేవలం బాహ్య దేశాల నుండి మాత్రమే ప్రమాదముందని కాదు. అంతర్గత ప్రాంతాల నుంచి కూడా రక్షణకు ప్రమాదం కలిగించే ప్రయత్నం జరుగుతూ ఉంది. జాతీయ రక్షణ సందర్భంలో ఇప్పుడు బాహ్య రక్షణ, అంతర్గత రక్షణ లాంటి వాటిలో అంతగా తేడా లేదు. మతం, ప్రాంతీయత, ఆచార వ్యవహారాలు, జాతి, ఆర్థిక పరమైన వాటి ఆధారంగా అనేక తిరుగుబాటు ఉద్యమాలు అంతర్గత క్షేత్రంలో అస్థిరత్వాన్ని ఏర్పాటు చేస్తున్నాయి. ఉదా: నక్సలైట్ల ఉద్యమాలు.
- ఉగ్రవాదం అనేది భారతీయ అంతర్గత రక్షణ సందర్భంలో అన్నిటి కన్నా పెద్ద సవాలుగా ఉంది. ఉగ్రవాదం ఒక ప్రపంచ సమస్య కావడం వల్ల దీనిని నిర్మూలించుట కొరకు భారతదేశం ప్రయత్నం చేస్తున్నది.

## మానవ రక్షణ

ప్రచ్ఛన్నయుద్ధం తర్వాత కాలంలో జాతీయ రక్షణ అనే భావనలో మార్పు రావడం వల్ల ఇది అధికంగా వ్యాపించింది. జాతీయ రక్షణ అనగా కేవలం దేశ రక్షణయే కాదు దీనిలో నివసించే ప్రజల రక్షణ కూడా అనే నూతన భావన ఏర్పడింది. ఎందుకనగా దేశ రక్షణ అంతిమంగా మానవుల రక్షణ కొరకే. అందుకని మానవులను కేంద్రంగా చేసుకొని నూతనంగా ఏర్పాటు చేసే రక్షణ ఆలోచనే మానవ రక్షణ. మానవ రక్షణలో మానవులను అన్ని రకాల ఆపదలనుండి రక్షించి వారికి విద్య, ఆరోగ్యం, అభివృద్ధి అవకాశాలు కల్పింప చేయుటను ఆశించడం జరిగింది.

నిరక్షరాస్యత, పేదరికం, మూఢ విశ్వాసం, వెనుకబడి నతనం నిర్మూలింపజేసి అందరు గౌరవంగా జీవించుటకు ఉపయుక్తమైన పరిస్థితులు కల్పించుట వంటివి కూడా మానవ రక్షణలో ఉంటాయి. అల్ప సంఖ్యాక, బడుగువర్గాల వారి హక్కులను సంరక్షించుట కూడా మానవ రక్షణ కొరకు అవసరమే.

## మానవ రక్షణకు ఎదురయ్యే సవాళ్ళు

(1) మానవ రక్షణకు ఉన్న అన్నిటికన్నా పెద్ద సవాలు ఉగ్రవాదం. ఉగ్రవాదం యొక్క లక్ష్యం సామాన్య, నిరపరాధ మానవులు. వీరి మనసుల్లో భీతి లేదా భయాందోళనలు కలుగ చేసి వారిలో అభద్రత భావన కలుగజేయుటయే ఉగ్రవాదం యొక్క సిద్ధాంతం. అందువలన మానవ రక్షణ కొరకు ఉగ్రవాదాన్ని నిర్మూలించ వలసిన ఆవశ్యకత ఉంది.

**చర్చించండి.**

- మానవ రక్షణ కొరకు ప్రజాస్వామ్య పరిపాలన వ్యవస్థ సరియైనదని మీకు అనిపిస్తుందా? చర్చలో మీరు ఏ విషయం ప్రస్తావిస్తారు?
- మానవ రక్షణ కొరకు కుటుంబ స్థాయిలో ఎలాంటి ప్రయత్నాలు చేయవచ్చు?

(2) పర్యావరణంలోని మార్పుల వలన, కాలుష్యం వలన మానవుల జీవనానికి ప్రమాదం ఏర్పడింది. ఎయిడ్స్, డెంగ్యూ, చికన్ గునియా, స్వాయిన్ ఫ్లూ, ఇబోలా లాంటి రోగాలు పెద్ద సవాళ్ళుగా ఏర్పడుతున్నాయి. ఈ విధంగా రోగాల నుండి మానవులను రక్షించుట కూడా మానవుల రక్షణ అంశంగా భావింపబడుతున్నది.

**మీకు ఏమనిపిస్తుంది?**

సమాజంలో పెరుగుతున్న హింసాకాండ వల్ల మానవ రక్షణకు ముప్పు వాటిల్లుతున్నది. హింసాకాండ పెరగకూడదని అన్ని స్థాయిల్లో ఏ విధమైన శాంతి ప్రక్రియను ఏర్పాటు చేయవచ్చును?

భారత రక్షణ వ్యవస్థ యొక్క స్వరూపాన్ని గురించి మనం ఈ పాఠంలో అధ్యయనం చేశాం. జాతీయ రక్షణ నుండి మానవ రక్షణ. ఈ విధంగా రక్షణకు సంబంధించిన భావనలలో జరిగిన మార్పులను కూడా మనం ఈ పాఠంలో నేర్చుకున్నాం. రాబోవు పాఠంలో మనం ఐక్యరాజ్యసమితి అను అంతర్జాతీయ సంస్థ గురించి అధ్యయనం చేయబోతున్నాం. మానవ రక్షణ కోసం ఇది ఎలాంటి ప్రణాళికలను రూపొందిస్తుందో అర్థం చేసుకుందాం.



## అభ్యాసం

**1. ఇచ్చిన పర్యాయాల నుండి సరియైన పర్యాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.**

(1) భారత ..................... రక్షణ దళాలకు సర్వసైన్యాధిపతి.

(అ) ప్రధానమంత్రి (ఆ) రాష్ట్రపతి

(ఇ) రక్షణ మంత్రి (ఈ) గవర్నర్

(2) భారత సముద్ర తీరాల రక్షణ బాధ్యతలు కలిగిన దళం ...................

(అ) పదాతిదళం (ఆ) తీర రక్షణ దళం

(ఇ) సరిహద్దు రక్షణ దళం (ఈ) సత్వర సమర దళం

(3) విద్యార్థులలో క్రమశిక్షణ, సైనిక శిక్షణపై అభిరుచి ఏర్పరచుటకై ...................... ని స్థాపించడమైనది.

(అ) బి.ఎస్.ఎఫ్. (ఆ) సి.ఆర్.పి.ఎఫ్.

(ఇ) ఎన్.సి.సి. (ఈ) ఆర్.ఎ.ఎఫ్.

**2. కింది ఉల్లేఖనాల తప్పొప్పులను గుర్తించి సరియైన కారణాలను స్పష్టంగా రాయండి.**

(1) మానవ రక్షణ కొరకు ఉగ్రవాదాన్ని నిర్మూలించవలసిన అవసరం ఉంది.

(2) ప్రతి దేశం తమ కోసం పటిష్టమైన రక్షణ వ్యవస్థను ఏర్పర్చుకుంటుంది.

(3) భారత - పాకిస్తాన్‌ల మధ్య ఎలాంటి వివాదాస్పద సమస్యలు లేవు.

**3. లఘుటీకలు రాయండి.**

(1) సత్వర సమర దళం పని (2) మానవ రక్షణ

(3) గృహ రక్షక దళం

**4. మీ అభిప్రాయాలను వ్యక్తపరచండి.**

(1) భారత రక్షణ వ్యవస్థకు సంబంధించి ఏ దళంలో పాల్గొనడం మీకు నచ్చుతుంది? ఎందుకు?

(2) 'శాంతికై అణుశక్తి' అనే ధోరణికి సంబంధించి మీ అభిప్రాయాన్ని వ్యక్తపరుచుము.

**5. కింది ప్రశ్నలకు క్లుప్తంగా జవాబులు రాయండి.**

(1) దేశ రక్షణకు ఎలాంటి అంశాల ద్వారా ప్రమాదం ఏర్పడుతుంది?

(2) సరిహద్దు రక్షణ దళం యొక్క పనులు రాయండి.


(3) మానవ రక్షణ అనగా నేమి?

**6. సూచనానుసారంగా కృత్యము చేయండి.**

1. రక్షక దళానికి సంబంధించిన కింది పట్టికను పూర్తి చేయండి.

| రక్షక దళం పేరు | పనులు | ముఖ్యాధికారి | ప్రస్తుతం పదవిలో ఉన్న వారి పేర్లు |
|---|---|---|---|
| పదాతిదళం | -------- | ---- | -------- |
| ----- | -------- | అడ్మిరల్ | -------- |
| ---- | భారతదేశ వాయు సరిహద్దు, అంతరిక్షం యొక్క రక్షణ చేయుట. | ---- | -------- |

2. భారతదేశ రక్షణ వ్యవస్థ ముందున్న సవాళ్ళను, కింది ఊహా చిత్రం సహాయంతో చూపుము.




**ఉపక్రమం**

'భారతదేశ రక్షణకు ముందున్న సవాళ్ళు' ఈ విషయంపై పాఠశాలలో చర్చలు ఏర్పాటు చేయండి.

# 4 ఐక్యరాజ్యసమితి

ఈ పాఠంలో కొత్తగా ఏమి నేర్చుకోబోతున్నాం? అంతర్జాతీయ స్థాయిలో శాంతి-భద్రతలను కాపాడుట కొరకు ఐక్యరాజ్య సమితి అను అంతర్జాతీయ సంస్థను స్థాపించడం జరిగింది. ఈ సమితి యొక్క ఉద్దేశాలు, సిద్ధాంతాలు, నిర్మాణం మరియు శాంతి భద్రతల విషయంలో దీని పాత్ర వంటి అంశాలను ఈ పాఠంలో అధ్యయనం చేయబోతున్నాం.

## ఐక్యరాజ్యసమితి నేపథ్యం

ఇరవైయవ శతాబ్ద ప్రారంభంలో రెండు ప్రపంచయుద్ధాలు జరిగాయి. ఈ ప్రపంచయుద్ధాల వలన అధిక ప్రమాణంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగింది. అందువలన ప్రపంచ శాంతి స్థాపన కొరకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరముందనే ఉద్దేశంతో మొదటి ప్రపంచయుద్ధం తర్వాత నానాజాతిసమితిని మరియు రెండవ ప్రపంచయుద్ధం తర్వాత ఐక్యరాజ్యసమితిని స్థాపించడం జరిగింది. మొదటి ప్రపంచయుద్ధం తర్వాత స్థాపించబడిన నానాజాతిసమితి అనుకున్నంతగా విజయాలను సాధించలేకపోయింది. కానీ రెండవ ప్రపచంయుద్ధంలో అణు బాంబులను ఉపయోగించిన తర్వాత ఇటువంటి వినాశకారి యుద్ధాలను ఆపవలసిన అవసరం ఉందని దీనిపై ప్రపంచ దేశాలన్నీ సామూహికంగా బాధ్యత వహించాలనే ఆలోచన ముందుకు వచ్చింది. ఇలాంటి ఆలోచన అన్ని దేశాల యందు కలిగించుట కొరకు రెండవ ప్రపంచయుద్ధం తర్వాత ఐక్యరాజ్యసమితి స్థాపించడం జరిగింది.

## ఐక్యరాజ్యసమితి స్థాపన కాలానుక్రమం

రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో అనగా 14 ఆగష్టు 1941 రోజున ఇంగ్లాండ్ ప్రధానమంత్రి విన్స్టన్ చర్చిల్ మరియు అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డి. రూజ్వెల్ట్‌ల మధ్య అట్లాంటిక్ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం యుద్ధం పూర్తయిన తర్వాత అంతర్జాతీయ భద్రత కొరకై ఒక శాశ్వతమైన వ్యవస్థను ఏర్పాటుచేయుటకు నిర్ణయం తీసుకోబడింది. ఈ నిర్ణయంపై 1944 మరియు 1945 మధ్యకాలంలో జరిగిన మిత్ర రాజ్యాల సమావేశంలో విస్తృతమైన చర్చలు జరపడమైనది. దీని ఒప్పందం ప్రకారం ఐక్యరాజ్యసమితి స్థాపన కొరకు ముసాయిదాను తయారుచేయడం జరిగింది. 1945లో అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో యాభై దేశాల ప్రతినిధులు విస్తృతమైన చర్చలు జరిపి ఒక చార్టర్ (అధికార పత్రం)ను తయారు చేసిరి. ఈ చార్టర్‌పై సంతకాలు చేసి యుద్ధం ముగిసిన వెంటనే 24 అక్టోబర్ 1945 రోజున 'ఐక్యరాజ్యసమితి' స్థాపన చేయుట జరిగింది. ఐక్యరాజ్యసమితి అనునది సార్వభౌమ దేశాల సమితి.



**చెప్పుకోండి చూద్దాం?**

- యుద్ధ కాలంలో జరిగిన సమావేశాలలో భారతదేశం పాల్గొనుట జరిగిందా?
- ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని ఏ రోజున జరుపుకుంటాము?

## ఐక్యరాజ్యసమితి ఉద్దేశాలు

ఐక్యరాజ్యసమితి ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సమితి. ప్రారంభంలో కేవలం 50 దేశాలు ఈ సమితిలో సభ్యత్వాన్ని కలిగి ఉండేవి. నేటికి ఈ సంఖ్య 193కు చేరింది. ఈ సభ్య దేశాలన్ని ఐక్యరాజ్యసమితి వేదికపై కలుసుకుంటాయి. ఐక్యరాజ్యసమితి కొన్ని నిర్దిష్టమైన ఉద్దేశాలను కలిగి ఉంది. సంక్షిప్తంగా చెప్పాలంటే ఐక్యరాజ్యసమితి ప్రపంచ శాంతి స్థాపన కొరకు అవసరమైనటువంటి ప్రణాళికలను రూపొందిస్తుంది.

- దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలను ఏర్పాటు చేయుట.
- అంతర్జాతీయ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించి అంతర్జాతీయ భద్రతను పటిష్టపరుచుట.
- మానవ హక్కులను మరియు స్వేచ్ఛను కాపాడుట మరియు సంవర్ధనం చేయుట.

వీనితోపాటు అంతర్జాతీయ స్థాయిలో ఆర్థిక సహకారాన్ని పెంపొందించుట కూడా ఐక్యరాజ్యసమితి యొక్క ఉద్దేశం.

సార్వభౌమ దేశాల రాజకీయ విశేషాధికారాలను

గౌరవించుట, ఇతర దేశాలపై ఆక్రమణ చేయకుండుట, అంతర్జాతీయ చట్టాలు, ఒప్పందాలను పాటించుట వంటివి అన్ని సభ్య దేశాల కర్తవ్యాలు.

ఐక్యరాజ్యసమితి ఇది సార్వభౌమ దేశాలు ఏకమై ఏర్పాటు చేసుకున్నటువంటి సమితి. అందువల్ల సహజంగా ఈ సమితి కొన్ని సిద్ధాంతాలపై లేదా నియమాలపై ఆధారపడి ఉంటుంది. ఈ సిద్ధాంతాలు కొన్ని కింది విధంగా ఉన్నాయి.

**ఐక్యరాజ్యసమితి సిద్ధాంతాలు**

1. సభ్యదేశాలన్నిటికి సమానమైన హోదా ఉంటుంది. భౌగోళిక స్వరూపం, ఆర్థిక, సైనిక బలంపై ఆధారపడి దేశాదేశాల మధ్య భేదభావం చూపబడదు.
2. ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు పరస్పరం స్వాతంత్ర్యం మరియు భౌగోళిక సమైక్యతను గౌరవించాలి.
3. సభ్యదేశాలన్ని తమ అంతర్జాతీయ వివాదాలను తమ తమ మధ్య తగాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవలెను.

కింది ప్రశ్నలకు జవాబులు చెప్పగలరా?

- అంతర్జాతీయ భద్రతకు తీవ్ర ముప్పు వాటిల్లినపుడు ఐక్యరాజ్యసమితి సాయుధ జోక్యం కల్గజేసుకోవచ్చా?
- మానవ హక్కుల మరియు స్వాతంత్ర్యాల సంవర్ధనం కొరకు ఐక్యరాజ్యసమితి ఎలాంటి ప్రయత్నాలు చేసింది?

**ఐక్యరాజ్యసమితి నిర్మాణం :** ఐక్యరాజ్యసమితి చార్టర్‌లో ఈ సమితి యొక్క నిర్మాణం మరియు కార్యకలాపాలను వివరించడం జరిగింది.

ఐక్యరాజ్యసమితిలో ఆరు ముఖ్య అంగాలు లేదా శాఖలు ఉన్నాయి.

(1) సాధారణసభ (2) భద్రతామండలి (3) ఆర్థిక మరియు సామాజిక మండలి (4) అంతర్జాతీయ న్యాయస్థానం (5) ధర్మకర్తృత్వమండలి (6) సచివాలయము.



ఐక్యరాజ్యసమితి - సాధారణసభ

ఈ ఆరు శాఖలే కాకుండ ఐక్యరాజ్యసమితి కార్యకలాపాల సహాయం కొరకు ఐక్యరాజ్యసమితిలో అనేక అనుబంధ సంస్థలున్నాయి. వాటిని విశిష్టాత్మకంగా పని చేసే సంస్థలంటారు. విశిష్టాత్మకమైన కార్యరంగాలలో పనిచేయు ఈ సంస్థలు ప్రపంచదేశాల పనులలో సహకరిస్తాయి. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ILO), ఆహారధాన్యాల మరియు వ్యవసాయ సంస్థ (FAO), ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO), ప్రపంచ బ్యాంకు (WB), అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF), ఐక్యరాజ్యసమితి యొక్క బాలల నిధి (UNICEF), ఐక్యరాజ్యసమితి యొక్క విద్యా, వైజ్ఞానిక మరియు సాం స్కృతిక సంస్థ (UNESCO) వంటి కొన్ని ముఖ్యమైన అనుబంధ సంస్థలున్నాయి.

**సాధారణసభ :** ఐక్యరాజ్యసమితిలోని అన్ని సభ్యదేశాలు సాధారణసభలో సభ్యత్వాన్ని కలిగి ఉంటాయి. ధనిక దేశమైన, పేదరిక దేశమైన, పెద్ద దేశమైన, చిన్న దేశమైన అన్ని సభ్యదేశాల స్థానం, హోదా సమానంగా ఉంటుంది. అనగా ప్రతి దేశానికి ఒకే ఓటు ఉంటుంది. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నుండి డిశంబర్ మధ్య కాలంలో సాధారణసభ సమావేశము జరుగుతుంది. ఈ సమావేశంలో పర్యావరణం, నిరాయుధీకరణ వంటి ముఖ్యమైన ప్రపంచ విషయాలపై చర్చ జరుగును. సాధారణసభలోని నిర్ణయాలు మెజార్టీ ఆధారంగా తీసుకోబడును. ఈ నిర్ణయాలు తీర్మాణాల రూపంలో ఉంటాయి. అనగా సాధారణసభ కేవలం నిర్ణయం మాత్రమే తీసుకుంటుంది. చట్టాలు చేయలేదు. సభ్యదేశాల ప్రతినిధులు ఒకచోట చేరి చర్చించుటకు, ముఖ్యమైన ప్రపంచ సమస్యలపై విధానాలు రూపొందించుటకు ఒక వేదికగా సాధారణసభకు ప్రాముఖ్యత ఉంటుంది.

**సాధారణసభ పనులు**

(1) భద్రతా మండలిలోని తాత్కాలిక సభ్యులను ఎన్నుకొనుట.

(2) భద్రతా మండలితోపాటు ఐక్యరాజ్యసమితి యొక్క ప్రధాన కార్యదర్శిని, అంతర్జాతీయ న్యాయస్థానంలోని న్యాయమూర్తిని ఎన్నుకొనుట.

(3) ఐక్యరాజ్యసమితి యొక్క వార్షిక బడ్జెట్‌ను ఆమోదించుట.

ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయము న్యూ యార్క్‌లో ఉంది. ఇంగ్లీష్, ఫ్రెంచి, రష్యన్, స్పానిష్, చైనీస్, అరబ్బీ మొదలగు భాషలు ఐక్యరాజ్యసమితిలోని ఆమోదిత భాషలు.

**భద్రతామండలి :** భద్రతామండలిలో మొత్తం 15 మంది సభ్యులు ఉంటారు. వీరిలో 5 గురు సభ్యులు శాశ్వత సభ్యులుకాగా మిగిలిన 10 మంది తాత్కాలిక సభ్యులుగా ఉంటారు. తాత్కాలిక సభ్యులను ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సాధారణసభ ఎన్నుకొంటుంది. అమెరికా, రష్యా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, చైనా దేశాలు భద్రతా మండలిలో శాశ్వత సభ్యులు. వీటికి తీర్మాణాలను వ్యతిరేకించే అధికారం ఉంటుంది. ఏదైనా ముఖ్యమైన సమస్యపై నిర్ణయం తీసుకోవాలంటే ఈ 5గురు శాశ్వత సభ్యుల, కనీసం 4గురు తాత్కాలిక సభ్యుల ఆమోదం తప్పని సరిగా పొంది ఉండాలి. శాశ్వత సభ్యులలో ఏ ఒక సభ్యుడైనా తీర్మాణాన్ని వ్యతిరేకించినా అనగా ఒకవేళ విరోధించినచో ఆ తీర్మాణం ఆమోదించబడదు.

**భద్రతామండలి పనులు**

(1) అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడుట భద్రతా మండలి యొక్క ముఖ్యమైన బాధ్యత. అంతర్జాతీయ వివాద పరిస్థితులలో వివాదాలను పరిష్కరించి శాంతిని నెలకొల్పుటకు ప్రయత్నించుట, ఆర్థిక నిర్బంధం విధించుట లేదా దురాక్రమణ దేశాలకు వ్యతిరేకంగా సైనిక చర్యలు చేపట్టు నిర్ణయం తీసుకొనుట వీటిలో ఏదో ఒక మార్గాన్ని భద్రతామండలి సూచిస్తుంది.

(2) ఆయుధ నియంత్రణ కొరకు ప్రణాళికలు తయారు చేయుట వంటి పనులు భద్రతామండలి చేస్తుంది.

(3) సాధారణసభ మాదిరిగానే అంతర్జాతీయ న్యాయస్థానంలో న్యాయమూర్తిని, ఐక్యరాజ్యసమితి యొక్క ప్రధాన కార్యదర్శిని ఎన్నుకొనుటలో భద్రతామండలి పాల్గొంటుంది.

భద్రతామండలి నిర్మాణంలో మార్పు జరగాలని దాని రూపురేఖలు మిక్కిలి ప్రజాస్వామ్యపూరితంగా ఉండాలనే దృష్టితో ప్రస్తుతం మార్పులు సూచింపబడుచున్నవి. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం పొందుటకు మన భారతదేశం ప్రయత్నం చేస్తున్నది.

**ఆర్థిక మరియు సామాజిక మండలి :** ఐక్యరాజ్యసమితి యొక్క ఆర్థిక మరియు సామాజిక విధానాలలో సమన్వయం సాధించుట ఈ మండలి యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ మండలిలో మొత్తం 54 మంది సభ్యులుంటారు. వీరిని సాధారణసభ ఎన్నుకుంటుంది. ప్రతి సభ్యుని పదవీకాలం 3 సంవత్సరాలు. ప్రతి సంవత్సరం 1/3 వంతు కొత్త సభ్యులను ఎన్నుకోబడతారు. మండలిలోని నిర్ణయాలు మెజార్టీ ప్రకారం తీసుకోబడతాయి.

**పనులు**

(1) పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక మరియు సామాజిక అసమానత్వం వంటి సమస్యలను ప్రపంచ స్థాయిలో చర్చించి వాటికి తగిన నివారణోపాయాలను సూచించుట.

(2) మహిళా సమస్యలు, మహిళా సాధికారత, మానవ హక్కులు, ప్రాథమిక స్వేచ్ఛ, ప్రపంచ వ్యాపారం, ఆరోగ్య సంబంధిత సమస్యలు లాంటి సమస్యలపై చర్చలు జరిపి నిర్ణయం తీసుకొనుట.

(3) అంతర్జాతీయ స్థాయిలో సాంస్కృతిక, విద్యా పరమైన సహకారాలు అందించుటకు ప్రయత్నం చేయుట.

(4) ఐక్యరాజ్యసమితికి అనుబంధంగా ఉన్న వివిధ సంస్థల పనులను క్రమబద్ధీకరించుట వాటిని సమన్వయపరచుట.

**సచివాలయము :** ఐక్యరాజ్యసమితి యొక్క పరిపాలన కార్యకలాపాలను చూసుకొనే బాధ్యత సచివాలయంపై ఉంటుంది. సచివాలయ ప్రముఖున్ని ప్రధాన కార్యదర్శి అంటారు. ఇతని ఎన్నికను సాధారణసభ మరియు భద్రతా మండలి చేస్తుంది. ఇతని పదవీకాలం ఐదు సంవత్సరాలు.

**రాస్తూ ఉండండి.**

* ఇప్పటి వరకు పని చేసిన ప్రధాన కార్యదర్శుల పేర్లు రాయండి.
* ప్రధాన కార్యదర్శి అగ్రరాజ్యాలకు చెందిన పౌరుడై ఉండాలనేటువంటి నిబంధన ఉంటుందా?
* ఏ దేశ పౌరులకు ప్రధాన కార్యదర్శి పదవి కొరకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది?
* ప్రస్తుత ప్రధాన కార్యదర్శి ఎవరు? అతను ఏ దేశస్థుడు?

**పనులు**

(1) వాతావరణ మార్పు, మానవ హక్కులు, నిరాయుధీకరణ వంటి ప్రపంచ సమస్యలపై అంతర్జాతీయ సమావేశాలను ఏర్పాటు చేయుట.

(2) సాధారణసభ మరియు భద్రతామండలి సమావేశాలను ఏర్పాటు చేయుట.

(3) సమాచారాలను సేకరించుట.

(4) ప్రచార మాధ్యమాలకు సమాచారాలను అందించుట.

**అంతర్జాతీయ న్యాయస్థానం :** అంతర్జాతీయ న్యాయస్థానం అనగా ఇది ఐక్యరాజ్యసమితి అందలి న్యాయ సంబంధిత శాఖ. అంతర్జాతీయ న్యాయస్థానం నెదర్లాండ్ దేశంలోని 'ద హేగ్' అనే నగరంలో ఉంది. ఈ న్యాయస్థానంలో మొత్తం 15 మంది న్యాయమూర్తులు ఉంటారు. వీరి ఎన్నిక సాధారణసభ మరియు భద్రతామండలి చేస్తుంది. ప్రతి న్యాయమూర్తి పదవీకాలం 9 సంవత్సరాలు ఉంటుంది.

**పనులు**

(1) ఐక్యరాజ్యసమితిలో సభ్యదేశాలుగా ఉన్నటువంటి రెండు లేదా అంతకంటే ఎక్కువ దేశాల మధ్య గల వివాదాలను పరిష్కరించుట.

(2) అంతర్జాతీయ చట్టాలకు సరైన అర్థం చెప్పుట.

(3) ఐక్యరాజ్యసమితి యొక్క వివిధ శాఖలు లేక అనుబంధ సంస్థలకు చట్టాలకు సంబంధించిన సమస్యలపై సలహాలిచ్చుట.

**అంతర్జాతీయ నేరస్తుల న్యాయస్థానం :** అంతర్జాతీయ నేరస్తుల న్యాయస్థానం అనేది ఒక అంతర్గత పాలనా సంస్థ. ఇది ఒక అంతర్జాతీయ న్యాయాధికారాన్ని కల్గి ఉంది. దీని ప్రధాన కార్యాలయము నెదర్లాండ్ దేశంలోని 'ద హేగ్' అనే నగరంలో ఉంది. వంశ సంహారం, యుద్ధ కాలంలోని నేరాలు, మానవతావాద వ్యతిరేక నేరాలు ఈ విధంగా అంతర్జాతీయ సముదాయానికి చింతించవలసిన అంశంగా మారిన గంభీరమైన నేరాలు మోపబడిన వ్యక్తులపై గల నేరారోపణలను పరిశీలించుట, వారిపై విచారణ జరిపే పని ఈ న్యాయస్థానం చేస్తుంది.

**ధర్మకర్తృత్వమండలి :** రెండవ ప్రపంచయుద్ధానంతర కాలంలో ఏదైనా ప్రదేశము లేదా వలసలు అభివృద్ధి చెందకుండా ఉంటే వాటి అభివృద్ధి బాధ్యతలను కొన్ని అభివృద్ధి చెందిన దేశాలకు అప్పగించడం జరిగింది. ఈ అభివృద్ధి చెందిన దేశాలు ఇలాంటి ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడుట, అవి స్వాతంత్ర్యాన్ని పొందుటకు, అక్కడ ప్రజాస్వామ్యాన్ని స్థాపించుటకు సహకరించ వలసి ఉంటుంది. వాటి భాధ్యతలను ధర్మకర్తృత్వమండలికి అప్పగించుట జరిగింది. ఈ ధర్మకర్తృత్వమండలి పనులు ఇప్పుడు సమాప్తమయినవి.

> ధర్మకర్తృత్వమండలి పనులకు 1 నవంబర్ 1994 రోజున పలాఊ అనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒక రూపం వచ్చింది. ఈ పలాఊ అనేది ఫిలిప్పిన్స్ దేశానికి 500 మీటర్ల తూర్పు దిశలో పసిఫిక్ మహాసముద్రములోని ఒక దీవి.

## సహస్రాబ్ది అభివృద్ధి ఉద్దేశాలు

ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు 2000 సంవత్సరంలో ఒక తాటిపై చేరి నూతన సహస్రాబ్ది అభివృద్ధి ఉద్దేశాలను నిర్ణయించినవి. వాటిలో కొన్ని మహత్వపూర్వకమైన ఉద్దేశాలను కింద పేర్కొనడమైనది.

- పేదరికం మరియు ఆకలి వీటిని నిర్మూలించుట.
- ప్రాధమిక విద్యా సౌకర్యాలను కల్పించుట.
- మహిళా సాధికారతను పెంపొందించుట, శిశు మరణాల ప్రమాణాన్ని తగ్గించుట.
- గర్భవతి స్త్రీల ఆరోగ్య సంబంధ విషయాలలో ప్రత్యేక శ్రద్ధ వహించుట.
- ఎయిడ్స్, మలేరియా మొదలగు వ్యాధులపై పోరాడుట.
- పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి చెందిన మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించుట.

ఇలాంటి ఉద్దేశాలను సాధించుటకు నిర్దిష్టమైన కాలవ్యవధిని నిర్ణయించుట జరిగింది.

యునిసెఫ్ మరియు యునెస్కోల సహాయంతో భారతదేశం సహస్రాబ్ది అభివృద్ధి ఉద్దేశాలను నెరవేర్చుటలో చెప్పుకోదగిన ప్రగతిని సాధించింది.

> ఐక్యరాజ్యసమితి బాలల నిధి అనగా యునిసెఫ్ (UNICEF), ఇది ఐక్యరాజ్యసమితికి అనుబంధ సంస్థ. చిన్న పిల్లలకు పౌష్ఠికాహార, ఆరోగ్య సేవలందించుటకు యునిసెఫ్ పని చేస్తుంది. యునిసెఫ్ సహాయంతో భారతదేశంలో బాలల పౌష్ఠికాహరలోపం యొక్క సమస్యను నిర్మూలించుట కోసం వివిధ కార్యశాలలను ఏర్పాటు చేయుట జరిగింది.
>
> UNESCO అనే ఈ ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ సహాయంతో విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక రంగాలలో సహకారాన్ని పెంపొందించి ప్రపంచంలో శాంతి భద్రతలు కల్పించే ప్రయత్నం చేసింది.

## ఐక్యరాజ్యసమితి శాంతి సంరక్షణ

అంతర్జాతీయ వివాదాలను శాంతియుతంగా పరిష్కరించడం ఐక్యరాజ్యసమితి యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ ఉద్దేశాన్ని సాధించుటకు ఎలాంటి మార్గాలను అవలంబించాల్సి ఉంటుంది అనేది ఐక్యరాజ్యసమితి యొక్క చార్టర్ (అధికార పత్రం)లో చెప్పడం జరిగింది. ఏ దేశాలలో వివాదాలు ఉన్నాయో ఆ దేశాలకు సమ్మతమైన మధ్యవర్తిత్వాన్ని ఎన్నుకొనుట, న్యాయపూరిత ప్రక్రియలను ఉపయోగించుట, వివాదాలను పరిష్కరించుటకు మధ్యవర్తిత్వాన్ని స్థాపించుట, అవసరమైనపుడు సైనిక బలాన్ని ఉపయోగించుట, తిరిగి వివాదాలు తలెత్తకుండా వాటిపై జాగ్రత్తలు తీసుకొనుట మొదలైన మార్గాలను ఇందులో పొందుపరచడమైనది. ఆధునిక కాలంలో తీవ్రవాదం, జాతి, మతపరమైన వివాదాలు వీటి వలన మానవ భద్రతకు ప్రమాదం ఏర్పడింది. అందువలన ఐక్యరాజ్యసమితి శాంతిని కాపాడుటకు చేసే పనులకు ప్రాముఖ్యత లభించింది. వివాదస్పద ప్రాంతాలలో తిరిగి హింసాత్మక సంఘటనలు జరగకుండా త్వరితంగా సాధారణ పరిస్థితులను నెలకొల్పుటకు ఐక్యరాజ్యసమితి ప్రయత్నిస్తుంది. ఉదా: పాఠశాలలు ప్రారంభించుట, ప్రజల్లో మానవ హక్కులకు సంబంధించిన జాగరూకతను ఏర్పర్చుట, సామాజిక, ఆర్థిక, రాజకీయ సౌకర్యాలను ఏర్పర్చుట, ఎన్నికలు జరుపుట మొదలగునవి.

* ఉపాధ్యాయుల సహాయంతో యుగోస్లావియా, నమీబియా, కంబోడియా, సోమాలియా, హైతీ, థాయిలాండ్ మొదలగు దేశాల మధ్య ఐక్యరాజ్యసమితి చేపట్టిన శాంతి సంరక్షణ ఉద్యమ సమాచారాన్ని పొందండి.
* ఐక్యరాజ్యసమితి శాంతిసేన కొరకు సైన్యాన్ని పంపించుటలో ఏ దేశాలు ముందున్నాయో వాటి పట్టికను తయారుచేయండి.



భారతీయ శాంతిసేన

**ఐక్యరాజ్యసమితి యొక్క శాంతి సంరక్షణ :** వివాదస్పద ప్రాంతాలలో శాశ్వతమైన శాంతిని నెలకొల్పుటకై ఆరోగ్యకర పరిస్థితులను ఏర్పాటుచేయు పనులను ఈ ఉపక్రమం ద్వారా జరుపబడును. ఐక్యరాజ్యసమితి యొక్క శాంతి సంరక్షకులు వివాదస్పద ప్రాంతాలను శాంతి వైపు నడిపించుటకు సహకరిస్తారు. వివాదస్పద ప్రాంతాల భద్రతతోపాటు రాజకీయ మరియు శాంతిని నిర్మించుటకై సహాయాన్ని అందిస్తుంది. అంతర్జాతీయంగా శాంతి భద్రతలు యావత్తు ప్రపంచంలో కాపాడుటకు, పెంపుచేయుటకు ఐక్యరాజ్యసమితి ఏవైతే అనేక విధాల పనులను చేస్తుందో వాటిలో శాంతి సంరక్షణ కూడా ఒకటి. వీటికి అనుబంధ కార్యకలాపాలుగా కింది అంశాలను పొందుపరచడమైనది.

* వివాదంపై నియంత్రణ, మధ్యవర్తిత్వం.
* శాంతిని ప్రత్యక్షంగా నెలకొల్పుట.
* శాంతి సంరక్షణ పరిహారాలను అమలు పర్చుట.
* శాంతిని నిర్మించుట.

## ఐక్యరాజ్యసమితి - భారతదేశం

ఐక్యరాజ్యసమితి స్థాపనకు ముందు ఏవైతే వివిధ సమావేశాలు జరిగినాయో వాటిలో భారతదేశం కూడా పాల్గొంది. నిర్వలసవాదము, నిరాయుధీకరణ, జాతి భేదం లాంటి అనేక సమస్యలు ఐక్యరాజ్యసమితి వేదికపై ప్రస్తావించుటలో భారతదేశ భాగస్వామ్యం ఉన్నది. ఐక్యరాజ్యసమితిలో 1946 సంవత్సరంలో వర్ణద్వేషం యొక్క సమస్యను ప్రస్తావించడంలో భారతదేశం మొదటిదిగా ఉండెను. ఐక్యరాజ్యసమితి ముందు అభివృద్ధి చెందని, అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యలపై జరిగిన చర్చలలో భారతదేశం ఎప్పుడూ ముందుంది. ఐక్యరాజ్యసమితి శాంతిసేనలో పాల్గొనుటకై భారతదేశం తన సైన్యాన్ని ప్రతిసారి పంపించింది. అంతేకాకుండా భారతదేశం మహిళా సైనిక శాంతిసేనను కూడా పంపించింది. అంతర్జాతీయ వివాదాలు శాంతియుతంగా పరిష్కరించుటకు భారతదేశం ప్రయత్నిస్తుందని దీని ద్వారా ప్రస్ఫుటమగుచున్నది.



## అభ్యాసం

1. **ఇచ్చిన పర్యాయాల నుండి సరియైన పర్యాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.**

(1) కింది వాటిలో ఏ దేశానికి ఐక్యరాజ్యసమితిలోని భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం లేదు.

(అ) అమెరికా (ఆ) రష్యా

(ఇ) జర్మనీ (ఈ) చైనా

(2) భారతదేశంలో బాలల పౌష్టికాహార సమస్యల నిర్మూలనకు రకరకాల కార్యశాలలు ఏర్పాటు చేస్తున్న సంస్థ.

(అ) యునిసెఫ్ (ఆ) యునెస్కో

(ఇ) ధర్మకర్తృత్వమండలి (ఈ) రెడ్‌క్రాస్

(3) ఐక్యరాజ్య సమితిలో నేడు సభ్యత్వం గల దేశాల సంఖ్య.

(అ) 190　　(ఆ) 193

(ఇ) 198　　(ఈ) 199

**2. కింది ఉల్లేఖనాల తప్పొప్పులను గుర్తించి సరియైన కారణాలను స్పష్టంగా రాయండి.**

(1) సాధారణసభ ప్రపంచ సమస్యలపై చర్చించు ఒక వేదిక.

(2) ఐక్యరాజ్యసమితిలోని అన్ని సభ్యదేశాలకు సమాన హోదా ఉండదు.

(3) చైనా భద్రతామండలిలో తన వ్యతిరేకతను తెలియజేసినప్పటికి తీర్మాణం ఆమోదించబడుతుంది.

(4) ఐక్యరాజ్యసమితి కార్యకలాపాలలో భారతదేశం ప్రధాన పాత్రను పోషించింది.

**3. కింది భావనలను స్పష్టంగా రాయండి.**

(1) వీటో అధికారం

(2) యునిసెఫ్

**4. కింది ప్రశ్నలకు క్లుప్తంగా జవాబులు రాయండి.**

(1) ఐక్యరాజ్యసమితి స్థాపనకు కారణాలు రాయండి.

(2) ఐక్యరాజ్యసమితి యొక్క శాంతిసేన ఎలాంటి పాత్రను పోషిస్తుంది?


(3) ఐక్యరాజ్యసమితి యొక్క ఉద్దేశాలను రాయండి.

**5. ఇచ్చిన సూచన ప్రకారం కృత్యము చేయండి.**


(1) ఐక్యరాజ్యసమితి యొక్క శాఖల విషయాలను వివరించే కింది పట్టికను పూర్తి చేయుము.

| క్ర. సం. | శాఖ | సభ్యుల సంఖ్య | పనులు |
|---|---|---|---|
| 1. | సాధారణసభ | | |
| 2. | భద్రతా మండలి | | |
| 3. | అంతర్జాతీయ న్యాయస్థానం | | |
| 4. | ఆర్థిక మరియు సామాజిక మండలి | | |

(2) ఐక్యరాజ్యసమితి యొక్క స్థాపన కాలక్రమం కింది కాలరేఖ చిత్రముపై చూపించండి.




(3) ఐక్యరాజ్యసమితికి సంధించిన కింది వృక్ష పట్టిక పూరించండి.




**ఉపక్రమం**

(1) ఐక్యరాజ్యసమితి శిశు, మహిళల అభివృద్ధి కొరకు ఎటువంటి ఉపక్రమములను చేపడుతుందో వాటి వివరాలు సేకరించండి.

(2) ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క వివరాలు సంగ్రహించండి.

# 5 భారతదేశం - ఇతర దేశాలు

**పదండి, కొంచెం పునఃపఠనం చేద్దాం.**


గత పాఠంలో మనం ఐక్యరాజ్యసమితి అను అంతర్జాతీయ సంస్థ శాంతి సంరక్షణలోని దాని పాత్ర గురించి తెల్సుకున్నాం. శాంతిని సంరక్షించు కార్యంలో భారతదేశం ఐక్యరాజ్యసమితికి ఎల్లప్పుడూ సహాయం చేస్తూనే ఉందని మనకు అర్థమయింది. ఈ పాఠంలో మనం భారత మరియు పొరుగు దేశాల సంబంధాలను పరిశీలనాత్మకంగా సమీక్షిద్దాం. భారతదేశం నుండి దూరంగా ఉన్న కొన్ని దేశాలతో భారతదేశానికి ఎలాంటి సంబంధాలున్నాయి అనే విషయాన్ని అర్థం చేసుకోవల్సి ఉంది.

**పదండి కనుక్కుందాం...**

- దక్షిణ ఆసియా మానచిత్ర పటం ఆధారంగా భారత సరిహద్దు ఏయే దేశాలతో కలిసి ఉందో తెలుసుకొండి.
- భారతదేశం కాక ఇతర ఏ దేశాల సరిహద్దులు ఒకదానికొకటి కలిసి ఉన్నాయో కనుక్కోండి.

**భారతదేశం - పొరుగు దేశాలు**

భౌగోళిక, రాజకీయ దృష్ట్యా భారతదేశానికి ఆసియా ఖండంలో ప్రముఖ స్థానం ఉంది. భారతదేశానికి పొరుగు




భారతదేశం - పొరుగు దేశాలు

దేశాలుగా అఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, మ్యాన్మార్, నేపాల్, భూటాన్, చైనా, మాల్దీవులు ఉన్నాయి. సమానత్వం, పరస్పర గౌరవం అను విలువలకు భారతదేశ విదేశాంగ విధానంలో ప్రాముఖ్యత ఉన్నది. ఈ విలువల ననుసరించి భారతదేశం పొరుగు దేశాలతో సంబంధాలు నెలకొల్పింది. భారత ఉపఖండంలో భారతదేశం ఆకారంలో అన్నిటికంటే పెద్ద దేశం. అలాగే ఆర్థిక, సాంకేతిక దృష్ట్యా కూడా భారతదేశం చాలా అభివృద్ధి చెందింది. అందువలన దక్షిణ ఆసియా దేశాలలో భారతదేశ ప్రభావం ఉండుట సహజమే.

### భారతదేశం మరియు పాకిస్తాన్

1947లో భారతదేశం విభజింపబడి భారతదేశం మరియు పాకిస్తాన్ అను రెండు స్వతంత్ర దేశాలుగా ఏర్పడ్డాయి.

**భారతదేశం - పాకిస్తాన్ :** భారత - పాకిస్తాన్ రెండు దేశాల సంబంధాలపై మూడు సమస్యల ప్రభావం ఉంది. (1) రెండు దేశాల ప్రపంచ దృష్టికోణంలో భేదం (2) కాశ్మీర్ సమస్య (3) అణ్వస్త్రాల విషయంలో వివాదం.

భారత-పాకిస్తాన్ ఈ రెండు దేశాలు ప్రపంచాన్ని చూడడంలో వేరు వేరు దృష్టికోణాలు కలిగి ఉన్నాయి. భారతీయ ప్రపంచ దృష్టికోణం అనుసారంగా భారతదేశం ప్రచ్ఛన్న యుద్ధకాలంలో సైనిక సంస్థలను వ్యతిరేకించింది. భారత-పాకిస్తాన్ వివాదాలు ద్వైపాక్షికంగా అనగా పరస్పరంగా వాటిని పరిష్కరించుటకు ప్రయత్నం చేసింది. 1972 సం.లో చేసినటువంటి 'సిమ్లా ఒప్పందం' ఈ సిద్ధాంతంపై ఆధారపడి ఉండెను. దీనికి వ్యతిరేకంగా తిరిగి పాకిస్తాన్ ఇస్లాం ప్రపంచంతో, చైనాతో సంబంధాలు పెట్టుకొనుటకు ప్రయత్నం చేస్తూ అమెరికా యొక్క సైనిక సంస్థలో ప్రవేశించింది.

పాకిస్తాన్‌కు భారతదేశంతో సంబంధాలు నెలకొల్పు విషయంలో కాశ్మీర్ అన్నింటికంటే ఒక ముఖ్యమైన సమస్యగా భావింపబడుతుంది. మొదట భారత-పాకిస్తాన్ యుద్ధం కాశ్మీర్ సమస్య విషయంలో 1965లో జరిగింది. రెండు దేశాల వివాదాలు పరిష్కరించుకొనుటకు 1966లో 'తాష్కంద్ ఒప్పందం' జరిగింది. అయినా దాని నుండి కొన్ని సాధించలేకపోయింది. 1971 సం.లో జరిగిన యుద్ధం బంగ్లాదేశ్ ఏర్పాటుకు సంబంధించినదైనప్పటికి దానిలో కాశ్మీర్ సమస్యల పార్శ్వం వుంది. 1972లో 'సిమ్లా' ఒప్పందం భారత-పాకిస్తాన్‌లలో పరస్పర ఇచ్చిపుచ్చుకోవడాల కోసం ఒక నూతన ప్రణాళికను తయారు చేసింది. 1999లో భారత-పాకిస్తాన్‌ల మధ్య కార్గిల్ క్షేత్రంలో పాకిస్తాన్ చేసిన చొరబాటుతో తిరిగి వివాదాలు మొదలైనాయి. ఇప్పటికీ కాశ్మీర్ రెండు దేశాల వివాదాలకు కారణంగా ఉంది. వివాదాల స్వరూపం మాత్రం మారింది. వివాదాల ఈ నూతన విధానంను ఉగ్రవాద సమస్యగా వర్ణించుట జరుగుతుంది.

భారత-పాకిస్తాన్ ఈ రెండు దేశాలు 1998లో అణు పరీక్షలు జరిపాయి. వాటి ద్వారా ఈ రంగంలో శాంతి భద్రతలకు సంబంధించి నూతన భయాలు పుట్టుకొచ్చాయి. ఈ రెండు దేశాల మధ్య అణుపోరాటం జరుగకూడదని అనేక దేశాలు భావిస్తున్నాయి. భారత-పాకిస్తాన్ సంబంధంలో ఇంకొక సమస్య అనగా సర్‌క్రీక్ ప్రాంతంలో సరిహద్దుకు సంబంధించిన వివాదం.

రెండు దేశాలు పరస్పరంగా వివాదాలు పరిష్కరించుటకు ప్రయత్నం చేశాయి. అయినప్పటికి పాకిస్తాన్ భారతదేశానికి వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని పోషిస్తుంది. అటు ఉగ్రవాద చర్యలు కూడా చేపడుతూ ఉంది. దానివలన మంతనాల ప్రయత్నాలన్ని విఫలమవుతున్నాయి.

**భారతదేశం-చైనా :** భారత-చైనా దేశాల వివాదాలు రెండు సమస్యలతో ముడిపడి ఉన్నాయి. (1) సరిహద్దు సమస్య (2) టిబెట్ హోదా. భారత-చైనాల మధ్య ఏదైతే సరిహద్దు వివాదం ఉందో అది అక్సాయి చైనా మక్‌మోహన్ రేఖ ప్రాంతానికి సంబంధించింది. అక్సాయి చైనా మరియు మక్‌మోహన్ రేఖ దక్షిణం వైపు ప్రదేశం (అరుణాచల్ ప్రదేశ్) ఇది చైనా భూభాగంలో ఉందని చైనా దావా చేయుచున్నది. మక్‌మోహన్ రేఖ ఇది అంతర్జాతీయ సరిహద్దు రేఖ. దీనిని చైనా అంగీకరించడంలేదు. ఈ సరిహద్దు వివాదం, మంతనాల ద్వారానే పరిష్కరించాలని భారతదేశం అనేక సార్లు ప్రయత్నం చేసింది. అయినప్పటికి వాటిలో ఎలాంటి సత్ఫలితాలు లభించలేదు. 1962లో చైనా భారతదేశంపై ఆక్రమణ చేసింది.

టిబెట్ సంప్రదాయ దృష్ట్యా ఒక స్వయంపాలిత ప్రదేశం. అయితే చైనా ఈ ప్రదేశంపై తన సైనిక నియంత్రణ నిరంతరంగా కొనసాగిస్తుండటంతో టిబెట్‌కు చెందిన దలైలామ భారతదేశంలో ఆశ్రయం పొందాడు. ఈ విషయం రెండు దేశాల మధ్య వివాదానికి కారణభూతమయింది.

చైనా-పాకిస్తాన్‌ల మధ్య స్నేహం, చైనా పాకిస్తాన్‌కు చేయుచున్న ఆయుధాల సరఫరా, క్షిపణాస్త్రాలు, అణ్వస్త్రాల సాంకేతిక పరిజ్ఞానం వలన భారత రక్షణకు ఉన్నటువంటి ముప్పు అధికంగా పెరుగుతూ ఉంది. అందువలన చైనా-పాకిస్తాన్‌ల మధ్య స్నేహం అలాగే భారతదేశం యొక్క ఇతర పొరుగు దేశాలలో పెరుగుతున్న చైనా యొక్క ప్రభావం ఇది భారతదేశానికి జాగ్రత్త పడే అంశంగా ఉంది. అలా ఉండి కూడా భారతదేశం చైనాతో సంబంధాలను మెరుగుపరిచే ప్రయత్నం ఎల్లప్పుడూ చేసింది. ఈ రెండు దేశాల మధ్యగల సరిహద్దు సమస్య చర్చల ద్వారా పరిష్కరించుకొనుటకై ఐక్యకార్యాచరణ సంఘాన్ని స్థాపించడం జరిగింది. చైనా, భారతదేశం రెండింటి ఆర్థికాభివృద్ధి వేగం పెరిగిన తర్వాత రెండింటి మధ్యలో వ్యాపార సంబంధాలు పటిష్టమగుట ప్రారంభమయింది. రెండింటి మధ్య ఆర్థిక, వ్యాపార సంబంధాలు మెరుగవడంతో రష్యా, చైనా, భారత్‌ల మధ్య జరిగిన చర్చల మూలంగా మెల్లమెల్లగా భారత-చైనా సంబంధాలు మెరుగుపడుతూ వచ్చాయి. వాటిలో సరిహద్దు సమస్య పరిష్కరించబడనప్పటికి అది కాస్త వెనుకబడింది. ఇతర రంగాలలోని సంబంధాలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.

## భారతదేశం - ఇతర పొరుగు దేశాలు

**అఫ్ఘనిస్తాన్ :** అఫ్ఘనిస్తాన్‌లో రాజకీయ అస్థిరత్వం ఎక్కువ ప్రమాణంలో ఉంది. తాలిబాన్ అనే ఉగ్రవాద సంస్థ అధికారం దానికి కారణభూతమైంది. అఫ్ఘనిస్తాన్‌లో శాంతి భద్రతల స్థిరత్వం తెచ్చుట, అక్కడి హింసాచారాలకు అడ్డుకట్ట వేయుట, ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని స్థాపించుట వంటి వాటి కోసం భారతదేశం అఫ్ఘనిస్తాన్‌కు సహాయం చేసింది. అలాగే యుద్ధం వలన నష్టపోయిన సమాచార సౌకర్యం తిరిగి కల్పించుట, రోడ్లనిర్మాణం, విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం రంగాలలో సహాయం, పాఠశాలలు, ఆరోగ్య సౌకర్యం, నీటి పారుదల ప్రణాళికలను ఏర్పాటు చేయుట వంటి అనేక క్షేత్రాలలో భారతదేశం అఫ్ఘనిస్తాన్‌కు సహాయం చేయుచున్నది.

**బంగ్లాదేశ్ :** నేటి బంగ్లాదేశ్ అనగా పూర్వపు తూర్పు పాకిస్తాన్. పాకిస్తాన్‌ను ఏర్పరచే సమయంలో పాకిస్తాన్ విభజన తూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌లుగా జరిగింది. పశ్చిమ పాకిస్తాన్, తూర్పు పాకిస్తాన్‌ల మధ్య భాషా పరమైన తేడాలు ఉండేవి. అలాగే ఇతర రాజకీయ వివాదాలు కూడా ఉండేవి. వాటి నుండి బంగ్లాదేశ్ విముక్తి ఉద్యమం ఉద్భవించింది. ఈ ఉద్యమంతో బంగ్లాదేశ్ పాకిస్తాన్ అధికారం నుండి విముక్తి పొందుటకు ముందడుగు వేసింది. బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో భారతదేశం బంగ్లాదేశ్‌కు సహాయం చేసింది. 1971లో బంగ్లాదేశ్ ఏర్పడింది. భారత-బంగ్లాదేశ్‌ల మధ్య నీటిపంపిణీకి సంబంధించిన, సరిహద్దు రేఖకు సంబంధించిన కొన్ని ఒప్పందాలు జరిగినందువలన వాటి వివాదాలు ముగిసి ప్రస్తుతం అవి వ్యాపార సంబంధాలు పెంపొందించుకొనుట ప్రారంభించాయి.

**శ్రీలంక :** శ్రీలంక ఇది మన పొరుగు దేశం. దీనితో భారతదేశం స్నేహపూర్వక సంబంధాలు కల్గి ఉంది. శ్రీలంకలోని తమిళ ప్రజలు శ్రీలంక ప్రభుత్వానికి మధ్య ఘర్షణల వలన 1985 తర్వాత శ్రీలంకలో రాజకీయ అస్థిరత్వం ఏర్పడింది. ఆ సమయంలో శ్రీలంక ప్రభుత్వానికి సహాయంగా భారతదేశం శాంతిసేనను పంపించింది. సముద్ర ప్రాంత రక్షణ దృష్ట్యా శ్రీలంకతో ఉన్న స్నేహ సంబంధాలు ప్రాముఖ్యమైనవి.

**నేపాల్ :** నేపాల్, భూటాన్ నాలుగు వైపుల పర్వతాలతో ఆవరించిన దేశాలుగా ఉన్నాయి. వీటి సరిహద్దులు భారత-చైనాతో కలిసి ఉన్నాయి. భారత-నేపాల్ దేశాల స్నేహపూర్వక సంబంధాలకు పునాది 1950 సంవత్సరంలో జరిగిన భారత-నేపాల్ మైత్రి ఒప్పందాలతో ఏర్పడింది. ఈ ఒప్పందం వల్ల నేపాల్ పౌరులకు భారతదేశంలో సహజ ప్రవేశమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగం, ఇతర పనులు చేయుటకు శాశ్వత అనుమతి లభించింది. నేపాల్‌లో రాజరికం ఉండేది. 1990 సం.లో నేపాల్ ప్రజాస్వామ్య దిశగా అడుగులు వేసింది. ఆర్థికాభివృద్ధి, ప్రాథమిక సౌకర్యాలు, ఆహార పదార్థాల అవసరం, వ్యాపారం కొరకు, విద్యుచ్ఛక్తి కొరకు నేపాల్ భారతదేశంపై ఆధారపడి ఉంది.

2015లో నేపాల్‌లో జరిగిన భూకంపం సమయంలో భారతదేశం నేపాల్‌కు సహాయం అందించింది.

**భూటాన్ :** భూటాన్ యొక్క రక్షణ బాధ్యత కూడా భారతదేశంపైన వుంది. భూటాన్‌లో నీటి వనరులు భారీగా ఉన్నాయి. ఈ నీటిని ఉపయోగించి అధిక ప్రమాణంలో విద్యుత్ ఉత్పత్తిని చేయు ప్రాజెక్టుకు భారతదేశం సహాయాన్ని అందించింది.

**మ్యాన్మార్ :** మ్యాన్మార్ ఇది భారతదేశానికి తూర్పు వైపు ఉన్నటువంటి ఆగ్నేయ ఆసియా దేశాలను భారతదేశంతో కలిపే ప్రవేశద్వారంగా ఉంది. ఈ ప్రాంతంలో అభివృద్ధి చెందుతున్నటువంటి రైలు మార్గాలు, రహదారుల ద్వారా దక్షిణ ఆసియా, మధ్య ఆసియా, ఆగ్నేయ ఆసియా ఒకదానితో ఒకటి కలపబడుతాయి. అందువలన ఈ ప్రదేశంలో వ్యాపారం, ఆర్థిక పరమైన ఇచ్చిపుచ్చుకోవడాలు పెరుగును. మ్యాన్మార్ నుండి భారతదేశానికి సహజ వాయువు దిగుమతి చేసుకోవచ్చు.

**మీకు తెలుసా?**

**మ్యాన్మార్ - ఆంగ్ సీ క్యూ :** మ్యాన్మార్‌లో సైనిక పరిపాలనకు వ్యతిరేకంగా దీర్ఘకాలంగా ఉద్యమం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఏర్పాటు చేసిన కీర్తి ఆంగ్ సీ క్యూకి దక్కుతుంది. ఆమెకు నోబెల్ శాంతి పురస్కారం దొరికింది.

**మాల్దీవులు :** భారత - మాల్దీవుల సంబంధాలు మొదటి నుండి స్నేహపూర్వకంగానే ఉన్నాయి. భారతదేశానికి దక్షిణంలో ఉన్నటువంటి చిన్న దేశాలు అనేక కారణాల వల్ల భారతదేశంపై ఆధారపడి ఉన్నాయి. 1981 నుండి ఈ రెండు దేశాలు వ్యాపార సంబంధాలు ఏర్పర్చుకొన్నాయి. ప్రాథమిక రంగంలో అభివృద్ధి, ఆరోగ్యం, సమాచారం వంటి రంగాలలో భారతదేశం మాల్దీవులకు అధిక ప్రమాణంలో సహాయాన్ని అందించింది. 2006 సంవత్సరం తర్వాత వీటి మధ్య రక్షణ రంగంలో కూడా సహాయాన్ని అందించుట మొదలయింది. భారతదేశం మాల్దీవుల రక్షణ వ్యవస్థను పటిష్టపరచుటకై సహాయం చేయుట మొదలు పెట్టింది. అంతరిక్ష సహకారం, చారిత్రక వస్తువుల రక్షణ, పర్యాటకం లాంటి రంగాలలో రెండు దేశాలు ఒప్పందం చేసుకొన్నాయి. అలాగే ఉగ్రవాదం లాంటి సమస్యపై పోరాడుటకు సహకరించుకొను నిర్ణయం తీసుకొన్నాయి.

## భారతదేశం - అమెరికా

భారతదేశం - అమెరికాలు ప్రజాస్వామ్య వ్యవస్థలు కలిగి ఉన్న బలమైన దేశాలు. అమెరికా మొదటి నుండి భారతదేశంతో అతి ముఖ్యమైన వ్యాపార భాగస్వామ్య దేశంగా ఉండెను. అనేక మంది భారత ప్రజలు విద్యా,

### దక్షిణ ఆసియా దేశాల ప్రాంతీయ సహకార సంస్థ - సార్క్

సార్క్ అనేది దక్షిణ ఆసియా దేశాలు 1985లో స్థాపించిన ప్రాంతీయ సహకార సంస్థ. దక్షిణ ఆసియా దేశాల మధ్య ఆర్థిక సహాయాన్ని ఏర్పాటు చేయుట వాటి ద్వారా సంపూర్ణ దక్షిణ ఆసియా అభివృద్ధి సాధించుట. ఇది ఈ సంస్థ యొక్క ఉద్దేశం. సార్క్ సంస్థ అనగా అన్ని దక్షిణ ఆసియా దేశాలు ఏకమై తమ ఒకే విధమైన సమస్యలను, ఒకే విధమైన ప్రయోజనాల గురించి చర్చించు ఒక వేదిక. పేదరిక నిర్మూలన, వ్యవసాయాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానంలో విప్లవం ఇవి దక్షిణ ఆసియా దేశాలలోని కొన్ని సమాన ప్రయోజనాంశాలు. దక్షిణ ఆసియా దేశాలు పరస్పరం వ్యాపారం చేసుకొనుటకు అధిక సులభతరమగుటకు సార్క్ వేదికగా కొన్ని ముఖ్యమైన ఒప్పందాలు చేసుకోవడం జరిగింది. దానిననుసరించి సంపూర్ణ దక్షిణ ఆసియాలో ఒక స్వేచ్ఛా వ్యాపార రంగాన్ని ఏర్పరచుకొను నిర్ణయం తీసుకోబడింది. దక్షిణ ఆసియా దేశాలు సమాన అభివృద్ధి కోసం దక్షిణ ఆసియా విశ్వవిద్యాలయం లాంటి సంస్థ, దక్షిణ ఆసియా స్వేచ్ఛా వ్యాపార రంగం లాంటి ఒప్పందాలు చేయాల్సి వచ్చింది.

* సార్క్ సంస్థను స్థాపన చేయుటకు వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటి? * సార్క్‌లో నేడు ఎన్ని సభ్య దేశాలు ఉన్నాయి?
* దక్షిణ ఆసియా దేశాల సమాన ప్రయోజనాంశాలు ఏవి?

ఉద్యోగాల నిమిత్తం అమెరికాకు వెళ్ళుచుండిరి. అక్కడ ఈ అనివాస భారతీయుల వల్ల అమెరికా, భారతదేశాల మధ్య సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక సంబంధాలు పెరుగుతూపోయాయి. ప్రచ్ఛన్నయుద్ధం తర్వాత భారతదేశం, అమెరికాల మధ్య రక్షణ విషయక సంబంధాలు ఎక్కువ ప్రమాణంలో పెరిగాయి. భారతదేశం స్వేచ్ఛా ఆర్థిక విధానమును స్వీకరించిన తర్వాత మెల్ల మెల్లగా భారతదేశ ఆర్థికాభివృద్ధి వేగం పుంజుకుంది. దీని పరిణామంగా భారత-అమెరికాల మధ్య వ్యాపార సంబంధాలు అధికంగా దృఢమౌతువచ్చాయి.

1998లో భారతదేశం అణుపరీక్షలు జరిపిన తర్వాత కొంత కాలం వరకు భారత అమెరికా సంబంధాలలో ఉద్రిక్తత నిర్మాణమైంది. దీని తర్వాత ఈ సంబంధాలను మెరుగు పరచాలని భారతదేశం, అమెరికాల మధ్య అనేక సార్లు చర్చలు జరపడం జరిగింది. అనేక సార్లు జరిపిన ఈ చర్చల ద్వారా భారతదేశం అణ్వస్త్రాలను బాధ్యతాయుతంగా ఉపయోగించగలదని అమెరికాకు విశ్వాసం కలిగింది. దీని తర్వాత భారత-అమెరికా సంబంధాలలో ఆమూలాగ్ర పరివర్తనం వచ్చింది. 2005లో జరిగిన రక్షణ సంబంధిత సహాయ ఒప్పందం, 2008లో జరిగిన అణుశక్తి సహకార ఒప్పందాలు ఇవి భారత-అమెరికా సంబంధాలలో ముఖ్యమైన దశ. గత 5 సంవత్సరాలలో భారత-అమెరికా దేశాల మధ్య దాదాపు అన్ని రంగాలలో సహకార సంబంధాలు ఏర్పడుతూ వచ్చాయి.

**మీకు తెలుసా?**

2005లో భారత-అమెరికాలలోని పట్టణ అణుసహాయ ఒప్పందాలు అప్పటి భారతదేశ ప్రధానమంత్రి డా. మన్‌మోహన్ సింగ్, అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్‌లు అనుమతించిరి. 2008లో అంతర్జాతీయ అణుశక్తి కమీషన్ (ప్రణాళిక సంస్థ) ఈ ఒప్పందానికి అనుమతినిచ్చింది. ఈ ఒప్పందం వలన భారతదేశం ఇతర దేశాల నుండి అణుశక్తి, సాంకేతిక పరిజ్ఞానమును పొందుటకు అవకాశం లభించింది.

## భారతదేశం - రష్యా

భారతదేశానికి సోవియట్ యూనియన్ నేటి రష్యాల మధ్య మొదటి నుండి స్నేహపూర్వక సంబంధాలుండెను. ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో 1971 సం.లో వీటిలో స్నేహపూరిత ఒప్పందాలు జరిగాయి. వీటి నుండి రక్షణ విషయంపై అలాగే ఆర్థిక, సాంకేతిక పరిజ్ఞాన సహకారంలో పెద్ద ఎత్తున ప్రోత్సాహం లభించింది. సోవియట్ యూనియన్ భారతదేశానికి పెద్ద ప్రమాణంలో ఆర్థిక, సైనిక సహాయం అందించింది.

సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం అయిన తర్వాత భారతదేశం రష్యాతో సంబంధాలు పెంచుకొనుటకు ప్రయత్నాలు చేసింది. ప్రారంభంలో రష్యాలో రాజకీయ, ఆర్థిక సమస్యల మూలంగా సంబంధాల మధ్య అంతగా మెరుగుదల జరగలేదు. 1996 తర్వాత భారత-రష్యాల మధ్య సంబంధాలు మెల్ల మెల్లగా మెరుగుపడినవి. సైనిక సామాగ్రి ఉత్పత్తి, ముడిచమురు ఉత్పత్తి లాంటి రంగాలలో భారత-రష్యాలు సంయుక్త ప్రణాళికలు ఏర్పర్చాయి.

## భారతదేశం - యూరప్ దేశాలు

యూరప్ దేశాలకు భారతదేశంతో వ్యాపార సంబంధాలు ఉన్నాయి. ముఖ్యంగా జర్మనీ, ఫ్రాన్స్ దేశాలు భారతదేశంలో సాంకేతిక రంగంలో అధిక ప్రమాణంలో పెట్టుబడులు పెట్టాయి. అంతేకాకుండా భారతదేశంకు ఆయుధాల తయారికి సాంకేతిక పరిజ్ఞానం యూరప్ దేశాల నుండి లభిస్తుంది. అయినప్పటికి ఇంజనీరింగ్, సమాచార సాంకేతిక పరిజ్ఞాన రంగాలలో భారతదేశం పెద్ద ఎగుమతిదారు దేశంగా ఉంది. స్వేచ్ఛాయుత వ్యాపారానికి ప్రాధాన్యత నివ్వడం ఈ రెండు దేశాల ముఖ్య ఉద్దేశం. అంతేకాక భారతదేశం, యూరప్ దేశాలు ఇతర అనేక విషయాలలో సహాయాన్ని అందించే పాత్ర నిర్వహిస్తున్నాయి. వాతావరణ మార్పు, స్వచ్ఛమైన శక్తి, రక్షణ ఉత్పత్తి, సైబర్ రక్షణ, పరిశోధనలు, రైల్వే వ్యవస్థాపన, విపత్తుల వ్యవస్థాపన, విమాన భద్రత, ఉగ్రవాదం వంటి విషయాలకు సంబంధించి సందర్భానుసారం అనేక ఒప్పందాలు చేసుకోవడం జరిగింది. భారతదేశాభివృద్ధి దృష్ట్యా ఈ సహకారం అత్యంత ముఖ్యమైనది.

**కనుక్కుందాం పద...**

- యూరోపియన్ యూనియన్ స్థాపన ఎప్పుడు జరిగింది?
- యూరప్ మార్కెట్లు, ద్రవ్యం గురించి తెల్సుకొని వివరాలు సేకరించుము.

## భారతదేశం - ఆఫ్రికా ఖండం

భారత-ఆఫ్రికా ఖండాల మధ్య సహకారం కొరకు భారతదేశం అర్థవంతమైన అడుగువేసింది. ఆఫ్రికాతో చాలా దగ్గరి సంబంధాలు కల్గి ఉండటం ఇరుదేశాల దృష్ట్యా లాభదాయకమని తీర్మానించుకున్నాయి. ఆఫ్రికాలోని అనేక దేశాలు వేగంగా ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నాయి. ఆఫ్రికాలోని యువతరం సర్వతోముఖాభివృద్ధి పొందుటకు తగిన సహకార సంసిద్ధతను భారతదేశం చూపింది. విద్య, నైపుణ్యాలు, ఆరోగ్యం, విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయం, పర్యాటన వంటి అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుటకు భారతదేశం ఆర్థిక సహాయాన్ని చేయుటకు, నిధులు అందించుటకు సంసిద్ధతను చూపింది. అయితే భారతదేశానికి గల విద్యుచ్ఛక్తి అవసరాన్ని ఆఫ్రికాలోని విద్యుచ్ఛక్తి పరంగా అభివృద్ధిని సాధించిన ఈజిప్టు, నైజీరియా, అంగోలా, సుడాన్ దేశాలు తీర్చగల్గుతాయి. ఆఫ్రికాతో సమానంగా వ్యాపారం పెంపొందించుకొనుటకు భారతదేశం ప్రయత్నం చేస్తూనే ఉంది.

2015లో జరిగిన భారత-ఆఫ్రికా శిఖరాగ్ర సమావేశంలో ఆఫ్రికాలోని మొత్తం 54 దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశంలో అనేక ప్రపంచ సమస్యలపై చర్చలు జరిపారు. ఉదా: వాతావరణంలో మార్పు, ఉగ్రవాదం, సముద్ర దోపిడిదారులు మొదలగునవి.

## భారతదేశం మరియు ఇండో-పసిఫిక్

ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ముఖ్యంగా జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఆగ్నేయ ఆసియా దేశాలు ఉన్నాయి. ఈ అన్ని దేశాలతో భారతదేశానికి సన్నిహిత ఆర్థిక, వ్యాపార సంబంధాలు ఉన్నాయి. అక్కడి అనేక కంపనీలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టినాయి. భారత-ఆస్ట్రేలియా దేశాలలో సామాజిక రక్షణ, నేరస్తుల అప్పగింత, మాదక ద్రవ్యాలు దొంగతనానికి వ్యతిరేకంగా ఉద్యమం, పర్యటన, కళా సంస్కృతి వంటి రంగాలలో వివిధ ఒప్పందాలు చేసుకొనుట జరిగింది. అయితే ప్రాథమిక సౌకర్యాలు, ఆర్థిక సహాయం, భద్రత, సాంకేతిక పరిజ్ఞానం, అణుశక్తి, రైల్వే వంటి అనేక రంగాల అభివృద్ధికై జపాన్ భారతదేశానికి సహకారాన్ని అందిస్తుంది. భారతదేశంలో సముద్ర ప్రాంత అభివృద్ధి కొరకు, రక్షణ కొరకు, ఆర్థిక, సాంకేతిక సహాయం అందించుటకు జపాన్ అంగీకరించింది. ఇరు దేశాల తీర రక్షణ దళం, నౌకాదళం మధ్య సంయుక్త అభ్యాసం జరుగుతూ ఉంది.

## భారతదేశం - ఆగ్నేయ ఆసియా

ఇండోనేషియా, మలేషియా, సింగపూర్, ఫిలిప్పీన్స్, థాయిలాండ్, మ్యాన్మార్, వియత్నాం, లాఓస్, కంబోడియా, బ్రునేయి వంటి ఆగ్నేయ ఆసియాలోని దేశాలు భారతదేశంతో మొదటి నుండి సఖ్యమైన సంబంధాలు కలిగి ఉన్నాయి. 1991 తర్వాత భారతదేశం తన ఆర్థిక విధానాన్ని మార్చుకొని స్వేచ్ఛా ఆర్థిక వ్యవస్థను స్వీకరించింది. తర్వాత ఆగ్నేయా ఆసియా దేశాలతో గల వ్యాపార సంబంధాలలో అధికంగా పెరుగుదల జరిగింది. ఆగ్నేయ ఆసియా దేశాలతో వ్యాపారమును పెంపొందించుకొను విధానంను 'తూర్పుకు చూడు' (Look East) అని గుర్తించబడింది. 2014 సంవత్సరం తర్వాత ఈ విధానం మిక్కిలి కార్యరూపం దాల్చింది. 'కృత్యం చేయుము' (Act East) అని ఈ విధానంను ప్రస్తుతం గుర్తించుట జరిగింది.

**భారతదేశం - పశ్చిమ ఆసియా :** పశ్చిమ ఆసియాలోని దేశాలు ముఖ్యంగా చమురు, సహజ వాయువులను సమకూర్చే దేశాలు. భారతదేశం పశ్చిమ ఆసియా దేశాలతో సాంప్రదాయిక సంబంధాలు ఉన్నాయి. భారతదేశం పశ్చిమ ఆసియా దేశాల నుండి లభ్యమయ్యే చమురుపై ఆధారపడి ఉంది. ఇరాన్, బహారీన్, కువైట్, సౌదీ అరేబియా, సంయుక్త అరబ్ అమిరాతీ (యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్) వంటి దేశాల నుండి భారతదేశం చమురును దిగుమతి చేసుకుంటుంది. అయితే వ్యవసాయం కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానము మనకు ఇజ్రాయిల్ అనే దేశం నుండి లభిస్తుంది. అదే విధంగా రక్షణ సంబంధిత ఆధునిక సామాగ్రి కూడా ఇజ్రాయిల్ నుండి లభిస్తుంది. దానితోబాటు వృత్తి ఉద్యోగాల నిమిత్తం అనేక మంది భారతీయులు అక్కడ నివసిస్తున్నారు. మన ఆర్థిక వ్యవస్థలో వారి తోడ్పాటు కూడా చాలా ముఖ్యమైనది.

అన్ని దేశాలతో స్నేహపూర్వక సంబంధాలు కలిగి యుండుట తనతోబాటు ఇతర దేశాలు కూడా అభివృద్ధి పొందుటకు ఒకరి కొకరు సహాయం చేసుకొనుట అనునది భారతదేశ విదేశాంగ విధానంలోని ముఖ్య ఉద్దేశం.

భారతదేశం మరియు ప్రపంచంలోని ముఖ్యమైన దేశాల మధ్య గల సంబంధాల గురించి క్లుప్తంగా ఇక్కడ మనం పునర్విమర్శన చేసుకున్నాం. రాబోవు పాఠంలో మనం కొన్ని ముఖ్యమైన అంతర్జాతీయ లేదా ప్రపంచ సమస్యల గురించి అధ్యయనం చేయబోతున్నాం.



## అభ్యాసం

**1. ఇచ్చిన పర్యాయాలనుండి సరియైన పర్యాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.**

(1) భారతదేశానికి అంతర్జాతీయ సరిహద్దులు తెరచి ఉంచే దేశం .......................

(అ) పాకిస్తాన్ (ఆ) బంగ్లాదేశ్

(ఇ) నేపాల్ (ఈ) మ్యాన్మార్

(2) భారతదేశంతో ఉద్రిక్తకరమైన సంబంధాలు గల దేశాలు ......

(అ) పాకిస్తాన్ - చైనా

(ఆ) నేపాన్ - భూటాన్

(ఇ) మ్యాన్మార్ - మాల్దీవులు

(ఈ) అఫ్ఘనిస్తాన్ - అమెరికా

(3) భారత-పాకిస్తాన్ దేశాల సంబంధాలపై ప్రభావాన్ని చూపే అంశం ..................

(అ) రెండు దేశాల ప్రాపంచిక దృష్టికోణంలో భేదం.

(ఆ) కాశ్మీర్ సమస్య.

(ఇ) అణ్వస్త్రాల విషయంలో వివాదాలు.

(ఈ) పై అన్ని సమస్యలు

**2. కింది ఉల్లేఖనాల తప్పొప్పులను గుర్తించి సరియైన కారణాలను స్పష్టంగా రాయండి.**

(1) దక్షిణ ఆసియా దేశాల మధ్య భారతదేశ స్థానం ముఖ్యమైనదిగా ఉంది.

(2) భారత-చైనా సంబంధాలు స్నేహపూర్వకంగా ఉన్నాయి.

(3) శ్రీలంక ప్రభుత్వానికి సహాయంగా భారతదేశం శాంతిసేనను పంపించింది.

**3. ఇచ్చిన సూచనానుసారంగా కృత్యం చేయుము.**

1. కింది పట్టికను పూర్తి చేయండి.

| క్ర. | జరిగిన ఒప్పందాలు/ఇచ్చిపుచ్చుకోవడాలు | సంబంధిత దేశాలు |
|---|---|---|
| 1. | ........................................ | భారతదేశం-పాకిస్తాన్ |
| 2. | మక్‌మోహన్ రేఖ | .............. |
| 3. | ........................................ | భారతదేశం-బంగ్లాదేశ్ |
| 4. | సహజ వాయువు దిగుమతి | .............. |
| 5. | ........................................ | భారతదేశం-అమెరికా |
| 6. | ప్రాథమిక రంగాల అభివృద్ధి, సమాచారాలు, ఆరోగ్యం | .............. |
| 7. | ........................................ | భారతదేశం-ఆఫ్రికా |

**4. లఘుటీక రాయండి.**

(1) సిమ్లా ఒప్పందం (2) భారతదేశం-నేపాల్‌ల స్నేహ ఒప్పందం

(3) మాక్‌మోహన్ రేఖ (4) భారతదేశం-అఫ్ఘనిస్తాన్‌ల సంబంధం

**5. కింది ప్రశ్నలకు క్లుప్తంగా జవాబులు రాయండి.**

(1) భారత-అమెరికాలు సహకార సంబంధాలు ఏర్పరచుకొనుటకు గల నేపథ్యాన్ని విశదీకరించుము.

(2) పొరుగు దేశాలలో ప్రజాస్వామ్యంను ఏర్పర్చుటకు భారతదేశం చేసిన ప్రయత్నాల గురించి ఉదాహరణలతో కూడిన వివరాలు రాయండి.

(3) దక్షిణ ఆసియా దేశాల ప్రాంతీయ సహకార సంస్థ ఏయే పనులు చేస్తున్నది?

**6. మీ అభిప్రాయం రాయండి.**

(1) భారత-పాకిస్తాన్‌ల ఉద్రిక్తత తగ్గించుట కొరకు మీరు ఏయే ఉపాయాలు సూచిస్తారు?

(2) 'భారతదేశంతో పొరుగు దేశాల సంబంధాలు ఉద్రిక్త కరంగా ఉండటంతో అంతర్గత అభివృద్ధి సాధించుటకు అవరోధాలు ఏర్పడుతాయి' ఈ అంశంతో మీరు ఏకీభవిస్తారా? సరైన కారణాన్ని స్పష్టం చేయండి.

(3) 'భారతదేశానికి అమెరికాతో ఉన్న దృఢ సంబంధాలు భారతదేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయి' అని మీకు అనిపిస్తుందా? సరైన కారణాలతో స్పష్టం చేయుము.

**ఉపక్రమం**

(1) రాష్ట్రపతి, ప్రధానమంత్రి వీరి విదేశాంగ పర్యటన వివరాలు సేకరించండి.

(2) వివిధ దేశాల 'యూత్ ఎక్స్చేంజ్' కార్యక్రమాల వివరాలు సేకరించండి.

# 6 అంతర్జాతీయ సమస్యలు

**పదండి, కొంచెం పునఃపఠనం చేద్దాం!**

గత పాఠాలలో మనం అంతర్జాతీయ వ్యవస్థలలోని సార్వభౌమ దేశాలు, భారతదేశ విదేశాంగ విధానం, భారతదేశ రక్షణ వ్యవస్థల గురించి అధ్యయనం చేశాం. ఐక్యరాజ్యసమితి అను అంతర్జాతీయ సంస్థ ఉద్దేశాలను అభ్యసించాం. ఈ పాఠంలో మనం ఇప్పుడు కొన్ని ముఖ్య అంతర్జాతీయ సమస్యల గురించి అధ్యయనం చేయబోతున్నాం. కొన్ని సమస్యలు కేవలం ఒకే దేశానికి చెందినవై ఉండకపోవచ్చు. దీని పరిణామం అనేక దేశాలపై, కొన్ని రోజుల తర్వాత ప్రపంచంలోని అన్ని దేశాలపై పడుతుంది. ప్రపంచాన్నంతా భయభ్రాంతులకు గురిచేయు ఈ సమస్యను 'అంతర్జాతీయ సమస్య' అందురు. అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించుటకు అన్ని దేశాలు ఐకమత్యంతో ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. మానవ హక్కులు, పర్యావరణం, ఉగ్రవాదాలకు సంబంధించిన సమస్యలను ఈ పాఠంలో మనం నేర్చుకోబోతున్నాం. శరణార్థుల (కాందిశీకుల) సమస్య ప్రస్తుతం అంతర్జాతీయ సమస్యగా రూపుదాల్చింది. అందువల్ల ఈ విషయం గురించి మనం ఆలోచించాల్సి ఉంది.

**మానవ హక్కులు :** మానవ హక్కుల భావన ఆవిర్భావం సహజ సిద్ధ హక్కుల భావన నుండి ఆవిర్భవించిందనిపిస్తుంది. సహజ సిద్ధ హక్కు అనగా మనిషి పుట్టుకతో సహజ సిద్ధంగా ఏ హక్కులనైతే పొందుతాడో ఆ హక్కులు. అయితే మానవ హక్కులు అనగా మనిషి తను సమాజంలో ఒక భాగంగా జీవించడానికి అవసరమైన హక్కులు. అమెరికా, ఫ్రెంచి విప్లవాల కాలంలో స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం వంటి మానవ హక్కులను ప్రోత్సహించడం జరిగింది. ఈ హక్కులను సఫలం చేయడానికి ప్రజాస్వామ్య ప్రభుత్వ పద్ధతి యొక్క ఆవశ్యకత ఉందనే ఆలోచనకు పూర్తి బలం చేకూరింది. దీని తర్వాత కాలంలో యూరప్‌లో అనేక దేశాలు ప్రజాస్వామ్య పరిపాలన పద్ధతిని, సంవిధానమును స్వీకరించాయి. దీని వల్ల ప్రభుత్వ అధికారాలకు పరిమితులు ఏర్పడినవి. పౌరహక్కులను సంరక్షించుట ప్రభుత్వ ముఖ్య భాద్యతగా అంగీకరించడమైంది.

**అంతర్జాతీయ వ్యవహారంలో మానవ హక్కుల భావన యొక్క ఆవిర్భావం :** ఐక్యరాజ్యసమితి స్థాపన జరిగిన తర్వాత ప్రపంచ మానవ హక్కుల ప్రకటన పత్రం తయారు చేయడం జరిగింది. 10 డిశంబర్ 1948లో ఐక్యరాజ్యసమితి యొక్క సాధారణసభలో ఈ ప్రకటన పత్రాన్ని మెజార్టీతో ఆమోదించడం జరిగింది. దీని తర్వాత 1966లో పౌరుల, రాజకీయ హక్కుల యొక్క అంతర్జాతీయ ఒప్పందం, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కుల యొక్క ఒప్పందం ఈ రెండు ఒప్పందాలను ఐక్యరాజ్యసమితిలోని సాధారణసభ అంగీకరించింది. ఈ రెండు ఒప్పందాలు అంతర్జాతీయ శాసనాలలో భాగంగా ఉన్నాయి. ఈ ఒప్పందాలను అమలు పర్చుటకు సభ్యదేశాలు కట్టుబడి ఉండాలి.

> మానవ హక్కులలో జీవించే హక్కు, ఆహార, వస్త్ర, నివాస, విద్యా, ఆరోగ్యం వంటివి ముఖ్యమైన హక్కులుగా పేర్కొనడమైంది. ఇవి ప్రాథమిక హక్కులు. ఈ హక్కులు అందరు పొందే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుంది.

ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో మానవ హక్కుల యొక్క సమస్య ఐక్యరాజ్యసమితి యందలి సాధారణసభలో అనేక సార్లు ప్రస్తావించడం జరిగింది. ఆఫ్రికాలో వర్ణభేదం అనేది మానవ హక్కులకు వ్యతిరేకంగా ఉండడం వల్ల వర్ణవివక్ష రాజ్యాలను బహిష్కరించే నిర్ణయం తీసుకోవడమైనది. వలసలకు స్వేచ్ఛ, ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చేయుట వాటిలో కొన్ని ఉదాహరణలుగా చెప్పుకోవచ్చు.

ఆధునిక కాలంలో జాతి వివాదాలు, సరిహద్దు వివాదాలు, ఉగ్రవాదం వంటి సమస్యల వలన మానవ హక్కులకు పెద్ద ప్రమాణంలో ఆటంకాలు కలుగుతున్నాయి. ఇవే కాకుండా అనేక ప్రపంచపరమైన సమస్యలు ఉదా- అంటు వ్యాధులు, పర్యావరణానికి గల ప్రమాదం, ప్రకృతి వైపరీత్యాల వంటి వాటి ద్వారా మానవ హక్కుల యొక్క భావన ప్రస్తుతం అధికంగా వ్యాప్తి చెందింది. పర్యావరణ

పరిరక్షణ, శాశ్వత వికాసం వీటిని మానవ హక్కులలో పొందు పర్చడం జరిగింది.



**మీకు తెలుసా?**

మానవ హక్కుల ప్రకటనా పత్రంలో మొత్తం 30 ప్రకరణలు ఉన్నాయి. ఈ ప్రకటనా పత్రంలో పౌరుల స్వేచ్ఛకు సంబంధించిన ప్రకరణలు ఉన్నాయి. అదే విధంగా ఉపాధి హక్కు, సమాన పనికి సమాన వేతనం ఇలాంటి ఆర్థిక హక్కుకు సంబంధించిన చట్టాలు కూడా ఉన్నాయి. అన్ని సభ్య దేశాలు తమ పౌరులకు మానవ హక్కులు కల్పించవలసి ఉంటుంది. మానవ హక్కుల ప్రకటనా పత్రం వలెనే బాలల హక్కుల ప్రకటనా పత్రం 20 నవంబర్ 1959 రోజున ప్రకటించడం చరిగింది.

**మానవ హక్కులు - భారతదేశం :** భారత సంవిధానంలో మానవ హక్కులకు ప్రాథమిక హక్కుల స్థానం ఇవ్వడం జరిగింది. సంవిధానంలోని ప్రాథమిక హక్కులతో పాటు బడుగు వర్గాల, మహిళల, అల్పసంఖ్యాకుల సంరక్షణ బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. 1993లో మానవ హక్కుల సంరక్షణ చట్టాలను చేయుట జరిగింది. ఈ చట్టాల ననుసరించి 'జాతీయ మానవ హక్కుల కమీషన్' మరియు 'రాష్ట్ర మానవ హక్కుల కమీషన్' లను స్థాపించడం జరిగింది. మానవ హక్కులకు భంగం వాటిల్లితే దానికి సంబంధించిన ఫిర్యాదుపై విచారణ జరిపి దానిపై తగిన చర్యలు తీసుకొనుట ఇది మానవ హక్కుల కమీషన్ బాధ్యత.



**చేసి చూడండి.**

ఇక్కడ కొన్ని సమస్యలు ఇవ్వబడ్డాయి. వాటిని జాతీయ, అంతర్జాతీయ ఇలా రెండు భాగాలుగా వర్గీకరించండి.

- బడుగు వర్గాల సాధికారత
- సార్వజనిక అపరిశుభ్రత
- ఉగ్రవాదం
- మానవ హక్కుల భంగం
- ఆర్థిక వ్యవస్థ ప్రైవేటీకరణ
- పేదరికం, నిరక్షరాస్యత
- సార్వజనిక రవాణా స్తంభన
- ఓజోన్ పొర పలుచబడుట
- అంతర్గత వేర్పాటు వాదం

**చెప్పుకోండి చూద్దాం!**

భారతదేశ ప్రస్తుత మానవ హక్కుల కమీషన్ అధ్యక్షులు ఎవరు?

**పర్యావరణం :** ప్రస్తుత కాలంలో మానవ హక్కుల భావన అధిక వ్యాప్తి చెందినందున సురక్షిత పర్యావరణం అనేది ఒక ముఖ్యమైన మానవ హక్కుగా గుర్తించడం జరిగింది. అంతర్జాతీయ స్థాయిలో పర్యావరణ సంరక్షణ గురించి తెల్సుకొనుట, దాని యొక్క ఆవశ్యకత గురించి 1970లో ప్రస్తావించడం జరిగింది. పెద్ద ఎత్తున జరుగుతున్న పారిశ్రామికీకరణ, పెరుగుతూ పోతున్న విద్యుచ్ఛక్తి అవసరాల వలన పర్యావరణమునకు ముప్పు వాటిల్లుతుందని పర్యావరణ అధ్యయన నిపుణులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచిరి. ఆ కార్యకర్తలు 22 ఏప్రిల్ 1970లో మొట్టమొదట వసుంధర దినోత్సవాన్ని జరిపారు. పొలాలలో అధిక ప్రమాణంలో ఉపయోగించే రసాయన ఎరువులు, కీటకనాశకాలు, వాహనాల ద్వారా ఏర్పడే ధ్వని కాలుష్యం, అణుశక్తి రియాక్టర్ల నుండి వెలువడే కిరణాల సముదాయం, ఇంధనం లీకేజియే కాక రసాయనిక వాయువుల వ్యర్థాల వలన పర్యావరణం అసురిక్షతమై వివిధ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ అవగాహన నుండి పర్యావరణ పరిరక్షణ సమస్య అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది.

1990 తర్వాత ప్రపంచీకరణ అలలు వచ్చిన తర్వాత దేశాల పరస్పరావలంబనం పెరిగింది. దీని వలన పర్యావరణ సమస్యను పరిష్కరించడానికి దేశాలన్ని పరస్పరం సహకరించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనావుంది. వాతావరణం కలుషితం కావడం వల్ల ఇంధన, వాయువుల లీకేజి వలన పర్యావరణానికి ఏర్పడుతున్న ప్రమాదం కేవలం ఒక దేశానికే పరిమితం కాదు. అలాగే దాని పరిణామం దీర్ఘకాలంగా ఉంటుంది. అందువలన ఈ పరిణామాలపై నివారణోపాయాలు చేయడానికి దేశాలన్నీ ఒక్కటిగా చేరి సహాయ సహకారాలతో

వ్యవహరించవలసిన ఆవశ్యకత ఉంది.

మొక్కలు, ప్రాణుల యొక్క సంతతి అంతరించుట, భూసారం తగ్గిపోవుట, నీటి ఎద్దడి, అతివృష్టి-అనావృష్టి, ఉష్ణోగ్రత పెరుగుట, నదులు, చెరువులు ఎండిపోవుట, నదులు, సముద్రాల కాలుష్యం, కొత్త వ్యాధులు ఏర్పడుట, ఆమ్ల వర్షాలు కురియుట, ఓజోన్ పొర పలుచబడుట మొదలగునవి పర్యావరణ సమస్యలకు దృశ్య పరిణామాలుగా ఉన్నాయి. వీటిలో కొన్ని పరిణామాలు అవి ప్రత్యేకమైన దేశాల వరకే పరిమితం అయినప్పటికీ వీటి యొక్క దీర్ఘకాలీన పరిణామాల వల్ల ఈ సమస్యలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించబడితే, మరికొన్ని సమస్యలు ప్రధానంగా ప్రపంచ స్వరూపమైనవిగా ఉంటాయి.



పర్యావరణ పరిరక్షణ : ఒక తరం నుండి మరో తరం వరకు

**చేసి చూడండి.**

✻ కొన్ని ప్రత్యేకమైన దేశాలకు పరిమితమైనటు వంటి సమస్య ప్రపంచవ్యాప్తమైన సమస్యగా ఏర్పరచున టు వంటి పర్యావరణ సమస్యకు ఉదాహరణలిమ్ము.

**చేసి చూడండి.**

అంతర్జాలం (ఇంటర్‌నెట్) సహాయంతో ప్యారిస్ సమావేశం గురించిన వివరాలను సేకరించి, కింది అంశాల ఆధారంగా వివరాలను క్రోడీకరించుము.

✻ పాల్గొన్న దేశాల సంఖ్య

✻ చర్చించిన విషయాలు

✻ భారతదేశం ప్రస్తావించిన అంశాలు

## స్టాక్‌హోమ్ నుండి ప్యారిస్ సమావేశము

అంతర్జాతీయ స్థాయిలో పర్యావరణ విషయానికి సంబంధించిన తాత్కాలిక, దీర్ఘకాలిక సమస్యల విషయంపై చర్చలు జరుపుటకు, వానిపై తగిన ఉపాయాలు కనుగొనుటకు స్టాక్ హోమ్ వద్ద 5 నుండి 16 జూన్ 1972 ఈ కాల వ్యవధిలో ఐక్యరాజ్యసమితి మానవ పర్యావరణ విషయంపై సమావేశమును ఏర్పరచుట జరిగింది.

- ఈ సమావేశంలో కాలుష్య నివారణకై సహకరించుకొనుట అనేది అన్ని దేశాల బాధ్యత అనే అంశానికి ప్రాధాన్యతనివ్వడం జరిగింది.
- అభివృద్ధి చెందిన దేశాలు పర్యావరణ సమస్యకు అధిక ప్రమాణంలో కారణభూతాలని వాటిని నిర్మూలించే బాధ్యత కూడా ఆ దేశాలు తీసుకోవాలని అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రస్తావిస్తున్నాయి. నేటికి అభివృద్ధి చెందుతున్న దేశాలు ఆ పాత్రనే పోషిస్తున్నాయి.
- ఈ సమావేశంలో పర్యావరణ కొరకు పని చేసే ప్రభుత్వేతర సంస్థలు హాజరయినాయి. ఇది ఈ సమావేశం యొక్క మరొక విశిష్టత.
- ఈ సమావేశంలో ప్రపంచాల సమైక్య సంపద యొక్క సంరక్షణ విషయంపై ప్రస్తావించడమైనది. ఈ సాధనాలను సంరక్షించే బాధ్యత అన్ని దేశాలపై ఉంటుందనే అంశంపై ఏకాభిప్రాయం కుదిరింది.
- ఈ సమావేశం తర్వాత ఐక్యరాజ్యసమితి 'ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం' ఏర్పాటు చేసింది.
- ఈ సమావేశం తర్వాత అనేక అంతర్జాతీయ పర్యావరణానికి సంబంధించిన ఒప్పందాలు జరిగాయి. పర్యావరణ సంరక్షణ సంబంధిత నియమాలు తయారైనాయి. అంతర్జాతీయ అలాగే జాతీయ స్థాయిలో పర్యావరణ విషయంపై పెద్ద ఎత్తున ఉద్యమాలు మొదలైనాయి. పర్యావరణ విషయంపై అంతర్జాతీయ సమావేశంలో నిర్ణయ ప్రక్రియలో ప్రభుత్వేతర సంస్థలు పాల్గొనుట పెరిగింది.
- దీని తర్వాత దశ అనగా 1992లో 'రియో'లో జరిగిన పర్యావరణ సమావేశం. ఈ సమావేశంలో 'శాశ్వత వికాసం' అనే భావనకు ప్రాధాన్యతనివ్వడం జరిగింది. జీవ వైవిధ్యం, హరితగృహ వాయువుల ద్వారా సంభవించే వాతావరణంలోని మార్పులు, అడవుల పరిరక్షణ మొదలైన విషయాలపై వివిధ ఒప్పందాలు జరిగాయి.

1997లో క్యోటోలో ఏర్పరిచిన సమావేశంలో అభివృద్ధి చెందిన దేశాలు వాతావరణ మార్పులను అరికట్టుట కోసం పరిమితులు విధించింది. ఈ పరిమితులు 15 సంవత్సరాల వరకు అమలులో ఉంటాయి.

ఆ తర్వాత నవంబర్ 2015లో ప్యారిస్‌లో వాతావరణ మార్పుల విషయంపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అన్ని దేశాలు వాతావరణ మార్పులను అరికట్టుటకు, ఉష్ణోగ్రత పెరుగుదలను అరికట్టుటకు పరస్పర సహకారంతో ప్రయత్నిస్తూ అభివృద్ధి చెందుతున్న దేశాలకు వాటికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించుటకు అభివృద్ధి చెందిన దేశాలు సహాయం చేయాలనే నివేదన ఈ సమావేశంలో చేయడం జరిగింది.



**మీకు తెలుసా?**

మహాసముద్రాలు, లోతైన సముద్ర తలాలు, వాతావరణం, బాహ్య ఆకాశం, జన్యు వనరుల సంపద ఇవి ప్రపంచ వనరుల సంపదలో ఉన్నాయి. ఈ సంపద ప్రపంచంలోని అన్ని దేశాలకు చెందినది కావున అన్ని దేశాలు దీనిని కాపాడుకొనవలసి ఉంటుంది.

**ఉగ్రవాదం :** ఇది ప్రస్తుతకాలంలో ఒక పెద్ద సమస్యగా ఉంది. ప్రపంచంలోని అన్ని దేశాలు ఈ సమస్యను ఎదుర్కోవలసి వస్తుంది. ప్రపంచంలో ఏ దేశమైన కేవలం స్వశక్తితో ఉగ్రవాదంను ఎదుర్కొనుటకు అసమర్థంగా ఉంది. అందుకే ఉగ్రవాదం అనేది ఒక ప్రపంచ సమస్యగా పరిగణించబడుతుంది.

**ఉగ్రవాదం అంటే ఏమిటి?**

రాజకీయ లక్ష్యాలను సాధించుటకు సర్వసాధారణ, నిరపరాధ పౌర వ్యవస్థలకు వ్యతిరేకంగా హింసను కలిగించుట, లేదా అలాంటి బెదిరింపులు చేయుట, దాని ద్వారా సమాజంలో భయభ్రాంతులను వ్యాపింపజేయుటను 'ఉగ్రవాదం' అని అంటారు. ఉగ్రవాదం అనునది సామూహికంగా ప్రణాళికాబద్ధమైన పద్ధతితో చేయబడు హింస.

ఉగ్రవాదం అంతర్జాతీయ రాజకీయాలపై దీర్ఘకాల పరిణామాలను కలిగించింది. గడచిన రెండు దశాబ్దాలలో వివిధ దేశాల మధ్య ఉగ్రవాద సంఘర్షణలు తీవ్రమయినట్లు కనిపిస్తుంది. ఉగ్రవాద సంఘర్షణలు సాంప్రదాయిక యుద్ధం కన్నా భిన్నంగా ఉంటాయి. సాంప్రదాయిక యుద్ధాలు ఇవి రెండు అంతకంటే ఎక్కువ సార్వభౌమ దేశాల మధ్య జరిగే యుద్ధం. ఇలాంటి యుద్ధాలలో ముఖ్యంగా దేశాల భౌగోళిక సరిహద్దు రక్షణకు ప్రాముఖ్యత ఉంటుంది. అనగా జాతీయ రక్షణ భౌగోళిక సరిహద్దులతో ముడిపడి ఉంటుంది. అయితే ఉగ్రవాద ముఠాలు ప్రపంచంలోని ఏ మూలనుంచైనా ఏ ప్రదేశం లోనైనా హింసాత్మక చర్యలు చేపట్టవచ్చు. ఉగ్రవాద దాడుల ఉద్దేశం భౌగోళిక సరిహద్దులకు ప్రమాదం కల్గించుటగాక, దేశంలోని ప్రభుత్వాన్ని సవాలు చేయడం, లేక పరిపాలనా అస్తిత్వాన్ని తిరస్కరించుటగా ఉంటాయి. అనగా పెరుగుతున్న ఉగ్రవాదం వలన దేశం యొక్క బాహ్య రక్షణతో బాటు అంతర్గత రక్షణకు కూడా ప్రమాదం ఏర్పడుతుంది.

ఉగ్రవాదులను నియంత్రించడానికి వివిధ దేశాల యొక్క రక్షణ వ్యవస్థలు పరస్పర సహాయ సహకారాలను అందించుకొనుట అవసరమైంది.

**కనుక్కోండి చూద్దాం!**

* సిరియా దేశంలోని చాలా మంది ప్రజలు నిరాశ్రయులు (శరణార్థులు) ఎందుకు అవుతున్నారు?
* ప్రపంచంలో ఇంకా ఏ దేశం నుండి శరణార్థుల సమూహాలు వస్తున్నాయి?

**శరణార్థుల సమస్యలు :** ఏ వ్యక్తులకైతే అయిష్టంగా లేదా బలవంతంగానైనా తమ మాతృభూమిని వదలి పెట్టాల్సి వస్తుందో అప్పుడు వారు ఆశ్రయం పొందడానికి లేదా రక్షణ కోసం వేరొక దేశానికి వెళ్ళాల్సి వస్తుంది. అలా వచ్చిన ప్రజలను 'శరణార్థులు'గా పిలుస్తారు. ప్రత్యేక జాతి, మతం కల్గి ఉన్న ప్రజలను వేధించుట, లేదా వారిని వెళ్ళగొట్టుట, యుద్ధం లేదా విపత్తుల మూలంగా తమ దేశాలను త్యజించాల్సి వచ్చుట ఇలాంటి కారణాల వలన ప్రజలు నిరాశ్రయులవుతారు. ఇలాంటి పరిస్థితులలో తమ దేశాన్ని వదలి ఇతర దేశాలలో ఆశ్రయం పొందే సమయం వస్తుంది.

రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు జర్మనీలో 'జ్యూ' ప్రజలు వేధింపులను ఎదుర్కొన్నారు. వారి పౌరసత్వం, సంపదను బలవంతంగా లాక్కున్నారు. దీని వల్ల 'జ్యూ' ప్రజలు నిరాశ్రయులయ్యారు. 1971లో తూర్పు పాకిస్తాన్‌లో ప్రజల రాజకీయ, మతపరమైన వేధింపులు జరిగినందున అక్కడి ప్రజలు నిరాశ్రయులైనారు. భారతదేశంలో ఆశ్రయం పొందుటకు వచ్చారు. గడిచిన కొన్ని సంవత్సరాలలో ఇరాక్, సిరియాలలోని యుద్ధ వాతావరణ పరిస్థితుల వలన అక్కడి నుండి ఎక్కువ సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులవుతూ బయటకు వెళ్ళుట జరుగుతుంది. నిరాశ్రయులకు (శరణార్థులకు) మనం ఇలాంటి ఉదాహరణలు అనేకం చెప్పుకోవచ్చు.




శరణార్థులకు ఐక్యరాజ్యసమితి సహాయం

ఏదైనా దేశంలో ప్రజలు ఎప్పుడైతే నిరాశ్రయులవుతారో అనగా తమ దేశాన్ని వదలిపెట్టే సమయం ఆసన్నమవుతుందో అప్పుడు వారు అనేక సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. ముఖ్యమైన సమస్య ఏంటంటే, వారు తమ దేశాన్ని వదలి ఎక్కడికి వెళ్ళాలి? అంతేకాక ఆ దేశాలు తమని స్వీకరిస్తాయా? ఈ ప్రశ్నలు వారిముందుంటాయి. రెండవది ఏంటంటే, తమతోబాటు కుటుంబంలోని సభ్యులకు రక్షణ కల్పిస్తూ తీసుకెళ్లుట. దీనివల్ల శారీరక, మానసిక ఒత్తిడిళ్ళు చాలా కలుగుతూ ఉంటాయి. ఇవేకాక కఠినమైన మార్గాలు, రహస్యంగా (దొంగచాటుగా), వెళ్ళుట, ప్రకృతి సమస్యలైన ఎండలు, వానలు, తుఫానులు, ఆహార పదార్థాల కొరత, అనారోగ్యం, వెంబడిస్తున్న శత్రువులు మొదలైన సమస్యలుంటాయి. వీటి వలన అనేక మంది ప్రజలు మరణించడం కూడా జరుగుతుంది.

సురక్షిత ప్రదేశాలలో చేరిన తర్వాత కొత్త సమస్యలు ఎదురౌతాయి. పనిని వెతుక్కొనుట, ఉండటానికి స్థలం, ఇతర రోజువారి సమస్యలు వంటివి ఎదుర్కోవలసి ఉంటుంది. ఇతర దేశాలలోని భాష, సంస్కృతి వేరుగా ఉండుట వలన వానితో కలిసిపోవుటకు అడ్డంకులు ఎదురౌతాయి. ఏ దేశంలో శరణార్థులు ఆశ్రయం పొందుతారో అక్కడి సమాజం వారిని స్వీకరిస్తుందని చెప్పలేము. శరణార్థుల సంఖ్య పెరగటం వలన దేశంపై అధిక భారం పడుతుంది. నిత్యావసర వస్తువుల కొరత ఏర్పడుతుంది. నేరాల సంఖ్య పెరుగుతుంది. ధరలు పెరుగుతాయి. స్థానికుల ఉద్యోగాలకు ఆటంకం ఏర్పడుతుంది. శాంతి భద్రతల సమస్యలు ఏర్పడును. ఇలా ఇంకా అనేక సమస్యలు ఏర్పడతాయి. అందువల్ల శరణార్థులకు సహాయం అందించుటకు, వారికి పునరావాసం కల్పించుటకు చాలా దేశాలు సిద్ధంగా ఉండవు.

శరణార్థుల విషయంలో అంతర్జాతీయ స్థాయిలో 1951లో కొన్ని చట్టాలు చేయడం జరిగింది. దాని ననుసరించి శరణార్థులను తమ ఇష్టానికి విరుద్ధంగా, మాతృ దేశాలకు తిరిగి పంపడం జరగదు అనే చట్టం చేయబడింది. అదే విధంగా వారి సమస్యలను పరిష్కరించుటకు ఐక్యరాజ్యసమితిలో ఉన్నతాధికారి (కమీషనర్) కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

మానవ హక్కుల సంరక్షణ, వాటి సంవర్ధనం అన్ని దేశాలు చేస్తే అన్యాయాలు, దోపిడి, హింసాచారం తగ్గిపోతుంది. ప్రజలందరు భద్రతతో తమ తమ అభివృద్ధిని సాధించవచ్చును. పర్యావరణమును పరిరక్షిస్తూ, ఉగ్రవాదమును పూర్తిగా నిర్మూలించడం వలన మానవ హక్కులను మిక్కిలి ప్రభావితంగా అమలు పరచవచ్చును. ప్రపంచంలోని ఏ ప్రజా సమూహానికి నిరాశ్రయులయ్యే పరిస్థితి వాటిల్ల కూడదనే ప్రయత్నం జరిగితే మానవులకు అభద్రత అనేది దూరమగును. దీనికై అన్ని దేశాలు ఏకతాటిపైకి వచ్చుట, తమలో తాము సహాయ సహకారాలను పెంపొందించుకొని తగిన చర్యలు చేపట్టుట మరియు ప్రత్యక్షంగా మార్పులు తీసుకొనిరావడానికి ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది.

వచ్చే సంవత్సరం మనం దీని ఆధారంగా స్వతంత్ర భారతదేశం ఎలా ముందుకు వెళ్ళిందో దాని గురించి అధ్యయనం చేద్దాం.



## అభ్యాసం

1. **కింద ఇచ్చిన పర్యాయాల నుండి సరియైన పర్యాయాన్ని ఎన్నుకొని వాక్యమును పూర్తిగా రాయండి.**

(1) కింది వాటిలో ఏ సమస్య అంతర్జాతీయమైనది.

(అ) మహారాష్ట్ర-కర్నాటక సరిహద్దు వివాదం

(ఆ) కావేరి నీటి పంపిణీ

(ఇ) శరణార్థుల సమస్య

(ఈ) ఆంధ్రప్రదేశ్‌లోని నక్సలిజం

(2) కింది వాటిలో ఏ హక్కు మానవ హక్కుగా పరిగణించబడదు.

(అ) ఉపాధి హక్కు

(ఆ) సమాచార హక్కు

(ఇ) బాలల హక్కు

(ఈ) సమానపనికి సమాన వేతనం

(3) కింది వాటిలో ఏ దినోత్సవాన్ని అంతర్జాతీయ స్థాయిలో జరుపుకుంటారు?

(అ) ఉపాధ్యాయ దినోత్సవం

(ఆ) బాలల దినోత్సవం

(ఇ) వసుంధర దినోత్సవం

(ఈ) జెండా దినోత్సవం

2. **కింది ఉల్లేఖనాల తప్పొప్పులను గుర్తించి సరియైన కారణాలను స్పష్టంగా రాయండి.**

(1) పర్యావరణ సమస్యను తొలగించుటకు ప్రపంచ దేశాలన్ని సహకరించుకోవలసిన ఆవశ్యకత వుంది.

(2) శరణార్థులకు ఆశ్రయం కల్పించడానికి దేశాలు సిద్ధంగా ఉంటాయి.

3. **కింది భావనలను స్పష్టంగా రాయండి.**

(1) మానవ హక్కులు (2) పర్యావరణ సమస్యలు

(3) ఉగ్రవాదం

4. **కింది సంకల్పనా చిత్రాన్ని పూరించండి.**

| కారణాలు | | దృశ్య పరిణామాలు |
|---|---|---|
| 1. | | 1. |
| 2. | | 2. |
| 3. | పర్యావరణ సమస్య | 3. |
| 4. | | 4. |

నివారణోపాయాలు

1.

2.

3.

4.

5. **మీ అభిప్రాయాలు రాయండి.**

(1) మానవ హక్కుల ప్రస్థాపించుటలో భారతదేశ పాత్రను స్పష్టం చేయండి.

(2) ఉగ్రవాదం వలన కల్గే పరిణామాలను తెల్పుతూ ఉగ్రవాద నిర్మూలనకు ఉపాయాలను సూచించండి.

### ఉపక్రమం

(1) దేశ బాలల హక్కుల కమీషన్ యొక్క వివరాలను ఉపాధ్యాయుల సహకారంతో సేకరించుము.

(2) చైనా యందలి 'చిమణీ మారో' ఆందోళనను, భారతదేశంలోని 'చిప్కో ఆందోళన'ల వివరాలు సేకరించండి.

(3) పెద్ద-పెద్ద సమ్మెల వలన సమస్యలు ఏర్పడతాయా? దీనిపై మీ అభిప్రాయాన్ని రాయండి.

(4) మీ పాఠశాలలో జరుపబడిన వసుంధర దినోత్సవానికి సంబంధించిన నివేదికను తయారు చేయండి.











మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె.

इतिहास व राज्यशास्त्र इ. ९ वी (तेलुगु माध्यम )

₹ 54.00